Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

డా॥ కె.యెస్.రమణ

చలం మ్యూజింగ్స్



విమర్శనాత్మక పరిశీలన

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

maj Foundation Ch

డా॥ కె.యెస్.రమణ ◆ చలం మ్యూజింగ్స్ - పరిశీలన

n. Gurukul Kangri

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

गुरुकुल कांगड़ी विश्वविद्यालय
कृपया पुस्तक के ऊपर कोई निशान आदि
न लगायें।

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

D. 7380
Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri
...NATION

पुस्तकालय
गुरुकुल कांगड़ी विश्वविद्यालय, हरिद्वार

वर्ग संख्या.........   आगत संख्या................

पुस्तक—वितरण की तिथि नीचे अंकित है। इस तिथि सहित २० वें दिन तक यह पुस्तक पुस्तकालय में वापिस आ जानी चाहिए। अन्यथा १० पैसे के हिसाब से विलम्ब-दण्ड लगेगा।

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

DONATION

చలం 'మ్యూజింగ్స్'

విమర్శనాత్మక పరిశీలన

సిద్ధాంత వ్యాసం

पुस्तकालय
गुरुकुल कांगड़ी विश्वविद्यालय

FORWARDED FREE OF COST
With the Compliments of
The Dept of Education, Govt. of India
NEW DELHI.

007380

కె. యెస్. రమణ

శ్రీ వల్లీ పబ్లికేషన్స్
6-8-1247/889 రాజ్‌నగర్,
హైదరాబాద్ - 500 482.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CHALAM
'MUSINGS' — VIMARSANATHMAKA PARISEELANA
By Dr. K. S. RAMANA

చలం మ్యూజింగ్స్ - విమర్శనాత్మక పరిశీలన

ప్రచురణ : డిసెంబర్ 1987

ముఖచిత్రం : చంద్ర

జనప్రతి రూ. 40.00

గ్రంథాలయ ప్రతి రూ. 50.00

ప్రతులకు :

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్

4-1-435, విజ్ఞానభవన్, బ్యాంక్ స్ట్రీట్

హైదరాబాద్ - 500 001.

విశాలాంధ్ర బుక్ హౌస్

విజయవాడ, హైదరాబాద్, అనంతపురం, విశాఖపట్నం,

హన్మకొండ, గుంటూరు, తిరుపతి, కాకినాడ.

తెలుగు పరిశోధన ప్రచురణలు

1-1-694/2/ఎ, గాంధీనగర్,

హైదరాబాద్ - 500 380.

ముద్రణ :

మాస్టర్ ఆర్ట్ ప్రింటర్స్

1-1-694/2/ఎ, గాంధీనగర్

హైదరాబాద్ - 500 380

తెలుగు విశ్వవిద్యాలయం వారి ఆర్థిక సహాయంతో ప్రచురితం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అమ్మకీ నాన్నకీ

శ్రీవల్లీదేవి (1934 - 1987)　　కె. సభా (1928 - 1980)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విషయక్రమం

అధ్యాయం 1

చలానికి ముందు 1

చలం ఆవతరణ 3

చలం జీవితం - వ్యక్తివికాసం 5

చలం సృజనాత్మక వ్యక్తిత్వం 53

అధ్యాయం 2

'మ్యూజింగ్స్' ఆవిర్భావం 84

అధ్యాయం 3

'మ్యూజింగ్స్' వస్తువు 99

ప్రకృతి ప్రియత్వం - 101, ఆర్థికం - 115, రాజకీయం - 121
వుద్యమ సంబంధం - 127, మతం - 131, తాత్వికం - 138

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విద్య - 152, ఆనందం - 156, స్వేచ్ఛ – 159, ప్రేమ - 161, నీతి - 163, సౌందర్యం - 164, కళ - 169, సినిమాలు - 175, రేడియోలు - 177, పత్రికలు – 178, కుటుంబం - 179, వివాహం - 180, స్త్రీ - 183, పిల్లల పెంపకం - 186.

అధ్యాయం 4

మ్యూజింగ్స్ తెలుగులో వొక విలక్షణ ప్రక్రియ 189

అధ్యాయం 5

కాల్పనిక గగనంలో ధ్రువతార 205

'మ్యూజింగ్స్'లోని కొందరు 218

కృష్ణశాస్త్రి – 218, నండూరి సుబ్బారావు - 221, శ్రీశ్రీ - 223, టాగూరు - 225, కొనకళ్ళ వెంకటరత్నం - 226, హరీంద్ర నాథ ఛటోపాధ్యాయ - 228, బితొవెన్ - 229, గాంధీ - 230 రామ్మూర్తి - 233, లీల - 235, సౌరిస్ - 238

సౌరిస్‌తో 241

చలం వుత్తరం 245

మ్యూజింగ్స్ ప్రచురణ గురించి 247

'వీణ'లో ప్రచురించిన మ్యూజింగ్స్ 248

చలం 'చే' కిరాసిన వుత్తరం 250

సంప్రదించిన పుస్తకాలు 251

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నేపథ్యం

ఇదంతా పుస్తకం నేపథ్యం గురించి ....

అక్టోబరు 7 చలితో అర్ధరాత్రి చీకటిలో వానలో' మారుమూల పల్లెలో (కొండ్రాజుకాల్వ, అరగొండ, చిత్తూరుజిల్లా) 1956 సంవత్సరం పుట్టానుట. అప్పటినుంచీ నా చిన్నతనం నవయవ్వనం అంతా కొంతభాగం చలం వాతావరణం లోనేగడిచింది చలం చెప్పేకథలూ, తెల్లవారే నేర్పే వ్యాయామాలూ, ఆటలూ, అల్లరీ మధ్యాన్నాల్లో చదువూ సాయంకాలాలు షికార్లూ పాటలూ సాహిత్య చర్చలూ కొత్త వంటకాలూ - అదో ప్రత్యేకమైన విశిష్ట జీవనవిధానం. అప్పుడు రమణాస్థాన్ లోని చలం కుటుంబానికి చుక్కాని 'షౌ' (సౌరిస్).

సాహిత్యాన్ని అనుభవిస్తూ పలవరిస్తూ శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో యెం.యే. (1976-78) ముగించీ; పాత్రికేయ 'వాస్తవజాలం'లో చొరబడి తంటాలు పడుతున్నప్పుడే (1978-79) వోరోజు చలం మరణవార్త (మే 4 1979)విన్నాను. చేస్తున్న వుద్యోగానికి కొద్దిరోజుల్లోనే రాజీనామా యిచ్చి మళ్ళీ పరిశోధనాతపంలో పడ్డాను మార్చి 1988 ఫిబ్రవరి సిద్ధాంత వ్యాసం తయా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రించాను. తరవాత పోస్ట్ డాక్టొరల్ ఫెలో'షిప్పు'లో కొంత ప్రయా ణించీ, చిన్నచిన్న పరిశోధక ప్రాజెక్టు పనుల్లో రాళ్ళుమోసీ, అను వాదపాట్లు పడీ యిప్పటికి యిక్కడ ఆం.ప్ర. సార్వత్రిక విశ్వవిద్యాలయంలో తెలుగుమేస్టారిగా కొలువుకుదురుకున్నాను యిదీ నాగురించి పుస్తకపరంగా చెప్పాల్సిన కొన్ని మాటలు.

నా జీవితంలోకెల్లా గొప్ప మిత్రుడైన నాన్న (కె. సభా, రచయితా, పాత్రి కేయుడూ) నవంబరు 4, 1980లో 'చలాన్ని అనుసరించాడు'. 1987 మే 8న అమ్మ (శ్రీ వల్లీదేవి) మౌనంగా యీలోకంనుంచి నిష్క్రమించింది. యీ పుస్తకం వారికే అంకితం.

రాయటం అనే క్రియ వైయక్తికమూ, సామాజికమూ. పుస్తకం అస్తిత్వ సారాంశం - రచయితా - సమాజమూ - పాఠకులూనూ. యీ పరిశోధన చేస్తు న్నప్పుడూ - యిప్పుడు అచ్చువేస్తున్నప్పుడూ పరోక్ష ప్రత్యక్ష సలహాలూ సహకారాలూ యెన్నో. వాటిలో కొన్ని ....

చలం సాహిత్యంపై పరిశోధనకి అవకాశమిచ్చింది ఆచార్య జి.ఎన్. రెడ్డి గారి అభిమానమే. విద్యార్థిదశనుంచీ ఆధునిక సాహిత్యంపై అభిరుచిని పెంపొం దించే చర్చలతో ప్రోత్సహిస్తూ వచ్చిన డా॥ కేతు విశ్వనాథరెడ్డిగారే మ్యూజిం గ్స్‌ను ప్రత్యేకంగా పరిశోధనాంశంగా తీసుకోవడానికి ముఖ్య ప్రేరకులు. సిద్ధాంత వ్యాసం వెనుకవున్నది ఆయన నేతృత్వమే. పరిశోధనా పర్యవేక్షణా బాధ్యతను నిర్వహించింది డా॥ పి. నరసింహారెడ్డిగారు.

వుత్తేజకరమైన చర్చలతో సలహాలతో ప్రోత్సహించినవారు డా॥ వద్దెర చండీదాస్‌గారు. పరిశోధనా సమయంలో సలహాలతో సహకారాన్నందించినవారు డా॥ జి. నాగేశ్వరరావు, శ్రీ పురాణం సుబ్రహ్మణ్యశర్మ, డా॥ కె. వాణి, వి. షణ్ముగం, మధురాంతకం నరేంద్ర, తుమ్మల రామక్రిష్ణ, వి. ఆంజనేయులు నాయుడు, కిరణ్‌క్రాంత్ మొదలైనవారు. పరిశోధనా వ్యాస శుద్ధప్రతిని సమ కూర్చినవారు మిత్రులు వి. పార్వతిగారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పరిశోధనకు సంబంధించిన అమూల్యమైన సహకారాన్ని అందించినవారు ఆత్మీయులైన చలం కుటుంబసభ్యులు ముఖ్యులు, షౌ, నర్తకి. రమణస్థాన్‌వాసులు కృష్ణ, చిత్ర, రత్న, కాక, డాలీ, పకపక, చే, కనకమ్మ, బసవరాజు, క్రిష్ణారావు, తంబీ మొదలైనవారు. (4-4-1982లో తిరువన్నామలై నుంచి భీమ్లికి చలం కుటుంబం వచ్చేసారు). పరోక్ష ప్రేరకులు శ్రీమతి అమరావతి, శ్రీ కుమారస్వామి, శ్రీమతి నిర్మల.

పుస్తకానికి కొంత ఆర్థిక సహాయం చేసింది తెలుగు విశ్వవిద్యాలయం.

పుస్తకాన్ని ఆమూలాగ్రం చదివి సలహాలిచ్చిన ప్రసిద్ధ విమర్శకులు రాచమల్లు రామచంద్రారెడ్డిగారు. మ్యూజింగ్స్ ను పరిశోధనాంశంగా తీసుకోటానికి వారే పరోక్ష ప్రేరకులు. పుస్తక ప్రచురణకి సంబంధించిన వ్యవహారాల్లో సహకరించింది డా॥ బి. రామబ్రహ్మం, డా॥ హయత్.

ముఖచిత్రరచన చేసినవారు ఆత్మీయులు చంద్ర.

అందంగా అచ్చువేసింది మిత్రులు శ్రీ వాసిలి వసంత్ కుమార్; మాస్టర్ ఆర్ట్ ప్రింటర్స్ కార్మిక సోదరులు.

యీ పుస్తకం వెనుక యిందరి సహకారం వుంది. అందరికీ కృతజ్ఞున్ని.

26-12-1987 — కె.యెస్. రమణ

హైదరాబాదు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆచార్య కేతు విశ్వనాథరెడ్డి
డైరెక్టర్, స్టూడెంట్ సర్వీసెస్,
ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విశ్వవిద్యాలయం.
హైదరాబాద్.

ఇదీ మొదలు....

మన విశ్వవిద్యాలయాల్లోని తెలుగు యువ పరిశోధకులకు సర్వ సాధారణంగా పరిశోధక గహనారణ్యాలలో సంచరించడమంటే భయం. ఆ అరణ్యాల్లో తామంతకు ముందు విద్యా జంతు ప్రదర్శనశాలల్లో కూడా చూడని ఏ సామాజిక శాస్త్ర సింహశార్దూలాది మృగాలుంటాయేమోనని పాపం వాళ్ళకు భయం. దుర్గమారణ్యాలంటే చచ్చేంత భయం. వాళ్ళకు కావలసింది నలిగిన బాట. తమ గమ్యం చేరుకునేందుకు అది అడ్డదారైతే మరీ మంచిది. పరిశోధకాంశం ఎన్నుకోవడం మొదలుకొని, పరిశోధక వ్యాసరచనా పరిసమాప్తివరకు వాళ్ళు సౌకర్యాన్ని అపేక్షిస్తారు. సౌలభ్యాన్ని ఆకాంక్షిస్తారు. సౌకర్యం అనేమాట సూకరం తద్ధితరూపమనీ, సూకర లక్షణమే సౌకర్యమనీ తర్క సంగ్రహకర్త కీ. శే. కంభంపాటి (ఎం.ఏలో మా ఉపాధ్యాయులు) సోమరి విద్యార్థులను ఎగతాళి చేసినప్పుడల్లా అనేవాళ్లు. సౌలభ్యం అనేమాటకు ఆయన తద్ధితరూపాన్నీ అర్థలక్షణాన్నీ వివరించినట్లు గుర్తులేదు. కానీ సౌలభ్యమనే మాటకు లాభంమాటతో సంబంధం ఉండేమోనని కీ. శే. కంభంపాటి బతికివుండి ఇప్పటి కొందరు పిహెచ్.డి పరిశోధకులను చూసి ఉండే తప్పకుండా అనేవాళ్ళు. ఆధునిక సాహిత్యాన్నీ, అందులోని వివిధ ప్రక్రియల్నీ (*genres*), రూపాల్నీ (*forms*), పరిశీలించేటప్పుడు అది ఏర్పడ్డానికి దారితీసిన సామాజికాంశాల్నీ, సాంస్కృతికాంశాల్నీ పట్టించుకోకుండా, సాహిత్య చరిత్ర గమనంలో అనివార్యంగా తలఎత్తిన నూతన భావ పరిణామాల్నీ అన్యభాషల సంసర్గాన్నీ వాటిలోని భావాలనూ గట్టిగా తడమకుండా, ఏ భాషలోని సాహిత్యానికైనా ఈనాడు కొన్ని అంతర్జాతీయ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లక్షణాలున్నాయనే స్పృహలేకుండా పరిశోధన చేయడం 'సౌకర్యం'కోసంకాదా! ప్రపంచ తాత్విక చరిత్రలో మానవతావాదం వంటి మాటలు ఎప్పుడు పుట్టాయో తెలుగు సాహిత్యంలో వాటికొక నిర్దిష్టరూపం, తాత్విక ప్రాతిపదికా ఉన్నాయో లేదో పట్టించుకోకుండా చేసే పరిశోధన 'సౌలభ్యం' కాదా!

ఇట్లా అంటున్నానంటే పరిశోధన దుర్గమారణ్యాల్లోకి వెళ్లే సాహసప్రవృత్తి ఉన్న యువ పరిశోధకులు తెలుగులో కలికానికూ్కడా లేరని కాదు. పరిశోధనాంశాన్ని ఎన్నుకోవడంలో ఒక నిబద్ధతతో, ఒక పటిష్టమైన పరిశోధక వ్యాస నిర్మాణదృష్టితో, ఒక ప్రాపంచిక దృక్పథాన్ని అనుసరించిన తర్క పద్ధతితో; సాహిత్య పరిశీలనకు అనివార్యంగా అవసరమైన సేంద్రియ స్పందనతో కవితా విప్లవాలనూ, కల్పనా సాహిత్య రచయితల వ్యక్తిత్వాలనూ సాధ్యమైనంత సమగ్రంగా పరిశీలించడానికి సాహసించిన యువ పరిశోధకులు - ఓపదిమందైనా ఉన్నారు. ఇట్లాంటి వాళ్ళలా కనీసం చివరివాడుగానైనా రమణ నిలుస్తాడు.

ఎందుకు? ఎట్లా?

1960లో అనుకుంటాను. మిత్రులు వజీర్‌రహ్మాన్ మా వేంకటేశ్వరా విశ్వవిద్యాలయం కళాశాల గ్రంథాలయంలోని స్వీయ జీవిత చరిత్రల్నీ దొరికిన మేరకు తెగచదువుతూండే ఒకరోజు అడిగాను. "చలం జీవితచరిత్ర మీరు రాయకూడదా? "మీరు రాస్తే ఒక మంచి జీవితచరిత్ర కూడా వస్తుంది'' అని "చలం జీవితచరిత్ర రాయటమూ విశ్వంగారూ అదొక *fire*" అన్నాడు వజీర్ రహ్మాన్. ఆ *fire* ముట్టుకోకుండా కాలిపోయింది వజీర్ రహ్మానేమో! చలం సాహిత్య విప్లవాగ్నికి చాలా జ్వాలలు ఉన్నాయి. వాటిలో మ్యూజింగ్స్ ఒకటి. అందుకేనేమో రారా అన్నది - "చలం తెలుగు వచనశాఖకు పూయించిన కొత్తపూలు 'మ్యూజింగ్స్', 'ప్రేమలేఖలు', చలం మనకిచ్చిన అమూల్యమైన సాహిత్యశాఖలవి. చలం మాత్రమే రాయగలిగినవి అవి. చలం అంతటివాడు తప్ప అనుకరించడానికి కూడా సాధ్యంకానివి. యితర భారతీయ భాషలు నాకు తెలియవుకానీ వాటిలో యిలాంటివి పుండగలవని ఊహించడం కష్టం" (రాచమల్లు రామచంద్రారెడ్డి. 'సారస్వత వివేచన' విజయవాడ, విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ ప్రథమ ముద్రణ, 1976, పుట 54).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రమణ మ్యూజింగ్స్ జ్వాలను ముట్టుకోవాలనుకున్నాడు. దాన్ని యవ్వనలాలసత్వంగానో, పరిశోధన ఉత్సాహంగానో, లాభసాటి బేరంగానో పరిగణించలేను. ఎందుకంటే రమణ ఒకరకంగా చలం వాతావరణంలో పెరిగాడు. రమణావాళ్ళ నాన్న ప్రసిద్ధరచయిత కీ.శే. కె. సభా చలం ఈశ్వర భక్త్యాగ్నికి గురి అయినవాడు. వాళ్ళ నాన్నకు చలం పట్లగల మూఢభక్తినీ, రమణాశ్రమంలోని చలం పరివేషాన్ని, సౌరిస్ ఈశ్వరఇంద్రజాలాన్నీ రమణ (1950 ప్రాంతాలనుంచీ) నిబిడాశ్చర్యంతో చూసి ఆలోచించి ప్రశ్నలు వేసుకొన్నవాడు. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం తెలుగు అధ్యయన శాఖ ప్రజాతంత్ర వాతావరణంలో ఈ ప్రశ్నకు ఒక ఆలోచనా స్పర్శ అబ్బింది. ఒక సంవేదనాశీలత సమకూరింది. అందువల్లనే కావచ్చు చలం తొలిదశకూ (1921- 6), మలిదశకూ(1936-79) మధ్యగల సూత్రాన్ని పట్టుకోవాలను కున్నాడు. ఆప్రయత్నంలో భాగమే రమణ 'చలం మ్యూజింగ్స్ విమర్శనాత్మక పరిశీలన' అనే పరిశోధకాంశాన్ని ఎన్నుకోవడం. ఎన్నుకొని రంగంలోకి దిగాక అసలు బాధలు పడ్డాడు - సాహిత్యకారుడుగా చలం మౌలిక తత్వాన్ని అంచనావేయడానికి. హిందూలక్షణం (**Hindlu ethos**) పరిశీలకులకు వేళ్ళ సందున జారిపోయినట్లే చలంకూడా జారిపోవడం బహుశా రమణ గుర్తించడంవల్లనేకావచ్చు. చలంలోని పరస్పర విరుద్ధమైన భావధారలనూ, వాటి మధ్య అంతస్సూత్రమైన తొలిదశలోని క్రియాశీల కాల్పనిక వాదాన్నీ, మలిదశలోని చలం దేహాత్మల సుఖంవెంట పరుగునూ గమనించాడు. విశ్లేషించడానికి ప్రయత్నించాడు. (రమణాస్థాన్ లోని చలానికి నాగమ్మచేసే ఇడ్లీలెంత ఇష్టమో, బుజ్జిగాడు, బ్లాకీ, ఆ చుట్టు పక్కల కొండలూ ఎంత ఇష్టమో; అష్టగ్రహకూటమీ, ఈశ్వరుని భజనా అంతేఇష్టం. వీటన్నిటి సూత్రాలు ఆయన దేహాత్మసుఖవాదంలోని భాగాలే, హిందూలక్షణాలే కాని చలానిది గ్రీకు సుఖవాద వారసత్వం కాదనేది గుర్తుంచుకోవాలి) అయితే రమణ ఈ పరిశోధనలో చలంలోని హిందూజీవ లక్షణాన్ని, చాలాచాలా దర్శనలక్షణాలనూ తన లక్షణంలోకి లయింప చేసుకునే హిందూజీవలక్షణాన్ని విపులంగా పరిశీలించి ఉంటే చలం వైరుధ్యాలు ఇంకాబాగా మనకు అర్థమయ్యేవేమో!

చలం తన కల్పనా సాహిత్య సృజనశీలతకు తిలోదకాలిచ్చిన తరువాతనే మ్యూజింగ్స్ రచనకు దిగటమూ, మతపరమైన అనువాదాలకు వెళ్ళటమూ, అత్యంత సరళమైన మార్మిక కవిత్వ సృష్టికి పూనుకోవడమూ జరిగింది. వీటిలో మ్యూజింగ్స్‌కానీ, సుధాయశోదాగీతాల కవిత్వంగాని నిర్దిష్టమైన రూపం (*form*) ఉన్నవికావు. తొలిదశలో అంటే చలం రమణాశ్రమం చేరుకోకముందు రాసిన

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రచనల్లో కళానియమాలను నిర్లక్ష్యం చేసినా ఆయన యితివృత్తాల్లో ఉద్వేగం, సంఘవాస్తవంపట్ల తపనా కన్పిస్తాయి. ఇది కార్యశీల కాల్పనికవాది దృష్టి కావచ్చు. ఈ దృష్టి చలాన్ని ఒక గొప్ప సాహిత్యకారునిగా రూపొందించింది. అయితే రమణాశ్రమ చలం రచనల్లో కళానియమాల తిరస్కరణా, మ్యూజింగ్స్ వంటి అంతరంగ మథనచిత్రణకు అనుకూలమైన క్రమంలేని రూపం (*irregular form*) ఆవిష్కరణా కలిసి కన్పిస్తాయి. దీనిమూలంగా ఇతివృత్తమూ, సంఘ జీవితంస్థానంలో స్వీయ పరమార్థం చోటు చేసుకొంది. కార్యశీల కాల్పనికవాద స్థానంలో తిరోగమన కాల్పనికవాద లక్షణాలు - దాదాపు పునరుద్ధరణవాద స్థాయికి వెళ్ళేంతటి తికమకలక్షణాలు - చోటు చేసుకున్నాయి. చలం ఈ జీవిత ప్రస్థానాన్ని, సాహిత్య ప్రస్థానాన్ని అంచనా వేయడానికి చలం సొంత జీవితానికీ ఆనాటి సంఘజీవితానికీ ఉన్న పరస్పర సంబంధాన్నీ చలం మీద పడిన వివిధ సాంస్కృతిక సాహిత్య ప్రభావాలనూ లోతుగా పరిశీలించక తప్పదు ఆవిధంగా పరిశీలించేప్పుడు రచయిత రచనా దశలనూ, మొత్తం సాహిత్యోద్యమ దశలనూ, ప్రజా సముదాయాలమీద వాటి పట్టునూ, వాటిమీద ప్రభావం చూపిన సాహిత్య, సాహిత్యేతర భావాలనూ ఆ భావాలు వచ్చిన మూలాలనూ గమనించగలిగాలి.

రమణ గమనించడానికి ప్రయత్నించాడు. కాబట్టే చలం జీవితానికీ సృజనాత్మక వ్యక్తిత్వానికీ మధ్య ఉండే పరస్పర సంబంధాన్ని సమాలోచించాడు. 'మ్యూజింగ్స్'లోని ఇతివృత్త లక్షణాన్ని విశ్లేషించడానికి ప్రయత్నించాడు. చలం సృజనాత్మక వ్యక్తిత్వంలోని వైరుధ్యాలను నిర్మొహమాటంగా నిరూపించడానికి ప్రయత్నించాడు. 'చలం సృజనాత్మక వ్యక్తిత్వం సాహిత్య ప్రపంచంలో ఒక కొరుకుడు పడని అంశంగా తయారైంది, అనిగుర్తించాడు. గుర్తించినప్పటికీ చలం మొత్తం సాహిత్యవ్యక్తిత్వాన్ని అంచనావేస్తూ, అతని జీవితం, ప్రతిభా విశిష్ట మైనవనీ, సాహిత్యం ప్రయోజనకరమైందన్నీ ఒక నూతన వ్యాస ఉపప్రక్రియ అయిన భావికకు ఆవిష్కర్త అనీ సిద్ధాంతీకరించాడు.

ఈ పరిశీలనలో మ్యూజింగ్స్ రూప పరామర్శ కీలకమైంది. మ్యూజింగ్స్ లోని ప్రశంఖండికలోనూ చైతన్య స్రవంతి ధోరణి ఛాయలు ఉన్నాయనటంలోనూ మ్యూజింగ్స్‌ను ఒక క్రమరూపంలేని ఉపప్రక్రియగా గుర్తించటంలోనూ పరిశోధ కుడి సంయమనం కన్పిస్తుంది. ఆ సంయమనమే లేకపోయినట్లైతే మ్యూజింగ్స్

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చైతన్య స్రవంతి రచనగా నిరూపించడానికి తంటాలుపడి ఉండేవాడు. అంటే లక్షణాల వెలుగులో లక్ష్యాన్ని చూడక, లక్ష్యం వెలుగులో లక్షణాలు పరిశీలించడం అన్నమాట. లక్ష్యం వెలుగులో లక్షణాలను పరిశీలించడానికి పూనుకున్నాడుకాబట్టి మ్యూజింగ్స్‌లోని వస్వైక్యతారాహిత్యాన్ని పసిగట్టి, చలంఆలోచల్లోని భావుకుడైన సాధకుని మథననూ విశ్లేషించగలిగాడు. తనకున్న సాహిత్య పరిజ్ఞానాన్ని, సామాజిక శాస్త్రాల పరిచయాన్నీ ఈ విశ్లేషణలకు వినియోగించుకున్నాడు. చలంలోని అనార్కిస్టు లక్షణాలను పరిశీలించే సందర్భంచూడండి. సంస్కృత సంప్రదాయంలోనే సర్వంచూసే సాహిత్య విమర్శకులకు కనువిప్పుకాగలదు.

ఈ విమర్శనాత్మక పరిశీలనపట్ల ఒక్కటే ఆరోపణ. ఒక ప్రతిభావంతుడైన సాహిత్యకారుడుగా, ఆలోచనాశీలిగా చలాన్ని ప్రధానంగా గుర్తించి, ఆయనకంటూ ఒక ప్రత్యేక తాత్త్విక మూలంలేదని, ఆయనకంటూ ఒక ప్రత్యేక దర్శనం లేదని రమణ నిర్ద్వంద్వంగా విపులంగా 'నిరూపించి' ఉంటే బాగుండేది. అంతర్జాతీయ కాల్పనికోద్యమానికి మూలపురుషుడైన రూసోవంటి మేధావి చలం కాడు. కాకపోవడంవల్లనే కల్పనా సాహిత్యకారుడు కాగలిగాడు. కల్పనాసాహిత్య సృజన ఆగిన జీవిత దశలోనే ఒకహేతుక్రమాన్ని పాటించే వ్యాసకారుడైనా కాకుండా హేత్వతీత విషయాలనుఆవిష్కరించేక్రమరూపంలేని మ్యూజింగ్స్‌కర్త కాగలిగాడు. అవి చలం హేతుదృష్టికి సమాధి. భౌతికంగా సాధించడం సాధ్యంకాని 'సాధన'కు శబ్ద సంకేతం.

రమణ సాహసించి 'మ్యూజింగ్స్' పరిశీలన చేపట్టడంవల్ల చలంఅగ్ని బహుముఖ జ్వాలలు తెలిసివస్తున్నాయి. ఏ జ్వాలలు ఏ పరమార్థానికి అని తెలిసినప్పుడు మనబుద్ధులు బాగుపడతాయి. ఈ గ్రంథం కొంతైనా బుద్ధిశుద్ధి చేస్తుందని నా విశ్వాసం.

22-12-87 కేతు విశ్వనాథరెడ్డి

హైదరాబాదు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రారంభం

ఆధునిక సామాజిక జీవితంలో సంకీర్ణత వుంది. సంక్లిష్టత వుంది వైరుధ్యాలున్నాయి. ఆ జీవితాన్ని చిత్రించే ఆధునిక తెలుగు సాహిత్యంలో కూడా సంకీర్ణత, సంక్లిష్టత, వైరుధ్యాలు వున్నాయి. వొక చారిత్రక సంధి దశలో జీవించి రచనలు చేసిన చలానికి (1894 - 1979) ఆధునిక వచన రచయితల్లో విశిష్ట స్థానం వుంది. యీ స్థానం చలం జీవితం, సాహిత్యం నెరవేర్చిన చారిత్రక ప్రయోజనం నుంచి వొచ్చింది.

చలం జీవితమూ, సాహిత్యమూ వివాదాస్పదమైనవిగా విడదీయ రానివిగా గుర్తించబడిన విషయాలు. యీ విషయాలను గురించి అంతోయింతో రాయని తెలుగు విమర్శకులు లేరు. చలం పై వొచ్చిన విమర్శల్లోని రాగ ద్వేషాలను అటుంచితే ఆయనను అర్థం చేసుకోవాలనే తపనే చాలా పరిశీలనల్లో కనిపిస్తాయి. విద్యైక రంగానికి చెందిన వారే కాకుండా తతిమ్మా విమర్శకులు రారా, నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, రంగనాయకమ్మ లాంటి వారు చలం రచనలని పరామర్శించారు.

చలం రచనల్లో మ్యూజింగ్స్ మాత్రం పరిశోధనకి తీసుకోవటానికి ప్రధాన కారణాలు కొన్ని వున్నాయి. అవి : మొదటిది - చలం జీవితంలోనూ, రచనల్లోను కనిపించే కాల్పనిక దృక్పథం విశ్వరూపంలో సాక్షాత్కరించేది మ్యూజింగ్స్

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లోనే. స్త్రీ ప్రధాన కేంద్రంగా స్త్రీ పురుష సంబంధాలే ప్రధాన నేపథ్యంగా సాగిన రచనలకీ, మ్యూజింగ్స్ రచనకీ చాలా తేడా వుంది. యీ తేడా వస్తువుకి సంబంధించింది. యిక్కడ వస్తువు సమస్త ప్రపంచం. ఆ ప్రపంచాన్ని వీక్షించే ప్రత్యేకమైన చలం (ప్రాపంచిక) దృక్పథం. చలం క్రియాశీల కాల్పనిక వాది. కాల్పనికవాదుల్లో కనిపించే రుణాంశాలూ, ధనాంశాలూ చలంలో వున్నాయి. యివే చలం సాహిత్యానికి చారిత్రిక ప్రయోజనాన్ని కలిగించటంలో నిర్ణాయక పాత్రను వహించాయి. చలానికి వొక నిశ్చితమైన, నిస్సంశయమైన తాత్విక దృక్పథం లేదు. వొక ప్రత్యేక దృష్టిలో, తత్వంలో నిమగ్నతా లేదు, వేటిపట్లా నిబద్ధతా లేదు. అతనిది అంతా అగ్నిసదృశమైన సంఘర్షణ, వెతుకులాట, పరుగు, తపన.

యిక రెండవ కారణం మ్యూజింగ్స్ - రూపం, మ్యూజింగ్స్‌లో క్రియాశీల కాల్పనిక వాది నిజజీవితంలోని అనుభవాలు, అనుభూతులు, ఆలోచనలు వున్నాయి. వాటి వ్యక్తీకరణకు అనుగుణంగా రూపొందిన వొక ప్రత్యేక శిల్ప రూపం మ్యూజింగ్స్‌లో కనిపిస్తుంది. యీ రూపం వ్యాసప్రక్రియలోకి చెందింది. చలం అపూర్వ విన్యాస ముద్రతో ప్రత్యేకతను సంతరించుకొంది.

చలం సంక్లిష్ట సాహిత్యవ్యక్తిత్వాన్ని అర్థం చేసుకోవటానికి మ్యూజింగ్స్ వొక ముఖ్య సాధనం. యీ వుద్దేశ్యంతోనే యీ పరిశోధన సాగింది. యీ పుస్తకంలో ప్రధానంగా నిరూపించిన అంశాలు యివి : మొదటిది - మ్యూజింగ్స్ అనే వొక వ్యాస వుపప్రక్రియ ఆవిష్కర్త చలం. రెండవది చలం జీవితానికీ, సాహిత్యానికీ సమకాలిక సామాజిక స్థితి గతులకూ పరస్పర సంబంధం నుంచి మ్యూజింగ్స్ ఆవిర్భవించింది. మూడవది చలం కాల్పనిక అనుభవ సారం మ్యూజింగ్స్. యీ అంశాల నిరూపణకు ఐదు అధ్యాయాల్లో ప్రయత్నం జరిగింది.

మొదటి అధ్యాయంలో (చలం జీవితమూ సృజనాత్మక వ్యక్తిత్వమూ) చలానికి ముందు చారిత్రక నేపథ్య పరిశీలన వుంది. చలం అవతరించిన సామాజిక దశ లక్షణాల సమాలోచన వుంది. చలం వ్యక్తి వికాసక్రమం-చలం జీవితం, అతనిపై ప్రభావం చూపిన కౌటుంబిక, సామాజిక అంశాల పరిశీలన, అతని సృజనాత్మక వ్యక్తిత్వం రూపొందినవిధానం - గురించిన పరిశీలన వుంది. రెండవ అధ్యాయం (మ్యూజింగ్స్ ఆవిర్భావం)లో మ్యూజింగ్స్ లాంటి విలక్షణ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రూపం తెలుగులో ఆవిర్భవించటానికి వెనుక వున్న వైయక్తిక, సామాజిక అంశాలు; రచయిత సృజనాత్మక వ్యక్తిత్వ ప్రేరణల గూర్చిన పరామర్శ వుంది. మూడవ అధ్యాయం (మ్యూజింగ్స్ వస్తువు)లో వస్త్వైక్యత మృగ్యమైన మ్యూజింగ్స్ ఖండికల్లోని వివిధ విషయాల విభజన వుంది. అందులో కనిపించే చలం ప్రాపంచిక దృక్పథం, వొక నిశ్చిత, నిస్సంశయ తాత్వికదృష్టి లుప్తమైన స్థితి గురించివిశ్లేషణ వుంది. నాల్గవ అధ్యాయం (మ్యూజింగ్స్ తెలుగులో వొకవిల క్షణ ప్రక్రియ)లో వ్యాస విభాగాల, వ్యాస వుప ప్రక్రియల పరిశీలన వుంది. కొన్ని భావిక లక్షణాలూ, కొంత చైతన్య స్రవంతి ధోరణి కలిసిన ఆషామాషి వ్యాసంగా చలం ప్రత్యేక ముద్ర వున్న విలక్షణ వ్యాస సంబంధివుపప్రక్రియగా మ్యూజింగ్స్ లక్షణ స్వరూప చర్చ వుంది. ఐదవ అధ్యాయంలో (కాల్పనిక గగనంలో ధృవతార)లో చలంలో మౌలికంగా కనిపించే కాల్పనిక తాత్త్వికతను గుర్తించే ప్రయత్నం; అందులో ప్రధాన ఋణాంశాలు, ధనాంశాలు కలిసిన అతని కాల్పనిక సృజనాత్మక వ్యక్తిత్వంలోకి సంకీర్ణతను గురించిన చర్చ వుంది. మూడవ అధ్యాయంలో వస్తు పరామర్శలోని చలం కాల్పనిక ప్రాపంచిక దృక్పథం యీపరిశీలనకు ప్రాతిపదిక. దీనిలోవొక చారిత్రక దశలో అభ్యుదయ కరమైన పాత్రను నిర్వహించిన క్రియాశీలి కాల్పనిక వాదిగా చలాన్ని నిరూపించటం వుంది. యీ సిద్ధాంత వ్యాస పరిశీలనకు తోడ్పాటుగా కొన్ని అనుబంధాలు వున్నాయి అవి : మ్యూజింగ్స్‌లో కొందరు వ్యక్తులు సౌరిస్‌తో, యింటర్వ్యూ, సౌరిస్‌కు చలం రాసిన వుత్తరం, మ్యూజింగ్స్ పుస్తకరూప, పత్రిక ప్రచురణ వివరాలు, వీటిలో ప్రచురించబడిన మ్యూజింగ్స్ మొదటి పత్రికా ముద్రణ, - చలం తన కుమార్తె 'చే'కు రాసిన వుత్తరం.

పిహెచ్.డి. కోసం రాసిన సిద్ధాంత వ్యాసాన్ని నాలుగేళ్ల తరువాత అచ్చు వేస్తున్నప్పుడు మళ్ళీ చదివితే తోచిన విషయాలు యివి : చలం దృష్టి, దృక్పథం లేదా తత్వం పరిశీలన మరింతలోతుగా చేయాల్సిన అవసరం వుంది. చేయటానికి అవకాశం వుంది. మ్యూజింగ్స్‌లో కనిపించే చలం ప్రాపంచిక దృష్టి ప్రాతిపదికగా చలం రచనలన్నీ అధ్యయనం చేస్తే మరిన్ని కొత్త అంశాలు బయటపడతాయి. యీ అంశాలు ముఖ్యంగా చలం రచనల చారిత్రక ప్రయోజనానికి సంబంధించినవి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మ్యూజింగ్స్‌ని *Authoritative*గా *Authenticate*గా తీసుకోకూడదు అనే సౌరిస్, పురాణంసుబ్రహ్మణ్య శర్మగార్ల అభిప్రాయంతో నేను యేకీభవించలేక పోతున్నాను. అవి *loud thinking - Stray thoughts* గా తీసుకున్నా వాటిలో *Seriousness* వుంది. యెందుకంటే చలం మొదటినించీను ***Serious Writer***. చివరికి వొక చిన్నవుత్తరం రాసినా చెబుతున్న విషయంపట్ల అది ఆవకాయ అయినా, ఆంధ్రుల స్వాతిశయమైనా, స్త్రీ స్వాతంత్ర్య సమన్య అయినా నిమగ్నత కనిపిస్తుంది. మ్యూజింగ్స్ *Serious* రచనలని చలమే చెప్పుకున్నాడు. కాబట్టి మ్యూజింగ్స్ ప్రాతిపదికగా చలం సంక్లిష్ట వ్యక్తిత్వాన్నీ, ప్రాపంచిక దృక్పధాన్నీ, సృజన తత్వాన్నీ పరిశీలించే ప్రయత్నంలో యెంతో ఔచిత్యం వుందని నేను భావిస్తున్నాను.

గ్రీకు సుఖవాదానికీ చలం ఆనందాన్వేషణకీ తేడావుంది. యీ తేడాని యింకా స్పష్టం చేయాలంటే హిందూ తాత్విక మూలాల వెలుగులో, యూంగ్ మనస్తత్వ సిద్ధాంతాల నేపథ్యంలో చలం సుఖ, లేదా ఆనందాన్వేషణా (సంకీర్ణ) దశలను విశ్లేషణాత్మకంగా పరిశీలించాల్సిన అవసరం వుందనుకుంటున్నాను..

యీ రచనలో చేసిన ప్రయత్నం వొక ప్రారంభం మాత్రమే

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1

కళాకారుడికి ముందున్న సమాజ చరిత్రా, అతను జీవించిన నాటి సమాజం లక్షణాలూ కళాకారుడి జీవితమూ, అతని చదువూ, అనుభవాలూ అతని ప్రాపంచిక దృక్పథాన్ని రూపొందిస్తాయి. అతని సృజనాత్మక వ్యక్తిత్వాన్ని నిర్ణయిస్తాయి. చివరకు అతను యెన్నుకొనే కళారూపాన్నికూడా ప్రభావితం చేస్తాయి. చలం సృజనాత్మక వ్యక్తిత్వాన్ని రూపొందించిన వివిధ వైయక్తిక, కౌటుంబిక, సామాజికాంశాల పరిశీలనమే యీ అధ్యాయం లక్ష్యం.

చలానికి ముందు

భారత దేశంలో ఆంగ్లేయుల పరిపాలన భారతదేశ ప్రజల జీవన విధానంలో యెన్నో మార్పులు తెచ్చింది. పాశ్చాత్య దేశాల్లో వచ్చిన పారిశ్రామిక విప్లవ ప్రభావం బ్రిటిష్ వలసాధిపత్యంలోని భారతదేశంపై యెక్కువగా ప్రసరించింది. ఐరోపియా నాగరికత, ఐరోపీయ సంస్కృతుల వ్యాప్తి యీ ప్రభావంలో భాగమే. ఐరోపీయ నాగరికత భారతదేశ ఆర్థిక వ్యవస్థలో గణనీయమైన నూతన పరిణామాలను కలిగించింది. ఐరోపీయ సంస్కృతి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భారతీయ సాంస్కృతిక జీవితంలో పునరుజ్జీవనానికి దోహదం చేసింది. బ్రిటీష్ పాలిత ప్రాంతాల్లో భారతీయ సాంస్కృతిక పునరుజ్జీవనోద్యమాలు పందొమ్మిదవ శతాబ్ది అంతటా సాగాయి.

'ఆధునిక భారతదేశపు పిత'గా ఖ్యాతి పొందిన రాజారామమోహనరాయ్ (1770-1833) భారత దేశంలో సంస్కరణోద్యమానికి మూల పురుషుడు. సాంస్కృతిక పునరుజ్జీవనోద్యమకారుడు. రాజారామమోహనరాయ్ విద్య, రాజకీయ, మత, సాంస్కృతిక రంగాల్లో సంస్కరణకు ప్రయత్నాలు చేశాడు. 1829లో సతీసహగమన నిషేధచట్టం అమలులోకి తీసుకు రాగలిగాడు. సంస్కరణోద్యమ వ్యాప్తికి రచనలు చేయడంలో, పత్రికలు స్థాపించడంలో, ఆంధ్ర దేశంలో వీరేశలింగం పంతులు వంటి సంస్కరణ తత్పరులకు మార్గ దర్శకుడయ్యాడు. భారతదేశ ప్రాచీన నాగరికత, నూత్న యూరప్ నాగరికతలమధ్య సమన్వయ మార్గానికి నిర్మాత అయ్యాడు.[1] రాజారామమోహన్‌రాయ్ కలిగించిన సంస్కరణ చైతన్య ప్రభావం వివిధ భారతీయ సాహిత్యాలపై పడింది.

ఆంధ్రదేశంలో సంస్కరణోద్యమం అనగానే వీరేశలింగం పంతులు, రఘుపతి వెంకటరత్నం నాయుడు, దేశిరాజు పెదబాపయ్య మొదలైనవారు గుర్తుకొస్తారు. వీరేశలింగం పంతులు క్రియాశీల చైతన్యం కలిగిన మానవతావాది. వీరేశలింగం పంతులు రాజమహేంద్రవరం కేంద్రంగా తెలుగు ప్రజలలో కొత్త ఆలోచనలని రేకెత్తించి కొత్త సంస్కార చైతన్యాన్ని కలిగించాడు. సాంఘిక దురాచారాల నిర్మూలనకోసం ప్రబోధాత్మక రచనలు చేశాడు. సాహిత్యం

---

1. *He poineered the path India was to follow in those critical days, when she stood divided between the East and the West, between her own ancient civilization and the new European civilization that had arrived with British rule."*
J.C. Ghosh. "Bengali literature.'
(London, Geofferey cumberlege, 1948)
P. No. 107.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సంఘ సంస్కరణానికి బలమైన ఆయుధంగా, ప్రధాన ప్రచార సాధనంగా శక్తివంతంగా పని చేస్తుందని గుర్తించిన వారిలో వీరేశలింగం పంతులు ఆద్యుడు.

సాహిత్యభాషగా తెలుగు వచనం ఆధునికమైంది. గిడుగు రామమూర్తి పంతులు మొదలయిన వారి కృషివల్లా, పత్రికల వ్యాప్తివల్లా ఈ ఆధునికత సాధ్యమైంది. ఆధునిక భాషకు సాహిత్యంలో సర్వ విధాలా స్థానం కల్పించిన మహారచయిత గురజాడ అప్పారావు పంతులు. భాషలోనే కాదు, వస్తువులోనూ గురజాడ వాస్తవికతకు పునాదులు వేశాడు.

తెలుగు సాహిత్యంలో, ప్రధానంగా వొక విచిత్రస్థితి కనిపిస్తుంది. గురజాడ సాహిత్యంలో ప్రారంభించిన వాస్తవికతా ధోరణి వారి తరువాత కొనసాగలేక పోయింది.

పాశ్చాత్య సాహిత్యంలో కాల్పనికవాదం (*Romanticism*) తరువాత వాస్తవికతా ధోరణి ప్రవేశించింది. కానీ తెలుగు సాహిత్యంలో వాస్తవికతా ధోరణి తరువాతే కాల్పనిక ధోరణి తలయెత్తింది. ఈ ధోరణి ప్రధానంగా భావకవిత్వంలో వ్యక్తమైంది. తదితర సాహిత్య ప్రక్రియల మీదా ప్రభావాన్ని చూపింది.

తెలుగు సాహిత్యంలో పునరుద్ధరణ సాహిత్యం వొపక్క తయారవుతున్నప్పుడే మరోపక్క కాల్పనికవాదంప్రభావంతోసాహిత్యం సృష్టింపబడుతూ వచ్చింది, కాల్పనిక సాహిత్యం సకల సంప్రదాయిక విలువల్ని ధ్వంసంచేసి వ్యక్తి స్వేచ్ఛకి పట్టంకట్టి, స్వేచ్ఛా ప్రణయ సిద్ధాంతాన్ని సమర్థించింది. నూతన వ్యవస్థను గూర్చి కలలుకంది. విప్లవాత్మకమైన భావాల వుప్పెనలా సాహిత్యంలో చొచ్చుకువచ్చింది.

చలం అవతరణ

ఇలా విరుద్ధ ధోరణుల మధ్య కాల్పనిక అతివాదిగా చలం తన నిజాయితీతో, నిష్కాపట్యంతో, స్త్రీ విముక్తికోసం నిజమైన హృదయావేదనతో యెక్కడా నిలవని, దేనినీ నమ్మని బలమైన అన్వేషణతో, ఆర్తితో, ప్రచండ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జలపాత సదృశ శైలితో సాహిత్య ప్రపంచంలో అవతరించాడు. "తన వుజ్వల రచనల కన్నా మహోజ్వలుడైన చలం"[3] తన తిరుగుబాటు కాంతులతో సమకాలీన తెలుగు యుగాన్ని దేదీప్యమానంగా వెలిగించాడు. తెలుగు ప్రజల ఆలోచనల్లో, సంస్కారంలో, జ్ఞాపకాల్లో వొక విడదీయరాని భాగంగా తయారయ్యాడు. సాహిత్యాన్ని, జీవితమంత సజీవంగా రక్తమాంసాలతో, జవ సత్వాలతో పరిపుష్టంగా తయారు చేశాడు. ప్రకృతి అగాధ సౌందర్య రహస్యాలకూ, యింద్రియసుఖ పారమ్యాలకూ, మానసాతీతమైన ఆనందానుభూతి లోకాలకూ, కళ్లు తెరిచే రచనలతో, చలం తెలుగు ప్రజల హృదయాలలో వొక కొత్త వుత్తేజాన్నీ, చైతన్యాన్నీ ప్రవేశపెట్టాడు.

> "చలం గుర్తించకపోవచ్చుకానీ, తెలుగు సాహిత్యం మీద, చలం ప్రభావం అపారంగా వుంది. చలమే లేకపోతే విశ్వనాథ సత్య నారాయణగారి కుళ్లు ఫ్యూడల్ చాతుర్వర్ణ్య భావాల దుర్గంధంతో తెలుగు సాహిత్యం యింకా కంపుకొడుతూ వుండేది. చలమే లేకపోతే జీవిత వాస్తవానికి దూరమయిన గాంధీయిజం లాంటి యేకుహనామానవతావాదమో తెలుగు సాహిత్యంలో రాజ్యం చేస్తుండేది."[3]

అంటూ చలం సాహిత్యం నిర్వర్తించిన చారిత్రక పాత్రలోని అభ్యుదయాంశాన్ని రాచమల్లు రామచంద్రారెడ్డి వంటి విమర్శకులు, సరిగ్గా గుర్తించి చాటారు.

సాహిత్య సంప్రదాయపు సంకుచిత పరిధుల్ని చెరపివేస్తూ, తెలుగు సాహిత్యంలో చలం కొత్త పోకడలు పోయాడు. సాహిత్య ప్రక్రియలకు కొత్తనడకలు నేర్పాడు. కొత్త సొబగులు కూర్చాడు. వచన సాహిత్యశాఖకు "మ్యూజింగ్స్",

---

2. వజీర్ రహ్మాన్, "ఎచటికి పోతావీరాత్రి", (విశాఖపట్నం, జవహర్ ప్రచురణ, ప్రథమ ముద్రణ, 1968), పు. 108.

3. రాచమల్లు రామచంద్రారెడ్డి, "సారస్వత వివేచన", (విజయవాడ, విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, ప్రథమ ముద్రణ, 1976), పు. 50.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"ప్రేమలేఖలు" వంటి కొత్త పూవులను పూయించాడు. తన మార్గంలో తనకు దీటెవ్వరూ లేరనిపించుకున్నాడు.

స్త్రీ పురుష సంబంధాలను గురించి మాట్లాడ్డమే తప్పుగా భావించే రోజుల్లో ఆయన వాటిని తీవ్రంగా పట్టించుకొంటూ, సమాజంలో ప్రతిఘటనను యెదుర్కుంటూ తరువాతి రచయితలకి తానే మార్గం సుగమం చేశాడు.

సమకాలీన రచయితలకన్నా భిన్నంగా, ఆలోచనలో, సృజనాత్మక రచనలో, జీవనవిధానంలో ప్రత్యేకత కలిగిన చలం ఆనాటి ఫ్యూడల్ భావాలను అధిగమించిన చైతన్యంతో సమాజంలోని వాస్తవ పరిస్థితులపట్లా, ముఖ్యంగా స్త్రీ నికృష్ట పరిస్థితులపట్లా మొదట భౌతిక దృక్పథంతో రచనలు చేశాడు. ఆనాటి సాహిత్యరంగంలో సమాజాన్ని తమ సృజనామూర్తిమత్వాలతో ప్రభావితం చేయగలిగిన ఆలోచనాశీలురలో చలం అగ్రగామిగా నిలుస్తాడు.

చలం జీవితం - వ్యక్తివికాసం

1894 మే 18 న కొమ్మూరి సాంబశివరావు, వెంకటసుబ్బమ్మ అనే దంపతులకు చలం మదరాసులో జన్మించాడు. చలం తాత గుడిపాటి వెంకట్రామయ్య[4] చలాన్ని దత్తతీసుకున్నాడు. అప్పటినుంచీ చలంయింటిపేరు గుడిపాటి అయ్యింది.

---

4. గుడిపాటి వెంకట్రామయ్య సర్వే డిపార్టుమెంటు, సెటిల్‌మెంటు డిపార్టుమెంటుల్లో పనిచేసి, సెటిల్‌మెంటు ఆఫీసరుగా రిటైర్డ్ అయ్యారు. దివాన్ బహదూర్‌కూడా అయ్యారు. సంపన్నులు. పూర్వాచార పరాయణులు. కృష్ణాజిల్లాలోని తోట్లవల్లూరు జమీకి రెసీవర్‌గాకూడా వున్నారు. పురాణ కాలక్షేపాలు, బ్రాహ్మణ సంతర్పణలతో కాలక్షేపం చేస్తూ వుండేవారు. రెసీవర్ పదవి అనంతరం రిటైర్డ్ అయ్యాక తెనాలిలోనే మకాం పెట్టారు. (తదితర వివరాలకు) గొర్రెపాటి వెంకటసుబ్బయ్య, "చలం జీవితం - సాహిత్యం" (విజయవాడ, దేశీ ప్రచురణ, ప్రథమ ముద్రణ, 1958), పు. 18.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"మొదలంటూ లేని ఈ సృష్టికైన ప్రథమ చలనం శూన్యంలో స్పందించి నప్పుడు పంచభూతాలతోపాటు అవ్యక్తంగా నేనూ జన్మించాను. ఈ లక్షన్నర కోటి ప్రాణులతో కలసి, కాంతికి, శబ్దానికి, స్పర్శకి, క్రమంగా స్పందించి, స్పందించి వ్యక్తిత్వాన్ని ప్రతిష్ఠించుకున్నాను"[౫] అని చలం తన ఆత్మకథ ప్రారంభంలో తన పుట్టుకనుగూర్చి తాత్వికంగా చెబుతాడు.

చలం పుట్టుకనుంచీ పార్శ్వపు తలనొప్పి (*Migraine*)[౬] వ్యాధితో బాధ పడుతూ వుండేవాడు. అందుచేత బాల్యంనుంచీ యెక్కువగా ఆటల్లో పాల్గొనేవాడు కాడు. చలానికి నలుగురు తమ్ముళ్ళు, నలుగురు చెల్లెళ్లు. తాతగారి ప్రభావంవల్ల చలం చిన్నప్పటినుంచీ దైవభక్తితో నైష్ఠికుడుగా వుండేవాడు. సంధ్యావందనం నిత్యం సక్రమంగా చేస్తూ, కులాచారాలు పాటిస్తూ, పూజాపునస్కారాలతోపాటు పురాణశ్రవణంకూడా చేస్తూ వుండేవాడు. బడికి నాగావేసి, పురాణ కాలక్షేపం చేసేవాడు. పౌరాణికులతో చర్చలు జరిపేవాడు. బాల్యంనుంచీ చలం తండ్రి ప్రేమ యెరుగడు. ఆ పసిమనస్సులోనే తండ్రిపట్ల ద్వేషం పేరుకుపోయింది. చలం తల్లిదండ్రులు చలాన్ని యేనాడూ ముద్దుచేసేవారుకాదు.

> "నా మొదటి జ్ఞాపకం అయిదేళ్ళప్పుడు మా నాన్న నన్నుకొట్టడం. రెండో జ్ఞాపకం ఆయన నన్ను కొట్టడం. మూడో జ్ఞాపకం మళ్ళీ కొట్టడం. ఇంతకన్నా కొడితే ఈ అర్భకుడు చచ్చిపోతాడేమోననే భయంతో ఆపేవాడు. ఆయన దేవుణ్ణి ఏదన్నా వరమడిగితే నిరంతరం వీణ్ణి కొట్టే వరమియ్యమని అడుగుతాడు. ఆ మధ్య ఓ సంవత్సరం ఆయనే చదువు చెపుతానని బడి మాన్పించాడు.

---

౫. చలం, "చలం" (తిరువన్నామలై, శ్రీ రమణస్థాన్ పబ్లికేషన్స్, మొదటి ముద్రణ, 1973), పు. ౬.

6. Migraine : A nervous disorder marked chiefly by severe recurrent headaches usually on one side only, with nausea,
Horage B. English and Avachamphey English, "A comprehensive Dictionary of psychological and pschoanalytical terms (Teronto, Longman's Green & co. 1959), P. 322.)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

> పాఠాలు చెప్పటమంటే—ప్రశ్నలడిగి కొట్టడం. మానాన్న అంటేనే ద్వేషం నాకు. ఆ నాన్ననించి వీలైనంత తప్పుకు తిరిగేవాణ్ణి. ఇంట్లో దాక్కునేవాణ్ణి. ఆ ద్వేషం జీవితమంతా నిలిచిపోయింది, ఈ నాటివరకు కూడ. ఆయన్ని "నాన్న "అనిగాని, ఇంకేమనిగాని పిలిచి ఎరుగను. అంత అసహ్యం. ఎంత కొట్టినా చాలుననిగాని, ఇంక చెయ్యననిగాని, భరించలేననిగాని నేను అనలేదు. ఊరికే ఏడుస్తాను బాధ భరించలేక. ఎంతసేపు అట్లా ఏడుస్తానో చూద్దామని ఆయన పంతంపట్టి కొట్టేవాడు. అట్లా ఇద్దరికీ జన్మవిరోధమేర్పడింది" 7

అని చలం తన ఆత్మకథలో రాసుకున్నాడు. చలం చిన్నతనమంతా అనారోగ్యంతో, తండ్రిపట్ల భయంతో, ద్వేషంతో గడిచింది. తల్లిదండ్రుల ప్రేమను చవిచూడలేకపోయాడు. అంత చిన్నవయసులోనే చలం మనసుపై పడిన ఆ కఠినతరమైన గాఢముద్ర తరువాత జీవితంలో ప్రేమకోసం, ప్రేమించి ప్రేమించబడగల ఆదర్శమూర్తులకోసం చలం అన్వేషణకు వొక కారణమైంది.

యెన్నటికీ పెళ్ళిచేసుకోగూడదనీ, పెద్దవాళ్ళు బలవంతాన చేసినా, పిల్లల్ని కనగూడదనీ, పిల్లల్ని కన్నా వాళ్ళను యేడ్పించగూడదనీ, వాళ్ళు యేడ్చినా యేమయినాసరే, వాళ్ళను కొట్టగూడదనీ, ఆ చిన్నతనంలోనే చలం ప్రతిజ్ఞలు తీసుకొన్నాడు. అవే ఆ తరువాత అతని 'బిడ్డల శిక్షణ' అనే రచనకూ, ప్రత్యేక పద్ధతిలో అతని పిల్లల పెంపకానికీ కారణమయ్యాయి.

చలం భూస్వామ్య సాంప్రదాయిక బ్రాహ్మణ కుటుంబ వాతావరణంలో పెరిగాడు. చిన్నతనంలోనే తోట్లవల్లూరులో వున్నప్పుడు అక్కడి జమీ

---

7. చలం, "చలం", (తిరువన్నామలై, శ్రీ రమణస్థాన్ పబ్లికేషన్స్, మొదటి ముద్రణ, 1973), పు 12,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వైభవాన్ని తాను అనుభవించాడు. గుఱ్ఱాలూ, యేనుగులూ, నౌకర్లు, తోటలూ, యిసుకలంకలూ, అతనిలో స్వాతిశయానికీ, కాల్పనికతకీ పునాదులువేశాయి.[8]

అనారోగ్యకారణంగా, చలానికి బళ్లో పాఠాలు సరిగా చదవగల స్థిమితమూ, టీచర్లు చెప్పేది వినగల దార్ఢ్యమూ వుండేది గాదు. పరీక్షలప్పుడు జబ్బులు చేసి, పరీక్షలు తప్పి, టీచర్లకు ఆశ్చర్యం కలిగించేవాడు.[9] ఎవరన్నా మిత్రులు ఆతన్ని బలవంతాన బడికి లాక్కు పోయేవారు. వీలయినప్పుడల్లా బడి యెగ్గొట్టి, తండ్రి చెప్పే చదువు నుంచీ తప్పించుకొనీ, అమ్మమ్మ వెనక కూచునీ, ఆమె చుట్టుపక్కల వాళ్ళకు ప్రతిరోజూ చెప్పే భారతాన్ని చలం వినేవాడు. చలం తన స్కూలు జీవితంలో కూడా నిష్కారణమైన సహవాసుల ద్వేషానికీ, అసహనానికీ గురైనట్టు చెప్పుకున్నాడు.[10] చిన్నప్పటినుంచీ చలానికి ఆడపిల్లలతో యెక్కువ స్నేహం

8. "మేము ఆవూరికి *Princes*. గుఱ్ఱాలు, ఏనుగులు, నౌకర్లు. కృష్ణా నది. దాని వొడ్డున తోటలు; ఇసికలంకలు. అలంకల్లో అడవులు. మా ఇంటి ముందే కోట. దాని వెనక అందమైన తోట. ఆ కోట ఎన్ని అంతస్తులో! పై అంతస్తులన్నీ మూసి వుండేవి. జనంలేని ఆగదుల్లో కూచుని ఎన్ని కలలు కనేవాణ్ణో."
చలం, "చలం" (తిరువన్నామలై, శ్రీ రమణస్థాన్ పబ్లికేషన్స్, మొదటి ముద్రణ. 1973), పు. 16.

9. చలం, "చలం", (తిరువన్నామలై, శ్రీరమణస్థాన్ పబ్లికేషన్స్, మొదటి ముద్రణ, 1973), పు. 14.

10. "బళ్లో నాస్నేహితులకి నన్నుచూడగానే అవ్యాజమైన నిష్కారణమైన అయిష్టం. నన్ను నా తోవన వొదిలేవారు కొం రు. కొందరు మాత్రం నన్ను వీలైనపుడల్లా తిట్టాలని, తన్నాలని ప్రయత్నించేవారు. నా మొహంలోనో, నాజాతకంలోనో జనద్వేషానికి గురి కావాలని వుంది గావును అనుకుంటాను ఈనాడు కూడా...."
చలం, "చలం", (తిరువన్నామలై, శ్రీరమణస్థాన్ పబ్లికేషన్స్, మొదటి ముద్రణ, 1973), పు. 18.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వుండేది. బాల్యం నుంచే వాళ్లపట్ల అభిమానాలు చూపడమూ, వాళ్ల అభిమానాన్ని పొందడమూ వుండేది. విరహబాధలు పడడం కూడా జరిగేది. హైస్కూల్లో తన పన్నెండవ యేట వొక అమ్మాయికి ప్రేమలేఖకూడా రాశాడు. చలం బాల్యప్రేమ (*Calf Love*) ను గురించిన స్మృతులు మనం ''మ్యూజింగ్స్'' ప్రథమ భాగంలో చూడవచ్చు.[11] ఆడపిల్లలతో ఆయనకున్న ఆ స్నేహాలు, ప్రేమలుగా మారి, ఆయన జీవితంలో యధార్థ సంఘటనలుగా చోటు చేసుకొన్నాయి. ''మ్యూజింగ్స్'', ''ప్రేమలేఖలు'', కొన్ని కథలలో యెదురయ్యే వ్యక్తులూ, పాత్రలూ ఆయన జీవితంలో ఆయనకు తారసపడిన వారే.

బాల్యంలో చలానికి చదువుపట్ల పెద్ద వుత్సాహం వుండక పోవడానికి కారణాలు : అతని అనారోగ్యం, తల్లిదండ్రుల నిర్లక్ష్యం, సహవాసుల అసహన భావన. ఆడపిల్లల స్నేహంలో కొంత శాంతీ, ఆనందమూ, కలలు కనడంలో వొక కాల్పనిక ఆవేశమూ ఆనాటినుంచే చలానికి అనుభవంలోకి వచ్చాయి.[12]

వున్నత పాఠశాలలో చదివే రోజుల్లోనే, చలం యింట్లోనే రామాయణ భారత భాగవతాదులేకాకుండా ఆంధ్రప్రచారిణీ గ్రంథమాల ప్రచురణలూ, వేదం

---

11. "అవును అట్లానే వుండేది, — ఐ మొదటిసారి నాకళ్ళ పడ్డప్పుడు చిన్నది — యింకా పన్నెండేళ్ళు లేవు. అప్పటికే రెండు మాటలు, మాట్లాడగానే "ఇన్నేళ్లెక్కడ దాక్కున్నావు నాకు కనపడక? అన్నాను...." చలం, "మ్యూజింగ్స్", (హైదరాబాదు, చలం సాహితి, 1976), పు. 9.

12. ''ఎదుగుతున్న ఆడపిల్లలతో ఆటలతో, సరసాలతో, నాటకాలతోనే గడిచింది ఆ కాలం. చిన్నప్పటి నుంచి దూరంగా వుండే నా బాల మిత్రురాళ్ల కోసం ఏడ్చేవాణ్ణి. డాబామీద వొంటరిగా పడుకుని, తేలిపోయే మేఘాలని చూస్తూ ఉత్తరంగా పోతున్నారు గదా! నా వేదనని, విరహాన్ని, మా రమణికి వినిపించరా? అని బిగ్గరగా పిల్చేవాణ్ణి".
చలం, ''చలం'', (తిరువమన్నామలై, శ్రీ రమణస్థాన్ పబ్లికేషన్స్, మొదటి ముద్రణ, 1978), పు. 21.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వేంకటరాయశాస్త్రి గారి గ్రంథాలూ, ప్రాచీన అధునాతన గ్రంథాలూ అధికంగా చదివాడు.

అప్పట్లో చలానికి ప్రతాపరుద్రీయం, కన్యాశుల్కం అభిమాన నాటకాలు. యీరెంటిలోనూ వేషాలు వేస్తూ వుండేవాడు. తానే కొన్ని నాటకాలు రాస్తూ, ప్రదర్శింప జేస్తూ వుండేవాడు.

ఫోర్తు ఫారం చదివేరోజుల్లో(1909)నే,చలం హెన్రీవుడ్ నవల అనువాదం ప్రారంభించాడు. ఆంధ్ర ప్రచారిణీ గ్రంథమాల వారిని ప్రచురించమని అడిగితే వారు కొన్ని పేజీలు పంపమని, చూసి, ''ఎవరో పెద్ద రచయిత పంపారనుకొని, చాలా బావుంది. ఆ పుస్తకమంతా పంపమన్నారు.''[13] అట్లా యీ ప్రథమరచన తన బావ మీద ద్వేషం మూలంగా ప్రారంభమైనట్టు చలం తన ఆత్మకథలో చెప్పుకున్నాడు.[14] చలం మొదటి రచన కావ్యభాషా శైలిలో సాగింది. అప్పటికీ తెలుగు సాహిత్యంలో వచనం కావ్యశైలి నిగళాల నుంచీ విడివడలేదు.

1911 లో స్కూల్ ఫైనల్ చదివే నాటికే పెద్దల బలవంతంతో చలానికి పెళ్ళి అయ్యింది.[15] చలం భార్యపేరు రంగనాయకమ్మ. ఆమె బెజవాడ

---

13. చలం, "చలం", (తిరువన్నామలై, శ్రీరమణస్థాన్ పబ్లికేషన్స్. మొదటి ముద్రణ, 1973), పు. 18.

14. "నేనేమీ చెయ్యలేని నా బావమీది కోపమే అంతర్భూతంగా నాకథల్లో పలికిందేమో? సంఘాన్ని ఏం చేయలేక నాలోని కోపాన్నంతా ఆకథల్లో వొలక పోసినట్టున్నాను.''
చలం, ''చలం'' (తిరువన్నామలై, శ్రీరమణస్థాన్ పబ్లికేషన్స్, మొదటి ముద్రణ 1973), పు. 19

15. "ఇంతలో నాపెళ్లి దగ్గరికి వొచ్చింది. కారణం లేకుండానే నాకు పెళ్లి అంటే అయిష్టం. అదిగాక అప్పటికే నాకు ముగ్గురు చిన్న పిల్లలమీద ప్రేమ. కుల వివాహ పట్టింపులవల్ల చేసుకోలేను. వాళ్ళతో కలిసి వుండటానికి వీల్లేదు. ఎంతో బాధపడుతున్నాను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వాస్తవ్యులైన ఉప్పులూరి రామశేషయ్యగారి తృతీయ సంతానం. ఆమె యిద్దరు సోదరీమణుల పేర్లు రంగనాయకమ్మలే. చలం తన భార్యని 'T' అని పిలిచేవాడు. 1911 లో స్కూల్ ఫైనల్ పరీక్ష అయ్యాక కాకినాడ, పిఠాపురం మహారాజా వారి కాలేజీలో చలం ప్రవేశించాడు. అప్పటి కాలేజీ ప్రిన్సిపాల్ రఘుపతి వెంకటరత్నం నాయుడు. ఆయన బ్రహ్మ సమాజానికి మూలస్తంభంలాంటి వాడు. పిఠాపురంరాజు సహాయంతో, ఆయన యెన్నో సంస్థలను యేర్పాటు చేశాడు. ఆంధ్రదేశంలో అప్పట్లో 1875 లో దామోదరయ్య ప్రోత్సాహంవల్ల ఐందరులోనూ, 1878లో వారణాసి రామబ్రహ్మం ప్రయత్నంవల్ల బాపట్లలోనూ, వీరేశలింగం కృషివల్ల రాజమండ్రిలోనూ, నాయుడుగారి కృషివల్ల కాకినాడలోనూ బ్రహ్మ సమాజ మందిరాలు వెలిసాయి.

ఆంధ్ర దేశంలో బ్రహ్మ సమాజ ప్రభావం అందులో వున్న అప్పటి సభ్యుల వల్ల త్వరితంగా ప్రసరించింది. యీశ్వర కారుణ్యం వ్యక్తమయ్యే విధంగా గంభీరమైన వుపన్యాసాలివ్వడం, ప్రార్థనా గీతాలు పాడడం, కుల తత్వాలనూ, మూఢ సాంఘికాచారాలనూ, కట్టు బాట్లనూ, అస్పృశ్యతనూ, వేశ్యా వృత్తినీ, యెదిరిస్తూ వారు చిత్త శుద్ధితో, క్రమ నైతిక నిష్ఠతో వుద్యమాన్ని నడపడం, చలాన్ని యెక్కువగా ప్రభావితం చేసింది. చలంతో బాటూ దేవులపల్లి కృష్ణశాస్త్రి లాంటి వ్యక్తులు కూడా ఆ ప్రభావానికి లోనై సభ్యులుగా చేరారు. కృష్ణశాస్త్రి బ్రహ్మ సమాజ ప్రార్థనా గీతాలు రాసేవాడు. చలం 'ధర్మ సాధని', 'బ్రహ్మ మెసెంజర్' మొదలయిన పత్రికల్లో వ్యాసాలు రాసేవాడు.[16] కృష్ణ శాస్త్రి బ్రహ్మ సమాజానికి వొక కొత్త వన్నె తెచ్చాడని చలం పేర్కొన్నాడు.

గుంజుకున్నాను. అప్పటికింకా 16 ఏళ్ళు లేవునాకు.... నాకు పెళ్లి వొద్దని గోలపెట్టాను. పారిపోదామనుకొన్నాను. ఇల్లు కదలని వాడిని, సుకుమారిని, అర్భకుణ్ని, అనారోగ్యుణ్ని, నేనెక్కడికి పోగలను?"

చలం, ''చలం'', (తిరువన్నామలై, శ్రీ రమణస్థాన్ పబ్లికేషన్స్, మొదటి ముద్రణ, 1978). పు. 24.

16. చలం, "ధర్మ సాధన," (గుంటూరు, అరుణా పబ్లికేషన్స్, 1977).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కృష్ణ శాస్త్రి రూపం, వుత్సాహం, అతని కవిత్వ ధోరణి అన్నీ బ్రహ్మ మత వ్యాప్తికి తోడ్పడ్డాయి. స్త్రీ పురుష భేదం లేకుండా, రోడ్ల వెంబడి సంకీర్తనలు చేస్తూ బ్రహ్మ సమాజికులు వెళ్ళే వాళ్ళు. ఆ వుత్సాహ సంరంభాన్ని వర్ణిస్తూ చలం "పాటల అందం అంతా శాస్త్రిదే. వుద్రేకమంతా చలానిదే. నాయుడుగారి సెర్మన్స్, చలం సెర్మన్స్, ప్రార్థనలు, మొదలైన వాటిల్లోనిఐడియాస్‌తో కృష్ణ శాస్త్రి పాటలల్లేవాడు" అంటాడు.[17]

బ్రహ్మ సమాజికులు చేపట్టిన సంస్కరణ వుద్యమాలు అన్నిటికీ గొప్ప ప్రతిఘటన యెదురయ్యింది. కానీ చలం, కృష్ణశాస్త్రి, రామ్మూర్తి, ప్రకాశ రాయడు మొదలైన వుత్సాహ పరులైన యువకుల కృషి దాని ఖ్యాతిని యినుమడింప జేసింది.

చలం బ్రహ్మ సమాజం ప్రభావానికి యెలా లోనయ్యాడో, అతన్ని యెక్కువ ఆకర్షించిందేమిటో తన ఆత్మ కథలో వివరంగా చెప్పుకొన్నాడు.[18] కాకినాడ కళాశాల విద్యార్థిగా, వుపాధ్యాయుడుగా, బ్రహ్మ సమాజ సభ్యుడుగా, కార్యదర్శిగా చలానికి, రఘుపతి వెంకటరత్నం నాయుడుతో సాన్నిహిత్యం యెక్కువయింది. ఆయన వుదార గుణం, కారుణ్యం, యీశ్వర భక్తి, చలం జీవితాన్ని అప్పట్లో యెంతో ప్రభావితం చేశాయి. "రఘుపతి వెంకటరత్నం గారంటే నాకు భక్తి, ప్రేమ, గౌరవం. ఆయన వల్ల నా జీవితం నైతికంగా, ఆధ్యాత్మికంగా, చాలా *influence* అయింది"[19] అంటాడు చలం.

---

17. చలం, "చలం మిత్రులు," (తిరువన్నామలై, శ్రీరమణ స్థాన్ పబ్లికేషన్స్, మొదటి ముద్రణ, 1977), పు. 77.

18. చలం, "చలం," (తిరువన్నామలై, శ్రీ రమణ స్థాన్ పబ్లికేషన్స్, మొదటి ముద్రణ, 1973), పు. 35.

19. "నేను కాకినాడ కాలేజీలో చేరి బ్రహ్మ సమాజ ప్రార్థనలని చూడగానే, నాకు చాలా సహజమైన చోటుకి వొచ్చినట్లు అనిపించింది. ఈశ్వరుడంటే యితను. అతనిని పూజించడమంటే ఇది అని నాలోపల నాటుకుపోయింది. ఆ బ్రహ్మ సమాజ సభికులు చేసిన

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బ్రహ్మ సమాజంలో వున్నప్పుడు, కాకినాడ కళాశాల సహ విద్యార్థి ప్రకాశ రాయడు చలానికి చాలా సన్నిహిత మిత్రుడిగా వుండేవాడు. కాలేజీ హాస్టల్లో యిద్దరూ వొకే రూములోనే వుండేవారు. యిద్దరికీ రఘుపతి వెంకటరత్నం నాయుని చూస్తే చాలా ప్రేమ.[20] హాస్టల్లో వుంటున్నప్పుడే ప్రకాశ రాయడు కుల తత్వానికి అతీతంగా చలంతో కలిసి ఆలోచించేవాడు. వీరు ఇద్దరు తమ ప్రవర్తనతో విద్యార్థులందరిలోనూ ప్రత్యేకంగా కనిపించేవారు.

చలం బి.ఏ. పట్టభద్రుడు కాగానే రఘుపతి వెంకటరత్నం నాయుడు తన కళాశాలలో చలాన్ని ట్యూటర్‌గా చేర్చుకొన్నాడు. దానితో చలం బ్రహ్మ సమాజ కార్యక్రమాలు తీవ్రతరమయ్యాయి. యీశ్వర భక్తి, మానవ సౌభ్రాతృత్వం - యివి రెండూ చలాన్ని గట్టిగా ఆకర్షించాయి. చలం, ఆయన మిత్రులు బ్రహ్మ సమాజంలో అతివాదులుగా చలామణీ అయ్యేవారు. చలం యజ్ఞోపవీతం తీసివేస్తే, భార్య రంగనాయకమ్మ మంగళసూత్రం తీసివేసి తన పేరు మాలతీ బాయిగా మార్చుకొంది. రంగనాయకమ్మ చలాన్ని అన్ని

త్యాగాలు, వాళ్ళ సత్య దీక్ష, వాళ్ళ భ్రాతృప్రేమ నాకు తెలీకుండానే నన్ను ఎంతో ఆకర్షించాయి. హిందువుల అబద్ధం, మోసం, క్రౌర్యం, బాల్య వివాహాలు, నిర్బంధ వైధవ్యం, ఇవన్నీ నన్ను ఎంతో కలత పెట్టాయి. పసుపు ముద్దల్ని, రాళ్లని, పటాల్ని దేవుళ్లు అనుకొని పూజ చెయ్యటం హైన్య మనిపించింది. నాకు నీతి వర్తన మీద పట్టుదల ఎక్కువైంది"
చలం, "చలం," (తిరువన్నామలై, శ్రీ రమణస్థాన్ పబ్లికేషన్స్, మొదటి ముద్రణ, 1973), పు. 31.

20. ''కాలేజీలో కలుసుకోగానే మేమిద్దరం ఏకమని గ్రహించాం. హాస్టల్లో కూడా ఒక రూమ్‌లోనే వుండే వాళ్ళం. నేను నైట్ ప్రేయర్స్ మీటింగ్స్ చదువు తూండే అతను కూడా వస్తూండే వాడు. ఇద్దరికి వెంకటరత్నంగారిని చూస్తే గొప్ప ప్రేమ.'' చలం, ''చలం మిత్రులు,'' (తిరువన్నామలై, రమణస్థాన్ పబ్లికేషన్స్, మొదటి ముద్రణ, 1977); పు. 27.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విధాలా అనుసరించింది. తన స్త్రీ స్వేచ్ఛా యజ్ఞాన్ని చలం మొదట తన జీవితం నుంచే ఆరంభించాడు. రంగనాయకమ్మ అత్తవారింట్లో రకరకాల దాసీపనుల్ని చేయటాన్ని మాన్పించాడు. యింటికి కొంత దూరంలో వున్న తోటలో బాడ్మింటను కోర్టు పెట్టి ప్రతి సాయంత్రం చలం, చలం తమ్ముళ్ళూ, చెల్లెళ్ళూ, రంగనాయకమ్మ వెళ్ళి ఆడేవారు. సాయంత్రాలు వాళ్ళట్లా వాహ్యాళి పోతున్నట్లు, బ్యాట్లు పట్టుకు వెళ్తుంటే, యిళ్ళలో వాళ్ళందరూ వాకిళ్ళ ముందు నిలబడి వాళ్ళను వింతగా చూసేవారు కొందరు ధైర్యం చేసి తిట్టేవారు. కొందరు వాకిళ్ళలోనే వుమ్మేసేవారు. యివన్నీ చలానికి బ్రహ్మ సమాజం పై వున్న పట్టుని పెంచాయే కాని, సడలించలేకపోయాయి. స్త్రీ స్వాతంత్ర్యాన్ని కోరి, కుల చిహ్నాలు తీసివేసుకొని, విగ్రహారాధన తిరస్కరించి, స్వచ్ఛమైన బ్రహ్మ సమాజకుడుగా మారిన చలం, తరువాత తన జీవితంలో తటస్థించిన వొక ప్రేమ విషయంపట్ల తనలో రగుల్కొన్న, నైతికానైతిక మీమాంస కారణంగా బ్రహ్మ సమాజాన్ని వదిలివేశాడు. చలం జీవితంలో రత్నమ్మ [21] ప్రవేశం చలంలో యీ మార్పుకు కారణమైంది. చలాని కున్న శృంగార వాంఛ వొక్క స్త్రీతో అతన్ని తృప్తి పడ నివ్వ లేదు. కొత్త శృంగార సంబంధాల కోసం వెంట వెంటనే అన్వేషించేవాడు.[22]

---

21. రత్నమ్మ : రత్నమ్మ చలం మిత్రుడు రామ్మూర్తి మరదలు. చలం వద్ద పాఠాలు చెప్పించు కొంటూ వుండేది. వారిద్దరి మధ్యా పరస్పరమైన ఆకర్షణ బయల్దేరింది. దాన్నించీ యిద్దరూ బయట పడాలని ప్రయత్నించీ విఫలమయ్యారు. రామ్మూర్తి రత్నమ్మ విషయంలో చాలా బాధకు గురి అయ్యాడు. రత్నమ్మ విషయంగా రామ్మూర్తి చలానికి కొంత దూరమైనా చలంలోని నిజాయితీకి చలించి, త్వరలోనే అతి దగ్గరి వాడయ్యాడు.

22. "ఎంత ప్రయత్నించీ శృంగార వాంఛని ఈనాటి వరకూ జయించ లేక పోయినాను. అదే లేకపోతే నేను ఎందుకు బ్రతికి? స్త్రీతో కొన్నాళ్ళు స్నేహమయితే, మాలోని శృంగార భావం పాతబడి, ఇంక నన్ను ఆకర్షించడం మానేసేది. అప్పుడు యింకో కొత్త శృంగార సంబంధం కోసం కొట్టుకొనే వాణ్ణి. ఇది గొప్ప ప్రేమ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చలానికి వో ఆదర్శ స్త్రీ స్వరూపం యెప్పుడూ మనసులో మెదులుతూ వుండేది.

"లోపరహితమైన ఈభూమి *Limitations*ని మించి సంచరించే ఓ స్త్రీ నాతో మెలుగుతో వుండేది. ఆమె నా స్వప్నచారిణి. ఆమె ఈ భూమి మీద అలభ్యమని తెలుసు. అందుకనే నేను ప్రయత్నించి, ఉన్నతుణ్ణయి, ఆమెని అందుకోవాలని చూసేవాణ్ణి. నేను వాంఛించే వెలుగు, వైశాల్యం అన్నీ ఆమెలో నాకు లభ్యమౌతాయని ఆశపడేవాణ్ణి. ఎక్కడ ? ఎక్కడ ? అనే నా అన్వేషణ నన్ను ఆవరించింది."[23]

యీ విధమైన ఆదర్శ స్త్రీ స్వరూపాన్ని వూహించుకొని, విరహపడుతూ, కలలుకనే స్వభావం చలానికి వుండేది. రంగనాయకమ్మకు బాధ అయినా, మరిదేనిలోనూ తనకు సుఖం, అర్థం కనిపించడంలేదని, యీ ప్రేమ వ్యవహారం అనివార్యమైందనీ చలం బాధపడేవాడు. పెళ్లిలోనూ, స్త్రీ పురుష సంబంధాల్లోనూ కల నీతి, అవినీతులపై గట్టిసందేహాలు అప్పుడే చలంలో కలిగాయి. స్త్రీని తలచుకుంటే పాపం. కానీ, ఆమెనే పెళ్లి చేసుకొంటే, ఆక్షణాన్నించీ ఆమె దేహాన్ని యేమి చేసుకొన్నా అది పవిత్రం. భార్యతోలేని పాపం, యింకొక స్త్రీతో పాపం యెట్లా అయింది ? యింత ఆనందకరమైంది పాపమా ? అనే ప్రశ్నలూ, సందేహాలూ చలంలో చెలరేగాయి. క్రమంగా యీ సందేహాలవల్ల చలం మనస్సు బ్రహ్మ సమాజ నిబంధనలకు యెదురుతిరిగింది. యీశ్వరుడిపై సందేహాలు బయలుదేరాయి. యీశ్వరుడి వునికి, సృష్టి గురించిన ఆలోచనలు తలెత్తాయి. ఆ విధంగా చలం జీవితంలో యేర్పడిన నైతిక సమస్య చలాన్ని బ్రహ్మ సమాజం

కాదు. ఉత్త కామమూ కాదు. పసితనం నుంచి నాకు అన్నేళ్ళుగా ఈ వాంఛలు వుంటూనే వుండేవి. ఎంతో విరహ పడేవాణ్ణి. అవే కలలు."

చలం, "చలం" (తిరువన్నామలై, శ్రీరమణస్థాన్ పబ్లికేషన్స్, మొదటి ముద్రణ 1973), పు. 48.

23. చలం, ''చలం'', (తిరువన్నామలై, శ్రీరమణస్థాన్ పబ్లికేషన్స్, మొదటి ముద్రణ, 1973), పు. 48.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నుంచి దూరం చేసి, సందేహాలలో, వైరుధ్యాల సంఘర్షణలో ఆతన్ని అమిత వ్యధకు గురిచేసింది.[24]

చలంలో స్త్రీ నికృష్ట పరిస్థితులపట్ల కారుణ్యాన్నీ, అమిత వేదననూ, రేకెత్తించిన సంఘటన వొకటి ఆయన చదువుకొనేరోజుల్లోనే జరిగింది. చలం పెద్ద చెల్లెలికి యుక్త వయసు రాగానే భర్తపట్ల ఆమె కిష్టం లేకున్నా శోభనం యేర్పాటు చేశారు. చలం తన నిరసనను తెలిపినా పెద్దలందరూ పట్టుబట్టడంతో ఆమె ఆరాత్రి ఆమె భర్త కాముకతకు బలయింది. రాత్రి యేమన్నా గోల జరుగుతుం దేమోనని చలం తెల్లవార్లూ మేలుకొని చూశాడు. అప్పుడే చలంలో తరతరాలుగా మగవాడి ఆధిక్యం, అహంకారాల కింద నలిగిపోతున్న స్త్రీ జాతి స్వేచ్ఛా సౌకు మార్యాలపట్ల అపారమైన కరుణ వుద్భవించింది. ఆ హృదయ విదారక దృశ్యం చలం తరువాత తన జీవితకాలంలో జరిపిన స్త్రీ విమోచనా సంగ్రామానికి ప్రేరణ అయింది.

కాకినాడ నుంచీ చలం రాజమండ్రికి ట్రెయినింగుకు వెళ్లాడు. 1919లో ఎల్. టి. చదవాలని వీరేశలింగంగారి ఆనందగార్డెన్స్‌లోకి ప్రవేశించాడు. చలం వదిన అయిన రంగనాయకమ్మ అప్పటికే వితంతువు. ఆమెను అక్కడకు రప్పించి, ప్రైవేటు చెప్పి చలం స్వయంగా వీరేశలింగం హైస్కూల్లో అయిదవ తరగతిలో చేర్పించాడు.

రాజమండ్రిలో చలాన్ని చూసిన సనాతనపరులు దూర దూరంగా జరిగారు. వూరి బయట వితంతు శరణాలయం తోటలో చలం బతకవలసి

---

24. "బ్రహ్మ సమాజంలో ఉన్నన్నాళ్లు ఈ ప్రపంచంపైన ఏ ప్రశ్నా రాలేదు. దయామయుడైన యీశ్వరుడి లోకంలో యిన్ని అక్రమాలుఎందుకున్నాయని ప్రశ్నేంలేదు నామనసుకి. ఇప్పుడు నా జీవితంలో నైతిక సమస్యలు ఏర్పడేటప్పటికి ఈశ్వరునిపై ప్రశ్నలు బయలు దేరాయి."
చలం, "చలం", (తిరువన్నామలై, శ్రీరమణస్థాన్ పబ్లికేషన్స్, మొదటి ముద్రణ, 1973), పు. 60.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వచ్చింది. చావు పుట్టుకలు, సృష్టి రహస్యం, పాప పుణ్యాలు మొదలైన వాటి గురించి తర్కిస్తూ వేదనలో, ఆలోచనలో యెక్కువకాలం గడిపేవాడు.

చలం మొదటి సంతానమైన రవికి అప్పటికి మూడు సంవత్సరాలవయసు. రాజమండ్రిలో వూరికి దూరంగా, కంచుమర్తివారి బంగళాలో రవితోపాటు వుండ వలసివచ్చింది. కానీ తరువాత అక్కడ వుండడం కూడా కష్టమై పట్టణానికి ఆనుకొని వున్న మాలపల్లిలో,వొక కుటీరంలో కాలం గడుపుతూ వచ్చారు. అట్లా అప్పటినుంచిచలం సమాజంనుంచీ వెలివీ,ప్రతిఘటననూ యెదుర్కోవలసివచ్చింది. రవి బాల్యంలోనే ప్రతిభావంతుడుగా కనిపించేవాడు. యేడవయేటనుంచే రవి గుండె జబ్బుతో బాధపడేవాడు. రవి ఆరోగ్యం కోసం చలం యెన్నోప్రదేశాలు తిరిగాడు. రవి కోసం తన నియమాలను వదలుకొని జపాలూ,శాంతులూ చేశాడు కానీ మేజర్ నాయుడు[25] లాంటి పేరుమోసిన డాక్టర్లు కూడా తమ అశక్తతను వ్యక్తీకరించి నప్పుడు చలంలో ఆవేదన అనంతమైంది. ''ఈశ్వరా! మాపట్ల నువ్వు వున్నావని ధైర్యంతో సత్యానికి లోకాన్ని ధిక్కరించి ఏకాకులమై నిలిచాం. నువ్వు వొది లావా మమ్మల్ని.నువ్వు లేవు - వుంటే ఇట్లా వొదలవు మమ్మల్ని''[26] అని ఆక్రోశించాడు చలం. 1929 లో రవి మరణించాడు. రవి మరణంతో చలంలో నిరీశ్వరవాదం తలెత్తింది. చలం జీవితంలో రవి మరణం గొప్పగాయం. రవి జబ్బుతో వున్నప్పుడు అతనితో గడిపిన ఆరేళ్ల వ్యథాత్మక జీవితం పూర్తి

---

25. మేజర్‌నాయుడు : - హైదరాబాదు మిలటరీ హాస్పిటల్లో ప్రసిద్ధి పొందిన డాక్టర్. చలం చదువుకొంటున్నప్పుడు వీరేశలింగం పంతులువద్ద ఆశ్రితగా వున్న అబ్బుత్త ఆశ్రమంలో కొన్నాళ్లు వున్నాడు. అబ్బుత్తకు పేరు మోసిన వ్యక్తు లెందరో పరిచయం. వారిలో మేజర్‌నాయుడు కూడా వొకడు.

26. చలం, "చలం" (తిరువన్నామలై, శ్రీరమణస్థాన్ పబ్లికేషన్స్, మొదటి ముద్రణ, 1978), పు. 157.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వేదనతో నిండిపోకుండా రవికీ - చలానికీ మధ్య ప్రేమైక మూర్తిగా వొయ్యి (డాక్టర్ రంగనాయకమ్మ-చలం వదిన)[27] రక్షణగా నిలిచింది.

1919 రాజమండ్రిలో ఉపాధ్యాయ శిక్షణ ముగించుకొని హోస్పేటలోని మున్సిపల్ హైస్కూల్లో చలం ప్రధానోపాధ్యాయుడుగా చేరాడు. కార్యవర్గంతో కుదరక కొద్దికాలంలోనే మానివేశాడు. ఆ తరువాతి కాలంలో ఉద్యోగరీత్యా చలం ఆంధ్రదేశమంతటా పర్యటించాడు, వుపాధ్యాయుడుగా, శిక్షణ పాఠశాల వుపాధ్యాయుడుగా, పాఠశాల పర్యవేక్షకుడుగా తెనాలి, గుంటూరు, నర్సరావుపేట, బెజవాడ, కనిగిరి, విశాఖపట్టణం, ఏలూరు, భీమునిపట్నం, నూజివీడు మొదలైన ప్రదేశాలలో పనిచేశాడు. యీ కాలంలోనే హెవలిక్ యెల్లిస్, బోచ్ మొదలైనవారు సెక్స్ సైకాలజీ, సెక్స్ లవ్ పైన రాసిన పుస్తకాలను చలం చదివాడు, చలంలో అంతవరకూ వున్న యెన్నో సందేహాలు విడిపోయాయి. మాటర్ లింక్ రచనలుకూడా ఆ కాలంలోనే చలం చదివాడు.

చలం మొదటి నవల 'శశిరేఖ'పై థామస్ హార్డీ 'టెస్' ప్రభావం, 'దైవమిచ్చిన భార్య'పై వెల్స్, హెల్ కెయిన్‌ల 'పాషనేట్ ఫ్రెండ్స్', 'వుమెన్ దా గివెస్ట్‌మి' ప్రభావాలు కనిపిస్తాయి. చలం చాలా రష్యన్, ఆంగ్ల యేకాంకిలను కూడా అనువదించాడు.[28] హెచ్. జీ. వెల్స్, డి. హెచ్. లారెన్స్, మపాసా, మామ్ మొదలైన వారి కథల్లో లాగా చలం కథల్లో ప్రారంభ, నిర్వహణ, ముగింపులు వుండడం, విమర్శకులు గుర్తించారు. ఫ్రెంచి నవలా రచయిత మార్షల్ ప్రౌస్ట్, జర్మన్ నవలా రచయిత డబ్ల్యున్ హెర్మిన్ మొదలైన వారి ప్రభావం కూడా ఆయన మీదవుంది. ఇబ్సన్, షా, రస్సెల్ మొదలైన వారి రచనలూ, ప్లాటో, రూసో, మార్క్స్, బక్కిలీ మొదలైన రాజకీయ సాంఘిక

---

27. "వొయ్యి" : మాటలు సరిగా రాని చిన్నతనంలో, చలంగారి తమ్ముళ్లు రంగనాయకమ్మ గార్ని వదినా అనటం చాతగాక 'వొయ్యి' అని పిలిచేవాళ్లు. తన తమ్ముళ్లు పిలిచేలాగానే డాక్టరు రంగనాయకమ్మ గార్ని చలం వొయ్యి అని పిలిచేవారు. అదే చివరి కామె పేరుగా నిలిచిపోయింది.

28. "ధర్మసాధన" - "చక్కమ్మ" (చలం అనువాదాలున్న పుస్తకాలు)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శాస్త్రవేత్తల రచనలూ చలం చదివాడు. వర్డ్స్‌వర్త్, కీట్స్, బైరన్, షెల్లీ, బర్న్స్ మొదలయిన వారి కవితల్లో మునిగి తేలేవాడు. ఆంగ్ల సాహిత్యాన్ని అధ్యయనం చేస్తున్న విషయాన్ని చలం తన రచనల్లో అక్కడక్కడా చెప్పుకున్నాడు.[29] చలం తాను పాశ్చాత్య సాహిత్యంతో ప్రభావితం కావడమే కాక, ఆ ధోరణులను తెలుగులోకి కూడా ప్రవేశపెట్టాడు.[30]

---

29. "క్రొత్త ఇంగ్లీషు నవలలు చదువుతున్నాను. ఈ పశ్చిమ రచయితలు ప్రతి అతను తమతమ మూర్ఖత్వంలోంచి, వాళ్ళ యింద్రియాకర్షణా సమరంలోంచి మీరు నేనూ అందుకొన్న జ్ఞానానికి కళ్ల తెరవాలన్న ప్రయత్నం కనబడుతుంది నాకు. వేదాంతం,అహింసా, యీ రెండు ప్రపంచ విజ్ఞానంలో ముఖ్యమైన స్థానాన్ని పొందుతూ మనుషుల ఊహల్ని, ఆశల్ని రేకెత్తిస్తున్నాయి. (*Capturing peoples imagination*)" చలం, "చలం ఉత్తరాలు", (విజయవాడ, దేశి ప్రచురణ, ప్రథమ ముద్రణ, 1957), పు. 106.

30. "మన సారస్వతంలో (*New channels of thought and path of art*) అభిప్రాయాలలో కొత్త కాలువలూ, కళలో కొత్త మార్గాలూ ప్రారంభించిన వాళ్ళు కొద్దిమంది వున్నారు. వాళ్ళల్లో నేనొకణ్ణి. ఈ కాలపు రష్యన్ ఫ్రెంచి కథలూ, నాటకాలలో ప్రశస్తమైన వాటి రకాల్ని తెలుగులోకి ప్రవేశపెట్టాను. పశ్చిమ సారస్వతంలోంచి స్కాట్ తరువాతి ఉద్దేశాలేమీ తెలుగులోకి రానేలేదు ఇంతవరకు. నేను కొన్ని చాలామంచివి రాశాను. కాని నా టెక్నిక్ అండ్ ఐడియాస్ చాలా పాశ్చాత్య వాతావరణాన్ని సూచిస్తాయి. కనక మన నేలమీద ఆరోగ్యంగా అభివృద్ధి చెందవు." —చలం, "చలం ఉత్తరాలు" (విజయవాడ, దేశి ప్రచురణ, ప్రథమ ముద్రణ, 1957), పు. 12.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చలం హాస్పిటల్లో వుండగానే 1921 ఏప్రిల్ పదమూడున సౌరిస్ జన్మించింది. 'సౌరిస్' అన్నది వొక ఆంగ్లనవలలోని ఫ్రెంచి కథానాయిక పేరు. సౌరిస్‌పై చలం ప్రభావం యెంతో వుంది. యీ కాలంలోనే వొయ్యికి వీలుగా వుంటుందని చలం నివాసం బెజవాడకే మార్చుచేశాడు. డాక్టరు వృత్తిలో ఆమె ఆదాయం పెరగడంతో కుటుంబంలో కొంత శాంతీ, విలాసజీవితం యేర్పడింది. ఆమె నడుపుతున్న వైద్యశాల వొక ధర్మశాలగా వుండేది. యెంతో మంది భర్తృహీనలు, సంఘబహిష్కృతలు ఆ శరణాలయంలో పురుళ్లుపోసుకున్నారు. చలం భార్య రంగనాయకమ్మ మొదటి మహిళా జీవిత భీమా యేజెంటు అయింది. హాస్పిటల్లో వుండగానే ఆయన మొదటి నవల 'శశిరేఖ' (1921) రాశాడు. అప్పటికే చలం రచయితగా ఖ్యాతి సంపాదించుకున్నాడు. ముద్దుకృష్ణతో కలిసి 'జ్వాల' అనే పత్రిక నడిపాడు. తరువాత చలం కొంత కాలానికే పత్రికా సంపాదకత్వం ముద్దుకృష్ణకే వదలి, తను తప్పుకున్నాడు. అప్పట్లో చలం బెజవాడలో విద్యార్థులతో కలసి నాటకాలు వేస్తుండేవాడు. యెంతో మంది కవులూ, కళాకారులూ వాళ్ల యింటికి వస్తూండేవారు.

చలం ద్వితీయ సంతానమైన సౌరిస్, తన రచనలద్వారా తెలుగుదేశంలో సంచలనాన్ని సృష్టించింది. 'ఆనావీలర్', 'జీవనరాగం' అనే నవలలూ, 'సుందర్' అనే నాటకం, 'ఉష' మొదలయిన కథలూ, 'జీసస్ జీవితం' మొదలయిన ఆధ్యాత్మిక రచనలూ, 'ప్రేమసందేశం', 'విరహ సందేశం' మొదలయిన భావ చిత్రాలూ, కొన్ని అధివాస్తవిక కవితలూ రచించింది.

సౌరిస్‌ను అందరూ ముద్దుగా 'షౌ' అని పిలిచేవారు. సౌరిస్ తన తండ్రి లాగే పదమూడవయేట చిన్నతనం నుంచీ పార్శ్వపుతలనెప్పి (మైగ్రేన్) వ్యాధితో బాధ పడేది. యిల్లు, ప్రపంచం యేవీ పట్టించుకోకుండా తన లోకంలో తానుండేది. రమణ మహర్షి ప్రభావంతో 'నేనెవరు ?' అన్న సాధనతో ఆధ్యాత్మిక పథంలో తండ్రికన్నా ముందుగా పయనించి ఈశ్వర సాక్షాత్కారం పొందినట్లు చెప్పుకుంది. సౌరిస్‌పై తొలి సృజనాత్మక దశలో చలం ప్రభావం వుంది. సౌరిస్ మలి ఆధ్యాత్మిక దశలో చలంపై తన ప్రభావాన్ని అధికంగా ప్రసరింపజేసి, అతన్నికూడా తన మార్గంలోకి తిప్పుకుంది. చలం చివరి దశలో సౌరిస్ పర్యవేక్షణలోనే వుండిపోయాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

पुस्तकालय

చలం మూడవ సంతానం వసంత్‌కుమార్. అందరూ అతన్ని 'సంతీ' అని పిలిచేవారు. వసంత్ సరిగ్గా చదువుకోలేదు. అతడు కళాకారుడు, శిల్పి. చెడు స్నేహాలవల్ల చలం పద్ధతులకు విరోధి అయ్యాడు. అయినా చలం తన అసాధారణ పెంపక సూత్రాల ప్రకారం వసంత్‌ను మందలించలేదు. వొక చోట స్థిమితం లేని వసంత్‌తో "ఈ జీవితం నీది. నువ్వేంచేసుకున్నా దీన్ని చేసుకో. అంతేగాని మా కోసం నువ్వేమీ యోచించ నక్కరలేదు." [31] అన్నాడు చలం. వసంత్‌కు భవిష్యత్తు మీద యెటువంటి ఆసక్తి లేకపోయింది. తాగుడు అలవాటయింది. తాగవద్దని చలం చెప్పడు. అది ఆయనకు విరుద్ధం. కానీ "నాకో *Principle* వుండి. నాకో *ground* వుంటేగాని కొంత ప్రయత్నించవచ్చు. నాకే *ground* లేదు. నేనే చీకట్లో వెతుకుతో బతుకు తున్నాను." [32] అంటూ తనలోతాను కుమిలి పోయాడు.

007380

చలం పిల్లలను స్వేచ్ఛగా, యితర ప్రభావాలకులోను కాకుండా, చివరకు తన కుటుంబంలో కూడా మరొకరి ప్రభావానికి లోను కాకుండా పెంచాలనుకొన్నాడు. అలాగే పెంచాడు. స్త్రీ పురుషుల మధ్య అసమానతా దృష్టిని పెంపకం నుంచే తొలగించాలనుకొన్నాడు. వాళ్ళను స్వతంత్ర వ్యక్తులుగా తయారు చేయాలనుకొన్నాడు. చలం తాను రచించిన "బిడ్డల శిక్షణ" (1924) పుస్తకంలో తన పిల్లల పెంపకం విధానాన్ని గురించి. తాను ఆశించే కుటుంబ జీవనం గురించి వివరంగా చెప్పాడు. అది ఆ రోజుల్లో విప్లవాత్మకమైన పుస్తకంగా పరిగణించబడింది. యిటువంటి ప్రయోగ పూర్వకమైన పెంపక విధానాన్ని తన కుటుంబంలోనే ఆచరణలో పెట్టడం చలం నిజాయితీని సూచిస్తుంది.

చలం వసంత్ స్వేచ్ఛకు అడ్డురాలేదు. కానీ

"నాకు యిప్పటికీ అనుమానమే నేను *influence* చేసి ఒక దోవలో పెట్టకపోతినే అని, ఒక దోవలో పెట్టగలిగితే మామూలు *Routine*, *rut* జీవితం అయిపోయేది అతనిది. దేంట్లోనించి జీవితాన్ని

31. చలం, "చలం", (తిరువన్నామలై, శ్రీరమణస్థాన్ పబ్లికేషన్స్, మొదటి ముద్రణ, 1973), పు. 218.
32. చలం. "చలం", (తిరువన్నామలై. శ్రీరమణస్థాన్ పబ్లికేషన్స్, మొదటి ముద్రణ, 1973), పు. 225.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బయటపడేయ్యాలనుకుంటున్నానో ఆవిధంగానే ఆయిపోయేది అతని జీవితం. కనక నాశనమైనా అదే నయం. ఈ పాడు శుష్క జీవనుల కంటె, నాశనమైపోయినా, తన సొంతంగా తన చేతులతో తను నడుపుకున్నటువంటి జీవితం చాలా గొప్పది." [33]

అని తనలో తాను అనుకున్నాడు. 1947 నవంబరులో చలం యెవరిగురించో యేదో రాస్తే వసంత్ అది తనకు ఆపాదించుకుని అపార్థం చేసుకొని వొకరోజు వున్నట్టుండి యిల్లు వదలి వెళ్ళిపోయాడు. తర్వాత తిరిగిరాలేదు. అతని జాడ తెలియలేదు. వసంత్ చర్యతో చలం సున్నిత మనస్తత్వం అమితంగా గాయపడింది.

చలం నాలుగో సంతానం నిర్మల. 'చే' అన్నది ఆమెకు మరోపేరు చిన్నప్పటినుంచీ ఆమె చాలా తెలివైంది. తన జీవితాన్ని తాను స్వతంత్రంగా నడుపుకుంది. బాగా చదువుకుంది. చలం మేనల్లుడికీ, నిర్మలకీ చనువు యేర్పడి అది వివాహందాకా పరిణమిస్తే, నిర్మలే తిరస్కరించింది. "ఏ మొగాడికి భార్య ఆయ్యేట్టుగా లొంగిపోలేను ఎవ్వరికి" [34] అంది. చలం ఆమె యిష్టాన్ని కాదనలేదు. కానీ చలం భార్య రంగనాయకమ్మ చాలా బాధపడింది. పిల్లలు యిట్లా పెళ్ళిళ్లు చేసుకోకుండా విచ్చల విడిగా యెదుగుతున్నారని దిగులు పడింది. చలం పద్ధతులతో విరోధించింది. చివరకు పిల్లలందరూ తండ్రివైపే మొగ్గు చూపడం, తనను లక్ష్యపెట్టక పోవడం, ఆమెను చాలా బాధించింది. నిర్మల బొంబాయిలో వుద్యోగ విరమణాంతరం యిటీవలే మద్రాసు వచ్చి ప్రస్తుతం అక్కడే వుంటోంది.

చలం అయిదో సంతానం చంపక. యీమెకు ముద్దుపేరు 'పకపక'. చదువు విషయంలో చంపక అంతగా శ్రద్ధ చూపించలేదు. 'చలం ప్రేమికుడు', కవీ అయిన వజీర్ రహ్మాన్ చంపకను పెళ్ళి చేసుకొన్నాడు. చంపక స్వభావం

---

33. చలం, "చలం", (తిరువన్నామలై, శ్రీరమణస్థాన్ పబ్లికేషన్స్, 1973), పు. 225.

34. చలం, "చలం", (తిరువన్నామలై, శ్రీరమణస్థాన్ పబ్లికేషన్స్, మొదటి ముద్రణ 1973), పు. 227.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చాలా నెమ్మదయింది. ఆమె చలంనుంచీ కారుణ్య స్వభావాన్నీ, నున్నితత్వాన్నీ, ప్రేమించే గుణాన్నీ పుణికి పుచ్చుకొన్నట్టు కనిపించేది. చంపక వజీర్‌రహ్మాన్ ప్రస్తుతం మద్రాసులోనే వుంటున్నారు.

చలం పెంచుకొన్న అమ్మాయి పేరు నర్తకి. నర్తకి అసలు పేరు రాజ్యలక్ష్మి. తన పదవయేట భర్తను వదలి, చలం కుటుంబంలో ప్రవేశించిన నర్తకి యిప్పటికీ తిరువణ్ణామలై, రమణాస్థాన్‌లో[35] వుంటోంది. చలం కుటుంబ భారాన్ని నిర్వహిస్తోంది. చలాన్ని చివరి క్షణాలదాకా నర్తకి సంరక్షిస్తూ వచ్చింది. నర్తకి గురించి చిన్నారావుకు వొక వుత్తరంలో

> "నర్తకి ఒక్కతే నన్నుచూస్తుంది. నా బాధలకి సేవ చేస్తుంది. నా బాధతో తనూ పడుతుంది. మొన్న ఈతకి వెళ్ళి మునిగి పోయింది. ఎవరో చూసి బయటికి లాక్కపోతే. ఈ సారికి నాకు వున్న ఒక్క ఆధారమూ పోయివుండును. నామీద గొప్ప జాలితో భగవాన్ నర్తకిని బతికించి నాకిచ్చారనిపించింది. కాని ఎంత షాక్ ఐనానని! ఆ నర్తకే చచ్చి పోతే ఇంక ఎవరు లేరు నాకు"[36]

అంటూ తాను నర్తకి మీద యెంత ఆధారపడ్డాడో చెబుతాడు చలం.

"చిత్ర" అనే పాపాయిని సౌరిస్ పెంచుకొంది. చిత్ర చే. పకపకలతో బాటు కుటుంబంలో అందరి ఆదరణను పొందుతూ పెరిగింది. చిత్ర పెళ్ళి చేసుకున్నా సౌరిస్ వద్దే వుండి పోయింది. చిత్ర సంతానం కూడా యీ కుటుంబంలోనే పెరిగారు.

చలం వొక ప్రత్యేకమైన పద్ధతిలో తన పిల్లల్ని పెంచాడు. పిల్లల్లో స్వతంత్రమయిన ఆలోచనా శక్తిని పెంపొందింప చేయడానికి దోహదం చేశాడు. తమ నిర్ణయాల్లో సందేహాలు కలిగి సలహాలు అడిగినపుడు వారినే బాగా ఆలోచించి నిర్ణయాలు తీసుకోమనే వాడు. వారికి అర్థం కాకుంటే పరిస్థితులనూ

---

35. రమణస్థాన్ : తిరువన్నామలైలో చలం నివసిస్తున్న యింటి పేరు.

36. చలం, ''మహాస్థాన్'', (ఏలూరు, ప్రజాప్రచురణలు, 1960), పు. 88.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సంఘటనలనూ, ప్రవర్తనలనూ, పర్యవసానాలనూ వివరించి చెప్పేవాడు.[87] పిల్లల్ని తిట్టకుండా కొట్టకుండా, వారి స్వేచ్ఛకు అడ్డురాకుండా వారి మానసిక వికాసానికీ, స్వాతంత్ర్యానికీ, భంగం వాటిల్లకుండా పెంచడంలో చలం యెన్నో కష్ట నిష్ఠూరాలకు లోనయ్యాడు. తన భార్య రంగనాయకమ్మతో యెక్కువగా చలం యీ విషయంలోనే విభేదించాల్సి వచ్చింది. చలం కుటుంబంలో స్త్రీ పురుష వ్యత్యాసాలకూ, వొకరు తక్కువా, వొకరు యెక్కువా అనే భావాలకూ, తావిచ్చే వాడు కాడు.

చలం కుటుంబ సభ్యులతో బాటూ, రమణస్థాన్‌లో ఆశ్రితులూ, మిత్రులూ, వస్తూపోతూ వుండే అభిమానులూ కూడా వుండేవారు. రామ్మూర్తి, రత్నమ్మ, ప్రకాశం, సత్యవతి[88] మొదలైన వారు యీ విధంగా చలం యింట్లో రోజుల తరబడీ వుండి పోయేవారు. అందరూ కలిసిమెలసి ఒక కుటుంబ సభ్యుల లాగే జీవించేవారు. వీరి జీవన విధానం, ప్రవర్తనలూ, చుట్టు ప్రక్కల అందరికీ, సమాజానికీ, భిన్నంగా, ప్రత్యేకంగా కనిపించినా, తాము యేమాత్రమూ పట్టించు కొనే వారు కారు. చలం విప్లవ భావాలవల్లా, విశ్వాసాల వల్లా, ఆచరణాత్మక

---

87. "భయాలు, దుర్బలత్వాలు, సంశయాలూ ఇవేవీ స్వేచ్ఛకి అడ్డు రాకూడదు. స్వేచ్ఛ అంటే ధైర్యంగా, పట్టుదలతో పరిస్థితుల నెదుర్కోవడమే అన్నది చలం గారి భావన. అందువల్లే పిల్లలు ఏదన్నా సలహా అడిగినప్పుడు 'మీకు అంత యిష్టం అయితే తప్ప కుండా చెయ్యండి' అనేవాడు. మరీ చెప్పమని పట్టుబడితే 'మీరే యోచించుకోండి' అనే వాడు. 'కాదు నువ్వే చెప్పాలి' అంటే '*consequences* ఇవి. మీరు *face* చెయ్యగలరా ?' అని అడిగే వారు. ఇంత చెప్పినాకూడా దేన్లోఅన్నా ఇరుక్కుని చలంగారి వైపు *help*కోసం చేతులుచాస్తే '*face* చేస్తానన్నావుగా' 'చెయ్యండి'! అనే వారు. ఇలాంటి స్వేచ్ఛ ఎంత బాధాకరమో, ఎంత బాధ్యతా యుతమో!"

ఆ. సూర్యనారాయణ, 'సౌరిస్' (తిరువన్నామలై, శ్రీరమణస్థాన్ పబ్లికేషన్స్, ప్రథమ ముద్రణ 1975), పు. 111.

88. రామూర్తి, రత్నమ్మ, ప్రకాశం, సత్యవతి : చలం మిత్రులు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జీవన విధానం వల్లా సమాజం నుంచీ యెప్పుడూ వెలి యెదుర్కోవలసి వచ్చేది. యేవూరెళ్ళినా కొన్ని పరిస్థితుల్లో వూరి వెలుపలే కాపురం వుండాల్సి వచ్చేది. కానీ చలాన్ని వెతుక్కుంటూ సాహిత్య ప్రియులూ, అభిమానులూ, కళాకారులూ వస్తూ వుండేవారు. వారందరూ, కుటుంబ సభ్యులూ, చలం, కలిసి షికారు వెళ్ళేవారు. సాహిత్య చర్చల్లో, పిల్లలతో సహా అందరూ పాల్గొనేవారు. పిల్లలకు నాటక, సంగీత, సాహిత్య, కళారంగాల్లో ఆవిధంగా ఆసక్తి కలగటానికి దోహదం జరిగింది. రాజమండ్రిలో వున్నప్పుడు (1928) నదీ విహారాలు చేసేవారు. బెజవాడలో వున్నప్పుడు (1929) కృష్ణ వొడ్డులో వెన్నెల విహారాలు చేస్తూ వుండేవారు. పిల్లలకు మాత్రమే కాకుండా, మొత్తం కుటుంబంలోని సభ్యుల కందరికీ స్వేచ్ఛా వాతావరణంలో మెలగటానికి వీలునిచ్చే కుటుంబ జీవన విధానాన్ని చలం అనుసరించాడు.

చలం, సౌర్యి, సౌరిస్, పిల్లలూ కలిసి నాటకాలు కూడా ఆడేవారు. చిత్రాంగిలో సారంగధరుడుగా, శివంలో ప్లీడరుగా, యెంకి పాటలో నాయుడు బావగా చలం నటించే వాడు.[39]

అప్పట్లో ఆయన యింటికి దేవులపల్లి వేంకట కృష్ణశాస్త్రి, వేదుల సత్య నారాయణ, మల్లవరపు విశ్వేశ్వరరావు, జలసూత్రం రుక్మిణీనాథ శాస్త్రి, నండూరి సుబ్బారావు, చింతా దీక్షితులు, బి.వి. నరసింహారావు, హరీన్, శ్రీ.శ్రీ. మొదలైనవారు వచ్చేవారు.

> "నేను 20 ఏళ్ళు ప్రయత్నించాను– ఎవరి అధికారమూ లేని ఓ కుటుంబాన్ని *create* చేయాలని అంటే ఒకరి *Actions* కి గాని ఒకరి *Ideas* కిగాని ఇంకొకరు అడ్డు కాకూడదు. ఒకరివల్ల ఇంకొకరు *Influence* కాకూడదని, *Religious, Sentimental, Economic, Political, Social and Educational aspects* - ఏ విషయంలోనూ ఆ కుటుంబంలో వాళ్ల స్వతంత్రానికి అభ్యంతరం కలగకూడదు "[40]

---

39. చిత్రాంగి, సారంగధర్, శివం, నరసింహావతారం చలం రచించిన నాటకాలు.
40. చలం, "అప్రచురిత లేఖ ప్రసాదుకి", (14-4-56).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అంటూ చలం వొక ప్రత్యేక కుటుంబజీవనాన్ని కలకన్నాడు. ప్రజల దృష్టిలో చలం చాలా విమర్శలకు గురికావలసి వచ్చినా, బంధుమిత్రులు వెలివేసినా, వొంటరిగానే వుంటూ, దాను ఆశించినవిధంగా తన జీవనాన్నీ, తన కుటుంబ జీవనాన్నీ నడుపుకున్నాడు.

1922, 23 ప్రాంతాలలో రాజమండ్రి ట్రైనింగ్ కాలేజీలో వుపాధ్యాయుడుగా వుంటున్నప్పుడే చలానికి చింతా దీక్షితులుతో పరిచయం యేర్పడింది. ఆ కాలంలోనే ఆయన మొదటి కథ 'రుక్మిణి' రాయడం జరిగింది. 'రుక్మిణి' కథ విని ప్రోత్సహించి కొడాలి ఆంజనేయులు గారి సంపాదకత్వాన వెలువడే 'సాహితి'లో ప్రచురింపబడేలా చూశాడు చింతా దీక్షితులు అట్లా తెలుగు ప్రజలకు చలం లాంటి కథకుడిని పరిచయం చేసిన ఘనత దీక్షితులకు దక్కింది. అప్పటికే చింతా దీక్షితులు తెలుగు సాహిత్యంలో రచయితగా పేరుపొందాడు. చింతా దీక్షితులతో చలం స్నేహం అలా ప్రారంభమై దృఢతరమైంది. చలం రచనా ధోరణిని చూసి అప్పటి రచయితలందరూ అతన్ని సమర్థించటానికి జంకేవారు. దీక్షితులు సనాతనుడైనా, సూనృతంతో, నిష్కాపట్యంతో చలాన్ని సమర్థించేవాడు. చలంపట్ల దీక్షితులకు యెక్కువ ప్రేమ, విశ్వాసాలు వుండేవి. చలం వైయక్తిక ప్రత్యేక జీవన విధానం దీక్షితులకు అభ్యంతరం కాలేదు[41]

చలం జీవితాన్ని ముఖ్యమైన మలుపు తిప్పిన వ్యక్తికూడా దీక్షితులే. 1936 సంవత్సరంలో రమణ మహర్షిని దర్శించడానికి వెళ్తూ దీక్షితులు చలాన్ని కూడా తనతో తీసుకుని వెళ్లాడు. అట్లా ఆధ్యాత్మిక మార్గంవైపు చలం మళ్లటానికి దీక్షితులు ముఖ్య కారకుడయ్యాడు.

---

41. "అభిప్రాయాల్లో, ఆచారాల్లో, ఏ సంబంధమూ లేని ఆయనకి, నాకు, యీ స్నేహం విచిత్రంగా వుంటుంది. నాలో, నా ఆత్మలో, నా*Possibilities*లో ఆయనకి అపరిమితమైన విశ్వాసం. ఆయనకీ, నీకూ, నన్ను స్నేహితుడుగా స్వీకరించి, నాలో విడవని విశ్వాసం వున్న అయన ఆత్మౌన్నత్యం ఎంత గొప్పదో యోచించు."
చలం, "ప్రేమలేఖలు", (హైదరాబాద్, చలం సాహితి, 1976), పు. 318.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చలం జీవితంపై యెక్కువ ప్రభావాన్ని చూపెట్టిన వ్యక్తులలో చింతా దీక్షితులు కూడా వొక్కడు.

> "భగవాన్ని మానవుడి కింద చూడకండా వదిలేస్తే, చలంజీవితాన్ని గట్టిగా *Influence* చేసిన పురుషులు దీక్షితులుగారు,- చలం దీక్షితుల గురువైనవెంకటరత్నం నాయుడుగారూ, భగవాన్ని తనకు చూపించి దీక్షితులుగారే ననేది మరవలేడు."[42] అంటాడు చలం.

హేతువాదంతో హిందూమత మూఢ విశ్వాసాలనూ, కర్మకాండలనూ ఖండించిన చలం దీక్షితుల ప్రోద్బలంతో కార్తీక సోమవారాలూ, సూర్యనమస్కారాలూ, శాంతులూ, పూజలూ, పునస్కారాలూ, హోమాలు అన్నీ చేశాడు. "నా జీవితంలో యీ ఆచారాల గొడవ ప్రవేశపెట్టి, పిచ్చి అయ్యరు కలంగీతికి లొంగి మాయమైనారు మీరు. మీరు నాలో ప్రవేశపెట్టిన విశ్వాసం వూగిసలాడుతోంది"[43] అంటూ దీక్షితులకు చలం వుత్తరం రాశాడు. చలం చింతాదీక్షితులకు రాసిన వుత్తరాలలో అతను ఆధ్యాత్మిక జీవితంలో యెదుర్కొన్న అనుభవాలూ, క్రమవికాసం మనకు గోచరిస్తాయి. చలం క్రమంగా రమణ మహర్షి ప్రభావానికి లొంగి పోతున్న కాలంలో దీక్షితులు మరింత ప్రోత్సాహపరుస్తూ అతన్ని పూర్తిగా ఆధ్యాత్మికతలోకి తీసుకెళ్లాడు.

చలాన్ని ప్రథమంగా కథకుడుగా తెలుగు దేశానికి పరిచయం చేసిన దీక్షితులే ఆ తరువాత ఆట్లాంటి వాడి, బలం, జీవం, జవం, తేజస్సు కలిగిన తిరుగుబాటు రచయిత ప్రజల మధ్య నుంచీ అదృశ్యం కావటానికి కూడా కారణమయ్యాడు. యీ విషయాన్నే ప్రస్తావిస్తూ చలం వొక వుత్తరంలో-

> "నేనింక కథలు వ్రాయను. ఏదో సంస్కరించాలనే కోర్కె పోయింది. ఈఉపద్రవానికంతా మీరే కారణం. ముందు తరాల వారు మిమ్మల్ని తిడతారులెండి - వాళ్ళకి, ఓ కథకుడ్ని యిచ్చిన

42. చలం, "కవి హృదయం", (విశాఖపట్నం, బుక్ సెంటర్ ప్రథమ ముద్రణ, 1962), పు. 80.

43. చలం, "చలం ఉత్తరాలు", (విజయవాడ, దేశీ ప్రచురణ, ప్రథమ ముద్రణ, 1957) పు. 19.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వారూ, ఆ కథకుణ్ణి చంపినవారూ - మీరేనని"[44] అని రాశాడు.

చలం 1924లో రాజమండ్రి నుంచీ బందరుకు ప్రమోషన్ మీద బదిలీ అయి వెళ్లాడు. అక్కడ అహోబలరావుతోనూ, జంగం కోటయ్య దేవర కొడుకు సుబ్రమణ్య దేవరతోనూ స్నేహం ఏర్పడింది. అహోబలరావు తానెరిగిన గొప్ప వ్యక్తులలో వొకడుగా చలం పేర్కొంటాడు.[45]

ఆ కాలంలోనే బందరు నోబుల్ కాలేజిలో యింటర్నేషనల్ బ్రాంచీలో చలం '*Man and Women*' అనే ఆంగ్ల వ్యాసం చదివాడు అదే 'స్త్రీ' రచనకు ప్రారంభం. తరువాత బందరునుంచీ అనంతపురం, అనంతపురంనుంచీ ఏలూరు బదిలీ అయ్యాడు చలం.

ఏలూరులో 1927-28 మధ్య నండూరి సుబ్బారావుతో స్నేహం యేర్పడింది నండూరి సుబ్బారావు యెంకి పాటల్ని చలానికి వినిపిస్తూ వుండేవాడు. నండూరి యెంకి పాటల్ని చలం గొప్పగా మెచ్చుకొంటూ -

> "యెంకిపాట విన్న మనిషిని విరోధింపచేసేది, భాషాకాదు, బూతూ కాదు, శృంగారంకాదు, అవినీతికాదు. తమదికాదనుకొని, అసలు అట్లాంటిది లేదని తోసేసుకున్న శృంగారాన్ని వాళ్ళ జీవితాలతో ఓ ప్రాణశక్తికింద అనుభవించి ఆనందించే ప్రియులకథ చెబుతున్నాడు కవి;"[46]అంటాడు. అప్పట్లోనండూరిసుబ్బారావు చలం చేత

---

44. చలం, "చలం ఉత్తరాలు", (విజయవాడ, దేశీ ప్రచురణ, ప్రథమ ముద్రణ, 1967), పు. 156.

45. "నేను ఈ జీవితంలో నా స్వల్ప అనుభవంలో ముగ్గుర్నే అమితంగా గౌరవించాను వారిలో వొకరు అహోబలరావుగారు....నేను చూసిన *Complete man* సంపూర్ణ వ్యక్తి ఆయన ఒక్కడే". చలం, 'మ్యూజింగ్స్' (హైదరాబాదు, చలం సాహితి, 1976), పు. 94.

46. చలం, "కవి హృదయం", (విశాఖపట్నం, బుక్ సెంటర్, ప్రథమ ముద్రణ, 1962) పు. 49.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కవుల పంక్తిలో పెద్ద పీటనే వేయించుకొన్నాడు, యెంకి పాటల అందాల్ని గూర్చి చలం "మ్యూజింగ్స్'' లో కూడా కొన్ని భాగాల్లో రాశాడు. నండూరి సుబ్బారావు మొదట రాసిన పాటల్ని చలం యెంతగా మెచ్చుకొన్నాడో, ఆ తరువాత రాసిన వాటిని అంతగానూ ఖండించాడు. [47]

చలం వుద్యోగ రీత్యా యెన్నో ప్రదేశాలు తిరిగినా ప్రతిసారీ తన పై అధికారులతో, సహోద్యోగులతో యేదో వొక పేచీ పడేవాడు. ఏలూరు నుంచి గుంటూరుకు బదిలీ అయినప్పుడు వుపాధ్యాయులంతా, ఖద్దరు దుస్తులు వేసుకుని గవర్నరును చూడడానికి వెళ్తే, చలం మాత్రం ఆడవాళ్ల వేసుకునే 'జంపర్' వేసుకొని వెళ్లాడు. పై వుద్యోగస్తులకు వొళ్లు మండింది. వెంటనే నరసరావుపేటకు బదలీ చేశారు. సాధారణంగా చలానికి బదిలీలు యిట్లాంటి కారణాలవల్లే వచ్చేవి. యెక్కడికెళ్లినా, సరయిన సూట్సు వేసుకోలేదనో, యెక్కువగా నవ్వుతున్నాడనో, విద్యార్థులకు యెక్కువ చనువిచ్చి పాడు చేస్తున్నాడనో, టీచర్లనూ, జవాన్లనూ సమానమైన గౌరవంతో చూస్తున్నాడనో, చలంమీద ఫిర్యాదులు వెళ్లేవి. చలం చాలా మంచివాడని, యిక మీదట అలా ప్రవర్తించడనీ చలం తరపున యెవరో వొకరు అధికారులకు సర్ది చెప్పడానికి ప్రయత్నించేవారు. రంగనాయకమ్మ కూడా వొక్కొసారి అట్లా చలంతరపున సర్దిచెప్పడమూ, వాగ్దానాలు చేయడమూ చేసేది. [48]

---

47. "సుబ్బారావుగారు కొత్త పాటలు వినిపించారు. నాకు ఒక ముక్క అర్థం కాలేదు. నానించి ఏ *Response* నీ వినక, ఆయన ఆగారు. నాకు అర్థం కావటంలేదన్నాను. ఆయన యెంతో ఆశ్చర్యంతో, బాధతో, 'మీకు అర్థం కావటం లేదా ?' ఆయన గొంతులో ఎంత ఆశ్చర్యమో ! అపనమ్మకమో !'' - చలం, "కవి హృదయం''. (విశాఖపట్నం, బుక్ సెంటర్, ప్రథమ ముద్రణ, 1962), పు. 54.

48. ''మా- నా తరపున ఆఫీసులో ఈ వాగ్దత్తాలు చేసి వొచ్చారు నాకీ పని తెప్పించేందుకు.
   1. సరైన సూట్సు వేసుకుంటాననీ
   2. ఎక్కువగా నవ్వననీ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1930లో చలం 'స్త్రీ' ప్రచురించాడు. 'స్త్రీ' పుస్తకం చలానికి అప్పట్లోనే స్త్రీ పురుష సంబంధాలపట్ల, స్త్రీపట్ల వున్న భౌతిక వాస్తవిక దృక్పథాన్నీ, అవగాహననీ తెలుపుతుంది. 'స్త్రీ' పుస్తకం ఆంధ్రదేశంలో యెంతో సంచలనం కలిగించింది. వొక్క నిమిషం తనకు విశ్రాంతి నివ్వక మహాప్రణయ మారుత వేగాలమీదనో, అగాధ వియోగ భారం కిందనో, చీల్చి, నలిపి, పూపిరాడనీక, తన జీవితాన్ని పాలించే స్త్రీ లోకానికి యీ పుస్తకాన్ని నివేదించాడు చలం.[49]

1933లో ఆంధ్రయూనివర్శిటీ పెట్టిన నవలల పోటీకి చలం 'మైదానం' నవల పంపాడు. బహుమతి వస్తుందని చలం ఆశించలేదు. ఆ విషయం గురించి దీక్షితులుకు రాస్తూ "మీకు తెలీదూ ? తన మెదడు సరిగా తలలో వున్న మనిషి ఎవడూ నాకు బహుమానం ఇవ్వాలనుకోడు - అందులో అంత ఘరానా సంస్థ యూనివర్శిటీ ఇస్తుందా ?"[50] అని సందేహించాడు చలం. చలం అనుకున్నట్టే ఆ బహుమతిని అప్పట్లో విశ్వనాథ సత్యనారాయణ, అడవిబాపిరాజు పంచుకున్నారు. మైదానం నవల (1927) ఆనాటి మధ్య తరగతి నైతిక విలు

---

3. అరవై ఏళ్ల వాడికి మల్లే నడుస్తాననీ
4. నాకింది టీచర్లని జవాన్లనీ, రోజూ చీవాట్లు క్రమంగావేస్తూ వుంటాననీ
5. జీవితంలో బాధల్ని గురించి, నాగతీ సంగతీ రోజుకి మూడు సార్లు కనపడ్డ వారితో ఏడుస్తాననీ

My old chap : మీతో ఏడుపు ప్రారంభించాను అప్పుడే''. చలం, ''చలం ఉత్తరాలు''(విజయవాడ, దేశీ ప్రచురణ, ప్రథమ ముద్రణ 1957), పు. 39.

49. చలం 'స్త్రీ' (విజయవాడ, ప్రేమ్‌చంద్ పబ్లికేషన్స్, 1966), అంకితం.

50. చలం 'చలం ఉత్తరాలు'' (విజయవాడ, దేశీ ప్రచురణ, ప్రథమ ముద్రణ, 1957), పు. 56.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వల్ని 'షాక్' చేయడం కోసం కూడా రాసినట్లు చలం చెప్పుకొన్నాడు.[51] చలం 'తెలుగునవల' అనే వొక కారికేచర్ రచన కూడా చేశాడు. అట్లా తాను కారికేచర్ చేసిన నవలనే 1927 ప్రాంతంలో తానే పాఠం చెప్పాల్సి వచ్చినట్లుగా చెప్పుకున్నాడు.[52]

1931-34 మధ్యలో చలం చాలా రచనలుచేశాడు. 1934లో చలం దక్షిణ దేశ యాత్రకు వెళ్లాడు. తనతో కుటుంబాన్నీ, పిల్లలందర్నీ తీసుకెళ్లాడు. మధుర, ధనుష్కోటి, రామేశ్వరం, త్రివేంద్రం, కుర్తాళం, కన్యాకుమారి మొదలైన ప్రదేశాలనుచూశాడు. బెజవాడ నుంచీ చలానికి 1935లో కనిగిరికి బదిలీ అయింది. అక్కడి నుంచి 1936 నెల్లూరికి బదిలీ అయింది. 1936 వ సంవత్సరంలో చలం జీవితంలో జరిగిన గొప్ప సంఘటన రమణమహర్షి దర్శనం. అక్కడినుంచి చలం జీవితం పెద్ద మలుపు తిరిగింది. రమణమహర్షిని చూట్టానికి దీక్షితులుతో కలిసి మొదటిసారి వెళ్ళినప్పుడు తానేమీ ప్రభావితుడు కాలేదని చలం చెప్పుకున్నాడు. తన అనుభవంలోకి రానిది దేనినీ నమ్మని, తానునమ్మనది యెన్నడూ చెప్పని నిజాయితీ వున్న చలం దీక్షితులుకి

> ''*Dont think I speak as if converted*. నేనేదో ఆశ్రమం శిష్యుడికింద మారినట్టు మాట్లాడా ననుకోకండి. *I have all my reservations*. నా సందేహాలన్నీ అట్లానే వున్నాయి.*My buts ifs, perhapses, I dont knows etc....The point is I try to see scientifically exact and sincere to myself*. నేను శాస్త్రం మల్లే తూచా తప్పకుండా సత్యం

---

51. *Shock* చెయ్యాలనే గుణం నా మొదటి పుస్తకాలన్నిటిలోనూ వుంది. మైదానంలో *Shocking* గుణం చాలా *Secondary*. నా దృష్టిలో అది ఒక *Artistic Piece*''
నవీన్, ''చలంతో ఇంటర్వ్యూ'' సృజన, మే. 1968, పు. 10.

52. ''తెలుగు నవలలో నేను *caricature* చేసిన. నవల నేను పాఠం చెప్పాల్సివచ్చింది''
నవీన్, ''చలంతో ఇంటర్వ్యూ'' సృజన, మే 1968, పుట. 10.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చెప్పడానికి, నాకు నేను 'సిన్సియర్'గా వుండడానికి ప్రయత్నిస్తాను. *I have no stakes.* ఎటు మొగ్గినా, దేంట్లో కలిసినా, ఏం నమ్మినా నాకు వచ్చే నష్టాలేమీ లేవు. ఆ విధంగా నాకే విశ్వాసం కుదిరితే అదే నిజమని తోస్తే రేపు సంపూర్ణమైన నిరీశ్వర వాదిని కానీ, లేక మూఢ మతాచారవంతుణ్ణి, సనాతనుణ్ణి కానీ, - కావటానికి నాకేమీ అభ్యంతరం లేదు. ఏ పల్టీ కొట్టడానికీ నేను సిగ్గుపడను. నాకు వాస్తవమని నిశ్చయంగా తోచాలి. మీరు - నా జీవితంలో కొన్ని పల్టీలకి కారణం మీరు.''[53] అంటూ రాశాడు.

రమణ మహర్షి నే నెవరు? - అనే ఆత్మ జిజ్ఞాసను మోక్ష సాధనంగా భావించి రచించిన ''నే నెవరు ?''[54] అనే సాధన పుస్తకాన్నీ రమణ మహర్షిపై పాల్ బ్రంటన్ రచననీ, తిరువన్నామలై నుంచి తిరుగు ప్రయాణంలో చలం తనవెంట తెచ్చుకొన్నాడు. ''నే నెవరు?'' సాధన ప్రారంభించాడు. క్రమంగా సాధన తీవ్ర తరమైంది. రచనలు చేయడం కూడా తగ్గింది. తీవ్ర భావుకుడూ, సృజన శీలీ అయిన చలం క్రమంగా ఆధ్యాత్మిక పథంలో తన ప్రయాణాన్ని సాగించాడు. అందుకు తగిన తర్కాన్ని సమకూర్చుకున్నాడు. ''నేను చాలా అదృష్ట వంతుణ్ణి, భగవాన్ పట్టుకున్నారు నన్ను చివరికి. *G.V. the girl hunter, and story writer is going to die.* స్త్రీ కాముకుడు కథకుడు, చలం చచ్చిపో బోతున్నాడు. అప్పుడే భగవాన్ కొంచెం ముక్క తినేశారు.''[55] అంటూ దీక్షితులుకు

---

53. చలం, ''చలం ఉత్తరాలు'', (విజయవాడ, దేశీ ప్రచురణ, ప్రథమ ముద్రణ, 1957), పు. 98.

54. ''*Self - enquiry is the one, infallible means, the only direct one, to realize the uncondtioned, absolute being that you really are.*''
Bhagavan Sri Ramana Maharshi, ''Maharshis Gospel.'' Thiruvannamalai, Sri Ramanasram, Ninth Edition, 1979), *P.* 51.

55. చలం, ''చలం ఉత్తరాలు'' (విజయవాద, దేశీ ప్రచురణ, ప్రథమ ముద్రణ, 1957), పు 123.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రాశాడు. సౌరిస్ సాధనలో చలంకన్నా ముందుకెళ్ళడమే కాకుండా, చలాన్ని కూడా తన సాధనతో ప్రభావితం చేసింది. చలం చివరకు రమణ మహర్షికి ఆత్మార్పణ కావించుకున్నాడు.

1935-36 ప్రాంతాలలోనే చలంలో గొప్ప అశాంతి బయల్దేరింది. ఈ ప్రపంచం విలువలకూ, తాను ఆశించిన విలువలకూ చుక్కెదురని భావించాడు. జీవితంలో వున్న దుర్భరమైన అశాంతీ, బాధా చలానికి బాగా అనుభవంలోకి వచ్చాయి. చలం ఆరోగ్యం కూడా అంతంత మాత్రంగానే వుంది. దీక్షితులుతో తన బాధను వుత్తరాల ద్వారా చలం చెప్పుకునేవాడు. యేదో వొకటి సంకుచిత మైన విశ్వాసం, యేదో వొక మతంలో కుదిరితే యెంతో బావుణ్ణు - అనుకుంటు న్నప్పుడే చలానికి రమణమహర్షి పరిచయం కలిగింది. అంతకు ముందే అందుకు యేర్పడిన అనుకూల వాతావరణంలో ఆ పరిచయం మరింత గాఢతరమైంది.[56]

ఆ రోజుల్లోనే చలం 'మ్యూజింగ్స్' ప్రారంభించాడు. అతనిలో చెలరేగిన ప్రశ్నలూ, సందేహాలూ, అశాంతీ, అన్వేషణా అన్నిటికీ 'మ్యూజింగ్స్' అద్దం పట్టింది.

---

56. "నా ఆరోగ్యం భయోత్పాదంగా వుంది. ఇంటికి పోవాలనే కోర్కతో గుంజుకుంటున్నాను గంటలు లెఖ్ఖ పెడతాను. మిమ్మల్ని కలుసుకుని నాకు యీ బాధంతా యేమిటో చెప్పుకోవాలని వుంది. కాని తెలుసా నాకు ఈ బాధ ఏమిటో! చాలాసార్లు సంతోషంగా వుంటాను. కాని ఆనందంగా వున్నానా? లోకానికీ నాకూ ఏదో సరిపడని సంబంధం ఏర్పడింది. నాకన్న గొప్ప దాంట్లో దేంట్లోనో లయమైపోతే బావుంటుందనిపిస్తుంది. కాని అదేదో కనపడదు. నన్ను *inspire* చేసేందుకు కనిచీకటి, సంకుచితమైన విశ్వాసం ఏమతంలోనో కుదిరితే బావుండును నాకు. ఏదో నిశ్చయంలేని సందేహంలో నా ఉత్సాహం నశించింది."
చలం, "చలం ఉత్తరాలు", (విజయవాడ, దేశి ప్రచురణ, ప్రథమ ముద్రణ, 1967), పుట: 83.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1938లో కాశీలో సంస్కృతి విద్యాలయ మందిర్ అనే సంస్థ చలానికి "సాహిత్య మనీషి" అనే బిరుదు యిచ్చారు. బిరుదులూ, సన్మానాలూ, సభలూ అక్కర్లేదనే చలం దాన్ని నిరాకరించాడు. 1939లో చలానికి మాలపిచ్చమ్మ[67] ద్వారా వొక ఆధ్యాత్మిక అనుభవం కలిగింది. మాలపిచ్చమ్మ తనలో కలిగించిన అలౌకికానుభవాన్ని గురించి చెబుతూ చలం యిలా అంటాడు:

> "ఇతరులు ఈ ఆధ్యాత్మికమంతా ఉత్త మోసమన్నప్పుడు, ఔన్నత్యాన్ని పొందిన మనుషులు ఇతరులలో ఎట్లాంటి అద్భుత మైన మార్పు తీసుకురాగలరో స్వంతంగా అనుభవం మీద మాట్లాడ గలను. కాని ఎవరికి కావాలి? ఎవరు అన్వేషిస్తారు? అక్కరకి వచ్చే రేషనలిష్టు మూఢ నమ్మకాల్లోకి లొంగిపోయినాడను కుంటారు...."[68]

తన ఆధ్యాత్మిక అనుభవం లోకానికి అక్కర్లేని విషయంగా చలం గుర్తించాడు.

1938లో చలం మళ్ళీ అరుణాచలం వెళ్ళాడు. తనతోబాటూ సౌరిస్‌ను కూడా తీసుకెళ్ళాడు తిరువన్నామలై కి వెళ్ళటం సౌరిస్‌కు అది మొదటిసారి. సౌరిస్ జీవితంలోని మార్పుకు యీ సంఘటన నాంది పలికింది. 1939లో చలాన్ని టెక్స్టుబుక్ కమిటీకి మెంబరుగా వేసుకున్నామని అధికారులు తెలియ పరచగానే, 'యెంత దుర్గతిలోకి పతితుణ్నయ్యానో' అని తన సహజధోరణిలో ఆ గౌరవాన్ని నిరాకరించాడు.

1941లో చలం జీవితంలో లీల ప్రవేశించింది. అప్పుడు చలానికి గుడివాడ నుంచి ఏలూరుకు బదిలీ అయింది. లీల చలం జీవితంలో వొక మరపురాని స్త్రీమూర్తిగా నిలిచిపోయింది. వారి మధ్య యేర్పడిన శృంగార మోహాలకూ, ప్రేమకూ విరుద్ధ భావాలు కలిగిన వారి వ్యక్తిత్వాలు అడ్డుకాలేదు.

---

67. మాలపిచ్చమ్మ : వొక యోగిని. చలాన్నీ, సౌరిస్‌నీ ప్రత్యేకమైన అభిమానంతో చూసేది.

68. చలం, "చలం ఉత్తరాలు", (విజయవాడ, దేశీప్రచురణ, ప్రథమ ముద్రణ, 1957), పుట : 166.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

'మ్యూజింగ్స్' రచన లీలకే అంకితమివ్వబడింది. లీల సంగమేశ్వర శాస్త్రివద్ద వీణ నేర్చుకుంది. సాహిత్యంలో, సంగీతంలో ప్రతిభావంతురాలు. చలం ఆమె గానాన్ని అమితంగా మెచ్చుకునేవాడు. ఆమె కంఠంలోని బలం, మాధుర్యం, స్పష్టత అపూర్వమైందని అనేవాడు. ఆమె దృష్టిలో చలం మానవులందరికన్నా అధికుడు. కానీ తనకు యిమడనివాడు. అట్లాగే చలం దృష్టిలో ఆమె అందరికన్నా అధికురాలు. కానీ తనకు నచ్చింది కాదు. చలం ఆమెతో ప్రతి విషయాన్నీ తర్కించేవాడు. తాను నమ్మిన సత్యాలూ, విలువలూ ఆమెతో వాదంలో, తర్కంలో నిలవలేక పోవడం చలానికి ఆశ్చర్యం కలిగించేది. ఆమె వాదన వల్ల తనలో చాల విశాలత్వం కలిగిందనీ, తన దృష్టి యెన్నో కొత్త కోణాలపైన ప్రసరించిందనీ చలం అంటాడు.[59] లీల రాకను చలం కుటుంబం సహృదయంతో స్వీకరించింది. చలం ఆమెతో కలిసి గడిపిన యేడు సంవత్సరాల్లో మనస్ఫూర్తిగా వున్నది రెండు సంవత్సరాలు మాత్రమే. తక్కిన కాలమంతా తర్క వితర్కాలతో వివాదాస్పదంగా గడిచిపోయినా, వొకర్ని వొకరు విడిచి వుండేవారు కాదు.

"నా జీవితాన్ని యీ భూమి మీదనే అమృతంతో నింపగల స్త్రీని ఇచ్చారు భగవాన్ నాకు. తృప్తితో నిండిపోయినాను. కాని అంతటితో నాకు తనివి తీరలేదు. భూలోకం ఇవ్వగల రసమూ

---

59. "లీల్! ఇట్లా మీతో చర్చిస్తే, ఎన్ని కొత్తవూహలు, సమన్వయాలు నా మనసులో అంతరాంతరంగా వున్నవి ఎన్ని బైటికి స్పష్టంగా కనపడుతున్నాయంటారు? ఇద్దరమూ ఏమూలా ఒకరితో ఒకరము అంగీకరించక పోవటంతో ఒకరి వాదనకి ఒకరు ఒక అంగుళం చోటివ్వకుండా నిలిచి తర్కించడంలో, ఎన్ని కొత్త కోణాలమీద వెలుతురు పడుతోందను కొన్నారు? ఈ నా వ్రాతలలో మీ విరుద్ధమైన సహాయానికి నన్ను ధిక్కరించి నిలిచి ప్రశ్నించే మీ బలానికి ఎట్లా *Acknowledgement* కనపరచను?"
చలం, "మ్యూజింగ్స్", (హైదరాబాద్, చలంసాహితి, 1976), పుట: 289.

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అనుభవమూ దొరికాయి. కాని ఆ వెలుగుపైకి ఎక్కడికో ఇంద్రియాలతో అందుకోలేని ఆనందంవైపు చూపుతోంది"[60]

అంటూ లీల గురించి దీక్షితులుకు వుత్తరం రాశాడు చలం.

చలం స్త్రీలో ఆరాధించిన సౌందర్య దేవత కటాక్షించి, లీల రూపాన తనను అనుగ్రహించిందని పొంగి పోయాడు.

"లీల దృష్టి వ్యక్తి జీవితపు అందం మీద; నా దృష్టి ప్రత్యేకమైన ప్రయత్నాల విలువల మీద. ఆమె దృష్టి భూమి మీది *proprotions* పైన; నాదృష్టి ఆకాశపు *beyond proprotions*"[61]

అంటాడు చలం.

లీల తన పదమూడవ యేటనే చలం పుస్తకాన్ని ప్రథమంగా చదివింది. పిఠాపురం స్వగ్రామం కావడంవల్ల దేవులపల్లి కృష్ణశాస్త్రి ద్వారా క్రమంగా చలం సాహిత్యం వైపు ఆమె ఆకర్షితురాలైంది. చలాన్ని మొదటిసారిగా కలుసుకున్నపుడు చలం రచనల గురించి తన అభిప్రాయాన్ని యిట్లా వెల్లడించింది :

"నేను ఇక్కడకు వచ్చిన తరువాత గ్రహించాను, మీ పుస్తకాల కంటె మీరధికులని. ఈ పుస్తకాలు అచ్చువేసి వాటి ఆధిక్యతను పాడు చేస్తున్నారు. ఇవి కొందరు మాత్రమే చదవ తగినవి. ఎందుకిట్లా అజ్ఞాను లెదుట విరజిమ్ముతారు. వానిలోని అందాన్ని వారు గ్రహించగలరా ?"[62]

---

60. చలం, "చలం ఉత్తరాలు", (విజయవాడ, దేశీ ప్రచురణ, ప్రథమ ముద్రణ, 1957), పుట. 269.
61. చలం, "మ్యూజింగ్స్", (హైదరాబాద్, చలం సాహితి, 1976), పుట. 252.
62. గొర్రెపాటి వెంకట సుబ్బయ్య, "చలం జీవితం - సాహిత్యం", (విజయవాడ, దేశీ ప్రచురణ, ప్రథమ ముద్రణ, 1958), పు. 106

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చలం పూర్తిగా లీలకి వశ్యుడు కాక పోవడం, క్రమంగా భగవాన్ వేపు మొగ్గడం కూడా ఆమెకు బాధ కలిగించేది.

"నా వంటి స్త్రీ తనను కోరి వచ్చిందంటే ఎటువంటి పురుషుడైనా *seventh heaven*లో వుండేవాడు. నీ కెక్కడా తృప్తి లేదు. శాంతి లేదు. కృతజ్ఞత లేదు"[63]

అని తిట్టేది. చలం ఆమె మూలంగా కొంతకాలం సౌఖ్యాన్ని పొందినా, తరువాత తరువాత తీవ్రమైన అశాంతికి లోనయ్యాడు, కానీ ఆమె నుంచీ, ఆమె ప్రభావం నుంచీ తప్పించుకోలేక పోయాడు. యీ విషయాన్నే ప్రస్తావిస్తూ లీల గురించి చలం యిలా అంటాడు:

"లీలగారు ఉత్తమురాలైన స్త్రీ. *prudent*. *Intelligent with a hankering for higher values*. వాటన్నిటినీ మించిన *plane* వొకటి వుందని ఆమె దూరంగా చూడగలదు. *Appreciate* కూడా చెయ్యగలదు. దాన్ని ఆమె తన జీవితం మీదికి వొస్తే మాత్రం తను భరించలేదు. దాని ముందు చాలా తను *inferior* గా *feel* అవుతుంది. దాంతో ఆమె అహం అధికంగా పైకి లేస్తుంది. మమ్మల్ని వొదల్లేదు. మింగలేదు"[64]

1949వ సంవత్సరంలో లీల చలాన్ని వదలి వెళ్ళిపోయింది.

"లీల గారితో నాకు ఆదర్శస్త్రీ పిచ్చి వొదిలి పోయింది. ముందు తాను ఆదర్శ పురుషుడైతే తప్ప, ఆదర్శ స్త్రీ ఎక్కడినించి వొస్తుంది?"[65]

అని చలం తనను తాను ప్రశ్నించుకున్నాడు.

---

63. చలం, "చలం", (తిరువన్నామలై, శ్రీ రమణస్థాన్ పబ్లికేషన్స్, మొదటి ముద్రణ, 1973), పుట. 279.
64. *I bid* పుట. 282.
65. *I bid*, పుట. 284.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

౧౯౫౬లో లీల మరణించింది. ఆమె గురించీ, ఆమె తన జీవితంలో ప్రవే శించడాన్ని గురించీ చిన్నారావుకు వుత్తరం రాస్తూ చలం యిలా పేర్కొన్నాడు:

"లీలగారు నాకోసం రావడం, వుండిపోవడం, *personal* గా నా జీవితంతో ఏ ప్రాముఖ్యతను పొందినా, దాంటో నేను గర్వ పడవలసిన విషయం, ఎంతో గొప్ప సంగతి - లీలగారి వంటి స్త్రీ నా రచనల్ని చదివి, చలాన్ని గురించి తన యవ్వన ప్రారంభం నించి కలలు కనడం, చివరికి నన్ను చూడడం, చూసి, ఆ రచన లకి తీసిపోని *source* జన్మ స్థానమని, నాలో నిలవ గలగడం, అట్లాంటి ఏ పూర్వపు కవుల, గాయకుల జీవితాల్లో వింటాము ? అట్లాంటిది ఈ యుగంలో, ఈ దేశంలో ప్రత్యక్షంగా జరిగిందంటే నా రచనల విలవ ఏమీ లేకపోతేనేంగాక, అవి నాకేం తీసుకురాక పోతేనేం గాక, ఒక హృదయాన్ని లాక్కొచ్చి నాకు కట్టేశాయి కొన్నేళ్ళు. అట్లాంటి సాఫల్యం ఎక్కడో గాని జరగదు"[౬౬]

1940లో ఏలూరు నుంచీ భీమునిపట్నానికి బదిలీ అయిన చలం అక్కడి అందాల్ని వో అయిదు సంవత్సరాల పాటు ఆస్వాదించాడు. తరువాత మళ్ళీ 1945లో ఏలూరుకు బదిలీ అయింది. డిపార్టుమెంటు వారికీ, ఆయనకూ తగాదా లేర్పడ్డాయి. వాటితో అసహ్యం పుట్టి 1948లో ఆయనే స్వయంగా వుద్యోగం మానివేశాడు.

12-10-1948న వొయ్యి మరణించింది. వొయ్యి ఆంధ్రదేశంలో మొదటి హిందూ లేడీ ప్రయివేట్ ప్రాక్టీషనర్. చలాన్ని యెన్నో ఆపదల నుంచి తప్పించి రక్షించింది. చలం తన ఆత్మ వికాసత్వం కోసం చేసిన సంఘ విప్లవ కార్యాలకీ, రచించిన సుందర కావ్యాలకీ వొయ్యి ప్రేరణ. వొయ్యి సహాయం వల్లనే, ఆమె సహృదయత వల్లనే తాను కలలుకన్న యెన్నో ఆశయాల్ని వాస్తవం చేసుకోగలిగాడు. వొయ్యి గురించి చలం యిలా అన్నాడు:

---

౬౬. చలం, "మహాస్థాన్," (ఏలూరు, ప్రజా ప్రచురణలు. 1960), పుట. ౨౨౦.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"నా జీవితంలో యిప్పటి వరకు ఎందరో స్త్రీలని చూశాను. కాని వొయ్యి వంటి స్త్రీని నేనింతవరకూ చూడలేదు. ఆమె ఆత్మలో ఎంత గొప్పదో, నన్నెంత ప్రేమించిందో పైకి తెలియనిచ్చేది కాదు. నా మూలంగా ఆమె ఎంత బాధపడ్డదో నేనన్నా ఊహించు కోలేను. పిన్ని నన్నొక సారి ఎవరి మూలాన వొయ్యి చచ్చి పోయిందని అడిగితే ఎవర్ని ఆమె ప్రేమించి, పోషించిందో, వాళ్ళలో షౌ తప్ప, తక్కిన అందరం, నేను, '*T*', వసంత్, చే, చిత్ర, పకపక. ఈ ముఖ్యమైన వాళ్ళందరం ఆమెని హత్య చేశాం. అందరికన్న ముఖ్యం నేను అన్నాను. ఆమెకి నేను కలిగించిన యాతనకి నా కెక్కడా క్షమాపణ లేదు"[67]

వొయ్యి చలాన్నీ, చలం కుటుంబాన్నీ తన చివరి వూపిరి దాకా కంటికి రెప్పలా చూసుకుంది. వొయ్యి ప్రభావం చలం మీద చాలా వుంది. చలం జీవితంలో అవ్యాజమైన, అపారమైన ప్రేమనీ, కారుణ్యాన్నీ, మాతృత్వ ఆపేక్షనీ కురిపించిన స్త్రీ మూర్తి ఆమె. వొయ్యి గాంధేయవాది. గాంధీజీ తెనాలికి వచ్చినపుడు, సభలో స్త్రీల నగలు వసూలు చేసి యిస్తూ తనపైట పిన్ను కూడా తీసి యిచ్చే సరికి ఆయన ఆమె మెడలో నూలుదండ వేశాడు.

"ఆమె కాంతి ప్రభావం చేతనే చలం జీవించింది. ఆమెకు ఆయన ఉపగ్రహం"[68]

అంటాడు గొర్రెపాటి వెంకట సుబ్బయ్య.

"నేను వొస్తే నన్ను చదివిస్తావా వెంకటచలం ?.... నేను డాక్టర్ని కావాలని వుంది నాకు" అని అడిగి ''తప్పక చదివిస్తాను-కాదు నేనే చదువు చెపుతాను''[69]

---

67. చలం, "చలం", (తిరువన్నామలై, శ్రీ రమణస్థాన్ పబ్లికేషన్స్, మొదటి ముద్రణ, 1973), పుట. 195.
68. గొర్రెపాటి వెంకట సుబ్బయ్య, "చలం జీవితం - సాహిత్యం", [విజయవాడ, దేశీ ప్రచురణ, ప్రథమ ముద్రణ, 1958], పుట. 86.
69. చలం, "చలం", (తిరువన్నామలై, శ్రీరమణస్థాన్ పబ్లికేషన్స్, మొదటి ముద్రణ, 1973), పుట. 69–70.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అన్న చలం మాటల్ని విశ్వసించి, చలంతోనే తన జీవితాన్ని నడుపుకుంది వొయ్యి. "ఎన్నటికీ ఈ వేళ్ళను వదలకు"[70] అన్న చలం మాటకు కట్టుబడి తన జీవిత పర్యంతం అతని సుఖదుఃఖాల్లో పాలుపంచుకుంటూ, కొవ్వొత్తిలా తాను కాంతినిస్తూ కరిగి పోయింది.

1950 ఫిబ్రవరిలో చలం సకుటుంబంగా తిరువణ్ణామలై వచ్చివేశాడు. వొయ్యి మరణం, లీల కలిగించిన అలజడి, భగవాన్ ప్రభావం, సౌరిస్ ఆధ్యాత్మిక సాధన, అన్నిటికన్నా మిన్నగా తెలుగు దేశంపై, రచనా వ్యాసంగం పై యేర్పడిన విముఖత, నానాటికీ చలంలో పురివిప్పుకుంటున్న మార్మికత, యెంతకీ మారని, కదలని సామాజిక స్వరూపం ఆయన అరుణాచలం వెళ్లడానికి ప్రేరణలుగా పని చేశాయి. చలంలో అంతకంతకూ ప్రబలిన వొంటరితనంకూడా అందుకు వొక కారణం. చలం మిత్రులంతా కూడా కాల్పనికులు కావడం చలాన్ని యథార్థ జీవన సంగ్రామం నుంచి దూరంగా వుంచడం మాత్రమే కాదు, త్వరగా తప్పుకునేటట్టు కూడా చేసింది. చలం సృష్టించిన సాహిత్యం, అతని జీవనవిధానం తెలుగు ప్రజల్లో రేకెత్తించిన అలజడీ, తన్మూలంగా అతడు పడిన రొష్టూ, ప్రజల దూషణలూ, తిరస్కారాలూ, ప్రచారాలూ అతన్ని తెలుగుదేశాన్ని వదలి వెళ్ళేటందుకు నిశ్చయించుకునేలా చేశాయి.[71] యెప్పుడూ బాగుండని చలం ఆరోగ్యం వొకవైపు. అతని సున్నిత మనస్తత్వం మరొకవైపు. సంఘర్షణ అధికతరమైంది. పిల్లల పెంపకంలో, కుటుంబ జీవనంలో తన ప్రత్యేక విధానాల ల్లవ చలం అమితమైన వేదనకు గురికావలసి వచ్చింది. సౌరిస్ పితృ ఆరాధనా భావం, ఆమె ఆధ్యాత్మిక సాధనా మార్గదర్శకత్వం చలాన్ని ప్రభావితం చేశాయి. అరుణాచలం వెళ్ళడానికి వారిద్దరి మధ్య బలీయమైన బంధం

---

70. చలం, "చలం", (తిరువన్నామలై, శ్రీరమణస్థాన్ పబ్లికేషన్స్, మొదటి ముద్రణ, 1973), పుట. 69.

71. "చాలా ఏళ్ళు తెలుగుప్రజ, నాలో లేని ఘోరాల నెన్నో నాకా పాదించారు. ఇంకా అపవాదులు ఆ దేశంలో నామీద వేళ్ళాడుతూనే వున్నాయి."
చలం, "శ్రీరమణస్థాన్", (విజయవాడ, వాహినీ పబ్లిషింగ్ హౌస్, ప్రథమ ముద్రణ, 1965), పుట. 90.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రేరేపించింది. చలం అరుణాచలం తరలి వచ్చేందుకు పై కారణాలన్నిటితో బాటూ ప్రధానమైన భౌతిక కారణం మరొకటుంది. అది ఆర్థిక అస్థిరత్వం. చలానికి వుద్యోగం లేదు. చలం కుటుంబాన్ని పోషించే వొయ్యి మరణించింది. లీల వారి పోషణ భారాన్ని తీసుకుంటానన్నా చలం నిరాకరించాడు. వీటన్నిటికి తోడు రంగనాయకమ్మ (T) రమణాశ్రమానికి రమ్మని చలాన్ని గట్టిగా పట్టుబట్టడంతో అతనికి తెలుగుదేశం వదలి వెళ్ళడం అనివార్యమైంది. అన్నిటినీ అమ్మేసుకుని, చలం కుటుంబం రమణాశ్రమానికి వెళ్లడం జరిగింది.

చలం అరుణాచలానికి వెళ్ళడం, అక్కడే స్థిరపడిపోవడం తెలుగు ప్రజల్లో, సాహిత్య ప్రపంచంలో పెద్ద అలజడినే కలిగించింది. ఆయనలో యీ మార్పుకు అభ్యుదయవాదులు, నొచ్చుకుంటే, తిరోగమన వాదులూ, యధాస్థితి వాదులూ హర్షించారు. వీటిని వేటినీ లెక్కపెట్టని చలం తనకు ఆధ్యాత్మిక మార్గ కవాటాలు తెరుచుకున్నాయనీ, ఆ మార్గంలోనే యింకా కొనసాగాలనీ పట్టుదలతో భగవాన్ వద్దే కూచున్నాడు.

చలంతో బాటూ రంగనాయకమ్మ కూడా వారితోనే వుండిపోయింది. ఆమె 1947 లోనే అరుణాచలం వచ్చివేసింది. అప్పటికే ఆమె మానసిక అనారోగ్యంతో బాధపడుతూ వుండేది. ఆమె మానసిక బాధకు కారణం చలం కొంతైతే, చలం భార్య కావడం వల్ల ఆ ముద్రతో సమాజం ఆమెను పెట్టిన రొష్టు మరికొంత. పిల్లలెవరూ తనమాట వినకపోవడం, తనకు దూరం కావడం ఆమె సహించలేక పోయింది భర్త ప్రేమ వ్యవహారాలూ, బలహీనతలూ భరించగలిగినా పిల్లల నుంచి దూరం కావడం ఆమె మాతృ హృదయం వోర్చలేక పోయింది.

రంగనాయకమ్మ చాలా స్వతంత్ర భావాలతో, చొరవతో చలంతో బాటూ సాంఘిక కార్యకలాపాల్లో పాల్గొనింది. 1982 లో బెజవాడ మునిసిపల్ కౌన్సిలరుగా, 1934 లో జిల్లాబోర్డు మెంబరుగా ఆమె పని చేసింది. స్త్రీల హక్కుల కోసం పోరాడింది. అతని కృషిలో, తక్కిన ఆంధ్ర సంస్కర్తల భార్యలలాగే తానూ ఆచరణాత్మక రంగంలో పాలుపంచుకుంది. సౌరిస్‌కు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రాసిన వొక వుత్తరంలో రంగనాయకమ్మ సాహితీ వ్యాసంగం స్త్రీ లోకంలో రేపిన అలజడి గురించి చలం ప్రస్తావించాడు.[72]

"ఏమిటి ఆ దరిద్రగొట్టు రాతలూ నువ్వు"[73]

అని ఆమె చలం సాహిత్యాన్ని విమర్శించినా, చలంకోసం అన్నిటినీ వదులుకుని అతన్ని అనుసరించింది. కానీ, తనకోసం అన్నిటినీ వదులుకున్న ఆమెకు ద్రోహం చేసానని చలం వాపోయాడు.

> "ఆమెకో *individuality* వుంది. ఆమెకి ఓ ప్రత్యేకమైన *personality* వుంది. దాంతో మేమిద్దరం త్వరలోనే వ్యత్యాసాల కొచ్చేశాము"[74]

అని చలం చెప్పుకున్నాడు.

చలం ఆమెకు చాలా స్వాతంత్ర్యాన్ని యిచ్చాడు. ఆమె జీవితం ఆమె కెట్లా తోస్తే అట్లా నడుపుకోమన్నాడు.[75] తన జీవితం తన స్వభావం, తనదని ఆమె; తన జీవితం, తన స్వభావం తనదని చలం; తమ వ్యక్తిత్వాల్లో వైరుధ్యాల్ని అధిగమించలేకపోయారు. తన స్వాతంత్ర్యం నిలుపుకోవడంకోసం వేటిమీదైతే తాను తిరగబడిందో, ఆ మతాల్నీ, పూర్వాచారాల్నీ, జపాల్నీ, తపాల్నీ మళ్ళీ యింట్లో ఆచరించడం ప్రారంభించింది రంగనాయకమ్మ. కానీ చలంతోపాటూ పిల్లలుకూడా దూరమవుతూ ఆమెకు గొప్ప బాధను కలిగించారు.

---

72. చూడండి అనుబంధం-3
73. చలం, 'చలం' (తిరువన్నామలై, శ్రీరమణస్థాన్ పబ్లికేషన్స్, మొదటి ముద్రణ, 1973), పుట :285.
74. *Ibid.*, పుట : 287.
75. "నీయిష్టం. నీ ప్రకారం నువ్వు వుండు. నీ మనస్సు ఏం చెప్తే, నీహృదయం ఎట్లా తోపిస్తే, నీకెట్లా బుద్ధిపుడితే అవిధంగా నువ్వు చెయ్యవొచ్చు. నామాట వినద్దు. ఎవరిమాటా వినద్దు" అని నేను బోధిస్తో వుండేవాణ్ణి."
Ibid., పుట : 289.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆమె తన ఒంటరితనాన్నీ, నిస్సహాయత్వాన్నీ, పూజల్లో, భక్తిలో మరచి పోవాలని చూసింది. మానసికంగా దెబ్బతినింది. వొంటరిగా రమణాశ్రమం వెళ్ళి పోయింది. రమణాశ్రమంలో భగవాన్ దగ్గర చేరిన స్త్రీలు, ముఖ్యంగా తెలుగు స్త్రీలు రంగనాయకమ్మమీద కసిబట్టి, ఆవిడమీద అబద్ధాలు చెప్పి, వుడికించి, యేడిపించి, దడిపించి చివరికి పిచ్చిదాన్ని చేశారు. బెజవాడకు తీసుకువచ్చి చలం కుటుంబంలో కొన్నాళ్లు ఆమెను బలవంతంగా వుంచుకున్నారు. కానీ ఆమె తప్పించుకుని, మళ్లీ తిరువణ్ణామలై చేరుకుంది. అక్కడే స్థిరపడిపోయి,వుత్తరాలు రాసేది. ఆ వుత్తరాలన్నీ '*non-sense*'అని చలం కొట్టివేసినా, తరువాత వాటిని అర్థం చేసుకోగలిగాడు. వొయ్యి చనిపోయిన తరువాత చలం కుటుంబం బెజవాడ నుంచీ తిరువణ్ణామలైకు వచ్చి స్థిరపడి పోయినపుడు, కొంతకాలం రంగనాయకమ్మ వాళ్ళతోనే వుంది. తరువాత కొంతకాలం ఆంధ్రదేశానికి వెళ్ళిపోయి, వొక స్కూలు పెట్టుకుని చిన్నపిల్లలకు చదువు చెబుతూ వుండిపోయింది.తరువాత హఠాత్తుగా అనారోగ్యంతో తిరువణ్ణామలై వచ్చింది. అక్కడే గుండెపోటుతో 1970 లో మరణించింది.

> "లోకంలో నావంటి భర్తలు ఎంతమందో! కాని ఆమె ప్రత్యేకమైన భార్య"76

అన్న చలం జీవితంలో నిజంగానే రంగనాయకమ్మ ప్రత్యేకమైన స్త్రీ మూర్తి.

14-4-1950 లో రమణమహర్షి తనువు చాలించారు. భక్తులందరూ ఆశ్రమం వదలి వొక్కరొక్కరుగా వెళ్ళిపోవడం ప్రారంభించారు. కానీ చలం అక్కడే రమణమహర్షి సమాధివద్దే ధ్యానంలో వుండిపోయాడు. తాను అనుసరించింది యేమార్గమైనా, నిజాయితీతో పట్టుదలతో అంతం చూడాలనుకునే చలం, అధ్యాత్మికత అంచులు చేరుకున్నాడు.

1951 లో చలం 'అనార్కలీ' సినిమాకు కథ రాయమని టెలిగ్రాం వస్తే మద్రాసు వెళ్ళాడు. కానీ అక్కడ వుండలేక వెంటనే వచ్చేశాడు. అదే సంవత్సరంలోనే ఆగస్టు 16వ తేదీ సౌరిస్‌కు ఈశ్వర సాక్షాత్కారమైనట్టు ఆమె

---

76. చలం, "చలం", (తిరువన్నామలై శ్రీ రమణస్థాన్ పబ్లికేషన్స్, మొదటి ముద్రణ, 1978), పుట : 286.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చెప్పుకున్నారు. ఆనాటి నుంచి సౌరిస్ చలం కుటుంబాన్నీ, అభిమానులనీ, ఆత్మీయులనీ నడిపే మార్గదర్శినిగా వుంటోంది. సౌరిస్‌కు కలిగిన యీశ్వర సాక్షాత్కారాన్ని చలం వొకపట్టాన నమ్మలేదు. కానీ సాధనలవల్ల సౌరిస్ తన తలనొప్పులను వుపశమింప చేయడం; తనలో రేకెత్తిన అనుమానాలకు సమాధానాలివ్వడం చలానికి యీశ్వరుడిపట్ల విశ్వాసాన్ని కలిగించింది.

అరుణాచలం వెళ్ళిన తరువాత చలం నిత్య జీవితంలో చాలా మార్పులు సంభవించాయి. అక్కడనుంచి తెలుగుదేశాన్నీ, తెలుగు ప్రజలనీ, తెలుగు సాహిత్యాన్నీ మరచిపోవడానికి సకల ప్రయత్నాలు చేశాడు. కానీ అభిమానుల నుంచీ, మిత్రులనుంచీ వచ్చే వుత్తరాలకు క్రమం తప్పక, యెంతో బాధ్యతా యుతంగా స్పందించి వుత్తరాలు రాసేవాడు. చలానికి దేశం నలుమూలల నుంచీ ప్రేమలేఖలు వచ్చేవి. ఎందరో సందేహాలు రాసేవారు. ఆయన అన్నిటికీ వోపికగా జవాబు రాసేవాడు. తెలుగు రచయితల్లో అభిమానుల, ఆత్మీయుల వుత్తరాలకు అంతగా ప్రతిస్పందించే వ్యక్తిగా ఆయన్నే ముందుగా చెప్పుకోవాలి ఆయన కలం పట్టుకోలేని చివరిదశవరకూ ఆ అలవాటును వదలలేదు. తిరువణ్ణామలై చేరిన తరువాత తనవద్దవున్న అమూల్యమైన ప్రేమలేఖలు, అభిమానుల వుత్తరాలు అన్నిటినీ అగ్నికి ఆహుతిచేశాడు.[77] తెలుగు సాహిత్యంలో చలం లేఖా సాహిత్యానికి వొక ప్రత్యేక ప్రతిపత్తిని కలిగించాడు. చలం లేఖలు, తాత్విక, కళా విమర్శనలతో, సునిశిత వ్యంగ్యంతో, ఆయన రచనలన్నిటిలాగే నిజాయితీతో అలరారుతుంటాయి.

---

77. "నేను చించి *Boiler* లో పడేశేవి ఉత్తరాలు. గొప్ప ఉత్తరాలు. ప్రేమలేఖలు నేనెప్పుడూ కలుసుకోని స్త్రీలనుంచి మెచ్చుకుని నన్ను, నాకు ఆత్మార్పణ చేసుకున్న పురుషుల ఉత్తరాలు-ఎవరికీ నేను చూపనివి ఇప్పుడు నా *boiler* అగ్నిమాత్రమే సాక్షి వాటికి వాటికి భరించుకోగలిగింది ఆ దేవుడొక్కడే."
చలం, "మహాస్థాన్" (ఏలూరు ప్రజాప్రచురణలు, 1960), పుట: 26.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చలం సాహిత్యంలో కథలు యెక్కువగా యితర భారతీయ భాషలైన గుజరాతీ, మరాఠీ, వుర్దూ, పంజాబీ, కన్నడం, తమిళం మొదలైనవాటిలోకి అనువదింపబడ్డాయి.[78] చలం 'సుధ' కావ్యం ఆంగ్లంలోకి అనువదింపబడింది.

చలం ప్రకృతి ప్రియుడు. ప్రకృతిలో స్త్రీ సౌందర్యాన్ని ఆపాదించుకుని తన్మయుడయ్యేవాడు. తెలుగుదేశంలోని అందమైన ప్రదేశాలన్నిటినీ చూసి ఆనందించినవాడు. కదిలే ప్రకృతిని తనివితీరా ఆస్వాదిస్తూ వచ్చిన చలం, చివరి రోజులలోకూడా కదలలేని వయోభారంలో అరుణ అచలాన్ని చూస్తూ నిత్యం చాలా సేపు గడిపేవాడు.

బ్రహ్మసమాజ కాలంలో గొంతువిప్పి ప్రార్థనా గీతాలు పాడిన చలం రమణాస్థాన్‌లో ప్రతిరోజూ జరిగే భజన కార్యక్రమంలో సౌరిస్‌తో బాటూ పాడేవాడు. చలం పాటల్లో ఆర్తి, ఆవేదన ధ్వనించేవి. చలం పాట యెడ తెగని నిరాశ చీకట్లో వాకిలి కానరాక శోక భారంతో అరిచే శాపోపహత భక్తుడి భీతావహ తాపంగా వర్ణిస్తాడు వజీర్ రహ్మాన్.[79] చలం సంగీతాన్ని యెక్కువగా

---

78. "నాకథలు గుజరాతీ, మరాటీ, ఉర్దూ, పంజాబీలోకి నన్న దక్కండానే తర్జుమా అయినాయని తెలుసా? కన్నడంలో, అరవంలో చాలా కాలం నించి వాటి పరిచయమయింది." చలం, "చలం ఉత్తరాలు," విజయవాద, దేశీ ప్రచురణ, (ప్రథమ ముద్రణ, 1957), పుట: 246.

79.
చెలం,
నీ పాట -
యెడ తెగని
నిరాశ చీకట్లో,
వాకిలి కానరాక
శోక భారంతో అరిచే
శాపోహత భక్తుడి
భీతావహ తాపం

వజీర్ రహ్మాన్, "ఎచటికి పోతావీ రాత్రి," (విశాఖపట్నం, జవహర్ ప్రచురణ, ప్రథమ ముద్రణ, 1963), పుట: 79.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అభిమానించేవాడు. బిథోవెన్ సంగీతం అంటే చలానికి చాలా యిష్టం. పాశ్చాత్య సంగీతకారులైన పాల్‌రాబ్సన్ మొదలైనవారి సంగీతమే కాకుండా భారతీయులైన కే.సి.డే, సైగల్ మొదలైన వారి సంగీతాన్ని కూడా అనుభవించి పలవరించేవాడు.

అరుణాచలం వెళ్ళిన తరువాత కూడా చలంలో సృజనాగ్ని చల్లార లేదు. చలం కలం నుంచి మార్మికత్వంతో నిండిన ఆధ్యాత్మిక సంబంధాలైన రచనలు యెన్నో వెలువడ్డాయి. చలానికి పశు పక్ష్యాదు లంటే యెంతో ప్రేమ. ఆయన నివాసంలో పశువులు, నెమళ్ళు, పిట్టలు, కుక్కలు మొదలైన వాటి పెంపకం యెంతో ప్రత్యేకంగా వుండేది. రమణాస్థాన్‌లో వాటికి కూడా మనుషులతో పాటు సమానమైన ప్రతిపత్తీ, గౌరవాలూ, ప్రేమాభిమానాలూ లభించేవి.[80] చలం రచించిన బుజ్జిగాడు[81] (1960) అపురూపమైన పిట్ట కథ. ఆయన తనకు పశు పక్ష్యాదుల పట్ల ధన్న సహజ కారుణ్య ప్రేమ భావాలకు దీపికగా దాన్ని రచించాడు. రోజూ సాయంత్రాలు షికారుకు వెళ్తున్నప్పుడు పిట్టల్ని కూడా తీసుకు వెళ్ళేవాడు. రమణస్థాన్‌లో పెరిగిన బుజ్జాయి (లేగదూడ) పై "బుజ్జాయి" అనే పేరుతోనే సౌరిస్ రచించిన భావ చిత్రం (1981 నవంబర్, ఆంధ్ర జ్యోతి దీపావళి సంచిక), బ్లాకీ - జాకీ - లక్కల (కుక్కలు) పై "బ్లాకీ - జాకీ -

---

80. "నేను రాస్తో వుంటే పిచ్చిక వొచ్చి బల్ల మీద కూచుని, రాయ వొద్దనీ, చంటిపిల్ల మల్లే గోల చేస్తోంది. అరుస్తూ కాగితాలు పీకు తోంది. కలాన్ని కరుస్తోంది. ముక్కుతో కొడుతోంది. అక్షరాలకి అడ్డంగా నుంచుంటుంది. వీటి కెంత జ్ఞానమో. నా దృష్టి కావాలి. దానికి. ఈ కలం కాగితం ఆటంకమని ఎట్లాగో తెలుసు వాటికి." చలం, "శ్రీరమణస్థాన్," (విజయవాడ, వాహినీ పబ్లిషింగ్ హౌస్, ప్రథమ ముద్రణ, 1965), పుట: 22.

81. బుజ్జిగాడు: చలం యింట్లో పెరిగిన పిట్ట. దాని దినచర్యను వొక ఆసక్తికరమైన కథగా మలిచాడు చలం. చలం, "బుజ్జిగాడు", (విజయవాడ, అరుణా పబ్లిషింగ్‌హౌస్, 1982).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లక్ష్మీ" అనే పేరుతోనే రచించిన భావ చిత్రం (1981 నవంబర్ జ్యోతి దీపావళి సంచిక) చదివితే రమణాస్థాన్‌లో పశు పక్ష్యాదుల పట్ల యెట్లాంటి ఆదరాభిమానాలు కనబరుస్తూ పెంచే వారో స్పష్టమవుతుంది.

చలం అరుణాచలంలో వున్నప్పుడు టాగూరు రచనల్ని అనువదించడం ప్రారంభించాడు. చలంపై టాగూరు ప్రభావం చాలావుంది. టాగూరు సాహిత్య పఠనానికి చలాన్ని ప్రోత్సహించిన వ్యక్తి రఘుపతి వెంకటరత్నం నాయుడు.

> "చిత్రమేమిటంటే ఈశ్వరుడు లేని నా ముప్పై ఏళ్ళ జీవితంలో ఈశ్వర లీలల్ని కీర్తించే గీతాంజలి నా నిత్య పారాయణ కవితా గ్రంథంగా ఉండిపోయింది."82

అంటూ చలం తన జీవితంలో రవీంద్రుని కవిత్వం ప్రసరించిన ప్రభావాన్ని గురించి చెప్పుకున్నాడు. తన మొదటి కుమారునికి చలం రవీంద్రుని పేరే పెట్టుకున్నాడు. టాగూరు కవిత్వం గురించి చెపుతూ చలం ఇలా అంటాడు :

> "టాగూరు కవిత్వం యీ బొమికల్లోకి యెక్కింది. బ్రహ్మ సమాజమూ, దేవుడూ, భక్తి నన్ను వొదిలి పోయిందాకా ఒక ఐదేళ్ళు టాగూరు కవిత్వం తాగి బతికాను. ఆయన వ్రాసిన భక్తి నన్ను వొదిలినా కవిత్వం వొదలలేదు....భక్తులకి ప్రేమగీతాల్లో భక్తి గోచరిస్తుంది. నాకు భక్తిగీతాలలో ప్రేమ గోచరిస్తుంది."83

చలం టాగూర్ అభిమానిగా తయారయ్యాడు. రవీంద్రుడు తన కవిత్వంలో పలికించిన ఆధ్యాత్మిక అనుభూతులూ, మార్మిక భావనలూ చలం తన జీవితమంతా ఆస్వాదిస్తూ గడిపాడు. రవీంద్రుని సాహిత్యం, తాత్విక చింతన చలం జీవితంపై, ఆయన సాహిత్యంపై ప్రభావాన్ని కలిగించాయి. రవీంద్రుని

---

82. చలం, "రవీంద్ర గీతాంజలి", (హైదరాబాద్, చలం సాహితి, 1975), పుట : 12.

83. చలం, "ప్రేమలేఖలు", (హైదరాబాద్, చలం సాహితి, 1976) పుట : 244.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అద్వైత తత్వం, ఆనందం. ప్రేమ మార్గాల ద్వారా అభివ్యక్తమయ్యే, బ్రహ్మ స్వరూపంతో తాదాత్మ్యంచే అభేద తత్వం, చలం తాత్వికతకు పునాదులు వేశాయి. 'తన తర్కోత్కృష్టతకు జంకి, దిక్కులేకుండా దాక్కున్న భక్తి భావనా విహంగాలు కొన్నేళ్ళ తర్వాత గీతాంజలి ఆంధ్రీకరణంతో కిలకిలమంటూ తన హృదయంపైన వాలి నివాసా లేర్పరచుకున్నాయి''[84] అంటూ చలం భక్తితో వికసించిన హృదయంతో యీశ్వరుడి కోసం వెదికాడు.

గీతాంజలి చలం జీవితానికొక వెలుగునూ, చలం ఆశల కొక అర్థాన్నీ యిచ్చింది.[85] రవీంద్రుని కవిత్వం ప్రభావంతో చలం కవిత్వం వేపుకు మళ్ళి సుధ' (1961) 'భగవాన్ పాదాల ముందు దివాన్' లాంటి కావ్య రచనలు చేశాడు.

టాగూరు ఆంగ్ల కాల్పనికోద్యమ ప్రభావంతో బెంగాలీ లోకి తీసుకొచ్చిన మార్పులు ఆ సాహిత్యాన్ని సుసంపన్నం చేయగలిగాయి. కానీ శాస్త్రీయ భౌతిక వాదం అవసరం దేశంలో వున్న సమయంలో మార్మిక వాదం టాగూరు లాంటి మేధావులైన రచయితలను కూడా ఆకర్షించింది. ప్రభావితం చేసింది. ఆంధ్ర దేశంలో కూడా అంతే. పాశ్చాత్య సాహిత్యం నుంచి మనం తెచ్చుకున్న భావ సంపదలో అభ్యుదయ వ్యతిరేకమైనవే ముఖ్యంగా కాల్పనికుల్లో యెక్కువ చోటు

---

84. చలం, "రవీంద్ర గీతాంజలి," (హైదరాబాద్, చలం సాహితి, 1975), పుట: 12.

85. ''టాగూరే లేకపోతే, ఎండలో ఆకుల్లో నీడలు నిద్రపోవడం, మబ్బుల్లో కన్నీళ్ళు కరిగిపోవడం, సూర్యోదయంలో ప్రేమని భరించలేని దయగల నవ్వు, అర్థరాత్రి నక్షత్రాల 'మిస్టరీ' నాకెవరు చెప్పగలిగే వారు? గాలి, ఆకాశం, కాంతి విలవలేని వరాలని నన్నెవ్వరు నమ్మించ గలిగేవారు?''
చలం, ''మ్యూజింగ్స్'', (హైదరాబాద్, చలం సాహితి, 1976), పుట : 428.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చేసుకోవడం మనం గుర్తించవచ్చు.[86]

1930 ప్రాంతాల్లో చిత్తూరు నుంచి శారదాపీఠం[87] ఆధ్వర్యంలో కి. శే. కె. సభా (1923 - 1980) నాయకత్వంలో వందమందికి పైగా రచయితలూ, కళాకారులూ తిరువణామలైకు తరలి వచ్చి, రమణాస్థాన్‌లో చలానికి సన్మానం చేశారు. అది ఆయనకి జరిగిన మొదటి సన్మానం [88]

అరుణాచలంలో ఆధ్యాత్మిక పథంలో క్రమ క్రమంగా మౌనంలోకి నిష్క్రమిస్తున్న చలాన్ని 1975 లో జరిగిన ప్రపంచ తెలుగు మహాసభల్లో

---

86. *"We have had no Bengali writer who has sought from Europe the Intellectuality and scientific realism which our literature most needed, and which are among the best things Europe could give. On the contrary many of our writers have sought in the west new refuges for the sentimentalism, escapism and mysticim which have been the bane of our literature in the Past."*

J. C. Ghosh, "Bengali Literature," (London Geofery cumberlege 1948), Page : 166.

87. శారదా పీఠం : సాహిత్య పరమైన కార్యకలాపాలు నిర్వర్తించడానికి పుద్దేశించి కి.శే. కె. సభా 1960లో చిత్తూరులో స్థాపించారు. ఆ సంస్థ సాహిత్యకారులనూ సత్కరించడంలోనూ, సాహిత్య కార్యక్రమాలు నిర్వహించడంలోనూ రాయలసీమలో క్రియాశీల పాత్రను నిర్వహించింది.

88. "చిత్తూరు నుండి 'శారదా పీఠం' ఆధ్వర్యాన వందమంది శ్రీరమణ స్థానానికి వచ్చారు. మహాకవి చలానికి సన్మానం చేశారు. ఆ సమావేశంలో వారిని "మహర్షి" అని సంబోధిస్తూ ప్రసంగించారు. చలంగారి ఉపన్యాసాన్ని ఎంతో జాగ్రత్తగా వ్రాసి పత్రికలకు

(తరువాయి 50వ పేజీలో)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సత్కరించడం జరిగింది. ఆ సత్కారాన్ని ఆయన తరపున, ఆయన సన్నిహితుడూ రమణాస్థాన్ నివాసీ అయిన బసవరాజు అందుకున్నాడు.

అరుణాచలంలో తన పరిస్థితిని గురించి చెబుతూ చలం యిలా అంటాడు :

"యిక్కడికి వచ్చిం తర్వాత నాకేం తెలిసిందంటే జ్ఞానంతో నిబిడీకృతమైన మౌనం. అది గొప్ప గొప్ప ప్రవక్తలు మాట్లాడకుండా వూరుకున్నప్పుడు లోకంలోకి వారి నుంచి వచ్చే మౌనం. అటువంటి మౌనం సంపాయించాలి. అప్పుడు మాటగాని, శబ్దం గాని ఏదైనా సరే లోకంలో ఉపయోగ పడుతుంది''[89]

"ఈ లోకపు అంధకారం ఎంత గొప్పదంటే సముద్రంలో ఎన్ని కాగడాలు వెలిగించి పారేసినా ఎట్లా ఆరిపోతాయో అట్లా ముంచే టటువంటి అంధకారం ఈ లోకంలో పేరుకుంది. కాని ఎవడేం చేయగలడు. అందుకని ఏదో చేతైంది చేసెయ్యడం, ఇది మన పని కాదనుకోడం, వదిలేయడం - ఇదొక్కటే వివేకవంతుడు చేయగలిగి నటువంటి పని''[90]

పంపాను. ఆంధ్రపత్రిక దినపత్రిక ప్రత్యేక స్థానాన్నిచ్చి 'చలం గారి ప్రసంగ వ్యాసం' అనే శీర్షికతో ప్రచురించింది. ఆ నాడు చలం అన్న మాటలలో ముఖ్యమైనవి ఎన్నో ఉన్నవి. ''నాకిదే మొదటి సన్మానం'' అన్నారాయన. ఆశ్చర్య నిమగ్నులై విన్నా రందరూ.''

కె. సభా, "అరుణాచలంలో చలం విభూతి", ఆంధ్రపత్రిక, 15 జూలై 1979.

89. చలం కలం వెలుగులు, (తిరువణ్ణామలై, శ్రీరమణస్థాన్ పబ్లికేషన్స్, మొదటి ముద్రణ, 1978), పుట : 11,

90. *Ibid* ; పుట : 12.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అని మారని సమాజ స్వరూపాన్ని విసుక్కుంటూనే-

> ''ప్రయత్నం మాత్రం మానకూడదు. చివరకు నేను చెప్పే దేమౌతుందంటే భగవద్గీతలో వుండే ఫలము నాశించకుండా మీకు తోచిన కర్తవ్యాన్ని మీరు చేయండి"91

అంటూ యువతరం రచయితలకు సందేశాన్నిచ్చాడు చలం.

చలం ఆంధ్రదేశం నుంచీ తిరువణ్ణామలైకు వెళ్ళిపోవడం అతని అభిమానులకూ, మిత్రులకూ నిరాశనీ, నిరుత్సాహాన్నీ విరోధులకూ, సంప్రదాయవాదులకూ సంతోషాన్నీ వుత్సాహాన్నీ కలగచేసింది. చలం పలాయనవాది అయ్యాడని వోగట్టిముద్ర వేయడం జరిగింది. తన జీవితమంతా యే ఆనందం కోసం స్త్రీలో, ప్రేమలో, సౌందర్యంలో, ప్రకృతిలో వున్మత్తుడిలా అన్వేషించాడో, అదే ఆనందం కోసం తాను ఆధ్యాత్మిక పథంలో ప్రయత్నిస్తున్నాననీ ఆ కొత్తకాంతి, సత్యంపైపు ప్రయాణంచేస్తున్నాననీ చలం పదేపదే చెప్పుకున్నాడు. యీ విషయాన్నే ప్రస్తావిస్తూ వజీర్‌రహ్మాన్‌కు రాసిన వుత్తరంలో యిలా అంటాడు :

> '' 'వెనక్కి మరలి వెళ్ళిపోయాడు ఎందాతనో చలం' అని రాశారు. మీరు. నా విరోధులు దేన్ని చాటుకుని విజయభేరి మ్రోగిస్తున్నారో, మీరూ ఆ పొరపాటులోనే పడ్డారు.
>
> నా వ్రాతలతో, కవిత్వాలతో, యుద్ధాలతో, ప్రణయాలతో, జ్ఞానార్జనతో సంతృప్తి పొంద నిరాకరించి కవిత్వాలకీ; ప్రణయాలకీ మూలమేదో ఆ కాంతిని అన్వేషించే తీవ్రసాధన కొరకై వొచ్చానిక్కడికి. నా సత్యాన్వేషణ, నా సౌందర్యారాధన తీవ్రతకి లొంగి సృష్టిశక్తి నాపై కనికరించింది. నా జీవితమంతా ఏ ద్వారాల్ని వెతికానో, తెరుచుకోమని బాదానో, దూషించానో ఆ ద్వారాలు కొంచంగా కదులుతున్నాయి, నా సాధన ఫలితంగా, నా పైని కరుణతో.

91. చలం కలం వెలుగులు (తిరువణ్ణామలై, శ్రీరమణస్థాన్ పబ్లికేషన్స్, మొదటి ముద్రణ, 1978), పుట : 16

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నేను కొత్త కాంతిని తేబోతున్నాను. నన్ను ప్రేమించేవారికి, కొత్త సందేశాన్ని వినిపించబోతున్నాను. కొత్త సోపానాలు నిర్మించ బోతున్నాను నేలకి మింటికి. నాకు కొంచెం వ్యవధి నియ్యండి"[92]

సౌరిస్ పర్యవేక్షణలో, నర్తకి సపర్యలతో చలం చివరిరోజులు చాలా నెమ్మదిగా ప్రశాంతంగా గడిచాయి. చలం దినచర్య, చలం ఆహారపు అలవాట్లు అన్నీ నిర్దిష్ట పద్ధతిలో సౌరిస్ సూచనలతో నిర్ణయించబడేవి.

"ఇన్నేళ్లు నేను ఈశ్వరుడు నాకిచ్చిన శక్తులన్నిటి తోటి, నాకున్న శాస్త్ర విజ్ఞానం తోటి వెతికాను. చదివాను. అడిగాను, తర్కించాను. కాని నాకెక్కడా ఏవి అంతుబట్టలేదు. నన్ను తృప్తిపరచగల సమాధానం దొరకలేదు. కనక ఈ *intellectual quest* వుందే ఇది ఎక్కడికి తీసుకుపోదు మనుషుల్ని. గొప్పమేధావుల పుస్తకాలు చదివాను. వాళ్ళూ వొప్పుకున్నారు ఏమీ దొరకదని. ఈ *intellect* – 'మిమ్మల్నీ నన్నూ వే రుచేసే ఈ *intellect*. ఆ *intellect* నశిస్తేగాని సత్యం గోచరం కాదు. దాన్ని పట్టుకుని మీరు ఎక్కడికో పోదామంటే , అది ఎక్కడికి ? నట్టేట్లోకి తప్ప ఎక్కడికీ తీసుకుపోదు. దాన్ని వొదిలేసి *faith*ని నమ్ముకో. ఆ *intellect* ఏం చెప్పినా దాని నోరు నొక్కెయ్యి. దాన్ని మాట్లాడనీయకు. అది ఏమన్నా సందేహించినట్టయితే నోరుమయ్యి అను. నేను స్వయంగా చెపుతున్నాను కదూ.నన్ను నమ్ము' అని ఈ మాటలన్నీ చెప్పి ఆయన ఎక్కడికో మాయం కాలేదు. ఆయన మాతోనే వుంటానంటున్నారు. సౌరిస్ లోంచి మాట్లాడుతున్నా నంటున్నారు. అందుకని ఆయనకి నేను పూర్తిగా *Surrender*

---

92. వజీర్‌రహ్మాన్, *ed*; కవిగాచలం, (కాకినాడ, వజీర్‌రహ్మాన్, 1958). పుట : 49.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అవుదామనుకున్నాను"[93]

అని చలం సౌరిస్‌లోని యీశ్వరవాణిని నమ్మి యీశ్వర విశ్వాసం వైపే తన చివరి దశలో పూర్తిగా మొగ్గాడు.

1979 మే 4న చలం మరణించాడు. సన్నిహితుల సమక్షంలో, యే అట్టహాసాలూ, ఆర్భాటాలూ లేకుండా ప్రశాంతంగా అంత్యక్రియలు జరిగాయి.

1.3 చలం సృజనాత్మక వ్యక్తిత్వం

చలం మరణించే కాలం నాటికి చలం రాసిన ప్రతి అక్షరమూ ప్రచురిత మయింది. అతని వాఙ్మయంలో కొన్ని అశేష ప్రజాదరణకు నోచుకున్నవి మళ్ళీ మళ్ళీ ప్రచురితమవుతూనే వున్నాయి.

చలం మరణంతో ఆంధ్రదేశంలో వొక పెద్ద సంచలనమే యేర్పడింది. తెలుగు విమర్శకులు అంతా వొక్కసారిగా మేలుకున్నారు. చలంలో వున్న వ్యతిరేకాంశాలు మాత్రమే పేర్కొంటూ కొందరు తూర్పారబడితే, మరికొందరు భుజం తడుతూ 'మంచివాడే కానీ....' అంటూ నీళ్ళునమిలే విమర్శలు చేశారు. మరికొందరు చలంమార్క్సిస్టు కానందుకు విచారాన్ని వెలిబుచ్చుతూ క్రమంగా మతం క్రీనీడల్లోకి తప్పుకున్న పలాయనవాదిగా చలాన్ని పరిగణించారు. కానీ చలం పట్ల సక్రమమైన పరిశీలనా, పరిశోధనా జరుగలేదనే చెప్పాలి. అందుకు చలంలోని, చలం సాహిత్యంలోని, చలం కాలం నాటి సమాజంలోని వైరుధ్యాల్లో వున్న క్లిష్టతే కారణం.

వ్యక్తి చైతన్యాన్ని సామాజిక చైతన్యం రూపొందిస్తుంది; నిశితంచేస్తుంది. వ్యక్తమయ్యేందుకు దోహదంచేస్తుంది. వ్యక్తిచైతన్యం సామాజిక చైతన్యాన్ని పురోగమింప జేస్తుంది. అంటే యివి రెండూ పరస్పర ప్రేరకాలుగా, ప్రభావ పూరకాలుగా వుంటాయి. వ్యక్తి చైతన్యాభివృద్ధి పారంపర్యంగా వస్తున్న అనుభవజ్ఞానాన్ని తెలుసుకోవడంలోనే కాకుండా, తాను జీవిస్తున్న సమాజంలోని వుత్పత్తి సంబంధాలను గూర్చి, జీవితం గూర్చి అవగాహనను అనుభవ

---

93. చలం, "చలం", (తిరువన్నామలై, శ్రీ రమణస్థాన్ పబ్లికేషన్స్, మొదటి ముద్రణ, 1972), పుట : 360.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పూర్వకంగానూ, భాష ద్వారా జరిగే భావ వినిమయం ద్వారానూ, అధ్యయనం ద్వారానూ గ్రహించడం జరుగుతుంది.[94]

భూస్వామ్య సంప్రదాయ బ్రాహ్మణ కుటుంబంలో పుట్టి పెరిగిన చలంలో ఆ వ్యవస్థ తాలూకు వైభవ స్మృతులు మిగిలివుండడం ఆ వ్యవస్థ శైథిల్యం పట్ల వేదన కలగడం సహజం. అయితే చలంలోని స్వాతిశయం బ్రాహ్మణజన్మవల్లా సంపదవల్లా మాత్రం ఏర్పడిందికాదు. అది వ్యక్తిగతమైంది. యీ వ్యక్తిత్వ ప్రకర్ష అప్పుడప్పుడే తలెత్తుతున్న వ్యాపారనాగరికతలోని వ్యక్తి వికాసానికి సంబంధించింది. యీ విషయాన్నే స్పృశిస్తూ అందరికన్నా తాను యేదో ప్రత్యేకమైన వాడిననే ఆధిక్యం తనలో వున్నట్టు చలం చెప్పుకున్నాడు.[95]

చిన్నప్పటినుంచీ చలం పార్శ్వపుతలనెప్పి(*Migraine*)బాధపడుతుండే వాడు. స్నేహితుల నుంచీ, ఆటలనుంచీ, బడులనుంచీ అది అతన్ని దూరంగా వుంచింది. తల్లిదండ్రుల ప్రేమను యెరగని చలం ఆ వెలితిని పూడ్చుకోలేక చాలా కృంగిపోయేవాడు. చలానికి ఆడపిల్లలతోవున్న స్నేహం అతనిలోని శూన్యాన్ని కొంత మేరకు తగ్గించగలిగినా, చిన్నప్పటి పెంపకంలో తగిలిన గాయం, ప్రేమరాహిత్యం

---

94. "The development of individuals is no longer the result of an unfolding of the experience of their species generated internally through heredity but of an assimilation of external social experience that is embodied in means of production as well as in such objects as books and in language."
Nina Talyyina, "The Psychology of learning", MOSCOW, Progress Publishers, 1981), page:36.

95. "సహజంగా నేనొక *Aristrocrat* ని. నేను చూసే ప్రజలందరి కంటే నేను ఏవిధంగానో అధికుణ్ని. ఆ ఆధిక్యత నార క్తంలో వున్నట్టుంది."
చలం, "చలం",(తిరువన్నామలై శ్రీరమణస్థాన్ పబ్లికేషన్స్, మొదటి ముద్రణ, 1973), పుట : 327.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జీవితమంతా అతను ప్రేమకోసం, ప్రేమతో తపించేట్టుచేశాయి.[96] వీటన్నిటితోనూ చలం క్రమంగా అంతర్ముఖుడుగా తయారవుతూ వచ్చాడు. చిన్నప్పటి భజనలూ, పూజలూ, జపాలూ తరువాత అతను పెరిగి పెద్దవాడైన కాలంలో అతనిలో యేర్పడిన ఆస్తిక్య భావానికి పునాదులు మాత్రమే అయ్యాయి. మొదటి నుంచీ చలంలో మార్మికతవైపు మొగ్గు వుండడాన్ని చలమే స్వయంగా అంగీకరించాడు.[97]

పద్నాలుగేళ్ళ వయసులో వుడ్‌హవున్ నవలను తెనిగించడంతో చలంలోని సృజనాత్మకత పురివిప్పుకోవడం ప్రారంభించింది. తనపెద్ద చెల్లెలు అమ్మణ్ణి కార్యం రోజున చలం లేత యువక హృదయంలో స్త్రీల నికృష్ట పరిస్థితులపట్ల క్షోభా, తుఫానూ, అలజడీ చెలరేగాయి. జీవిత పర్యంతం స్త్రీ విముక్తి కోసం రచనలు చేయడానికి దీక్ష పూనేట్టు చేశాయి. బ్రహ్మసమాజంలో చేరేటప్పటికి చలంలోని సృజన వ్యక్తీకరణకు అవకాశాలు యేర్పడ్డాయి. అప్పుడే 'బ్రహ్మ మెసెంజర్', 'ధర్మసాధని' పత్రికలకు వ్యాసాలూ, కృష్ణశాస్త్రితో కలిసి ప్రార్థనా గీతాలూ రాయడం ప్రారంభించాడు. రఘుపతి వెంకటరత్నం నాయుడు చలానికి టాగూరును పరిచయం చేశాడు. అప్పటి నుంచి చలంపై టాగూరు ప్రభావం

---

96. "కాని వీళ్ళు తప్పితే నాకు యింకెవరున్నారు? వీళ్ళతో నవ్వడమూ, వీళ్ళని నవ్వించడమూ కథలుచెప్పడమూ చాతనవును. మొగవాళ్ళని చూస్తే నాకు బిడియం. స్నేహమయిన ఆడవాళ్ళని చూస్తే నాస్వంత ప్రపంచంలాగు ఉంటుంది."
చలం, "ప్రేమలేఖలు", (హైదరాబాద్, చలం సాహితి, 1976), పుట : 183.

97. "ప్రశ్న : 12-18 : *Mysticism* వైపు మొగ్గు (*Leaning towards Mysticism*) ఈ *Analysis* తో మీరెంతవరకు అంగీకరిస్తారు?
జవాబు : మీతో ఏకీభవిస్తున్నాను."
నవీన్, "చలంతో ఇంటర్వ్యూ", సృజన, మే 1968, పుట: 13.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గాఢంగా కన్పిస్తుంది. చలంలోని కాల్పనికతకు, ఆ తరువాత అతని అంత్యదశలో చోటు చేసుకున్న మార్మికతకు టాగూరు ప్రభావం చాలావరకూ కారణం.

చలం జీవితంలో జరిగిన వొక ప్రేమ వ్యవహారం అతనిలో నైతిక సంఘర్షణను రేపింది. క్రమంగా సందేహాలు చోటు చేసుకున్నాయి. బ్రహ్మ సమాజం వాటిని తీర్చలేదని తెలుసుకోవడంతో విడివడ్డాడు.[98] ఈశ్వరుడి వునికిని గట్టిగా ప్రశ్నించాడు అతనిలో అపారమైన అంతర్మథనం ప్రారంభమైంది. యెక్కడా యే విలువలోనూ, విశ్వాసంలోనూ నిలవని బలమైన సంశయాత్మక అన్వేషణా దృక్పథం[99] అతనిలో పురి విప్పుకుంది. చలంలో ప్రబలిన యీ అజ్ఞేయవాదం (*Agnostitism*) అతని చివరిదశ దాకా జ్వలిస్తూనే వచ్చింది. అదే అతని సృజనను జ్వలింపజేసింది.

క్రమంగా చలం చేతుల్లోకి ఫ్రాయిడ్, హేవలక్ ఎల్లిస్ మొదలైన మనో వైజ్ఞానికవేత్తల పుస్తకాలు వచ్చాయి. మాటర్‌లింక్, షా మొదలైన వారి రచనలు చదువుతూ వచ్చాడు.[100] స్త్రీ అతని జీవన్మరణ సమస్య అయి బాధించింది. చలం రచనలన్నీ చాలావరకూ స్త్రీ అనే కేంద్రం చుట్టే పరిభ్రమిందాయి.

---

98. "బ్రహ్మ సమాజం వాళ్ళు *Customs* ని ప్రశ్నించారు. *Ethics* ని ప్రశ్నించే జవలేకపోయింది".

    చలం, "మ్యూజింగ్స్", (హైదరాబాద్, చలం సాహితి, 1976), పుట : 275.

99. అజ్ఞేయవాదం (*Agnosticism*) -

    A doctrine that completly or partially denies the possibility of knowing the universe.

100. "ఈ స్త్రీ సమస్య నన్ను విడవక బాధిస్తోనే వుంది. *Sex Psychology* సంబంధమైన పుస్తకాలు క్రమంగా నాచేతుల్లోకి వొచ్చాయి. అవి చదివిన కొద్దీ స్త్రీ సంబంధమైన నీతి నిబంధనలు ఎంత వికృతమో; సంకుచితమో బోధపడసాగింది."

    చలం, "చలం", (తిరువన్నామలై, శ్రీ రమణస్థాన్ పబ్లికేషన్స్, మొదటి ముద్రణ, 1973), పుట. 206.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆనాటి సమష్టి కుటుంబ విధానంలో స్త్రీకి పురుషుడికున్నంత ప్రాధాన్యంలేదు. బాల్యవివాహాలూ, కన్యాశుల్క దురాచారాలూ యెక్కువగా వ్యాపించి వుండేవి. వర్ణాశ్రమ ధర్మ నియమాలూ, మూఢాచారాలూ, అంధమత విశ్వాసాలూ మొదలైన వాటితో సంఘం నిలువనీరులా వుండేది. స్త్రీల సెక్సు దోపిడిమీద, స్త్రీల శ్రమ దోపిడీమీదా; స్త్రీపురుష సంబంధాల్లో, వైవాహిక ధర్మాల్లో, నీతుల్లో, ఆచారాల్లో, కర్మసిద్ధాంతాల్లో కన్పించే స్త్రీపురుష వివక్షమీదా తిరగబడ్డాడు. జలపాతం వంటి శైలితో హృదయాన్నీ, మేధనూ సూటిగా తాకి పాఠకుల్ని చకితుల్నీ, భయకంపితుల్నీ, కుపితుల్నీజేసే భావాలతో చలం రచనలు తెలుగుదేశం పైకి దాడిచేశాయి.

వ్యావహారిక భాషోద్యమం గురించి తనకు యేమీ తెలియని సమయంలోనే తెలుగు వచన చరిత్రలో క్రొత్త మార్పుకు స్వాగతం పలికినవాడు చలం.[101] తన వచనం తెలుగు భాషలో కలిగించిన మార్పునూ, తెలుగు రచయితల్లో కలిగించిన సంచలనాన్నీ గురించి చలమే తన ఆత్మకథలో యిట్లా చెప్పుకున్నాడు:

> "నాభాషా ధాటికి వారికెంత భయమో! పైగా ఆభాష భయంలేని, సంకోచంలేని, నీతిలేని పాతగోడల్ని పడగొట్టే తీవ్రవాది ఓ *Master Stylist* చేతిలో పడ్డది. చాలా త్వరలో పీళ్ళ కృతక భాషలన్నీ కుప్ప కూలాయి. చలం శైలిలో, రాతలో అంత

---

101. "నేను రచనలు సాగించేటప్పటికి నాకు తెలీకుండానే నేను మాట్లాడే భాషలోనే రాశాను. తక్కిన కథలని పుస్తకాల భాషలో రాశాను. అసలు ఆ నాడు భాషా ఉద్యమమనేది ఒకటి ఉందని నాకు తెలీదు. దీక్షితులుగారివించే విన్నాను గిడుగు రామ్మూర్తి గారి పేరు. వారి శిష్యులు ఆలోచించి భాషని ఎంతవరకూ మార్చవచ్చో తూచి రాసేవారు ఆయత్నాలు, మడి కట్టుకోడాలు చదివితేనే నాకు అసహ్యం వేసింది. భాష ఎట్లా మారాలో నాకు శాసించాలని చూసేవారు, భర్తని ఎన్ని ముద్దులు పెట్టుకోవాలో శాసించినట్లు."
చలం, "చలం", (తిరువన్నామలై, శ్రీరమణస్థాన్ పబ్లికేషన్స్, మొదటి ముద్రణ, 1978), పుట : 124.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తీవ్రత, అంత *inevitability* అంత భయంకరాకర్షణ వుండి
పోయింది. ఒక్కొక్కరే ప్రతిఘటించబోయి, పరాజితులై నా
భాషను అనుకరించారు గతిలేక"102

కాల్పనికోద్యమ లక్షణాల్లో వొకటైన సాంప్రదాయిక సాహిత్య శైలిపై తిరుగు బాటు (*Revolution on Poetic diction*) చలం ఆరోజుల్లోనే, వ్యావహారికంలో రాయటానికెవరూ సాహసించక ముందే నిర్భయంగా చేశాడు.

"*Style*! *Style*! *Style*! ని పొగిడి, *Style*ని ప్రోత్సహించే నాబాధని, నాబాధ వెనుక మండుతో యీ సిరాలోంచి మీహృద యాలలోకి పలకాలని చూసే మూగకంఠాల క్షోభ వినబడకపోతే, మూల మూలల అణిగి నలిగి నశించే ధీరవనితల ఆర్యత్వం మీకు తట్టకపోతే నేను వ్రాసి యేం లాభం, మీరు చదివి యేం లాభం?"103

అని ఆవేదనకు గురవుతూ, తన భావాల్నీ, శైలినీ విడదీసి, భావాల్ని దుమ్మెత్తి పోసి, శైలిని పొగిడే వారినంతా తూర్పారబట్టాడు చలం. చలం దృష్టిలో వస్తువు, శిల్పం వేరుకావు. చలానికున్న నిజాయితీ, నిర్భీకతా, ఆవేశం, ఆవేదనా అతని శైలికి బలాన్నీ, తేజస్సునీ, జీవాన్నీ, జవాన్నీ ప్రసాదించాయి. చలం వాక్యాల్లో వూపిరాడని తనం, దబదబ తలుపులు బాదే తుఫానుహోరు, వ్యంగ్యం, శబ్ద చిత్రణ తెలుగు వాక్యరచనకే వొక కొత్త విన్యాసాన్నీ, సౌందర్యాన్నీ, కవితాత్మకతనూ కలిగించాయి. చలం వచన రచనల ప్రాశస్త్యాన్ని గురించి చెబుతూ బుచ్చిబాబు వొక వ్యాసంలో యిలా అంటాడు:

"ఇటీవల నోబెల్ బహుమానాలు గద్యరచయితకే రావడం గుర్తించతగినది. హెమింగ్వే, బెర్ట్రెండ్ రసెల్, విలియం

102. చలం, "చలం" (తిరువన్నామలై, శ్రీరమణస్థాన్ పబ్లికేషన్స్, మొదటి ముద్రణ, 1973), పుట : 124.

103. చలం, "మ్యూజింగ్స్", (హైదరాబాద్, చలం సాహితి, 1976), పుట : 144.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఫాల్క్‌నర్, బరిస్ పాస్టర్‌నాక్, జీన్‌పాల్‌సార్త్రె వీరందరూ గద్యరచయితలే. వీరి రచనలలో కవితా వస్తువు, సామాగ్రీ, ఊహాబలం వున్నాయి. అవి వున్నప్పుడే ప్రసిద్ధ రచయితగా సాహిత్య రంగంలో స్థానం ఏర్పడుతుంది. చలంగారికి కూడా యిట్లాంటి స్థానం ఏర్పడినట్లు తోటి రచయితలు గుర్తించడమే ఆయనకు సమర్పించుకోగల కానుక"[104]

సమాజానికంతటికీ సంబంధించిన చాలా విషయాల్ని నిశితమైన హేతు దృష్టితో తర్కంతో మానవ ప్రాధాన్య బుద్ధితో పరిశీలించిన రచయితల్లో, ఆ రోజుల్లో చలం అగ్రగణ్యుడు. తీసుకున్న వస్తువును శక్తివంతంగా, వినూత్న విధానంతో, హృదయానికి తాకేట్టు కళా రూపంలో అభివ్యక్తం చేయడంలో చలం సిద్ధహస్తుడు. అతని సృజనలో ఉన్న ఈ మౌలిక గుణం అతని రచనలను యీనాటికీ సజీవంగా నిలబెడుతోంది.

చలం స్నేహితులు చాలామంది కాల్పనికులే. వర్డ్సువర్త్, షెల్లీ, బైరన్, కీట్స్, కాల్రిడ్జ్, లారెన్స్ మొదలైన ఆంగ్లకవుల కవిత్వాన్ని చలం తలమున కలుగా చదివాడు. వుర్దూ, పర్షియన్ కవుల కవిత్వాలతో కూడా చలానికి పరిచయం వుంది. సూఫీ కవిత్వం అతన్ని బలంగా ఆకర్షించింది. టాగూరు కాల్పనికతలో ఆపాదమస్తకం మునిగిపోయాడు. తెలుగు కవుల్లో చలానికిష్ట మైన కవులు, మెచ్చిన కవులు, అతను ఆంగీకరించిన కవులు, కాల్పనికుల్లో అగ్ర గణ్యులైన వారు: కృష్ణశాస్త్రి, నండూరి సుబ్బారావు శ్రీశ్రీ కవిత్వాన్ని మెచ్చు కున్నా అతని కవిత్వాన్ని కాల్పనికావేశంతోనే అనుభవించాడు వొక గొప్ప తిరుగుబాటుదారుడుగా మరొక తిరుగుబాటు దారుడైన ప్రతిభాశీలి కవిత్వాన్ని సమీక్షించాడు.[105] చలం సృజన మూర్తిమత్వం కాల్పనికతలోనే వూపిరి పోసు

---

104. బుచ్చిబాబు, "నన్ను మార్చిన పుస్తకం", (విజయవాడ, ఆదర్శ గ్రంథమండలి, ప్రథమ ముద్రణ, 1965), పుట: 138.

105. "In a way chalam's rich shower of praise on Sri Sri is also a surprising thing, Because, chalam was a great romantic, revolting against

(మిగతా 160వ పేజీలో)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కుంటూ, వికసిస్తూ వచ్చింది. కాల్పనికవాదం ముఖ్య లక్షణాల్లో ప్రధానమైన వ్యక్తివాదం, ఆదర్శవాదం, ఆత్మాశ్రయ ప్రకృతి అవలోకనం (*subjcctive Perspection of nature*), తీవ్ర స్పందనా తత్పరత, స్వేచ్ఛాకాంక్ష మొదలైనవి మూర్తీభవించిన చలం తన సాహిత్యంలో మానసిక స్వాతంత్రానికి, స్వేచ్ఛకి, వ్యక్తివాదానికి పట్టంకట్టి కాల్పనిక అతివాదిగా సాహిత్య సృజన చేశాడు.

చలం సృజనాత్మక వ్యక్తిత్వంపై ప్రభావం చూపిన రచయితలు పాశ్చాత్యుల్లో చాలామంది వున్నారు. చలమే పేర్కొన్నవారు యెంతో మంది వున్నా, పేర్కొనక వదలిన రచయితలు మరెందరో వుండివుంటారు. అతని వ్యక్తి చైతన్యాన్నీ, కళా చైతన్యాన్నీ రూపుదిద్దడంలో భాగస్వాములై వుంటారు.

వ్యక్తి స్వేచ్ఛా ప్రియత్వం, సమాజానికి హానికరమైన అంశాలకు వ్యతిరేకంగా పోరాటం, వ్యక్తి స్వేచ్ఛా పరిరక్షణ మొదలైనవి కాల్పనికుల రచనల్లో వొక స్పష్టమైన ముద్రను పొంది వుంటాయి. వారి రచనలలోని తీవ్ర స్పందన, తృష్ణ, సాంఘిక పరమైన లక్షణాలు వారి వ్యక్తిత్వాలతోనూ, జీవిస్తున్న, సృజిస్తున్న సామాజిక పరిసరాలతోనూ, ముడిపెట్టబడి వుంటాయి.[106] చలం రచనల్ని పరిశీలిస్తే యిలాంటి స్పష్టమైన వైయక్తిక ముద్ర బలంగా, గాఢంగా వుండడం మనం గుర్తించవచ్చు. సమకాలిక సమాజంలో వ్యక్తి స్వేచ్ఛకు హాని కలిగించే అంశాల్నీ, సామాజిక అభ్యుదయానికి

Feudal morals and classical Literature, While Sri Sri is Primarily a rebel against romanticism itself. Ideologically chalam and Sri Sri are poles apart. So if chalam held Sri Sri Sri's poetry in such high regard, it must be the admiration of one great rebel for another, the appreciation of one literary genius for another"- Rachamallu Ramachandra Reddy, Sri Sri's poetry - An appreciation", (cuddapah, A. I. R. Radio talk).

106. "In many romantic writers (Byron, Shelley, Peteofi, Mickiewicz and Lermontov in many of his works, to name but a few) we see a strong

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వ్యతిరేకమైన విలువల్నీ, గుర్తించి తీవ్రంగా స్పందించి చలం రచనలు చేశాడు.

చలం వ్యక్తివాది.[107] ఆ విషయాన్ని ఆయనే చాలాచోట్ల స్పష్టంగా చెప్పాడు. సాధారణంగా సృజనాత్మక రచయితలో కనిపించే అహానికి (*ego*) పెట్టుబడిదారి వ్యవస్థ ఆవిర్భవిస్తున్న దశలో పరాకాష్ట పొందుతున్న వ్యక్తి స్వేచ్ఛ ప్రకర్షలో రూపొందే రచయిత అహానికి భేదం వుంది.

---

artistic personality that has assimilated the "vibrations" of life. In their works the embodiment of the idea of liberty, the struggle against social evils and the defence of the rights of a man take on a vividly 'personal' character. The highly emotional, passionate and socially orientated qualities of their work are closely related both to their personalites in life and to the social environment in which they lived and worked."

M. Khrapchenko, "The writers creative Individuality and the development of Literature," (Moscow, Progress Publishers, First Printing, 1977), Page. 74.

107. ప్రశ్న 12. మొదట నుండి మీ వ్యక్తిత్వంలోను, మీ సాహిత్యం లోను మూడు ముఖ్యమైన *trends* కన్పిస్తాయి. అవి:

1. సంఘ సంస్కరణాభిలాష (*Reforming Zeal*)

జవాబు (1) నాకు సంఘ సంస్కరణాభిలాష చాలా తక్కువ. మనుషులు (ముఖ్యం-నేను) వ్యక్తిగతంగా ఉన్నతులు కావాలనే నాదేవుల్లాట.

నవీన్, "చలంతో ఇంటర్వ్యూ" సృజన, మే 1968, పుట. 18.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పెట్టుబడిదారీ వ్యవస్థలో రచయితలకు వ్యష్టివాదం, సృజనాత్మకతలోని ప్రధాన మౌలిక అంశం అయి వుంటుంది.[108] చలం సృజనాత్మక సాహిత్యం అంతా వ్యష్టి వాద ధోరణిలోనే నడచింది. చలం స్త్రీ సమస్యను అనేక కోణాలనించీ చూశాడు. కానీ, కేవలం తనలో వువ్వెత్తున యెగిసిన స్పందనతో, వుద్రేకంతో, తనకెదురైన సమస్యల, సంశయాల, వైరుధ్యాల వ్యక్తీకరణలో వైయక్తిక పరిష్కారాలను అన్వేషించడానికి ప్రయత్నించాడు. కాబట్టి అతని సృజనాత్మక సాహిత్యమంతా స్వేచ్ఛ, ప్రేమ, సాహసాలతో నిండి మోదాంతంగానో విషాదాంతంగానో, పలాయనాంతంగానో తయారైంది. ఆనాటి సామాజిక రుగ్మతల్ని సాహిత్యం ద్వారా బయటపెట్టడంలో, విమర్శించడంలో అంత నిజాయితీనీ నిర్భీకతనూ చలం తప్ప మరే రచయితా ప్రదర్శించలేదన్నది నిర్వివాదాంశం.

చలం వ్యక్తిత్వంలో వున్న అంతర్ముఖత్వమూ, ఆత్మాశ్రయ ధోరణీ అతని సృజనాత్మక శక్తినీ, పరిధినీ నిర్ణయించాయి. చలం సిద్ధాంతాల, ఆశయాల నిరూపణకు అతను సృష్టించిన సాహిత్యం వుపయోగపడగలగడం గమనించదగ్గ

---

108. "And we must not confuse the writers individual personality with that "individualism" which many artists from capitalist countries proclaim the fundamental trait of art. They see the essence of art in the artists self expression and expression of nothing but himself; the important centre of interest lies not in the real world in which other people live but in the seperate world created by the artist, who gives full reign to the free play of mind and fantasy."
M. Khrapchenko, "The writers creative Individuality and the Development of Literature," (Moscow, Progress Publishers, First Printing, 1977), Page. 63.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అంశం.[109] చలం వ్యక్తిత్వంలోని యీ అంతర్ముఖత్వమే అతనికి నచ్చని సామాజిక విలువలనుంచీ, రాజీపడలేని సంస్కారం నుంచీ మానసికంగా దూరమవడానికి దోహదం చేసింది; తనలోకి తాను చూసుకుంటూ మార్మికతలో మునిగి, అరుణాచలం చేరుకుని, మార్మిక సాహిత్యాన్ని సృష్టించడానికి కారణమైంది.

సమకాలీన వ్యవస్థపైన, విలువలుపైన గట్టిదెబ్బ తీయగలిగిన చలం సాహిత్యం, ఆరోగ్యకరమైన నూతన సమాజ స్థాపనకు అవసరమైన, ఆచరణాత్మకమైన సందేశం యివ్వలేకపోయింది. అందుకు కారణం చలం వాస్తవికవాది కాకపోవడం. భౌతిక వాస్తవాలను గుర్తించి, సమాజ - కుటుంబ - వైయక్తిక పరస్పర ప్రభావాలను విశ్లేషణాత్మకంగా పరిశీలించి చారిత్రక అవగాహనతో రచనలు చేసే రచయిత ప్రతిస్పందన వేరు. భావుకుడు, కాల్పనికుడు, ఆదర్శవాది అయిన రచయిత ప్రతిస్పందన వేరు. కాల్పనికుడైన రచయిత రచనల్లో సాధారణంగా ఆలోచనకన్నా స్పందన తీవ్రంగానూ, అధికతరంగానూ వుంటుంది.[110] కాల్పనిక వుత్తేజంతో, ఆవేశంతో సామాజిక సమస్యలకు కేవల

---

109. "The introverted attitude is characterized by an upholding of the subject with his conscious ends and aims against the claims and pretensions of the object; the extraverted attitude, on the contrary, is distinguished by a subordination of the subject to the claims of the object".
C. G. Jung, "Contributions to analytical psychology", (London, Ront ledges Kegan paul limited, 1948) Page : 236.

110. "For the romantic artist, generally speaking, deals more with the emotional element than with the purely intellectual factors that enter into the work of art".
Bliss perry, "A study of prose fiction."
(Boston, Houghton Miffnir company, 1920), Page : 261.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వైయక్తిక దృక్పథంతో పరిష్కారాలన్వేషిస్తూ చలం రచనలు చేశాడు. కాల్పనిక మైన విలువలు, ఆదర్శాలు నిండిన సమాజ స్వరూపాన్ని ఆశించిన చలానికి నాటి సమాజం గొప్ప సంఘర్షణనూ, సంవేదననూ, కలిగించింది. అతనిలో అసహనాన్ని పెంచింది. కాల్పనికుల్లో కనిపించే సాహసం, దార్శనికత, అతిశయం, అన్వేషణాసక్తి, స్వాతంత్ర్య కాంక్షలతో బాటూ స్వార్థపరత్వం, మార్మికత, మతావేశం, చాంచల్యం లాంటివి కూడా వున్నాయి.[111] చలంలో వొక్కోదశలో యివి రెండూ కలగాపులగంగా కనిపిస్తాయి. చలం సృజనాత్మక జీవితపు మలి దశలో మార్మికత, చాంచల్యం, మతపర విశ్వాసాలు పుచ్చస్థితిలో కనిపించినా, తొలిదశలో ఆనాటి సమాజంలో సాహిత్య పరంగా ఆయన సాహిత్యం వొక చారిత్రక పాత్రను సమర్థంగా నిర్వహించింది.

చలం వ్యక్తిత్వంలోని 'అరాజక' (*Anarchism*) తత్వం కూడా అతని సృజనపై ప్రభావం చూపింది. స్వేచ్ఛా ప్రియుడైన చలం, యే నియమాలకూ, నిబంధనలకూ లొంగని చలం, దేన్నీ నమ్మక అన్నిటి పునాదులనూ తన తర్కంతో కూలదోసే చలం, వ్యక్తి వికాసానికి అడ్డు వచ్చే దేనినైనా ధిక్కరించే చలం, అధికారం పట్లా, పీడనపట్లా అమిత అసహనం చూపే చలం, కేవలం మానవ హృదయ పరివర్తనంపై సంపూర్ణ విశ్వాసముంచే చలం 'అరాజక'వాదిగా కనిపిస్తాడు.[112] కాని విలువల్ని ధ్వంసం చేసినంతగా వాటిస్థానంలోనే వ్యక్తి వికాసానికీ, సంఘజీవనానికి మధ్య సమన్వయం వుండే నిర్మాణాత్మకమైన సమాజ స్వరూపసాధనకు అరాజకవాదులలాగా చలం ప్రయత్నించలేదు.

---

111. "Romantic cheractaristics tended to be, negatively fanaticism, crankiness, mystisism and egotism; and positively, insight, daring, grandeur. exploration and independence".
Allan Rodway, "The Romantic conflict," (London. chatto and windus, 1963), Page : 6.

112. "Anarchism is a political philosophy seeks to abolish coercive authority in every form and trusts to the inherant goodness and to the moral sense of every individual the maintanance of law and order...

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చలం సృజనాత్మక సాహిత్యంలో కేవల విగ్రహ విధ్వంసకుడి (*iconoclast*)[118] మన స్తత్వం కనిపిస్తుంది. ప్రభుత్వాల్నీ, వాటి యంత్రాంగాల్నీ, చట్టాల్నీ, విద్యావిధానాల్నీ, కుటుంబవ్యవస్థలోని స్త్రీ పురుష సంబంధాల్నీ చలం ప్రశ్నించాడు. వ్యక్తి స్వేచ్ఛకీ, వికాసానికీ తన సాహిత్యంలో అమిత ప్రాముఖ్యం యిచ్చాడు. అయితే వీటికి అడ్డువచ్చే అంశాలను సమగ్రంగా అవగాహన చేసుకోవడంతో, నిర్మాణాత్మక ఆలోచనకు పూనుకోవడంలో విఫలుడయ్యాడు. అప్పటి వరకూ సమాజంలో పాతుకుపోయి వున్న మతపరమైన మూఢవిశ్వాసాల్నీ, నైతిక విలువల్నీ, అశాస్త్రీయ భావనల్నీ విధ్వంసం చేయడానికి చలంసాహిత్యం కొంత వరకు దోహదం చేసింది.

బ్రహ్మ సమాజంనుంచి విడిపోయిన తరువాత చలం మరే సంఘ సంస్కారణోద్యమంలోనూ పాల్గొనలేదు. స్వాతంత్రోద్యమం అతన్ని ఆకర్షించక పోలేదు. కానీ వుద్యమంకన్నా ఆ వుద్యమాన్ని నడిపిన గాంధీ వ్యక్తిత్వంపట్ల చలం

But the anarchists are not only against political authority, the authority exercised by the state and the government, but also against religious authority exercised by the church and even against moral authority, if it takes the form of informal coercion as is the case with Social taboos and customs. The anarchist Society, in brief, will be a society free from all coercive elements, free from all institutions based on authority.''

Adi. H, Doctor, "Anarchist thought in India, (Newyork, Asia publishing, 1964), Page : 1.

113. Iconoclasm : The act of destroying or attempting to weaken traditional institutions and established ideas and ideals. Dadaism and existentialism for instance, are froms of iconoclasm. An iconoclast is a destroyer or breaker of images, or who attacks cherished traditions, beliefs and institutions.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యెక్కువగా ఆకర్షితుడయ్యాడు. స్వాతంత్ర్యానంతరం వచ్చిన రాజకీయ పరిణామాలను కూడా చలం యెక్కువ పట్టించుకోలేదు. కమ్యూనిజం గురించి ఆయన కొంత యెక్కువగా ఆలోచనలు సాగించినట్లు కనపడుతుంది. ఆ అవగాహనలో వైరుధ్యాలూ, అస్పష్టతా గోచరిస్తాయి. కమ్యూనిజంలో వ్యక్తిస్వేచ్ఛను ఆరికట్టే అంశాలు వున్నాయని ముఖ్యంగా కళను చంపే గుణంవుందని చలం అభిప్రాయం మొత్తంపై చలంపై ఆనాటి స్వాతంత్రోద్యమం కానీ, మరే యితర రాజకీయాలు కానీ యెక్కువ ప్రభావాన్ని చూపించలేక పోయాయన్నది స్పష్టం. చలం వాటికి నిబద్ధుడూ కాలేదు. వాటిలో నిమగ్నతా పొందలేదు. అతని సృజనా, వ్యక్తిత్వమూ వైయక్తిక కాల్పనిక ధోరణిలోనే ప్రయాణంచేశాయి.

బ్రిటిష్‌వారి పరిపాలనలో మన సమాజ స్వరూపం కొంత వేగవంతంగా మారింది. వర్గవైరుధ్యాలు తలయెత్తాయి. అప్పుడప్పుడే రాజుకుంటున్న వర్గవైషమ్యాలతో గందరగోళంగా వుంది. యధాస్థితి వాదులు, ప్రగతి వ్యతిరేకవాదులు సాహిత్యరంగంలోనే కాకుండా, అన్నిరంగాలలోనూ తిరుగుబాటు ధోరణుల్నీ, అభ్యుదయకర శక్తుల్నీ అణచివేసే కార్యక్రమాలు సాగిస్తున్నారు. పారిశ్రామికీకరణ పట్టుగా పెట్టుబడిదారీ వ్యవస్థ రూపొందుతోంది. ఆ క్రమంలో విజ్ఞానశాస్త్ర ప్రభావంతో మత, అర్ధమత (*religious - semi - religious*) భావాలనుంచీ విముక్తికోసం, వ్యక్తి స్వేచ్ఛకోసం తపన తప్పదు. ఆ తపన జీవితాన్ని పోటీమయం చేస్తుంది. దానితో వ్యక్తిలో చైతన్యపరమైన అభ్యుదయకర అంశాలనటుంచి, వొంటరితనం, అప్రాముఖ్య భావం వ్యక్తిలో యేర్పడతాయి.[114] అదేకాకుండా పెట్టుబడిదారీ వ్యవస్థలోని వికృత సామాజిక లక్షణాలు

114. "In one word capitalism not only freed man from traditional bonds, buf it also contributed tremendously to the increase of positive freedom, to growth of an active, critical, responsible self
However; while this one effect capitalism had on the process of growing freedom, at the sametime it made the individual more alone and isolated and imbued him with a feeling of Insignificance and powerlessness."
Erich fromm, "Fear of Freedom,"
(London, Routledge and kegan paul, 1955), పుట. 98.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వ్యక్తిని కలచివేస్తాయి. భావుకుడైన రచయిత మామూలు వ్యక్తికంటే అత్యధికమైన వేదనకు లోనవుతాడు. వ్యక్తిలో కలిగే వ్యవస్థాగతమైన మానసిక పరిణామానికి చలంకూడా గురయ్యాడు. ఒంటరితనం, జీవితంమీద రోతపుట్టి యేకాంతవాసం చేసే మానసిక లక్షణం అతనిరచనల్లో మనం గుర్తించవచ్చు.[115] వ్యక్తిస్వేచ్ఛ ప్రకర్షకూడా అతని సృజనాత్మక సాహిత్యంలో మనకు కనిపిస్తుంది. స్నేహితులెవరూ లేకపోవడం, సంఘంనుంచీ వెలి, దూషణాలూ, అపార్థాలూ తన రచనలు చేసిన గాయాలపట్ల మండిపడే ప్రజలూ - యివన్నీ చలాన్ని అశాంతికీ, ఒంటరితనానికీ లోనుచేయడంలో ఆశ్చర్యం లేదు.[116] చలం అరుణాచలం వెళ్ళి స్థిరపడ్డానికి యిదికూడా ఒక కారణమైంది. అరుణాచలంలో చలం సృజనాత్మక సాహిత్యం మరోమలుపు తిరిగింది. అంటే అతని జీవితంలోనూ గొప్పమార్పు సంభవించిందని అర్థం.

అరుణాచలంనుంచీ చలం కలంలో వెలువడినవన్నీ ఆధ్యాత్మికమైన అనువాదాలూనూ, రచనలూనూ. టాగూరు మార్మికత నుంచీ సంక్రమించిన మత

---

115. "ఆ రచనలలో జీవితంమీద రోతపుట్టి ఏకాంతవాసం చేసేవాడి లక్షణాలు కొన్ని వున్నాయి."
కొడవటిగంటి కుటుంబరావు, "కళలు శాస్త్రీయ విజ్ఞానం", (వరంగల్, విప్లవ రచయితల సంఘం, తొలిముద్రణ, 1980), పుట : 96.

116. "నాకళ్ళంబడి నీళ్ళు తిరిగాయి. ఒక్కరు దయగా పలకరించిన వారు లేక ఏకాకినై నేనే గడిపిన నెలలు, ప్రతివారి మొహానా హేళనా, అసహ్యమూ కనబడి కుంగిపోయిన దినాలు, స్నేహితులే రహస్యాలు వెతికే కళ్ళతో నాయింట్లోకి భద్రంగా ప్రవేశించిన సాయంత్రాలు, ఒక్కరు హృదయంవిప్పి మాట్లాడడానికి వున్నారా, యీ వర్షరాత్రి అని వెతుక్కున్న సమయాలు! ఏమిటి జీవిత సమస్యకి అర్థమేమిటి, విలువలు ఉండే ఎట్లా కట్టాలి! యీ బాధకి అర్థముందా లేదా అని వెతికిన అర్ధరాత్రులు!"
చలం, "మ్యూజింగ్సు", (హైదరాబాద్, చలం సాహితి, 1976), పుట : 158.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విజ్ఞానం, అద్వైత తత్వభావన, రమణమహర్షి ప్రబోధాల ప్రభావం చలం రచనల్లో మనం గుర్తించవచ్చు. మార్మికత కనువైన కవిత్వ రూపంవేపు చలం సృజన మొగ్గింది కూడా యీకాలంలోనే.

చలం జీవితం, సాహిత్యం విడదీయరానంతగా పెనవేసుకుపోయాయి. చలం జీవితంలోని ప్రతి చిన్న మార్పు అతని సృజనాత్మక వ్యక్తిత్వంపై ప్రభావం చూపింది. చలం సాహిత్యం అర్థం కావాలంటే చలం జీవితం అర్థం కావాలి. మాటలో, ఆచరణలో, రచనలో సూనృతం, నిజాయితీ చలం ప్రత్యేకత. చలం అంటాడు :

> "నా రచనల్లో చూపిన ఆదర్శాల్ని నా చాతనయినంతవరకు నా జీవితంలో అనుష్టించాలని యత్నించాను. నా జీవితంలో అనుష్టించిన వాటినే నా రచనల్లో రాశాను".[117]

తన జీవితంలోని అన్వేషణనీ, సంఘర్షణనీ, అప్పటికప్పుడు యెదుర్కొన్న సత్యాలనీ, సమస్యంనీ, వోటమినీ, బాధనీ, గెలుపునీ, కన్నీళ్ళనీ, ఆనందాన్నీ, కామాన్నీ, సంతోషాన్నీ, ప్రేమనీ, సకల భావ చైతన్యాన్నీ సాహసంగా, నిర్భయంగా, నిజాయితీగా అక్షరీకరించినవాడు చలమొక్కడే.[118]

---

117. నవీన్, "చలంతో ఇంటర్వ్యూ," సృజన, మే 196~, పుట : 114.

118. "నాలో చూసుకుండే నా జీవితానికి, నా వ్రాతలకీ ఎంతో కలయిక కనపడుతుంది నాకు. నాతో నా వ్రాత మారుతోంది. నా కలలు, నా ప్రేమలు, నా ఆశలూ, నా నిరాశలూ అన్నిటినీ పాడుతుంది- నా కలం ఒకప్పుడు శ్రావ్యంగా, ఒకప్పుడు కఠోరంగా !"
చలం, "మ్యూజింగ్స్" (హైదరాబాద్, చలం సాహితి, 1976), పుట : 67.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సమాజంలో చలం రచనలు తెచ్చిన విప్లవం సంప్రదాయాభిమానుల, నీతిపరుల తిరస్కారాలతో, దూషణలతో మరింత జ్వాజ్జ్వల్యమానమైంది. తన పైన దుష్ప్రచారాలూ, తన జీవన విధానంపైన ఆగ్రహావేశాలూ ప్రజల్లో యెక్కువైనకొద్దీ మరింత ఉద్రేకంతో మరింత సూటిగా చలం తెలుగు ప్రజల పైకి తన రచనల బాణాలను సంధించాడు.[119] చలాన్ని అనుకరించాలని చూసిన వాళ్ళు లేకపోలేదు. కానీ వాళ్లు ఘోరంగా విఫలులవ్వాల్సి వచ్చేది. చలంతో స్నేహం చెయ్యాలని వచ్చేవారు అతని అగ్నిసదృశ జీవనవిధానంలోని సూనృతాన్నీ, సూటిదనాన్నీ తట్టుకోలేక పారిపోయేవాళ్లు.[120] చలంతో తన మొదటి సమావేశం గురించి చెబుతూ బుచ్చిబాబు యిలా అన్నాడు :

> "ఆయనలో అంటే ఆయన మాటల్లో, భావాల్లో ఒక తత్వబద్ధమైన నిజాయితీ నన్ను వెంటనే ఆకర్షించింది. మాటకి, చేష్టకి, ఆలోచనకి పొత్తూ సమన్వయం కుదరడమే ఈ నిజాయితీ స్వరూప

---

119. "చాలా త్వరలో నేను నా కథల్లో, నాటకాల్లో సంఘనీతిని *attack* చేస్తున్నాను. నన్నెరిగిన వాళ్ళందరికీ నా జీవితమే ఒక విప్లవ ఉద్యమమని తెలుసు. పైగా నా నడవడికి, నాభావాలకి సాహిత్యం తోడ్పడ్డది. నన్ను మాయించటానికి ఎన్నో చేశారు తెలుగువాళ్లు. వాళ్ళు ఊహలందినంతవరకు దుష్ప్రచారం చేశారు. లేనిపోని పాపాలన్నీ నా కంటకట్టారు. వాళ్లు ఏడ్చినకొద్దీ నేను విప్లవకరమైన సాహిత్యం సాగించాను".

చలం, "చలం", (తిరువన్నామలై, శ్రీరమణస్థాన్ పబ్లికేషన్స్, మొదటి ముద్రణ, 1978), పుట : 128.

120. "నా శైలి గొప్పదని, దాన్ని ప్రతివారు అనుకరించాలని చూశారు. ఈనాటికీ అది ఎవరి శక్యం కాలేదు. కాని సాహసించి నాతో సహవాసం చేసే యువకులు నేను రాసిన శృంగారపు, నా విప్లవ భావాలకి వాటి ఆచరణకి తట్టుకోలేక ఎక్కిరించి భయపెట్టేవారి ధాటికి తాళలేక బావురుమంటో భయపడి నన్ను వొదిలిపోయే వారు ..." ***Ibid*, పుట : 122,**

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మనకుంటాను. భావ జగత్తులో విహరించేవారికి స్థూల జగత్తు పట్టదు. లోకంలో మరమ్మత్తులో నిమగ్నులైనవారికి ఆలోచించే వ్యవధిలేదు, వోపికాలేదు. ఇహం, పరం రెంటినీ సాధించి చేష్టకి, భావానికి సమన్వయం కుదుర్చుకొని వ్యక్తిత్వాన్ని పెంపొందించుకున్నవారు నిజంగా గొప్ప వ్యక్తులే"[121].

చలం అన్వేషణాపూరితమైన జీవనవిధానం, అతని వ్యక్తిత్వంలోని నిర్మొహమాటం, నిజాయితీ అందరినీ ఆకర్షించినా అతనితో యెవరూ నిలవలేక పోయేవారు. చలం సృజనకు ప్రేరణలూ అతనిని తిట్టే వ్యక్తులనుంచీ యెక్కువగా వచ్చేవి :

> "నన్నెప్పుడూ *Red Hot* గా వుంచి, ఇంకా జ్వలమైనవి షాకింగుగా రాయాలని ప్రోత్సహించినవి నా విమర్శలే ....
> మనుషులు గాయం కావాలనే రాసేవాణ్ణి గనక, వారు మండిపడ్డ కొద్దీ నాకు సంతోషంగా వుండేవి ... నిప్పులు తొక్కిన కోతుల మల్లే ఈ సాహిత్య కోవిదులు ఎగిరిపడకపోతే నా *output* లో సగం *create* అయ్యేవి కాదేమో!"[122]

అంటాడు చలం. సమాజంపై తీవ్రమైన కోపం, అసహనంకూడా చలం సాహిత్య సృష్టికి ముఖ్య ప్రేరకాలుగా పనిచేసినట్టు తెలుస్తుంది. అతని సాహిత్యమంతటా యిందుకు నిదర్శనాలు దొరుకుతాయి.

> "యితరులకి కీడు కలిగించే చెడుపట్ల కోపం, సామాజిక అన్యాయాల పట్ల, యిద్దరు వ్యక్తులమధ్య ప్రవర్తిల్లే క్రూరత్వంపట్ల కోపం చాలా బలమైన తీవ్రతరమైన శక్తిగా రూపొందుతుంది.

---

121. బుచ్చిబాబు, "నన్ను మార్చిన పుస్తకం", (విజయవాడ, ఆదర్శ గ్రంథమండలి, ప్రథమ ముద్రణ, 1966), పుట : 126.

122. నవీన్, "చలంతో ఇంటర్వ్యూ", సృజన, మే 1968, పుట:11.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

> యీ కోపపు శక్తి వ్యక్తిగతమైనా సామాజికంగా ప్రయోజనకారి అయ్యే కోపంగా పర్యవసానంలో పరిశుద్ధమౌతుంది. కోపం నుంచే చాలావరకూ ప్రపంచంలో అత్యుత్తమ సాహిత్యం ఆవిర్భవించింది.[123]

అన్న ఆర్విస్ అభిప్రాయం ప్రకారం చూస్తే చలం సాహిత్య సృష్టి కూడా అట్లాంటి కోపపు శక్తినుంచే పుట్టినట్లు తెలుస్తుంది. యీ విషయాన్ని గుర్తిస్తూ మాలతీచందూర్ యిలా అంటుంది :

> "ఈ ఫిక్షన్‌ని ఆయన శక్తికి మారుగా కోపంతో, తీవ్రమైన కచ్చతో వాడి వుంటారనిపిస్తుంది. ఈ ఫిక్షన్ చదువుతున్నప్పుడు మనకి చలంలో చాలామంది అన్నట్లు సెక్స్ కనిపించదు. సౌందర్యారాధన, మనుష్యులపై తీవ్రమైన కోపం, వారిఅజ్ఞానాన్ని ఛేదించాలనేటువంటి ఆవేశం కనిపిస్తుంది."[124].

శ్రీశ్రీ సమాజంపై విరుచుకపడిన వేమనతో చలాన్ని పోల్చడంకూడా యిలాంటి

---

123. "Righteous indignation is another matter, ofcource anger about evil as it affects others, anger at social injustice or cruelty between individuals became a powerful dynamic force. Dynamic anger has moreover to some extent been purified of the personal, or to put it differently, the personal has been sublimated into an anger that may be socially valuable. Out of anger has come much great world leterature".
Mary Burchard Orvis, "The art of writing fiction" Newyork, Prentice Hall, inc, 1948), Page:10.

124. మాలతీచందూర్, 'చలం', మహిళ, జనవరి 1977.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దృష్టితోనే జరిగింది.[125] వేమన, చలం యిద్దరిలోనూ సమాజంపట్ల కోపం, సమాజపు స్థితిపట్ల తీవ్ర అనుతాపం వుంది. యిద్దరూ తాము చెప్పదలచుకున్న దానిని తీవ్రంగా, సూటిగా చెప్పడానికే ప్రయత్నించారు. యీ విషయంలో చలాన్నీ వేమననీ పోల్చడం సమంజసమే.

చలం సృజనాత్మక సాహిత్యానికి మూల ప్రేరకశక్తి స్త్రీ. తన జీవితంలో స్త్రీ సమస్యవచ్చి తనను కుదిపి వేసేదాకా తాను రచనలు చెయ్యగలడనే విషయం తనకు తెలియదని చెప్పుకున్నాడు. [126]

---

125. ''ఎందువల్లనో చలంగారిని ఇరవైయో శతాబ్దపు వేమనయోగిగా అభివర్ణించడం మానలేక పోతున్నాను. ఇద్దరికీ ఈ ప్రపంచపు చెడుపోకడల మీద ఒకేరకం ఒళ్ళుమంట ఉంది. అయితే ఎవరి కంటె ఎవరు ఎక్కువ తీవ్రంగా విరుచుకు పడ్డారనేది తేల్చుకో లేకుండా ఉన్నాను. ఒక ముఖ్యమైన భేదం మాత్రం స్పష్టమే. వేమన విమర్శలు ఇంట్యూయిటివ్‌గా ఉంటే చలం విమర్శలు ఇంట లెక్చువల్‌గా ఉంటాయి. ఇద్దరిలోనూ ఆవేదన సమృద్ధంగా ఉంటుంది. ఎటువంటి డొంక తిరుగుళ్ళు లేకుండా, చెప్పిందంతా సూటిగా గుండెకు గుచ్చుకుపోయే విధంగా చెప్పడం ఇద్దరిలోనూ ఉన్న విశిష్టగుణం.''
శ్రీశ్రీ, ''చలం కలం వెలుగులు'', (తిరువణ్ణామలై, శ్రీరమణ స్థాన్ పబ్లికేషన్స్, మొదటి ముద్రణ, 1978), పుట : 22.

126. ''నా జీవితంలో ఈ స్త్రీ సమస్య వొచ్చి, నా హృదయంలో రక్తాన్ని పుడికించిందాకా, ఈ విషయమై స్త్రీలని అర్థంచేసుకోక సంఘం పెట్టే బాధల్ని నేను తెలుసుకుని మండిపడ్డ దాకా నేను వ్రాయగలననే నాకు తెలీదనీ, ఇప్పటికీ ఆ విషయమై తప్ప ఇంకేదీ వ్రాయడం నాకు చాతకాదనీ యెట్లా తెలియ చెయ్యను ?''
చలం, ''ప్రేమలేఖలు'', (హైదరాబాద్, చలం సాహితి, 1976), పుట : 223.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"బాధపడాలి, నలగాలి జీవిత రథచక్రాల కింద, కలంలోంచి నెత్తురు వొలకాలంటే! అక్షరాలా పాండిత్యమూ కాదు. సంవత్స రాల మూగవేదన, అంధకారంలో అన్వేషణ, నాబోటి దీన జీవుల రహస్య హృదయాంతర విషాదం, దిక్కులేని దుర్బల జీర్ణ ఆవేశం ఎవరితోనూ చెప్పుకోలేని అధమ చరిత్రల గర్భశోకం - యిదీ నా శైలి!" 127

అంటూ వొక్క గుక్కలో తన సృజనాత్మక వ్యక్తిత్వాన్ని వ్యక్తపరు స్తాడు చలం. చలం తీవ్ర ఆవేదన, బలమైన స్పందన, ప్రేరణ వస్తువు, దబ దబ బాదే తుఫాను హోరును తలపించే భాషా విన్యాసం అన్నీ యీ వొక్క వాక్యంలో దర్శన మిస్తాయి.

తన రచనల్లో కానీ, తన జీవితంలో కానీ తనను అనుసరించమని చలం యెవరికీ చెప్పలేదు. శిష్యవర్గాన్ని కూడదీసుకుని గురు పీఠాధికారాన్ని చెలా యించ లేదు. స్వతంత్రంగా ఆలోచించుకొమ్మనే వుద్బోధించాడు. 128 స్వతంత్ర ఆలోచనా ధోరణితో, స్వతంత్ర వ్యక్తిత్వంతో మనిషి వికసించాలని చివరికి తల్లైనా, తండ్రైనా, గురువైనా, భర్తైనా వారి ప్రభావానికి లోనై వర్తించే, ఆలో చించే వారిని చలం అసహ్యించుకున్నాడు. యీ విషయాన్నే ప్రస్తావిస్తూ జీర్ రహ్మాన్‌కు రాసిన వుత్తరంలో చలం యిలా అంటాడు :

---

127. చలం, *op. cit.* P : 223.

128. "ఏవేవో సందేహాలు అడుగుతారు. నా జవాబులు ఎప్పుడూ నచ్చవు వాళ్ళకి. ఎందుకంటే వాళ్ళనే ఆలోచించుకోమంటాను. నేను నా హృదయ మంతటి లోనూ తపించే యీ స్త్రీ సమస్య విషయమై కూడా యితరులలో అగ్నిని ప్రవేశ పెట్టలేను, పెట్టా లని యిష్టపడను. అందువల్లనే నేనెంత తీవ్రంగా, గొప్పగా వ్రాసినా నాకు అనుచరులు లేరు."
చలం, "ప్రేమ లేఖలు" (హైదరాబాద్, చలం సాహితి, 1976), పుట : 222.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"సరైన కారణం కనపడితేగాని ఇంకోరి అభిప్రాయానికి లొంగి పోకండి. మన అభిప్రాయం తప్పేకావచ్చు. తప్పైతే అదే అనుభవం కొద్దీ సరి అవుతుంది. కాని ఆ అనుభవం మన స్వంత అనుభవమై వుండాలి. ఇంకోరి అనుభవం మనది కాదు. మీకు గౌరవం గలవారు చెప్పిందానికి మీ గౌరవాన్ని పట్టి విలవనిచ్చి విచక్షణతో చూడండి. కాని చలంకానీ, ఇంకోరుగానీ అన్నారుకదా అని మీరు మారకండి. దేనికైనా మతంలోగాని, జీవితం నడకలో గాని, అభిప్రాయాలలోగాని లొంగామా తినేస్తారు. అదుముతారు. ఇంక మనకి స్వంత బతుకు వుండదు. వాళ్ళ నీడలో ఎదగడమే గాని మన ఎదుగు ఇంక ఆఖరు". 129

చలం రచనలు ఆయన జీవిత సమరాన్నీ, జీవన ప్రస్థానాన్నీ ప్రతిబింబిస్తాయి. వాటిని వొక వరుస క్రమంలో పెట్టి చూస్తే చలం వ్యక్తిత్వంలో మౌలికమైన మార్పులు తెచ్చిన వివిధ దశలు అన్నీ మనకు అర్థ మవుతాయి. రాయాలని బలవంతాన కూచుని చలం రాసేవాడు కాడు. వొక 'మూడ్'లో యేకబిగిన రాస్తూ పోయేవాడు. రచనలు చేయాలన్న తృష్ణ అంతర్గతంగా వొక శక్తిలా అతన్ని రాతకు పురికొల్పేది. రచనలు చేస్తున్నప్పుడు సర్వం మరచి పోయేవాడు. అలాంటి మానసిక స్థితిని వర్ణిస్తూ దీక్షితులకు యిట్లా వుత్తరం రాశాడు :

"ఒకటే కథలు వ్యాసాలు వ్రాయాలని జ్వరంలాగు పట్టుకుంది. నా నీరసమైన శరీరమే అభ్యంతర పరచకపోతే ఎంత వ్రాద్దునో ! ఇట్లాంటి వ్రాత జ్వరం మీ అనుభవంలోనూ వుండి వుంటుంది. ఆ ఆవేశం మనని పట్టిందా ఆట, పిల్లలు, వ్యాయామం, సౌఖ్యం అన్నీ వొదిలి చమటోడ్చి పని చేసి మన మనసు లోపలిదంతా మాటలతో వెలిబుచ్చుతాము" 130

129. వజీర్‌రహ్మాన్, "కవిగా చలం", (కాకినాడ, వజీర్‌రహ్మాన్, ప్రథమ ముద్రణ, 1956), పుట : 55.

130. చలం, "చలం ఉత్తరాలు", (విజయవాడ, దేశీ ప్రచురణ, ప్రథమ ముద్రణ, 1957), పుట : 98.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రచనలు చేయడం కేవలం కీర్తి ఆర్జనకోసం అన్నట్టు వుండే సాధారణుల ధోరణి కాదు చలానిది.

> "మొదటి పుస్తకం దగ్గరనుంచి యీనాటి వరకు పూరికే వ్రాయాలి అని రాసిన పుస్తకం ఒక్కటీ లేదు. ఒక్క కథా లేదు. అవి నన్ను చీల్చుకుని నా రక్తంలోంచి వచ్చిన సత్యాలవి" [181]

అని చలం చెప్పుకున్నాడు. 'యిన్‌స్పయిర్డ్' రచయితగా చలం కనిపిస్తాడు.

ప్రతి రచయితా తన పాఠక వర్గాన్ని గుర్తిస్తాడు. వారి కోసం రచనలు సాగిస్తాడు. చలం కూడా తన పాఠకుల్ని గుర్తించాడు. కానీ వారిలో తన అభిప్రాయాల పట్ల, ఆలోచనల పట్ల యే మాత్రం సానుభూతి లేని వారినే యెక్కువగా చూశాడు. తన రచనల్నీ, తన శైలినీ వాకవైపు మెచ్చుకుంటూనే తన విప్లవకరమైన ఆలోచనల నుంచి వీలైనంత దూరంగా పారిపోవాలని చూసే వారే ఆయనకు యెక్కువగా కనిపించారు. కానీ ఆలోచనల్ని రేకెత్తించడమే, అశాంతిలో కాలుతున్న వారికి చేయూత నివ్వడమే, యే వొక్కరికైనా ఆశా కిరణాల్ని చూపించడమే తన రచనల వుద్దేశమని చలం చెబుతాడు. తను యెవరి కోసం రాస్తున్నాడో చెబుతూ యిలా అంటాడు:

> "సుఖంగా బ్రతుకుతున్నాం, మనకి అన్నీ తెలుసు, మనంత తెలివిగల వారూ సమర్థులూ లేరనే విద్యావంతులూ, వేదాంతులూ, మర్యాదస్తులూ వీళ్ళకన్న, — 'ఏమిటి యిదంతా' అని చీకట్లో వెతకడమే — ఈ రేవులూ, యీ దీప స్తంభాలూ, పడవలూ, కేకలకన్న — యే అంతూ లేని మహాసముద్రంలో ఒక్క మునక నయ మని, ఆ చీకట్లో వూతమివ్వ గల యింకో కంఠం కోసం వెతికే యే నిర్భాగ్యులో ఒక్కరు — నిలవడం కన్న నడవడమే, నమ్మడం కన్న సందేహించడమే, నిద్రించే సుఖం కన్న కాల్చే బాధే, ఇతరుల్ని హింసించడంకన్నా, తాము హింసపడడమే గొప్ప

181. రజని, యింటర్‌వ్యూ, "చలం కలం వెలుగులు", (తిరువణామలై: శ్రీరమణ స్థాన్ పబ్లికేషన్స్, మొదటి ముద్రణ, 1978), పుట : 6.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అనుకునే ఆ వొక్కరికి — ఒక్కరే ఒక్కరు వుంటారు — ఆ వొక్కరికే యిది అందుతుందేమోనని పిచ్చి ఆశ'[182]

చలం సెక్సును యెక్కువగా తన రచనలలో గుప్పించాడనీ, సెక్సు స్వేచ్ఛే జీవితా దర్శమని చాటాడనీ, కాబట్టి చలం సెక్సు రచయిత అనీ తెలుగు సాహిత్యంలో చలానికొక గట్టి ముద్ర పడింది. చలం పైన ఫ్రాయిడ్[183] రచనల ప్రభావం యెక్కువగా వుంది.

"'సెక్సు' అంటే జీవితపు సూత్రం. పిల్లల దగ్గర్నుంచి ముసలి వాళ్ళయిందాకా అందర్నీ వాళ్ళకి తెలిసినా తెలియకపోయినా ప్రోత్సహించి పాలిస్తోంది. తమలో ఆ ప్రోద్బలం లేదనీ, అక్కర్లేదనీ యెంత వంచన చేసుకునీ లాభం లేదు. జీవితం లేదు, మేము బతకటమే లేదు, బతుకు ముఖ్యం లేదు - అనుకుంటే ఎంత లాభమో sex ప్రోద్బలం లేదనుకుంటే అంతే అర్థం. ఈ ఆకర్షణ వుందని నిష్కపటంగా అంగీకరించి దాని నించి సౌఖ్యాన్ని సాధించిన వాళ్ళు ధన్యులు. అంత వున్నతమైన సాధన, అపూర్వానందం ఇంక యేమీ లేదు. దొంగ నీతులకూ, కీర్తులకూ పోయి ఆత్మవంచకులైనంత మాత్రాన ఆశక్తి వొదిలేది కాదు.

---

182. చలం, "మ్యూజింగ్స్," (హైదరాబాద్, చలం సాహితి, 1976), పుట: 355

183. ఫ్రాయిడ్ : (1856 – 1939) 20వ శతాబ్దంలో వివిధ రంగాలకి చెందిన ఆలోచనల్ని ప్రభావితం చేసిన వియన్నాకు చెందిన మనస్తత్వ శాస్త్రవేత్త సిగ్మండ్ ఫ్రాయిడ్ మనోవైజ్ఞానిక శాస్త్రానికి పితామహుడు. ఫ్రాయిడ్ సిద్ధాంతం ప్రకారం సైకో ఎనాలిసిస్ ముఖ్యంగా 4 అంశాల మీద ఆధారపడి వుంటుంది. 1. అచేతన మనస్తత్వ స్థితి అనేది వొకటి వుందని గ్రహించడం 2. అణచివేత ప్రతిఘటన సిద్ధాంతాల ప్రాధాన్యతని గుర్తించడం 3. లైంగిక ప్రవృత్తి ప్రాధాన్యతను గుర్తించడం 4. ఈడిపస్ కాంప్లెక్స్‌ను గుర్తించడం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నిర్భాగ్యుల్నీ, నిస్సారుల్నీ, నిరర్థకుల్నీ చేసి మరీ వొదులుతుంది."[134]

అని జీవితంలో సెక్సు ప్రాధాన్యాన్ని గుర్తించి, సెక్సు ప్రోద్బలం జీవితాని కంతా మూలమని చలం విశ్వసించడం కనిపిస్తుంది. చలంలో బలంగా నాటుకుపోయిన యీ సిద్ధాంతం అతని సృజనాత్మక రచనలన్నిటిపైనా అమిత ప్రభావం చూపెట్టింది. యీ దృక్పథంతో చేసిన రచనలు ఆనాటి పరిస్థితుల్లో సామాజిక రుగ్మతకు కొంత ఆరోగ్యకరమైన మానసిక చికిత్సగా కనిపిస్తుంది. కానీ, తరువాత తరువాత చలం స్త్రీ శక్తిని పూజించడమూ, ఆరాధించడమూ, తానన్వేషించే ఆధ్యాత్మిక ఆనందాన్నీ, తాను ధ్యానించే రమణ మహర్షినీ కూడా స్త్రీలోనే చూడగలుగుతున్నాననడమూ, అంతకంతకూ అతనిలో పెరిగిపోతున్న అంతర్ముఖత్వాన్నీ, మార్మికతనూ సూచిస్తుందే తప్ప వేరు కాదు. తన అస్తిత్వ సమస్త సంవేదనలతో స్త్రీతో, ప్రకృతితో గాఢంగా తాదాత్మ్యంచిన చలం అదే ఆవేగంతో అంతర్గత తృష్ణతో రమణ మహర్షితో తాదాత్మ్యంచి మార్మికుడయ్యాడు.

చలం ప్రధానంగా 'స్వేచ్ఛా ప్రియుడు. అది అతని కాల్పనికతలోని వొక తీవ్రతరమైన అభివ్యక్త లక్షణం. స్త్రీ స్వేచ్ఛను చాలా రకాలుగా చలం నిర్వచించడానికి చేసిన ప్రయత్నంలో స్పష్టత లోపించింది. ఆనాటి పరిస్థితుల్లో పాతివ్రత్య ధర్మాల్లో, వ్రతాల్లో, నోముల్లో, అజ్ఞానంలో, పురుషాహంకార దౌర్జన్యంలో వంటింట్లో బంధించబడిన 'జీతం లేని సంఘం బానిస'గా బతుకుతున్న స్త్రీకి స్వేచ్ఛ గురించి చలం చాలా మధనపడ్డాడు. కానీ అది యెలా సాధ్యమౌతుందీ అన్న విషయం అన్ని కోణాల్లో ముఖ్యంగా సామాజిక వ్యవస్థ పునాదులైన ఆర్థిక రాజకీయ కోణాల్లో చలం పరిశీలించలేకపోయాడు. అందుకు కారణం అతడు కాల్పనికుడు కావడమే. అతని వైయక్తిక దృష్టికి కొన్ని పరిమితులుండడమే. చలం సౌందర్య దృష్టితో, 'ఆనందాన్వేషణతో స్త్రీ పురుష సంబంధాల్లో అపూర్వమైన అనిర్వచనీయమైన, అద్భుతమైన అనుభవాన్ని చూశాడు. దానిని విశ్లేషించి

---

134. చలం, "స్త్రీ," (విజయవాడ, ప్రేమ్‌చంద్ పబ్లికేషన్స్, 1966), పుట : 14.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విశదీకరించడానికే తన సృజన శక్తిని యెక్కువ భాగం వినియోగించాడు. తాను కథల్లో, తన రచనలంతటా ప్రవేశపెట్టే శృంగారం ఔన్నత్యాన్ని గురించి చెబుతూ యిలా అంటాడు చలం :

"వాటి విశాలత్వం ఈలోకంది కాదు, అన్నిటికీ కాదు, అంతకీ కాదు. మామూలుగా ఇద్దరి ప్రేమే-కాని నా కలంలోంచి వొచ్చిందా, అది పెద్ద *orchestra* తో బైలుదేరుతుంది. మామూలు వ్యభిచారం కాదు వాళ్ళు చేసేది. వీళ్ళ మనసు వాళ్ళని అసహ్యించుకుంటుంది. కాని వాళ్ళిద్దరి కాళ్ళు ఈ భూమిని దాటి తేలుతో వుంటాయి వీళ్ళ నెత్తిమీద, వారి శృంగారాన్ని ఏం చేసినా నీచపు *level*కి దించలేరు. అదే వీళ్ళ కోపం నా మీద. ఆ కథనే ఇంకోడు రాస్తే మామూలు గొందులు దూరడం, ఓ మూల చేరడం అవుతుంది"[185]

స్త్రీ పురుష సంబంధాల్లో సమానత్వాన్నీ, స్వేచ్ఛనీ వాంఛిస్తూ శృంగారంతో, సౌందర్యంతో అత్యున్నతమైన జీవన స్థాయిలో స్త్రీ పురుషులు మనుగడ సాగించాలని చలం ఆశించాడు.

"చలమే లేకపోతే తెలుగు సాహిత్యంలో సెక్సు ప్రసక్తి తేవడమే అవినీతిగా, అసభ్యంగా యింకా పరిగణింపబడుతూ వుండేది.... చలమే లేకపోతే తెలుగు సాహిత్యంలో స్త్రీ పురుషుల ప్రేమ బహుశా యింకా అడవి బాపిరాజు ప్రేమకథల స్థాయిలోనే వుండేది"[186]

అంటాడు విమర్శకుడు రాచమల్లు రామచంద్రారెడ్డి. స్త్రీ పురుషుల మధ్య ప్రేమనీ, సంబంధాన్నీ సహజమూ, సౌందర్యవంతమూ, భౌతికమూ చేశాడు చలం.

---

185. వజీర్ రహ్మాన్, ''కవిగా చలం'', (కాకినాడ, వజీర్ రహ్మాన్, ప్రథమ ముద్రణ, 1962), పుట. 106.

186. రాచమల్లు రామచంద్రారెడ్డి, "సారస్వత వివేచన," (విజయవాడ. విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, ప్రథమ ముద్రణ, 1976), పుట. 50.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కాల్పనికత, గాఢ సంవేదన, తీవ్ర అనుభూతి ప్రకటన సృజనలో యెక్కు-వైన కొద్దీ చలం రచనలలో క్రమబద్ధత, తుల్యత కొరవడడం కనిపిస్తుంది.

> "కాల్పనికుల్లో వైయక్తిక ప్రకర్ష, తన లేదా తన నీడలయిన పాత్రల మినహాయించి తక్కిన వాటిపై సానుభూతి చూపనివ్వని లక్షణం వారి రచనల్ని సారవంతం చేసినా విపరీతమైనవిగా, వింతయినవిగా ఆ రచనల్ని కన్పింపజేస్తా"[137]

యని 'లూకస్' అంటాడు. యిది చలం రచనల్లోనూ, అతను సృష్టించిన పాత్రల్లోనూ మనకు స్పష్టంగా కనిపిస్తుంది.

చలం *conscious artist*' కాడు. అందరు కాల్పనికుల్లాగే '*inspired writer*. కళాకారుడు తన కళను గురించి తానే రాసుకునే విమర్శలో సాధికారత, తీవ్రత వుంటాయి.[138]

చలం తన రచనల గురించి చెబుతూ యిలా అంటాడు:

---

137. "But he loses more and more as his intoxication increases, the balance, the proportion, the control, the power to co-ordinate of the great masters; the intelligence and grace of the man of the world; the quiet sympathy a writer needs in order to observe and delineate characters other than his own or shadows of his own that exaggerated ego which in the romantics often grows as bloated as an ant-queen among her crawling subjects; fertile but grotesque."
F. L. Lucas, "The decline and fall of the Romantic ideal," (cambridge, the university press, 1954), p. 54.

138. "But the nearest we get to pure literary critism of artist writings about their own art . . . . but in so far as literary criticism is purely literary, I believe that the criticism of artists writing about their own art, is of greater intensity and carries more authority though the area of artists competence may be much narrower."
T. S. Eliot, 'To criticise the critic and other writing.'
(London, faber and faber), p. 26.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"క్రిష్ణశాస్త్రి చిత్రికలు పెడతారు కానీ నావీ, సుబ్బారావువీ *raw, unpolished, straight from the divine heart.* నేను రాసేప్పుడు ఎప్పుడూ, ఎన్నడూ పదాలకి వెతుక్కోలేదు. రాస్తున్నాను అనే *consciousness* వుండదు .... మామూలుగా రాసే దానికీ, *inspired*గా రాసేదానికీ అంత వ్యత్యాసం. కొన్ని నేను రాసినవి అంత చచ్చుగా వుండడం అందుకే''[139]

''నేను రచయితనే కాదు - రచన నా *life product*. నేను *preacher*ని *teacher*ని, పుటకతో. ఎట్లాగైనా మనుషుల కళ్ళు తెరుద్దామనే ఆవేశం ఉక్కిరిబిక్కిరి చేస్తుంది. *personal* గానే తటస్తున్ని. నేనెవరికీ ఏదీ బోధించను. అడిగినా మాటలు రావు కాని కలం చేత పట్టానా మాటలు నా స్వాధీనం తప్పుతాయి. ఎట్లాగో నయానో భయానో నాకు తెలిసిన సత్యం చెప్పాలనే ఆవేశం పూనుతుంది (అందువల్ల మీకు కష్టం కలిగించి వుంటాను) నా పుస్తకాలూ అంతే, వాటి ప్రారంభం సంస్కరణ అంటే ఏదో చెప్పాలని కాని నా రక్తంలో *art* వుంది గావును, నా ప్రయత్నం అట్లా పరిణమించింది."[140]

అంటూ చలం తన రచనల్లో కనిపించే గాఢోద్వేగాలకూ, తీవ్ర సంవేదనలకూ, ఆర్తికీ కారణం చెబుతాడు.

చలం ప్రధానంగా కాల్పనికుడు, సున్నితమైన భావుకుడు, సంవేదనా శీలి కావడం వల్లనే స్పందనలో తీవ్రత, సాంద్రత కన్పిస్తాయి. ఇవి సృజనలో కూడా మూర్తీభవించాయి. అందుకే అతని రచనలకు అంతబలం, జవం, జీవం, వాడి, తేజస్సు :

---

139. వజీర్‌రహ్మాన్, ''కవిగా చలం,'' (కాకినాడ, వజీర్‌రహ్మాన్,) ప్రథమ ముద్రణ, 1962), పుట. 108.

140. *Ibid* : 84.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"చలంగారు ఏకాంత జీవి; గుంపులకీ, నియమాలకీ తట్టుకోలేదు వాల్ట్ విట్‌మన్, టాల్‌స్టాయ్, వేమనలకి మల్లె, ఆ గుంపులనీ, ఆ మనుషులనీ ప్రేమించకుండా వుండలేరు వారు. జీవితం పట్ల విశ్వాసం, మానవుడి పట్ల గౌరవం - వారిని దూరంగా తీసుకెళ్ళి శిక్షణ ఏకాగ్రత వల్ల తాత్విక చింతన అలవర్చుకొని సందేశాలిచ్చే వ్యక్తులుగా చేస్తాయి"[141] అంటాడు బుచ్చిబాబు.

చలం అట్లాగే వొంటరిగానే తను యెన్నుకున్న, తను విశ్వసించిన మార్గంలోనే చివరి వూపిరిదాకా ప్రయాణించాడు. తన రచనల ద్వారా తెలుగు ప్రజలకు నిరంతరంగా తన భావాలను అందిస్తూ వచ్చాడు.

సమాజంలో చలం కోరిన మార్పులు వచ్చాయి. అట్లాగే అంతవేగంగానూ చలం తిట్టినవీ, విసుక్కున్నవీ యెన్నో కొత్త చిలవలు పలవలువేసి పెరిగి పోతూనే వున్నాయి. చలం రచనలలోని భావాల, సందేశాల విలువ తగ్గవచ్చు నేమోగానీ వాటిల్లో కనిపించే కళా వైదగ్ధ్యం అతని రచనల్ని సజీవంగా, అజరామరంగా నిలబెట్టగలుగుతుంది. ఉదాహరణగా కవితామాధుర్యం, సౌందర్యం, జీవిత చిత్రణం వున్న కళాత్మక రచనగా 'ఓపువ్వు పూసింది' కథను చెప్పుకోవచ్చు.

చలం రచనల్లో స్త్రీ స్వాతంత్ర్యం ప్రధానవిషయం. అతని రచనలన్నిటా అంతస్సూత్రంగా కనిపించేవి మానసిక స్వేచ్ఛ, భావదాస్య విముక్తి, నిర్నిద్ర అన్వేషణా తపన. యీ విషయాన్నే చెబుతూ శ్రీశ్రీ :

"ప్రధానంగా చలంగారు చర్చించింది సెక్సు సమస్యకాదు. స్వాతంత్ర్య సమస్య. యావద్భారత దేశమూ రాజకీయ స్వాతంత్ర్యం కోసం పోరాడుతున్న రోజుల్లో భావ స్వాతంత్ర్యం

141. గొర్రెపాటి వెంకటసుబ్బయ్య, "చలం జీవితం - సాహిత్యం", (విజయవాడ, దేశిప్రచురణ, ప్రథమ ముద్రణ, 1968), పుట : ౨౮౪.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కోసం, మానసిక స్వాతంత్ర్యం కోసం తన కలంతో పోరాడిన వాడు చలం"[142] అంటాడు.

చలం అనుభూతిని వృద్ధిపింపజేసే రచనలూ చేశాడు. ఆలోచనలు మేల్కొల్పే రచనలూ చేశాడు. చలం సాహిత్యంలో రసదృష్టికంటే తాత్వికమైన హేతువాద దృష్టి బలంగా కనిపిస్తుందంటాడు సంజీవదేవ్.[143] వాక మేధావి, హేతువాది ఆలోచనలు 'మ్యూజింగ్స్'గా వెలువడ్డాయి.

సారస్వతంలో రకాలను గూర్చి ప్రస్తావిస్తూ తన సాహిత్య స్వభావాన్ని చలం యిట్లా వెల్లడిస్తాడు :

"మంచి సారస్వతం రెండురకాలు.

1. అందమైన పటం మల్లే గోడని వేళ్ళాడుతో-మనసుని అందాలతో నింపేది.

2. ఉరిమి. చించి చెండాడి, మంచికో చెడ్డకో జీవితాన్ని *influence* చేసేది.

మొదటి రకపు సారస్వతం ఇప్పుడు బళ్ళకొద్ది తయారవుతోంది, రెండోరకం చాలా స్వల్పం. రెండో రకం సారస్వతాన్ని దేశానికిచ్చేది నేను వాక్యజ్ఞే కాని నాకు

---

142. శ్రీశ్రీ, ''చలం కలం వెలుగులు'',(తిరువణ్ణామలై, శ్రీరమణస్థాన్ పబ్లికేషన్స్, మొదటి ముద్రణ, 1978), పుట : 24.

143. ''అసలు చలం సాహిత్యంలో రసదృష్టికంటే తాత్వికమైన హేతువాద దృష్టి ఎక్కువ బలంగా గోచరిస్తుంది ఆయన కథా రచనలకంటే ఆయన చర్చారచనలే ఎక్కువ పూర్ణత్వాన్ని అందుకున్నాయేమో అనిపిస్తుంది."

గొర్రెపాటి వెంకట సుబ్బయ్య, ''చలం జీవితం – సాహిత్యం'', (విజయవాడ, దేశీప్రచురణలు, ప్రథమముద్రణ, 1968), పుట:9.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వుండవలసినంత *force* లేదు. ఏదో ఓ దేశంలో ఇంతవరకు లేని కొత్తదనం ఎక్కువ లేదు నాలో''144

మంచికీ, చెడ్డకీ కూడా పురిమి, దించి చెండాడే చలం వివాదాస్పద వ్యక్తిత్వమే అతని సాహిత్య ప్రేరకశక్తి. చలం సృజన తెలుగు దేశానికి, యెంతమేరకు వుపకారం చేసిందో, యెంత మేరకు అపకారం చేసిందో, నిష్పక్షపాతంగా నిగ్గు తేల్చాల్సిన అవసరం వుంది. చలం రచనల్లో ఆలోచనాత్మక రచనగా 'మ్యూజింగ్స్' తెలుగు సాహిత్యంలో నిలిచిపోతుంది. కాల్పనికుడుగా, ఆక్షేపవాదిగా, అరాజకవాదిగా, విగ్రహ విధ్వంసకుడుగా కనిపించే చలం సమ్మిశ్ర సంక్లిష్ట వ్యక్తిత్వ సృజనా సాహిత్య పరామర్శకు పూనుకునే వాళ్ళకు 'మ్యూజింగ్స్' చాలా వుపయోగపడుతుంది. వొకానొక చారిత్రక సంధిదశలో పుట్టిన వొక మేధావి, రచయిత అంతరంగాన్ని ప్రతిఫలించేందుకు 'మ్యూజింగ్స్' లాంటి ప్రక్రియ యెలా ఆవసరమైందో, వొక నూతన ప్రక్రియగా మ్యూజింగ్స్ యెలా అవతరించిందో తరువాతి అధ్యాయంలో పరిశీలించడం జరుగుతుంది.

చలం సృజనాత్మక వ్యక్తిత్వం యెలా రూపురేఖలు దిద్దుకుందో పరిశీలించాం. చలం వ్యక్తిత్వంలో వొచ్చిన పెద్ద మార్పునీ, సంఘర్షణనీ ప్రతిబింబిస్తూ అతని సృజన వ్యక్తీకరణకు వినూత్న ప్రక్రియనే యెన్నుకుంది. చలం వ్యక్తిత్వంలాగే అతని రచనలూ పూర్తిగా వుద్వేగ భరితమై వుంటాయి. చలం సృజనాత్మక వ్యక్తిత్వంలోని యీ వుద్వేగమే యేదో చెప్పాలనే తీవ్రమైన తపనే, అన్వేషణే. ఆర్తే 'మ్యూజింగ్స్' లాంటి నూతన కళారూప సృష్టికి తోవ తీసింది. కళాకారులు తాము చెప్పాల్సినవి కల్పనా సాహిత్య కళారూపంలో యిమడ్చలేక పోయినపుడు సాధారణంగా వ్యాసాల్లోకి, వుపన్యాసాల్లోకి వుపక్రమించడం జరుగుతుంది. కల్పనా సాహిత్య కళారూపంలో యిమడలేని చలం సృజన శక్తి అన్వేషించుకున్న కొత్త కళారూపమే 'మ్యూజింగ్స్'.

---

144. చలం, ''చలం ఉత్తరాలు,'' (విజయవాడ, దేశీ ప్రచురణ, ప్రథమ ముద్రణ, 1957), పుట : 15.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

2

తెలుగు సాహిత్యంలో 'మ్యూజింగ్స్' వొక సాహిత్యరూపంగా యెలా ఆవిర్భవించిందో యీ అధ్యాయంలో సమీక్షించడం జరుగుతుంది. మ్యూజింగ్స్‌ను ఆవిష్కరించడం వెనక వున్న వైయక్తిక కౌటుంబిక సామాజిక ప్రేరణలను పరిశీలించడంకూడా యీ అధ్యాయం వుద్దేశం.

చలం తెలుగు వచనశాఖకు పూయించిన కొత్తపూలు 'మ్యూజింగ్స్', 'ప్రేమలేఖలు'.

> "చలం మనకిచ్చిన అమూల్యమైన సాహిత్య శాఖలవి. చలం మాత్రమే రాయగలిగినవి అవి. చలమంతటివాడు తప్ప అనుకరించడానికి కూడా సాధ్యంకానివి. ఇతర భారతీయ భాషలు నాకు తెలియవు కానీ వాటిలో యిలాంటివి వుండగలవని ఊహించడం కష్టం"[1]

1. రాచమల్లు రామచంద్రారెడ్డి, 'సారస్వత వివేచన', (విజయవాడ, విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, ప్రథమ ముద్రణ 1976), పుట : 64.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అని రాచమల్లు రామచంద్రారెడ్డి చలం సృజనాత్మక వ్యక్తిత్వానికి సంకేతమైన అననుకరణీయ సాహిత్యశాఖగా 'మ్యూజింగ్స్'ను పేర్కొన్నాడు.

> "ప్రచండమైన ఉద్వేగంతో, ప్రభంజన వేగంతో ఆలోచనల పరంపరలతో తెలుగు సారస్వతంలో కొత్తకాంతి ప్రవాహంలా వెలువడిన 'మ్యూజింగ్స్' చలం వచన గేయ స్రవంతిలా మనం పేర్కొనవచ్చు. ఈ కొంగ్రొత్త ప్రక్రియతో తెలుగుసాహిత్యం స్వేచ్ఛగా పురులువిప్పి నర్తించింది"[2]

అంటూ 'మ్యూజింగ్స్'లోని ప్రభంజన సదృశమైన చలం కవితాత్మను కీ. శే. కె. సభా గుర్తించాడు.

'మ్యూజింగ్స్' రచనా ప్రారంభ విషయాన్ని చింతా దీక్షితులుకు 4-5-1937న రాసిన వొక వుత్తరంలో చలం యిలా తెలియజేశాడు :

> "*musings* అని కొత్తరకం - *new series* వ్రాస్తున్నాను. ఆ మాటకు తెలుగేమిటో? మ్యూజింగ్స్-శ్రీపాదని ఏడవనీండి."[3]

యీ లేఖాంశాన్ని బట్టి రెండు విషయాయి తెలుస్తున్నాయి. మొదటిది 'మ్యూజింగ్స్' ప్రథమావిర్భావం 1937 లో జరిగిందనీ, రెండోది యిది *new series* అనీ. యీ '*new series*' అయిన 'మ్యూజింగ్స్' లక్షణాలేమిటి అని చర్చించేముందు, 'మ్యూజింగ్స్' అన్న పదాన్ని చలం యే అర్థంలో వుపయోగించాడో పరిశీలించేముందు ఆ పద వ్యుత్పత్తిని పరిశీలించడం అవసరం.

---

2. కె. సభా, 'తెలుగు కథా రచయితలు', (హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ, 1982), పుట : 25.
3. చలం, 'చలం ఉత్తరాలు', (విజయవాడ, దేశిప్రచురణ, ప్రథమ ముద్రణ 1957), పుట : 108.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వాక సాహిత్యకారుని ప్రతిభ లేదా శక్తుల వైలక్షణ్యమే 'మ్యూజింగ్'[4] అని నిర్వచించవచ్చు. *muse* అంటే గ్రీకు దేవతలైన తొమ్మిదిమందికి పేరనీ, వారు వరుసగా సంగీతం, కవిత్వం, నాటకం, విజ్ఞానశాస్త్రాలు మొదలైనవాటికి ప్రేరణ శక్తులుగా భావింపబడినట్లు గ్రీకుపురాణాలవలన తెలుస్తోంది.[5] ఆయా ప్రక్రియల్ని నిర్వహించేటప్పుడు కళాకారులు ఆయా ప్రక్రియల అధిదేవతల్ని ఆవాహన చేసే సంప్రదాయంకూడా వుండేది. యిది హోమర్ 'ఇలియడ్'లో కనిపిస్తుంది. 'పేరడైజ్ లాస్ట్'లో మిల్టన్‌కూడా *Muse*ను స్వర్గంనుంచి దిగిరమ్మని కోరడం కనిపిస్తుంది. కానీ చలం 'మ్యూజింగ్స్' లోని *Muse* కూ గ్రీకు పురాణాలలోని దేవతలకూ యేసంబంధమూ లేదు.

Muse అనే పదానికి గ్రీకు పదమైన moubal—mousa అనేవి మూలాలని తెలుస్తుంది. ఆలోచించు, జ్ఞాపకం వుంచుకొను అని వాటికి

---

4. "The genius or powers charactaristic of a literary artist."
Harry shaw, "concise Dictonary of literary terms", (New York, Mcgrow - Hill Book company, 1976).

5. "Muses, in Greek mythology, Goddesses of song later of other arts and sciences. Originally they are conjectured to have been water deities, but they were mythologically represented as the daughters of zeus and Mnemosyne, the Personification of memory. The Muses were born at pieria near mount olympus and were hence called Pierides; they were worshipped at pieria and also on mount Helicon in Boeotia. As goddesses of arts and sciences they were generally nine in number named as follows: clio, Euterpe, Thalia, Mepomene, terpsichore, Erato, polymnia, (or polyhymnia), urania and calliope."
william D. Halsey, 'Colliers encyclopedia'. (Newyork, Mac Millan educational corporation, 1977), vol. 16 Page : 718.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సామాన్యార్థం.[6] ఆలోచనల ప్రవాహాన్నే 'మ్యూజింగ్స్' అని భావించి చలం ఆ పేరు పెట్టాడు. 'మ్యూజింగ్స్' చలం ఆలోచనల ప్రవాహాలూ, బాధలూ, వేదనలూ, అసంతృప్తుల జలపాతాలే. చలంలోని తీవ్రమైన జిజ్ఞాసాతత్పరమైన అశాంతినుంచీ వెలువడిన విభిన్న భావధోరణుల సంగమం 'మ్యూజింగ్స్'. వొకవైపు ఆధునిక ప్రగతిశీల భావాలూ, మరొకవైపు మతభావాలూ, తాత్విక జిజ్ఞాసా, మార్మికతా, నిర్భర కాల్పనికావేశం 'మ్యూజింగ్స్'లో వున్నాయి దీన్నిబట్టి చలం జీవితానికీ, 'మ్యూజింగ్స్' ఆవిర్భావానికీ వొక సంబంధమున్నదని తెలుస్తుంది.

అశాంతి అనేది చలానికి బాల్యం నుంచీ వున్నదే. అది వొక్కో దశలో తీవ్రరూపాన్ని పొందుతూ వచ్చింది. చిన్నతనం నుంచీ పార్శ్వ తలనొప్పి (మైగ్రేన్)తో చలం బాధపడ్డాడు. దైహికమైన అశాంతి జీవితమంతా వేధించింది.

> "నా జీవితానికి మూల సూత్రం బాధ. దాన్నే వేదన అంటాను. అందరికీ వొచ్చే బాధలు నాకూ వొచ్చాయి. కాని నన్ను యాతన పెట్టలేదు. ఎప్పుడూ నన్ను విడవని జీవితమంతా నల్చుకుతిన్న వ్యధకి, అందని దానికోసం, నా దగ్గిరే నాలోపలే అందక ఎప్పుడూ నన్ను పీడిస్తో ప్రతి అడుగునా నన్ను నిలవనీకుండా చేసే ఒక అసంతృప్తి అదే నా అసలు వ్యధ. మొదటిలో నా తలనెప్పులు అనుకున్నాను. తరువాత అది నన్ను తృప్తిపరచని స్త్రీలు అనుకున్నాను. ఈ సృష్టి పథంలో నా జీవితం ఈ విధంగా నడవాలని నిర్ణయింపబడి వుంది. అది అట్లా నడవవలసిందే"[7]

---

6. "Muse - greek from root men - mon - think, remember. In greek mythology, the daughters of zeus and Mnemosyne were nine muses. They were conceived as minor goddesses, inspirers of Poetry, music, drama."
A.f. Scott M.A., 'current literary terms', (London, MacMillian 1965), Page : 188.

7. చలం, 'చలం', (తిరువన్నామలై, శ్రీరమణస్థాన్ పబ్లికేషన్స్, 1973), పుట. 324.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అని చలం తనని జీవితమంతా వేధించిన బాధ స్వరూపాన్ని గురించి చెప్పుకున్నాడు. అతని మానసిక అశాంతి అతని జిజ్ఞాస నుంచి కూడా యేర్పడింది. యీ జిజ్ఞాస ప్రకృతికీ సంఘానికీ తనకీ కలిగిన ఘర్షణ నుంచీ యేర్పడిన ఆత్మావలోకనానికి సంబంధించింది. యీ ఆత్మావలోకనం అతని జీవితంలో అభివృద్ధి చెందుతూ పోవడానికి కారణాలు లేకపోలేదు. యీ ఆత్మావలోకన ప్రవృత్తి చలంలో చోటు చేసుకోవడానికి మౌలిక కారణాలు అతని వ్యక్తి వికాసంలో కన్పిస్తాయి ఆ వ్యక్తి వికాసానికి మూలమైన సామాజిక జీవితంలో కన్పిస్తాయి.

చలం సంపన్న బ్రాహ్మణ కుటుంబ వాతావారణంలో పెరిగాడు. అందువల్ల చలంలో వ్యక్తి ప్రకర్షా, 'అరిస్టోక్రెట్' మనస్తత్వమూ చోటు చేసుకున్నాయి. కుటుంబ కారణాల వల్ల సంపదలకు దూరమై వొక వుద్యోగస్థుడుగా మధ్యతరగతి జీవితం గడిపినా, చలం వ్యక్తి జీవితం, కుటుంబ జీవితం వొక ప్రత్యేక ప్రపంచానికి సంబంధించినవి. ఆ ప్రపంచంలో సంఘ బహిష్కృతులూ, సంఘ తిరస్కృతులూ, కాల్పనిక వాదులూ అయిన కొందరుకళాకారులూ, స్నేహితులూ మాత్రమే వుండేవారు. అందులోనూ కాల్పనిక వాదుల ప్రభావమే అధిక . ఆ కాల్పనికోద్యమ ప్రభావం తొలిదశలో సామాజిక పరమైంది. మలిదశలో మతపరమైంది.

సామాజిక పరమైన దశలో అతను వొక వుద్యమంలో యేకమైన వ్యక్తి కాదు. తన భావాలూ, తన ఆచరణా అందుకోలేక పోతున్న మనుష్యులకూ, అర్థం చేసుకోలేక పోతున్న సమాజానికీ అసహనంతో దూరంగా వెళ్ళిన వ్యక్తి మత పరమైన దశలో అతను మామూలు భక్త బృందాలలో కలిసిపోయిన వ్యక్తి కాదు. యేదో అన్వేషణలో, మరేదో సాధన ఫలిస్తుందన్న ఆశలో ఈశ్వర భక్తిలో, తపనలో కొట్టుమిట్టాడిన వ్యక్తి.

మొదటి దశలో స్త్రీ అతని కేంద్రం. రెండో దశలో రమణ మహర్షి, ఈశ్వరుడు, అతని ప్రపంచం. యీ రెండు దశల్లోనూ చలం వొంటరి పథికుడు.

చలం జీవితంలోనూ, సాహిత్యంలోనూ స్త్రీ ప్రముఖ పాత్ర వహించింది. లైంగిక స్వేచ్ఛ, ప్రణయ స్వేచ్ఛ వీటితో ముడిపడిన వ్యక్తి స్వాతంత్ర్యం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

FORWARDED FREE OF COST
With the Compliments of
The Dept. of Education, Govt. of India,
NEW DELHI.

చుట్టూ అతని ఆలోచనలు పరిభ్రమించాయి. జీవితంలో అతనికి యెదురైన అనుభవాలు అందుకు ప్రేరణలయ్యాయి. బ్రహ్మ సమాజం నుంచి నైతికా నైతిక మీమాంసతో చలం విడిపడ్డాడు. ప్రతిదాన్నీ ప్రశ్నించే, తర్కించే, తన అనుభవ దూరమైన దానిని త్యజించే, విమర్శించే మనస్తత్వం చలంలో ప్రబలింది. యీ మనస్తత్వం వల్లనే తనకు కన్పించిన కుటుంబ సంబంధాల్లోని కుళ్ళునూ, కృత్రిమతనూ, మోసాన్నీ, దోపిడీని అసహ్యించుకున్నాడు. కథలు, నవలలు, నాటకాలు, వ్యాసాల ద్వారా వాటిని యెండగట్టాడు. కానీ యే విశ్వాసంలోనూ, నమ్మకంలోనూ నిలవని నిరంతర అన్వేషణ అతనిని అంతర్మథనానికి గురి చేసింది. అశాంతీ, అసహనమూ చలంలో పరాకాష్ఠ నందుకున్నాయి. దానికి తోడు కష్టాలూ, కలతలూ, రవి మరణమూ తీవ్రమైన ఆవేదనకు గురిచేశాయి.

చింతా దీక్షితులు ప్రోద్బలంతో రమణమహర్షిని 1936లో చలం చూశాడు. యేదో వొక ఆలంబన కోసం, విశ్వాసం కోసం తపన పడుతున్న చలంపై రమణ మహర్షి ప్రభావం గట్టి ముద్ర వేసింది. దీనికితోడు బ్రహ్మ సమాజంతో వున్న సంబంధాలు పూర్వ రంగంగా వుండనే వున్నాయి చలం 'నేనెవరు?' అన్న ఆధ్యాత్మిక సాధనలో పడ్డాడు. యీ సాధన దశలో యితర సాహిత్య ప్రక్రియల్లో యిమడలేని ఆలోచనలూ, అనుభూతులూ, తర్కాలూ కొత్త కళా రూపాన్ని వెతుక్కున్నాయి. అవి 'మ్యూజింగ్స్'గా చలం చేతిలో 1937 లో రూపు దిద్దుకున్నాయి.

చలం జీవించిన నాటి సమాజంలో వ్యవసాయ నాగరికత శిథిలాల్లోంచి అప్పుడప్పుడే వ్యాపార నాగరికత మొలకలెత్తుతూ వుంది. అప్పటికి పురోగామి సంస్కృతి అయిన యూరోపియ సంస్కృతి నుంచి వుత్తేజం పొందిన కళాకారులు తమ పాత సంస్కృతితో, విలువలతో సంఘర్షించక తప్పని పరిస్థితి యెదురయ్యింది. కాని పురోగామి సంస్కృతిగా కనిపించే వ్యాపార సంస్కృతిలో అభ్యుదయకరమైన అంశాలతో బాటు కొన్ని వికృత లక్షణాలూ, వైరుధ్యాలూ వుంటాయి. వీటిని గమనించ గల్గినా వాటితో యే విధంగా పోరాడాలో దిక్కుతెలీని సృజనశీలీ సున్నిత మనస్కుడూ అయిన మధ్య తరగతి మేధావి అంతరంగంలో సంవేదన తప్పదు. భావ సంఘర్షణ తప్పదు. ఆ సంవేదన, భావ సంఘర్షణ ప్రతి ఫలించే సాహిత్య ప్రక్రియ రచయిత మానసిక స్థితినిబట్టి రూపొందుతుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చలం మానసిక స్థితి కల్పనా కథా సాహిత్య పరిమితుల్లో, నాటక రూపంలో యిమడలేక పోయింది. తదనుగుణంగానే 'మ్యూజింగ్స్' ఆవిర్భావం జరిగింది.

కథలూ నవలలూ రాసే రోజుల్లోనే చలం రానురాను వాటి శిల్ప హద్దుల్ని అతిక్రమించే ప్రభంజన సదృశమైన ఆవేశం, వ్యక్తి కేంద్రకమైన అసహనం, అహమిక ప్రదర్శించడం గుర్తించవచ్చు. కథానికా నవలా రూపాల పరిమితుల్లో యిమడని చలం కాల్పనికావేశమూ, తాత్విక జిజ్ఞాసా, అంతరంగ మథనమూ చైతన్య స్రవంతి ధోరణికి చెందినవి. ఆ ధోరణి కనుగుణంగానే 'మ్యూజింగ్స్' ఆవిర్భావం జరిగింది. 'ప్రేమలేఖలు' లో సన్నిహిత వ్యక్తికి నివేదించే చలం హృదయం వుందనుకుంటే, 'మ్యూజింగ్స్'లో వ్యక్తిగా సంఘానికి నివేదించే **అవలోకనం** వుంది. యీ విషయాన్ని గుర్తించడం వల్లనే రాచమల్లు రామచంద్రా రెడ్డి యిలా అన్నాడు :

> "వాటిని stream of consciousness రచనలుగా - surrealist రచనలుగా కాదు – యెవరయినా వ్యాఖ్యానిస్తే చూడాలని వుంది నాకు"[8]

సృజనకు సంబంధించిన మౌలిక అంశాల వరకు కాల్పనికులు కొందరు అతివాదులుగా కనిపిస్తారు తీవ్రమైన స్పందనా, అనుభూతి, వుద్రేకమూ కలిగిన కాల్పనికులు కళానియమాల్ని అధిగమించి సృజన చేయడం మనం గమనించవచ్చు.

> "కాల్పనికులు యింతవరకూ యెవరూ ప్రయత్నించని సమ్మిశ్రిత మవుతున్న విషయంతో రచన ప్రారంభిస్తారు. స్పష్టంగా భావించి దాన్ని రచనకు సారాంశంగా తీసుకుంటారు. తమ భావోద్రిక్తతకు, రచనా నిర్మాణానికి సరిపడని అంశాలను కొంత వెనుక ముందులుగా తొలగించుకుంటూ క్రమంతో, స్పష్టతతో తగు ప్రమాణంతో పూర్తి ప్రభావాన్ని కలిగించగల కళారూపంలో వొదిగే వరకు ప్రయత్ని

8. రాచమల్లు రామచంద్రారెడ్డి, 'సారస్వత వివేచన', (విజయవాడ, విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, 1976), పుట : 54.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

> స్తారు. ఆ కళారూప ప్రయోగమే కొద్దికాలంలో వొక సాహిత్య సంప్రదాయమవుతుంది"[9]

అన్న పేటర్ వాక్యాలను పరిశీలించినప్పుడు 'మ్యూజింగ్స్' కూడా అట్లాంటి కాల్పనిక రచయిత భావోద్రిక్తత కనుగుణమైన కళారూపంగా ఆవిర్భవించిందని చెప్పవచ్చు.

1937-38ల మధ్యకానీ, అంతకు ముందుకానీ చలానికి వొక స్థిరమైన తాత్విక దృక్పథమూ విశ్వాసమూ లేవు. ఆ దశలో అతనిలో అనిశ్చితత్వమూ, ప్రశ్నా మనస్తత్వమూ కన్పిస్తాయి. ఆ దశలోనే చలం తీవ్రమైన సమస్యలను యెదుర్కొన్నాడు చేదు అనుభవాలు యెదురయ్యాయి. అవే సృజనలో ప్రతిబింబించాయి.

1938 తరువాత చలం జీవితంలో మలిదశ ప్రారంభమైంది. వొంటరితనం, అసహనం, వేదన, అస్థిరత అంతర్వాహినులుగా సా.గిన అతని ఆధ్యాత్మిక అన్వేషణ వొక స్థిరదశకు చేరుకోవడానికి కొన్నేళ్ళు పట్టింది. యీ మధ్య వ్యవధిలో 'నేనెవరు'? అన్న సాధనలో చలం నిమగ్నుడయ్యాడు. చలంలో చెలరేగిన అంతర్మథనం యితర సాహిత్య ప్రక్రియల్లో యిమడలేక 'మ్యూజింగ్స్' అనే నూతన కళారూపాన్ని వెతుక్కుంది. 'మ్యూజింగ్స్' లో చెప్పవలసిన దాన్ని వేరే వ్యాసాల్లోనూ, మరే ప్రక్రియల ద్వారానో వ్యక్తీకరించడానికి తగిన

---

9. "On the other hand, there are born romanticists, who start with an original untried matters, still in fusion: who conceive this vividly and hold by it as the essence of their work; who by the very vividness and heat of their conception purge away, sooner or later, all that is not organically appropriate to it, till the whole effect adjusts it self in clear, orderly, proportionate form; which form after a very little time becomes classical in its turn",

walter pater, "Appreciations with an essay on style", (London, Macmillian and co. Ltd, 1944), P ; 255.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కళా సంయమనం చలానికి యీ దశలో లేకపోయింది. అతనిలో సృజనశక్తి నియమ రహితంగా గట్లు తెంచుకుని ప్రవహించిన దశ అది. అంతేకాకుండా మ్యూజింగ్స్ రచన తరువాత 1956 నుంచి అతని కలం నుంచి అచ్చమైన సృజనాత్మక సాహిత్యం వెలువడలేదు. వెలువడిందల్లా ప్రధానంగా అనువాద సాహిత్యం.

'సుధ' కావ్యం అతనిలో అంతకుముందు నుంచి వున్న కవితాత్మకతకు వ్యక్తీకరణగా కన్పిస్తుంది. అతని అంతరంగ ఘర్షణను వ్యక్తం చేసిన రచనగా కన్పిస్తుంది. అయినా అందులో సృజనాత్మకత యెక్కువ పాళ్ళు కనిపించదు. 1956 తరువాత చలం కలం నుంచి వెలువడిన రచనల్లో అన్నీ అనువాదాలే వుండడం, అవి అన్నీ మత సంబంధితాలై వుండడం అప్పటికి అతనిలో గట్టిగా స్థిరంగా యేర్పడిన ఆధ్యాత్మిక విశ్వాసాలకు తార్కాణాలు. అతనిలో యే విశ్వాసమూ స్థిరంగా యేర్పడక ముందు, జిజ్ఞాసువుగా అతని మనస్సులో మథనం కొనసాగుతున్నప్పుడు వెలువడినవి 'మ్యూజింగ్స్'. అతని బలమైన తీవ్రమైన సృజనాభివ్యక్తికి అవి సాహిత్య నిదర్శనాలు.

జీవితంలో, ఆలోచనలో, సృజనలో తనదైన ప్రత్యేకత కలిగిన వాడు చలం. భూస్వామ్య వ్యవస్థ తాలూకు భావనల నుంచి తప్పించుకుంటూ ఆ వర్గాన్ని అధిగమించిన చైతన్యంతో చలం రచన చేశాడు. జీవించాడు. మొదట స్త్రీ నికృష్ట పరిస్థితుల పట్ల ఆవేదనతో సమాజంలోని వాస్తవికత పట్ల భౌతిక దృక్పథంతో ఆలోచనలు చేసిన చలం దృష్టి 'మ్యూజింగ్స్'లో అంతకంతకూ విశాలమవుతూ పరిణమించడం కనిపిస్తుంది. కాల్పనిక భ్రమలన్నీ కూలిపోతుంటే వాటిని చూస్తూ భరించలేని అశాంతిలో నూతన వ్యవస్థ పునర్నిర్మాణానికి అవసరమైన దార్శనికత, దీక్ష, సహనం, పటిమలేని అశక్తతలో, వ్యక్తిగత విముక్తి తపనలో చలం అంతర్ముఖుడయ్యాడు. వివిధ దశల్లోని భావ చైతన్యాన్ని, ప్రశ్నా మనస్తత్వాన్ని, తర్కోత్కృష్టతనూ, సౌందర్య పిపాసనూ, ఆనందోపాసననూ, సత్యాన్వేషణా తృష్ణనూ, అద్వైత వేదాంత భావననూ, సగుణ ఈశ్వరారాధననూ, మార్మికతనూ 'మ్యూజింగ్స్' ప్రతిబింబించాయి. తాత్వికపరమైన అనిశ్చితత్వాన్ని, ఘర్షణనూ అభివ్యక్తం చేశాయి. ప్రసాదుకు చలం 16-1-1954 న రాసిన వుత్తరంలో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'మ్యూజింగ్స్' లో తత్వ విచారణ యెక్కువైందనే విషయాన్ని అంగీకరించడం కనిపిస్తుంది.[10]

'మ్యూజింగ్స్' లో వివిధ సామాజిక రంగాలపై వొక నిజాయితీపరుడైన రచయిత ఆలోచనలూ అనుభూతులూ స్మృతి పరంపరలూ కనిపిస్తాయి. ఈ విషయం గురించే కె. యస్. యస్. శర్మ :

> *"In his famous 'musings' Chalam ripped open the mask of hypocrisy that covers almost everywalk of life. Politicians, bureaucrats, teachers, actors, editors and a host of others come up to be cud-gelled at his hands. He exposes the selfishness, the hypocrisy and the fear of losing respectability by being unconventional that are at the root of many social evils."*[11]

అని ఆనాటి సామాజిక సంస్కృతిలో, విలువల్లో, మనుష్యుల్లో జీవన విధానంలో పేరుకుపోయిన కాపట్యాన్ని, కుళ్ళునూ చలం 'మ్యూజింగ్స్'లో యెట్లా బహిర్గత పరచాడో వివరిస్తాడు.

'మ్యూజింగ్స్' వెలువడుతున్న కాలంలో 1951 లో ఎస్. ఎన్. చారి వొక వ్యాసంలో :

---

10. "పత్రికలలో అచ్చయినవి వీటంత entertaining గా వుండవు. వాటిల్లో తత్వ విచారణ ఎక్కువై heavy reading అనిపిస్తుంది. పత్రికల వాళ్ళు కూడా నా కథల మీది ఆశవల్లనే వాటిని వేసుకున్నారు. కానీ నువ్వు ఇష్టపడతావనుకుంటాము."
చలం, 'చలం ఉత్తరం ప్రసాదుకు,' (అప్రచురితం-తేది 16-11-1954).

11. *K. S. S. Sharma, "Ahahra's grand rebel a tribute to chalam", The Indiac Express, 5th Nov 1979. Page No : 7 Cols 1-5.*

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"మ్యూజింగ్స్ అంటే భావపరంపరలు. రచయిత హృదయములో మానవ జీవితము వలన కలిగిన ప్రతిక్రియ ఈ రూపేణ వ్యక్తమవుతోంది. భావాన్ని సంక్షిప్తముగా సూటిగా వ్యక్తము చెయ్యటానికి ఇంతకంటే మంచి సాధనము లేదు. ఒక విషయముతో ప్రారంభమైన లేఖ క్రమముగా సహజముగా అన్య విషయముల లోకి మారి ఒక శృంఖలగా తయారవుతుంది. వ్యాసములో మాదిరిగా ఏ విధమైన కట్టుబాట్లు లేవు. ఐక్యత అవసరము లేదు. ఒకటి తరువాత ఒకటిగా అనేక విషయాలు"[12]

అంటూ 'మ్యూజింగ్స్' సాహిత్య రూపాన్ని గురించి వ్యాఖ్యానించడానికి ప్రయత్నించాడు. డా॥ కొలకలూరి ఇనాక్ :

"మ్యూజింగ్స్ అనుభూతి ప్రాధాన్యంతో విలసిల్లే రచనలు. హృదయం మరుగుపడి, బుద్ధి ప్రకోపించి ఆధునిక మానవుడు యంత్రంలాగా జీవిస్తుంటే సహించలేక పిల్లల్ని ఉపాధ్యాయుడు మందలించినట్లు పెట్టే చీవాట్లు ఈ మ్యూజింగ్స్. ఈ వ్యాసరచన రచయిత మానవుడి దైనందినావసరాల పరిధిదాటి, దైహికావసరాల పరిధిదాటి విశ్వదృష్టితో తాత్వికంగా చేసిన జిజ్ఞాస. తన బ్రతుకులో ప్రతి సన్నివేశం తెచ్చిన పరివర్తనకు అక్షర రూపం మ్యూజింగ్స్. పరీక్షలు వ్రాసే విద్యార్థుల్ని పరికించటం నుంచి భగవదాలోచన దాకా సాగిన మానసిక కల్లోలంలో హృదయ విరబూసిన సుమాలు మ్యూజింగ్స్"[13]

అని మ్యూజింగ్స్‌ను అనుభూతి ప్రాధాన్యంతో విలసిల్లే వ్యాసరచనలుగా భావించాడు.

---

12. ఎస్.ఎన్. చారి ఎం.ఏ., "చలంగారి మ్యూజింగ్స్", కిన్నెర, ఆగస్టు 1951.
13. డా॥ కొలకలూరి ఇనాక్, 'తెలుగు వ్యాస పరిణామం', (అనంతపురం, జ్యోతి గ్రంథమాల, ప్రథమ ముద్రణ 1960), పు:331

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పురాణం సుబ్రహ్మణ్య శర్మ 'మ్యూజింగ్స్' గురించి ప్రస్తావనలో :

"నండూరి సుబ్బారావుగారు ఎంకిపాటలను కూర్చి తెలుగుసాహిత్య సరస్వతికి కొత్త అలంకారాన్ని తొడిగినట్లుగానే చలం ఆధునిక సాహిత్యంలో 'మ్యూజింగ్స్' అనే కొత్త ప్రక్రియకు నాందిపలికారు. ఇవి మొదట్లో పాటిబండ్ల మాధవశర్మగారి 'వీణ' పత్రికలో వెలువడినట్లు చెబుతారు. చెళ్ళపిళ్ళ వారి కథలు గాథలు, పానుగంటి వారి సాక్షివ్యాసాలు రుచిమరిగిన తెలుగు జనానికి 'మ్యూజింగ్స్' కొత్త టానిక్. మ్యూజింగ్స్ ఒక రకంగా ఊహాగానమే. ఇందులో బాహిర్ - అంతరీ సంఘర్షణ వున్నా లేకపోయినా అవలోకనం మాత్రం వుంటుంది. ఈ ప్రక్రియను ప్రారంభించినది చలంగారు కనుక దాని వర్ణక్రమం, వ్యాకరణం, వ్యవహారం అంతా వారుఎలా నిర్దేశిస్తే అలాగే"[14]

అని భావిస్తూ మ్యూజింగ్స్ నిర్వహించడం అందరికీ చాతనయిన విషయం కాదనీ, మ్యూజింగ్స్ వొక్కొక్కప్పుడు ఆత్మావలోకనంగానూ, యెన్నెన్నో రకాలుగా కనిపిస్తూ వుంటుందని, ఇంటీరియర్ మోనాలోగ్‌లానూ వొక్కొక్కప్పుడు అనిపిస్తుందనీ[15] మ్యూజింగ్స్ స్వరూపాన్ని ఇదమిత్థమని తేల్చలేమనే భావాన్ని వ్యక్తం చేశాడు.

---

14. పురాణం సుబ్రహ్మణ్యశర్మ, "తెలుగు వెలుగు చలం", (విజయవాడ, న్యూస్టూడెంట్స్ బుక్ సెంటర్, 1982), పుట : 786.

15. "అయితే మ్యూజింగ్స్ అనేది సాహిత్యకారుని కొక్కడికే దత్తమైన హక్కు కాదు. ఈ మ్యూజింగ్ అన్ని వయసుల వారూ, అందరూ చేయగలరు. చేస్తారు, కాని దానిని కలం మీద నిలబెట్టడం దగ్గరకు వచ్చేసరికి వస్తుంది చిక్కు, పాదరసంలానాలుగు వైపులకూ పరుగెత్తే భావసంచలనాలను కాగితం మీదకు దింపి నిలబెట్టడం మజాకా కాదు. చలం భావన ప్రపంచపు వైశాల్యాన్ని గుర్తించడమే కాక దాన్ని కెలిడియోస్కోపిక్‌గా ప్రదర్శించడం

(మిగతా 96వ పేజీలో)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'మ్యూజింగ్స్' స్వరూప స్వభావాల్లో కొన్ని మౌలిక అంశాలను గుర్తించ డానికి ప్రయత్నం కొంత జరిగిందనే విషయం వొప్పుకొన్నా, అకడమిక్ సూత్రాలకు అందక పోవడంవల్ల దీనిని సమగ్రంగా పరిశీలించే ప్రయత్నం యెవరూ చేయలేదు[16] అనే రాచమల్లు రామచంద్రారెడ్డి అభియోగాన్ని కాదనలేము.

సాహిత్యంలో 'మ్యూజింగ్స్' విశిష్టమైన వొక రూప ప్రయోగం. 'మూజ్యింగ్'స్‌ను అనుకరించిన రచనగా తెన్నేటి హేమలత 'ఊహాగానం' పేర్కొన వలసి వుంటుంది.

1937-56 మధ్య కాలంలో మ్యూజింగ్స్ రచన సాగింది.[17] చింతా దీక్షితులుకు చలం 1-9-1938 న రాసిన వొక వుత్తరంలో "*musings* తప్పు

లోనే వుంది నేర్పు. మ్యూజింగ్స్ ఒకప్పుడొక రంగుల హరివిల్లు లానూ ఒకప్పుడు ఆత్మావలోకనంలానూ, ఒకప్పుడు చిన్నపిల్లల గెంతులానూ, ఒకప్పుడు స్త్రీల పైట చెరగు రెపరెపల్లానూ, ఒకప్పుడు ప్రభంజనంలానూ, ఒకప్పుడు ఎంతకూ తెరపిలేని ముసురు పట్టిన వానలానూ, ఒకప్పుడు తుళ్ళింత లాడే పిల్ల కాలువలానూ, శరన్మేఘంలానూ, చందమామ తునకలానూ, వెన్న ముద్దలానూ. ఇంకా ఎన్నెన్నో రకాలుగా, ఎన్నెన్నో రూపాల్లో దర్శనమిస్తూ వుంటుంది. ఇది ఒకప్పుడు ఇంటీరియర్ మోనోలాగ్ లాగకూడ అనిపించవచ్చు"

పురాణం సుబ్రహ్మణ్య శర్మ, "తెలుగు వెలుగు చలం", (విజయ వాడ, న్యూస్టూడెంట్స్ బుక్ సెంటర్, 1982), పుట: 786

16. "*Musings* మీదా, ప్రేమలేఖలమీదా ప్రత్యేక పరిశోధనలు (రెంటినీ కలిపి ఐనా సరే) లేకపోవడం కూడా విచారకరంగానే ఉంది. బహుశ ఇవి రెండూ అకడమిక్ సూత్రాలకు అందక పోవడం కారణమేమో!"

రాచమల్లు రామచంద్రారెడ్డి, "సారస్వత వివేచన", (విజయవాడ, విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, 1976), పుట : 54.

17. 'మ్యూజింగ్స్' ప్రచురణ వివరాలకు చూ. అనుబంధం-4.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇంకేం వ్రాయటం లేదు"[18] అనడంబట్టి అతను 'మ్యూజింగ్స్' రచనపై తన దృష్టిని బాగా కేంద్రీకరించినట్లు, వాటికి చాలా ప్రాధాన్యతను యిచ్చినట్లు వ్యక్తమవుతోంది.

చలం రచనల్లో 'మ్యూజింగ్స్'కు ప్రత్యేకమైన స్థానముంది. చలం అంతర్ బహిర్ యుద్ధారావం 'మ్యూజింగ్స్'.

> "నేనెరిగినంతవరకు ప్రపంచంలో ఇటువంటి రచన ఎక్కడా సాగలేదు. చలంని తెలుసుకోవాలంటే మ్యూజింగ్స్ చదివి తెలుసుకోవలసిందే"[19]

అని సౌరిస్ చలాన్ని పూర్తిగా వ్యక్తపరచే రచనగా 'మ్యూజింగ్స్'ని భావించి పేర్కొనింది. పురాణం సుబ్రహ్మణ్యశర్మ 'మ్యూజింగ్స్'ను అధికారికంగా తీసుకునీ వాదించడం అంత అవసరం కాదేమో అని అభిప్రాయపడ్డారు.[20]

---

18. చలం, 'చలం ఉత్తరాలు', (విజయవాడ, దేశీ ప్రచురణ, ప్రథమ ముద్రణ, 1967), పుట : 152.
19. సౌరిస్‌తో యింటర్వ్యూ - ప్రశ్న, 9.(అనుబంధం-2).
20. "ఇక చలం 'మ్యూజింగ్స్' రచన దగ్గరకు వస్తే - అవి ఒక విధంగా లౌడ్ థింకింగ్ చేయడంలాంటిది. అలా ఆలోచించడం మనసు పొరల్లోంచి వొలిచి సంగతులను బయటపెట్టడం- అదొక విన్యాసం. అవి అన్నీ అతను అలా చెప్పినది అతను తన జీవితంలో ఒక కొత్త మార్పును పొందే దశలో. ఇంకా స్పష్టం చేయాలంటే వాటిలో అతని ఆందోళన, ఆవేదన, ఆలోచన అన్నీ పెనవేసుకుపోయాయి. వాటిని అధికారికంగా తీసుకుని వాదించడం అంత అవసరం కాదేమో? రచయిత తనలో తానే కుస్తీపడుతూ వుంటాడు. ఇవి అనుమానంగాను అసంకల్పితంగాను వుండవచ్చు. ఈ 'ఆత్మావలోకనం' ఒక కందుకక్రీడ".
    పురాణం సుబ్రహ్మణ్యశర్మ, 'తెలుగు వెలుగు చలం', (విజయవాడ, న్యూ స్టూడెంట్స్ బుక్ సెంటర్, 1982), పుట : 228.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అయితే రచయితగా, ఆలోచనాశీలిగా, సామాజిక వ్యక్తిగా చలాన్ని అర్థం చేసుకోవడానికి తగిన మౌలికాంశాలు 'మ్యూజింగ్స్'లో కనిపించడాన్ని కాదనలేము.

చలం సంక్లిష్ట సమ్మిశ్ర, సృజనాత్మక వ్యక్తిత్వాన్ని అర్థం చేసుకోవడానికి 'మ్యూజింగ్స్' బాగా వుపకరిస్తుంది. అజ్ఞేయవాదిగా, విగ్రహ విధ్వంసకుడుగా, మార్మికుడుగా, కాల్పనిక వాదానికి చెందిన అతివాదిగా చలం 'మ్యూజింగ్స్'లో కనిపిస్తాడు.

వొక చారిత్రక సంధి దశలో కాల్పనిక వాదుల్లో అతివాది అయిన చలం సృష్టించిన 'మ్యూజింగ్స్' తెలుగు సాహిత్యంలో ప్రక్రియాపరంగానూ, వస్తుపరంగానూ, ప్రత్యేకమైన విశిష్టతా, చారిత్రక విలువా కలిగిన కొత్త సాహిత్య రూపం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

3

'మ్యూజింగ్స్' వొక భావుకుడూ, ఆలోచనాశీలీ అయిన రచయిత ఆలోచనా తరంగాలూ అనుభూతులూ. కాబట్టే 'మ్యూజింగ్స్' లోని వస్తువును పూర్తిగా యిదమిత్థమని నిర్దేశించలేము. అందులో బహుముఖమైన విషయ పరామర్శ కన్పిస్తుంది. స్థలకాల నియతుడైన రచయిత స్పందనలోని వైవిధ్యాన్ని బట్టి విషయంలో వైరుధ్యాలుంటాయి.

'మ్యూజింగ్స్'లో చలం స్పృశించని విషయం అంటూ లేదు. సకల సామాజిక రంగాలవేపు తన దృష్టిని సారించాడు. వివిధ సామాజిక రంగాల్లో వ్యక్తి అభివృద్ధికి, ఆనందానికి, స్వేచ్ఛకూ ఆటంకాలుగా కనిపించే ప్రతిఅంశాన్నీ చలం విమర్శించాడు.

> "చలం సాహిత్యంలో రసదృష్టికంటె తాత్వికమైన హేతువాద దృష్టి ఎక్కువ బలంగా గోచరిస్తుంది. ఆయన కథారచనలకంటే

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆయన చర్చా రచనలే ఎక్కువ పూర్ణత్వాన్ని అందుకున్నవేమో
అనిపిస్తుంది"[1]-

సంజీవదేవ్ ప్రకటించిన యీ అభిప్రాయానికి 'మ్యూజింగ్స్' తార్కాణం.

"మ్యూజింగ్స్'లో మూడు విషయాలు స్పష్టంగా గోచరిస్తున్నాయి.
సాంఘిక విమర్శ, సౌందర్యార్చన, తత్వాన్వేషణ"[2]

అని ఎస్. ఎన్. చారి 'మ్యూజింగ్స్'లోని మౌలికాంశాల్ని గుర్తించడానికి ప్రయత్నం చేశాడు.

చలం రచనలకు స్త్రీ సమస్య ప్రధానకేంద్రం అనే వాదంలో నిజం లేక పోలేదు. స్త్రీపురుష సంబంధాలలోని కుళ్లను బహిర్గత పరచడానికీ, శాశనం చేయడానికీ చలం తన యితర రచనల్లో తీవ్రంగా ప్రయత్నించాడు. 'మ్యూజింగ్స్'లో చలం స్త్రీ పరిధి నుంచి బయటపడ్డాడు.

చలం దృష్టి 'మ్యూజింగ్స్'లో విశాలతరమైంది. చలం ఆలోచనలూ, అనుభూతులూ 'మ్యూజింగ్స్'లో విస్తృతమయ్యాయి. గాఢతరమయ్యాయి. చలం జీవిత పర్యాలోకన సంబంధమైన భావనలూ, వూహలూ. తర్కాలూ; జీవిత పర్యంతం అతనిని బాధించిన వొంటరితనం నుంచీ, వెన్నంటిన అన్వేషణ నుంచీ, సంశయంబాద దృక్పథం నుంచీ వెలువడిన అభిప్రాయాలూ, ఆవేదనలూ 'మ్యూజింగ్స్'లో అక్షరరూపంలో కనిపిస్తాయి. 1949 తర్వాత చలంజీవితంలో గాఢతరమవుతున్న మార్మికత 'మ్యూజింగ్స్'లో వేళ్ళూనింది. కీ. శే. కె. సభా యీ విషయాన్ని గుర్తించాడు:

"మ్యూజింగ్స్‌లో తర్కవితర్కాలతో అన్నిటినీ దాటుకుంటూ
మరెన్నిటినో ఖండిస్తూ చండప్రచండునిలా మండిపడుతూ

1. గొర్రెపాటి వెంకట సుబ్బయ్య, "చలం జీవితం-సాహిత్యం", (విజయవాద, దేశీప్రచురణ, ప్రథమముద్రణ, 1958), పుట :9.
2. ఎస్. ఎన్. చారి, "చలంగారి మ్యూజింగ్స్", కిన్నెర, ఆగస్టు 1951, పుట : 602.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తనలోకి తాను ప్రవేశించడం సూక్ష్మంగా కనిపిస్తుంది. ఇక్కడే ఆధ్యాత్మిక జగత్తుకు తనకుతెలియకనే తానే దారిని సుగమం చేసుకున్నాడేమోనని అనిపిస్తుంది. ఆనందం కోసం సాగిన పరావలంబన స్వావలంబనలోనికి రూపాంతరం చెంది మహామౌనంలో ఆగిపోయిన అంతర్వాహిని ఈ రచన".[3]

'మ్యూజింగ్స్' లో ఆయా ప్రత్యేక ఖండికల్లో గానీ, ఖండికల మధ్యగానీ వస్త్వైక్యత మృగ్యం. 'మ్యూజింగ్స్' లోని వివిధ ఖండికలు యేవిగానీ వ్యాస లక్షణాలకు వొదగవు. 'మ్యూజింగ్స్' లో చలం సృజనాత్మక వ్యక్తిత్వ వికాసాన్ని అవగాహన చేసుకోవడానికి దోహదం చేసే మ్యూజింగ్స్‌లోని ప్రధాన భావ ధోరణులు : 1. ప్రకృతి ప్రియత్వం, 2. ఆర్థికం, 3. రాజకీయం, 4. వుద్యమ సంబంధం, 5. మతం, 6. తాత్వికం, 7. విద్య, 8. ఆనందం, 9. స్వేచ్ఛ, 10. ప్రేమ, 11. నీతి, 12. సౌందర్యం, 13. కళ, 14. సినిమాలు, 15. రేడియోలు, 16 పత్రికలు, 17. కుటుంబం, 18. వివాహం, 19. స్త్రీ, 20. పిల్లల పెంపకం.

ప్రకృతి ప్రియత్వం

కాల్పనిక వాదం ముఖ్య లక్షణాలలో ప్రకృతి పట్ల ప్రీతి వొకటి. పెట్టుబడి దారీ వ్యవస్థ ఆవిర్భావ దశలో తలయెత్తే యాంత్రిక నాగరికత నుంచీ నిసర్గ ప్రకృతి మధ్యకు తరలిపోయే మమకారమే యిది. నిసర్గ ప్రకృతిని పరమ దైవంలాగా వుపాసించే మనస్తత్వమే యిది.

తన అనుభవంలో వచ్చిన ప్రకృతి అందాల్ని శిశుహృదయంతో చలం యెంతగా ఆస్వాదించాడో, అంతగానూ దాన్ని అజ్ఞేయవాద మనస్తత్వంతో పరిశీలించాడు.

---

3. కె. సభా, "తెలుగు కథారచయితలు", (హైదరాబాదు, ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడెమి ప్రచురణ, 1982), పుట : 25.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రకృతి పట్ల చలం వెలిబుచ్చిన అభిప్రాయాలనూ ఆలోచనలనూ, అనుభూతులను పరిశీలించడం ద్వారా చలం కాల్పనికతలోని వొక బలమైన అంశం అవగాహన చేసుకోవడానికి అవకాశం లభిస్తుంది.

పద్మంలోని రంగులకు చలం పరవశమయ్యాడు :

"ఆ పద్మంలో లేత ఎరుపు రంగు తలుచుకుంటే యీనాడూ ఏనాడూ నామనసు యీ దృశ్య ప్రపంచాన్ని వొదిలి, యేదో సగం యెరిగినదీ, యెరగరానిదీ ఐన యేదో వివిధ వర్ణాల నూత్న ప్రపంచాన్ని అందుకోవాలని బాధపడుతుంది. మరి చిత్రకారుడు ఆ పుష్పంలో ఏ అనుభవాన్ని సూచించాడో! పద్మం చూస్తేనే నాకేదో మధురమైన అసాధారణమైన పరిమళం తట్టుతుంది. అందువల్లనే ఆలోచిస్తాను. ఇంతకు పూర్వ జన్మ వుంది గావును, లేక పూర్వ్య లోకాలు వున్నాయి గావును అక్కణ్ణించి తెచ్చుకున్నానేమో యీ జ్ఞాపకాన్ని! అంతకు తప్ప కారణం కనపడదు. ఉంటే *Psychoanalysjs* కనిపెట్టి చెప్పాలి.*"

పరీక్షహాల్లోని పర్యవేక్షక బాధ్యత కంటే చలాన్ని యెర్రటి పువ్వు తన్మయ పరచింది. రంగు క్రోటన్ల మధ్య

"అప్పుడే క్రొత్తగా భూమిని బద్దలు చేసుకొని ముఖాన్నెత్తి ఎండనీ, చెట్లనీ చూసి పకపక నవ్వుతో తను కూడా బతుకులోకి దూకాననే సంతోషంతో గంతులు వేసి ఆడుతో" (పుట. 18)

న్న యెర్రటి పువ్వు కొన్ని గంటల తర్వాత దగ్గరకు వెళ్ళి చూసినపుడు, అది నిజం కాదని తెలిసింది. యింతసేపు తాను భ్రమనుంచే ఆనందం పొందాడని

---

* చలం, 'మ్యూజింగ్స్,' (హైదరాబాద్, చలం సాహితి, ప్రచురణ 1976), పుట: 16.

యీ అధ్యాయంలో మ్యూజింగ్స్ నుంచి తీసుకోబడ్డ భాగాల పక్కనే వాటి పుటల సంఖ్య మాత్రం యివ్వటం జరిగింది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తెలుసుకోగానే చలం ప్రాణం చివుక్కుమంది. విశ్లేషించి చూసే కొద్దీ ఆనందానికి దూరమవుతామనీ, వాస్తవజ్ఞానం నిరర్థకమనీ చలం యిలాంటి సందర్భంలో భావిస్తాడు.

ఐదిలీల మూలంగా చలం తెలుగు దేశంలో చాలా ప్రదేశాలు తిరిగాడు. తిరిగిన ప్రతి చోటా ప్రకృతి అందాలకు పరవశుడయ్యాడు.

విశాఖపట్టణం సముద్ర తీరాన్ని గురించి చలం వర్ణన :

"విశాఖపట్నం వూరు యింత అందమయిందని ముందు నాకు యెవరూ చెప్పలేదు. ఈ కొండలూ, సముద్ర తీరమూ ఎన్ని నెలలకి కూడా వీటి అందం పాతపడటం లేదు నాకు. ప్రతి సారీ యేదో వొకమూల కొత్త అందాన్ని చూపి నన్నాకర్షిస్తున్నాయి. ఒక్కొక్క ప్రదేశంలో ఒక్కొక్క యెత్తునించి కోణం నుంచి చూస్తే కొబ్బరి చెట్ల నీడలోంచి మధ్యాహ్నపు పచ్చని యెండ మెరుపులోంచి గాని, రాత్రి నిండు వెన్నెల గాని, మెరిసే యిసికా, తెల్లని నురుగూ, వెనక నీలపు సముద్రమూ నిలేసి హృదయాన్ని ఆకర్షిస్తాయి." (పుట-35)

"ఇల్లు కట్టడమన్నా, లోకంలో ఒక ప్రత్యేక స్థలం నాదని 'సెటిల్' స్థిరం కావడమన్నా అసహ్యమైన నాకు యీ 'బీచ్' మీద నివసిద్దామా అన్నంత వ్యామోహం కలుగుతోంది." (పుట-36)

యీ దేశంలో 'ఆర్టిస్టిక్ సెన్సు' పూర్తిగా నశించిందనీ సుందరమైన ప్రదేశాలూ, నదీ తీరాలూ, వృక్ష చ్ఛాయలూ, సరస్సులూ, మైదానాలూ అన్నీ పొట్ట పోసుకోడానికి వుపయోగ పడుతున్నాయని చలం విమర్శిస్తాడు.

ప్రకృతిలో ప్రియురాలిని వూహించుకొని చలం విరహపడతాడు. యీ రకం వర్ణనలు చాలా కన్పిస్తాయి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"రాధ వర్ణనలు చదివినప్పుడల్లా నువ్వు నన్ను కోరిన దినాల్లో నీ రూపం జ్ఞాపకం వొస్తుంది. యేళ్ళు గడచిం తరువాత హృదయానికి చాలా సమీప వర్తులయిన మిత్రులతో కలిసి విహరిస్తో యిసిక తిన్నెల మీద గోదావరి గీసి వొదిలిన చాళ్ళు చూసినప్పుడు నీ వక్షం మీద వొంపుగా లేచిపడే చంద్రహారపు మెరుగు జ్ఞాపకం వొచ్చి పరధ్యానంలో పడేవాణ్ణి" (పుట-78)

అంటూ చలం ప్రకృతిలో తాను దర్శించిన ప్రేయసి రూపాన్ని పుద్వేగ భరితంగా వర్ణిస్తాడు.

"ఈ ప్రపంచమే నా ప్రియురాలు. ఘోర రాత్రి ఆమె శిరోజం, ఈ కిరణాలే ఆమె హస్తాలు. యీ పొంగే అలలే ఆమె వక్షం, ఈ యిసికే ఆమె తొడలు" (పుట-80)

అని ప్రకృతి, ప్రేయసి ఐక్యాన్ని దర్శిస్తాడు.

ప్రకృతి సౌందర్యంతో స్త్రీ సౌందర్యాన్ని పోల్చడమే కాకుండా వాటి రెండింటి మధ్య అనుభవంలో వున్న భేదం భ్రమ మాత్రమేననీ చలం భావిస్తాడు. స్త్రీ సౌందర్యం చూసిన కొద్దీ యెట్లా వాంఛ పుడుతుందో అట్లానే సృష్టి సౌందర్యంలోనూ వాంఛని రగిలించే గుణం వుందనీ చలం అభిప్రాయం. సృష్టి సౌందర్యానికీ స్త్రీ సౌందర్యానికీ భేదం వుందని వాదించే వాళ్ళని

"సృష్టి సౌందర్యంలో మాత్రం వాంఛ లేదా? మబ్బుల మీద పడుకోవాలనీ, నీళ్ళ మీద తేలాలని, పువ్వుల్ని కోసుకోవాలని, గడ్డిలో కూచోవాలని, కొండల్ని కావలించుకోవాలని కోర్కె కలగ లేదా? జడుడా? ఐతే స్త్రీ రొమ్ము మీద కళ్ళలోతుల్లో, తొడల నవనవల్లో, నడుము పొడుగులో, పొట్టకింది గచ్చులో ఏ అందాలు చూశావు నీ మొహం" (పుట-170)

అంటూ ప్రశ్నిస్తాడు. ప్రకృతి సౌందర్యం నుంచి పొందే ఆనందాన్నీ, స్త్రీ నుంచి పొందే ఆనందాన్నీ పేర్కొంటూ:

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"స్త్రీ నుంచి పొందే ఆనందాన్ని ఆకాశపు నీలత్వం లోంచి, నీళ్ళ చల్లదనం లోంచి, గడ్డి మెత్తదనం లోంచి, పువ్వుల మెరుగు లోంచి పొందాలి" (పుట–169)

అని వాంఛిస్తాడు.

స్త్రీ సౌందర్యాన్నీ, సృష్టి సౌందర్యాన్నీ అనుభవించడం చేతకాని మనుషుల్ని చలం నిరసిస్తాడు. స్త్రీ సౌందర్యాన్ని వుపయోగించుకోగలరేమో కానీ సృష్టి సౌందర్యాన్ని వుపయోగించుకోవడం సాధ్యం కాదంటాడు.

"మల్లె పువ్వుల్ని నలిపి, చంటి పిల్లను గిల్లి, ఆడ ఆమెను అదిమి ఆకాసం కనపడకుండా కిటికీ మూసి జయించానని కులికే శునకత్వం పోనన్నాళ్ళు యింతే" (పుట-189)

అంటూ సౌందర్య దృష్టి రాహిత్యాన్ని గర్హిస్తాడు.

మల్లెపువ్వులంటే చలానికి చాలాయిష్టం. మల్లెపువ్వుల ప్రసక్తి 'మ్యూజింగ్స్'లో చాలాచోట్ల వస్తుంది. మల్లెపువ్వులతో తనకు ఆత్మీయమైన బంధం బాల్యంనుంచి వుందనీ చలంచెపుతాడు.* మల్లెపువ్వులనుంచి తను పొందు తున్న మార్దవమైన సౌఖ్యం, అనుభూతి అందరిలోనూ పలకడంలేదేమో అనే సందేహాన్ని వెలిబుచ్చుతూ

"ఆడపిల్లలు 'మల్లెపూలో' అనే కేక వినపడగానే 'మల్లెపూలే అమ్మా' అని గోలపెడతారు. మల్లెపూలనుంచి నేనుపొందే యీ

---

* "మల్లెపూలతో నాకీ ఆత్మసంబంధం బాల్యంనుంచి వుంది. మా మల్లెపొదని సాయంత్రం వెతికి మొగ్గలెన్ని కోసినా యెట్లాగో పాపం కొన్నిటిని కనపడకుండా దాచుకొనేది. తెల్లారే లేచివొచ్చి ఆకు పచ్చని పొదమీద తెల్లగా విచ్చిన పూలనిచూసి నక్షత్రాలు కొన్ని రాత్రి భూమికి రాలాయా అన్నట్లు వెర్రిగా చూసేవాణ్ణి" (పుట 121)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సుకుమారమైన సౌఖ్యం వాళ్ళనీ ప్రోత్సహిస్తుందా? లేక మల్లెపూలు పెట్టుకున్నామనే సాంఘిక గౌరవంకోసం ఆరాటమా" (పుట - 120)

అని అంటాడు. మల్లెపూలను వేళ్ళతో తాకుతూ దండలు గుచ్చినప్పటి అనుభవం లోని శాంతినీ, మాధుర్యాన్నీ

"శుక్రుడి కాంతివలె తెలీకుండా రక్తంమధ్య యెక్కడో చలించే శృంగారం! జూతికా రే సంగీతంవలె నరాలమధ్య చక్కిలిగిలి పెట్టే చిరునవ్వు" (పుట 121) అని వర్ణిస్తాడు.

తీరికలేని పట్టణపు నాగరిక స్త్రీ జీవితంలో మల్లెపూల ప్రసక్తి వచ్చే అవకాశాలు తక్కువనీ, సినిమా రంగులూ, రేడియో అరుపులూ, అత్తరు ఘాటులూ, కాఫీహోటలు ఖరువూ - యీ రుచులమధ్య పట్టణపు స్త్రీ మల్లెలు గుచ్చుకొనే సమయం వుండదనీ చలం విమర్శ;

"మార్దవమైన, అమాయకమైన సౌఖ్యాలు క్రమంగా తొలగిపోతున్నాయి జీవితాల్లోంచి. నాగరికతవల్ల నరాల్ని కొట్టి, గుంజి, తీవ్రంగా కంపింపజేస్తేనే గాని చలనం కలగటంలేదు హృదయాలకి". (పుట 121)

"మల్లెపూలు, తెల్లని మల్లెపూలు, విచ్చిన మల్లెపూలు! ఆ పరిమళం నాకిచ్చే సందేశం యే మాటలతో యెలా తెలపగలను! సాయంత్రాలు స్నేహానికి చల్లని శాంతినిచ్చే మల్లెపూలు! అర్థరాత్రులు విచ్చి జుట్టు పరిమళంతో కలిపి నిద్రలేపి, రక్తాన్ని చిందులు తొక్కించే మల్లెపూలు! వొళ్ళమధ్య చేతులమధ్య నలిగి నశించిన పిచ్చి మల్లెపూలు! రోషాలు, నవ్వులు! తీవ్రమైన కోర్కెలతో తపించి వాడిపోయిన పెద్ద మల్లెపువ్వులు! సన్నని వెన్నెట్లో ప్రియురాలి నుదుటికన్న తెల్లగా - పిచ్చి; యేమి చెయ్యాలో తెలీని ఆనందంతో గుండెపట్టి చీలికలు చేసే మల్లెపూలు! తెల్లారకట్ట లేచిచూసినా యింకా కొత్త పరిమళాలతో, రాత్రి జ్ఞాపకాలతో ప్రశ్నించే మల్లెపూలు: ఒక్క స్వర్గంలోతప్ప ఇలాంటి వెలుగు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తెలుపు లేదేమో అనిపించే మల్లెపూలు; అలసి నిద్రించే రసికత్వా
నికి నవజీవనమిచ్చే ఉదయపు పూలు! రాత్రి సుందర స్వప్నానికి
సాక్షులుగా అవి మాత్రమే మిగిలిన నా ఆప్తులు మల్లెపూలు",
(పుట - 122)

అన్న చలంలోని కాల్పనికావేశం 'కవిగా చలం'ను మనముందు సాక్షాత్కరింప చేస్తుంది. (వజీర్ రహ్మాన్ కూర్చిన 'కవిగా చలం' సంకలనంలో యీ భాగం వుంది.)

"మాట్లాడకండా కళ్ళు తెరుచుకొని చూసే పిల్లలు, మబ్బులమధ్య
పరచుకున్న చిక్కని ఆకాశం, ఇవి తలపుకు వస్తాయి వెనక్కి
విరగబడే రేకలతో మొహంమీదకి చూసే మల్లెపూవుని చూస్తే''
(పుట 184)

అని చలం మల్లెపూలతో ఆత్మసంబంధం అనుభవానికొచ్చే క్షణాన్ని గురించి వివరిస్తారు. తలలమీద, పక్కల్లో, కాళ్ళకింద అంతటా అందరికీ మల్లెపూలు అందుబాటులో వుండడాన్ని చలం వొప్పుకోరు:

"మల్లెపూలు ధరించడానికి, కుక్కను పెంచడానికి అధికారం
కొందరికే యిస్తే బావుండును ప్రభుత్వమో, దేవుడో" (పుట 185)

అంటూ తనలాగ వాటి సౌందర్యాన్ని ఆస్వాదించలేని మనుష్యుల చేతుల్లో నిరర్థకంగా అవి నలిగిపోవడాన్ని చలం భరించలేకపోతారు.

"టాగూరే లేకపోతే ఎండలో ఆకుల్లో నీడలు నిద్రపోవడం,
మబ్బుల్లో కన్నీళ్ళు కరిగిపోవడం, సూర్యోదయంలో ప్రేమని
భరించలేని దయగలనవ్వు. అర్థరాత్రి నక్షత్రాల 'మిస్టరీ' నాకెవరు
చెప్పగలిగేవారు. గాలి, ఆకాశం, కాంతి విలవలేని వరాలని నన్నెవ్వరు నమ్మించగలిగేవారు" (పుట 426)

అని అనడంబట్టి, చలంలో ప్రకృతి సౌందర్య పిపాసను కలిగించిన టాగూరు కవిత్వ ప్రభావం విశదమవుతుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సృష్టించడమనే క్రియ, ప్రయత్నం ఆనందాన్నివ్వడమే కాకుండా తద్వారా ఈశ్వరశక్తిని కూడా అందుకోవడం జరుగుతుందని చలం భావిస్తాడు:

"పక్షులు, మృగాలు, చివరికి పురుగులు, పువ్వులు సృష్టికార్యాన్ని యెంత ప్రేమిస్తాయి? ఒకదాని వొంక ఒకటి యెంత కృతజ్ఞతతో ఆనందంతో చూసుకుంటాయి. పావురాళ్లు, కోళ్లు తోకలాడించడం, పాములు యిటూ అటూ పరుగెత్తడం, పువ్వులు తేనెటీగ యెగిరి పోగానే వొణకడం, పిల్లులు దేహాలు పులకరించడం కాని యీమనుష్యులకే కలిగింది యీ నీచత్వం, ఆ కార్యం తరువాత యీద్వేషం." (పుట 77)

సహజమైన సృష్టికార్యంలో వున్న సౌందర్యాన్నీ, తృప్తినీ, శాంతినీ మనుష్యులు ధ్వంసం చేసుకుంటున్నారని చలం విమర్శిస్తాడు.

యేదో గొప్ప ఆనందశక్తి సృష్టి పరిణామంలో ప్రయోగాలు చేస్తున్నదనీ, అంతా ఆ శక్తి యిచ్చు ప్రకారం నడుస్తున్నదనీ, అనివార్యమైన సృష్టిపరిణామాన్ని ఆపగలిగిందేమీ లేదనీ చలం వూహ:

"మామూలుగా రెండుభాగాలై బతికే 'సెల్స్'నించి గొప్ప ప్రేమలో ఐక్యమై అమరత్వం పొందిన ప్రియులవరకు నిరంతరం తిరిగి తిరిగి ఆ ఆనందంకోసం సృష్టి ప్రయత్నిస్తున్నట్లుంటుంది. అనుభవించే ఆ ప్రాణిగాక ఆ సుఖాన్ని అప్రాణిని సృష్టించిన శక్తికూడా అనుభవించి ఆనందిస్తోంది గావును." (పుట 487)

చలంలాంటి కాల్పనిక భావుకుడు సృష్టిక్రమాన్ని గూర్చి యీవిధమైన వూహలు సాగించడం ఆశ్చర్యంకాదు.

సృష్టిలోని ప్రాణికోటిలో 'అహం' జీవులు మానవులు. చలం యితర ప్రాణికోటిలో 'నేను' అనే భావన వుందేమో అని వెతుకుతాడు:

"నీళ్ళలో కనపడని చాపలకి, నాచుట్టూ సాయంత్రపు గాలిలో కళ్లెత్తిచూసే పీతలకి "నేను" అనేభావం వుందేమో! దీని అంతట నించీ భిన్నమా నేను? ఆనందిస్తున్నాను యీచుట్టూవున్న దాన్ని;

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

> అది నానించి వేరు అనేభావం యెట్లా యేర్పడ్డదో దానిలోనించే కదా నేనిట్లా వేరుపడ్డది! వేరుపడ్డానా లేక వేరుపడ్డానని అనుకుంటున్నానా?" (పుట 59)

ఆకాశానికి కూడా 'నేను' అన్న స్పృహ వుందేమో, 'నేను' అనే భావాన్ని మరచి నిద్రపోతుందేమో, అనీ ఆలోచిస్తాడు. యీ ప్రపంచానికంతా కలిసి వొకే 'నేను' అనేభావం ప్రవర్తిల్లుతోందనీ, తనలోని 'నేను' కూడా ఆ విశ్వపరీవ్యాప్త ఆత్మప్రతిధ్వని కావచ్చుననీ

> "ఆ విశాల అహం ప్రతిచోటా ప్రతి అణువులోనూ యిట్లా ధ్వనిస్తుందేమో, హృదయంలో రక్తప్రసరణ ఘాతం ప్రతి నాడిలోను వినపడ్డట్టు" (పుట 60) అనీ వూహిస్తాడు.

> "తామరాకులు నీటిమీద పరచుకొని నిద్రపోతున్నాయి. గాలివొచ్చి ఆకుల్ని ఒకమూల ఎత్తి పలకరిస్తే అలసి కళ్ళు మూతలుపడ్డ ప్రియురాలివలె ప్రేమతో తప్పించుకుని మళ్ళీపడుకున్నాయి అవి. క్రమంగా యీ మనుష్య భావాల్ని చెట్లలో జడాలలో గమనించి వూహించడం నా కలవాటయిపోయింది" (పుట 106)

అనే చలంలో జడ ప్రకృతిని మానవీకరించి అనుభూతి చెందే కాల్పనికాంశం కన్పిస్తుంది.

ప్రకృతిని అదుపులోకి తెచ్చుకుంటూ తన అవసరాలకు వుపయోగించుకుంటూ నవీన మానవుడు తన జాతి అస్తిత్వం స్థిరపరచుకొనేందుకూ కొనసాగించేందుకూ నిరంతర ప్రయత్నం చేస్తుంటాడు. మానవ జీవనంలో విజ్ఞానం ద్వారా అంతకంతకూ పెరుగుతున్న యాంత్రికత (*Mechanisa ion*) ప్రకృతిని, ప్రకృతిలోని నిసర్గ సౌందర్యాన్నీ పాడుచేస్తోందని భావించడం కాల్పనిక వాదంలో వొక అంశం. నిసర్గమైన అనుభూతులను ప్రకృతి నుంచి పొందలేక పోవడాన్ని కాల్పనికులు సహించలేరు చలంలో వున్నది యీ అంశమే.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"ఎందుకీ చెట్లు యిట్లా వృథాగా ఎదగడం. వీటిని ఏవో అక్షరాల కింద కత్తిరించి గొప్పప్రచారం చేస్తే! యీ మబ్బుల మీద కాంతితో స్లోగన్లు వ్రాస్తే! జంతువులకీ పక్షులకీ వొంటిమీద తారుతో ప్రమాణ వాక్యాలు వ్రాస్తే ఏం చూస్తావు? ఏమనుభవిస్తావు" (పుట 268)

అన్న చలంలో కన్పించేది యీ కాల్పనిక అంశమే.

ప్రాణికోటిలో సమాన హక్కులు అవసరమని చలం భావిస్తాడు : "మనుషుడు రాకపూర్వం యుగాలకి యుగాలు బురదలో విస్తరిల్లిన దోమలూ చదలూ అడవుల్లో హక్కు పెట్టుకున్న నక్కలూ, పాములూ మనం తరిమేసి యిల్లుకట్టుకున్న స్థలాల అనాది అధికారులు కుందేళ్ళూ, తేళ్ళూ, పందికొక్కులూ భూమిని యెవరిసొమ్మని ఆక్రమించుకున్నావు మానవుడా ?" (పుట:360)

అని ప్రశ్నించే జీవరాసులకు సమాధానం ఆలోచించమంటాడు. ఆర్థిక అసమానతలను నిర్మూలించే ప్రయత్నంలో, మనిషి సమాజంలో అనుసరించే హింసాయుత పద్ధతుల్ని దృష్టిలో పెట్టుకుని అట్లాంటి హక్కుని జంతువులూ అడిగితే యేమాలోచిస్తారనే భావోద్వేగ పూరితమైన విచిత్ర తర్కాన్ని లేవదీస్తాడు. యీ భూమీ, ప్రకృతి సంపదా మానవుడిదే కాదు. అన్ని జీవరాసులకూ సంబంధించినవి అనే ప్రాతిపదికపై ఆలోచించి చూడమంటాడు.

ప్రకృతి మానవుణ్ణి నిరంతర అన్వేషణా ధ్యాసనుంచి మరలకుండా చూస్తోందనీ, వున్నతాదర్శాలవైపు నడిపిస్తోందనీ చలం భావిస్తాడు :

"అనంతమైన ఆకాశం, ఎక్కడికో, దేనికో అందని దానికై ఆహ్వానించే ఈ నక్షత్రాలు .... జీవితమంటే మట్టిలోంచి పుట్టిన యీ శరీరం మాత్రమేకాదని, ఎట్లాగో పైనించి వర్షించే అధగధగతో పెనవేసుకుందని.... అవి కళ్ళ ఎదుట ప్రతిరాత్రీ ఇంత విడవకుండా జ్వలింపకపోతే, మానవుడి చరిత్ర ఇంకో విధంగా వుండేది, అతని స్వభావమే ఇంకా వుత్తదుమ్ముగా వుండేదనుకుంటాను" (పుట 470)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"ఆకాశం కనబడుతున్నంత కాలం దేవుడను ఏమను తన శరీరం పనులకన్నా ఉన్నతమైన దాని ధ్యానంలోంచి తప్పించుకోలేరు." (పుట : 471)

సృష్టి సౌందర్యానికి నాగరిక మానవుడు క్రమంగా దూరమవుతున్నాడనీ, సౌందర్యాన్ని గుర్తుపట్టలేని స్థితికి దిగజారుతున్నాడనీ చలం వాపోతాడు. తాము చూసిన అందాన్ని యితరులు చూడడం లేదని అనుకోవడం, వాళ్ళను ఆ అందాన్ని గమనించే స్థితికి తీసుకు రావాలనుకోవడం చాలా వుదారమైన మూర్ఖమని చలం భావిస్తాడు :

"పుస్తకంలో తల దూర్చుకుని లొట్టవేసే పండితుడా ! తన గుడిశలో బిచ్చగాడు ఎండనీ, గడ్డినీ, మేకపిల్ల గంతుల్నీ, బిడ్డల చిరునవ్వుల్ని అనుభవిస్తున్నాడు. వాటిని పుస్తకాల్లోనూ, పటాల్లోనూ వర్ణిస్తేనే గాని గుర్తుపట్టలేని హీనస్థితిలో పడ్డావు" (పుట:374)

బిచ్చగాళ్ళను మొదలైన వారిని వుద్ధరించడం వాళ్ళకు సంస్కారమివ్వడం అంటే వాళ్ళను ఆనందాల నుంచీ దూరం చేయడమే అనే వితండ వాదన కూడా చలం చేస్తాడు.

మాంస భక్షణ విషయంలో చెట్లను చంపడానికి, మృగాలను చంపడానికి భేదం లేదు అని చలం అభిప్రాయం.

"చంపి తినకుండా బ్రతకలేము చెట్లనో మృగాలనో అనవసరంగా చెట్లని చంపడం అనవసరంగా మృగాలను చంపడం కన్న చాలా పాపమని గుర్తించలేవు." (పుట : 115)

జంతుప్రదర్శన శాలలో బందీ అయిన జంతువులు పడే బాధకు చలం తల్లడిల్లి పోతాడు :

"బలిపడే జంతువుల రెండు సెకండ్ల బాధ, పెద్దపులులు నాలుగు గజాల బోనుల్లో యావజ్జీవనమూ పడే బాధలో యెన్నోవంతు?" పుట : 185)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అని ప్రశ్నిస్తూ అంతకంటే దయనీయమైన నరబలులను ప్రస్తావిస్తాడు :

"హృదయాల్లో నిజమైన దయాస్రవంతి ఉదయమైనప్పుడు జంతు బలుల వేపుకాదు; దినదినమూ మన యెదుట జరిగే నరబలుల వైపు ప్రవహిస్తుంది ముందు." (పుట : 136)

పశుపక్ష్యాదుల పట్ల ప్రేమను చలం రచనల్లోనేకాదు, అతని నిజ జీవితంలో కూడా మనం చూడవచ్చు 'బుజ్జిగాడు' అనే పిట్టను గురించి చలం చేసిన రచన చలంలో కారుణ్యానికి తార్కాణం.

ఆంబ్రోసు అనే మిత్రుని ఆహ్వానంపై పక్షుల వేటకు కొల్లేరు సరస్సు వెళ్ళినపుడు తనలో కలిగిన అనుభూతుల్నీ, చెలరేగిన మనస్సంక్షోభాన్నీ 'మ్యూజింగ్స్'లో చలం పొందు పరచాడు. కొల్లేరు సరస్సు అందాన్ని చలం యిట్లా వర్ణిస్తాడు :

"నీరు కనపట్టంలేదు ఆ పువ్వుల్లో. మైళ్ళకి మైళ్ళు యెటు చూసినా పువ్వులు రకరకాల పువ్వులు ఆకులకు కూడా స్థలం లేకుండా పువ్వులు. పువ్వుల్ని తీగల్ని చీల్చుకుంటో నీటి నీలపు చాలుని ఎండలో తళతళలాడిస్తో "పడవ పయనం" మాపైన మాచుట్టూ కనపడకుండా యెన్నడూ వినని కొత్తపక్షుల అరుపులు" (పుట 79)

ఇట్లాంటి అందాల్ని యెప్పుడూ చూడని వాళ్ళు లౌకిక వ్యవహారాల్లో తలమునకలైన వాళ్ళు తమకు తామే ధన్యులమని కులకడాన్ని చలం విమర్శిస్తాడు.

పక్షులవేటలో భయ విహ్వలమైన పక్షి సంతతిని చూసి చలం వేదనా పూరితమైన ఆత్మవిచారంలో పడతాడు:

"ఏ దుఃఖాన్నీ భయాన్నీ యెరగని ఆపక్షి పట్టణంలో ఆర్త నాదాలు నింపడానికి, ఆరని మరణవేదనల్ని వదలడానికి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వొచ్చామా యింతదూరం పనిపట్టి? ఈ పుష్పాల నవ్వులలో, ఆకాశం శాంతత్వంలో యీనీటి నీలంమీద రక్తపుచారలు అలక డానికా యీ యత్నమంతా." (పుట 80)

ఇంతలో తుపాకి పేలింది.

"మెల్లిగా ఆకాశాన్నుంచి రాలే కన్నీటిచుక్కలవలె దీనంగా నీళ్ళ మీద రాలాయి పక్షులు." (పుట 81)

వాటి రెక్కల నునుపు రంగు చూస్తూ యీ సౌందర్యమంతా యెందుకు అని ప్రశ్నించుకుంటాడు:

"దేవుడు వుంటే సౌందర్యంమీద వుపేక్షా, నిరసనా, ద్వేషమా అతనికి? ఇన్నేళ్ళూ వాటిఅందం యెవరుచూసి సంతోషిస్తున్నారు! చివరి నిమిషంలో చంపబోయేటప్పుడు ఒక్కనిమిషం నాకళ్లు చెదరగొట్టేందుకా? అన్నియుగాల ప్రయత్నం *Evolution*! పక్షి అందాన్ని కల్పించేందుకు" (పుట 82) అని తర్కిస్తాడు.

వేటను చూస్తున్న తనలోకూడా క్రమేణా కలుగుతున్న మార్పునిగురిస్తూ పిట్టల్ని కాల్చడానికి తానే తుపాకి పట్టుకునేలా ప్రోద్బలంచేసిన శక్తిని గురించి ఆలోచన సాగిస్తాడు. వేట అనే సహజాతం యెట్లా నవీన మార్గాల్లో బలవత్తరంగా వ్యక్త మవుతోందో వివరిస్తాడు:

"ఈ దయాపరులు రక్తంచూస్తే భరించలేని బ్రాహ్మలు వీళ్ళందరి లోనూ యెంతంత క్రూరత్వం దాక్కుని వుందంటారు? ఆ వేట కోర్కెని తీర్చుకోక దాచుకొని, వున్నదనికూడా తెలీక పిట్టలమీద, మృగాలమీద చూపని ఆ క్రౌర్యాన్ని మనుషులమీదా, కోర్టులలో, ఆఫీసుల్లో, యిళ్లలో తీర్చుకుంటారు. కక్షలుకట్టి, మృగాలబదులు మనుష్యుల్ని, ధనాన్ని, పదవుల్ని వేటాడుతున్నారు. పిల్లలమీద, భార్యమీద, నౌకర్లమీద చూపుతారు కసి. వీళ్ళందరూ శాకాహారులే, భూతదయాపరులే." (పుట 83)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రకృతిలో వొక భాగమైన పశు పక్ష్యాదులపట్ల అనివార్యంగా మానవుడు ప్రదర్శించే క్రౌర్యానికి సంక్షుభితుడై కరుణార్ద్ర హృదయుడవుతాడు.

ప్రకృతిలో మృగాలు యే భయమూ ప్రశ్నలూ లేకుండా వున్నాయనీ, మనుష్యుల్లో మనసు అభివృద్ధి చెందడం వల్లనే బాధలు సమస్యలూ తలకు చుట్టుకున్నాయనీ చలం భావిస్తాడు. వసంతకాలంలోని మాధుర్యాలకు స్పందిస్తూ చెట్టుమీద నుంచీ యెగిరిపోయే రెండు పిట్టలని చూస్తూ యిట్లా వూహాగానం చేస్తాడు:

> "ఏదో అందం, ఆపిట్టలతో ఐక్యం, వాటి స్వేచ్ఛని, సంతోషాన్ని చూసి నాకులేదనీ అట్లాంటిదికావాలనీ దిగులూ కోర్కె, నాదేహ మనోభారం, నిరంతరమైన నాబాధ, నాతృష్ణలోంచి విరామంకావాలనే విసుకు, ఏదో నేనెరిగినదీ మరపులో పడిపోయినదీ ఐన బతుకు జ్ఞాపకం, అంత స్వేచ్ఛగా అన్నీ వొదిలి యెగిరిపోవాలన్న పెనుగులాట - ఇవన్నీ కల్పన అనుకుంచే, కృష్ణశాస్త్రిగారిని అడగండి మీకు నచ్చేట్లు అందంగా చెప్పగలరు." (పుట 504)

యెన్నినెలలు వేదనతో వుడికిపోయినా వొక్క వసంతకాలపు అందమైన వుదయం దానినంతటినీ సులభంగా తుడిచివేయగలదన్న భావుకత్వాన్ని ప్రదర్శిస్తాడు.

> "మనిషి *Intellect* అనేదాంతో ధర్మాన్ని మార్చుకుంటున్నాడు, మీరుతున్నాడు. ధర్మాన్ని యింకా *clarify* చెయ్యవలసిన *Intellect* అతన్ని *confuse* చెయ్యడానికి తోడ్పడుతోంది" (పుట 616)

అంటూ సహజాతాలను కూడా మార్చుకుంటూ పోవడంవల్ల మనిషిలో ద్వేషాలూ, భయాలూ, అశాంతులూ కలుగుతున్నాయని చలం భావిస్తాడు:

> "మృగాలలోనూ నీతులు కాకపోయినా, ఏజాతికి ఆజాతికి ధర్మాలున్నాయి. వాటిని మనం *instincts* అనవొచ్చు. మనధర్మాలూ కొంతవరకు అంతే. పక్షులూ మృగాలు చేసే ప్రతిపనీ ధర్మబద్ధమే. వాటికి న్యాయస్థానాలు, జైళ్ళూ, పాపభయాలూ లేవు. లేకపోయినా శాంతిగా బతుకుతున్నాయి." (పుట 616)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రకృతి సూత్రాలను తన జ్ఞానంతో అర్థం చేసుకుంటూ ప్రకృతిని మానవుడు తనకు అనుకూలపరచుకోడానికి ప్రయత్నిస్తున్నప్పుడు ఆ అనివార్యమైన ఘర్షణలో కలిగే యాతనను బాధనూ మాత్రమే చలం పట్టించుకోవడంవల్ల జంతు జీవనం శాంతియుతమనీ సామరస్యయుతమనీ భావించాడు. జంతు జీవితాన్ని శ్లాఘించాడు. కానీ జంతు జీవనం నుంచీ మానవుడు సర్వవిధాలా పరిణామాత్మకంగా ముందంజ వేసిన విషయాన్ని చలం పట్టించుకోలేదు. చలానిది వితండ తర్కమే కానీ, యీ విషయంలో శాస్త్రీయ దృక్పథం కాదు. చలం ప్రకృతి ప్రీతీ, ప్రకృతి అవగాహనా అతని సుఖవాద దృక్పథంలో భాగంగానే ప్రధానంగా కన్పిస్తాయి.

ఆర్థికం

'మ్యూజింగ్స్'లో ఆర్థిక విషయాలకన్నా ఆర్థికేతర విషయాలనే చలం యెక్కువగా స్పృశించాడు. చర్చించాడు.

ధనవంతులు, బీదవాళ్ళు అనే రెండు భిన్న వర్గాల మధ్య సౌఖ్యంలో తేడా యేమీ లేకపోవచ్చని చలం భావన. ఆక్షణానికి ఆ అవసరాన్ని బట్టీ ఆయా విషయాలు కలిగించే

> ''సుఖ బాధల *quality* లో మీద ఆధారపడి వుంటుంది. మన జీవితపు విలువ. అన్నం లేక మాడిన వాడి నోట్లో పెట్టుకున్న అంబలి ముద్ద, ఆకలి లేని ధనికుడు తినే పరమాన్నం కన్న, *pleasing quality* లో యెక్కువ విలువ కలది'' (పుట 25)

అని ఆతేడాలూ, అవి కల్గించే సౌఖ్యాలబట్టి చూసినపుడు యీ యీర్ష్యపడ్డాలూ, వర్గద్వేషాలూ అర్థరహితమని చలం వాదన.

> ''బీదతనంలో వుండే *struggle* లేనిది జీవితానికి చురుకులేదేమో ! మళ్ళీ దరిదాపులేని దారిద్ర్యం మొద్దుబారిస్తుంది మనిషిని. సోషలిజమ్ వొచ్చి అందరి భౌతిక వాంఛలూ తృప్తి పొందితే ఇప్పటి చురుకు పోతుందేమో ఒకవేళ !'' (పుట 25)

అనే చలం తనకు తెలియకుండానే 'బీదతనం' వుండాలని సమర్థిస్తాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మానవుని అస్తిత్వం నిరంతర సంఘర్షణతో కూడుకుని వుంటుందనీ, కనీస భౌతిక వాంఛా పరితృప్తి తరువాత కూడా మానసిక పరమైన, ప్రకృతిపరమైన సంఘర్షణ అనేది అనివార్యమనీ కాబట్టి జీవితంలో సంఘర్షణ నుంచి పుట్టే చురుకుదనం కోల్పోవడం అనేది యెన్నటికీ జరగదనీ చలం గుర్తించలేదు. సుఖబాధలు కేవలం మానసికమైనవిగా గుర్తించడం వల్లనే చలం సమాజంలోని వర్గాలనూ, వాటి మధ్య తారతమ్యాలనూ, వైరుధ్యాలనూ సరిగా చేసుకోలేకపోయాడు.

చలం భావన:

సుఖ దుఃఖాలలో మనిషికీ, మనిషికీ పెద్ద తేడాల్లేవనీ, ముప్పాతిక ప్రపంచంలో దుఃఖం అవసరంగా లేనివాటికి యేడవడం వల్లనే కలుగుతోందనీ

> "ఈనాడు ధనం దాచుకునే, గొప్పగా అనుభవించే భాగ్యవంతుల మీద తమ హక్కుల్ని దోచుకున్నారని ఆగ్రహిస్తున్నారు గాని, పరిశీలిస్తే *intrinsic values* దగ్గరికి వెళ్ళి చూస్తే వీళ్ళకి ఉత్త యీర్ష్య తప్ప, తమకు లేనిది ఇంకొకరికి వుండిపోయిందనే ఆగ్రహం తప్ప, యీ సుఖదుఃఖాలలో మనిషికీ మనిషికీ అట్టే తేడాలేదనే విశాలదృష్టి లేదేమో!".... (పుట 114)
> "మన స్వంత మనసులే దుఃఖిస్తున్నాయో, సుఖిస్తున్నాయో కనుక్కోలేమే, ఇతరుల సంగతి మనకేం తెలుసు? మేడలు చూసి సుఖమని, గుడిశలు చూసి దుఃఖమని మన మనసు విభజించు కుంటుంది అంతే!" (పుట 115)

అంటూ భౌతికమైన సమస్యలకు చలం భావవాద పరిష్కారమైన ముక్తాయింపు చేస్తాడు.

చలం వుద్దేశంలో దేశాల డాబుకోసం, దేశాల "*superiorities*" కోసం, "*vanities*" కోసం, "*cupidities*" కోసం సాగే దేశ సమృద్ధి, అందుకోసం వెచ్చించే శ్రమ నిష్ఫలం:

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"ఎందుకు పని ?
దేశ సమృద్ధికి.
ఎందుకు సమృద్ధి ?
దేశాల డాబులు, దేశాల *superiorities, vanities, cupidities.*
దానికి" (పుట 205)

శ్రమకూ, శ్రమ ఫలితాలకూ మధ్య అంతరాల్ని, వైరుధ్యాల్ని గురించి చలం ఆలోచిస్తాడు. అయితే కళాకారుల మానసికశ్రమ అతని దృష్టిలో వున్నతమైంది :

"పుట్టింది మొదలు ఒకటే ఏకరువు పెట్టే నిద్రల లెక్చరరికి గంటకి అయిదు రూపాయలు. వోటు పెట్టెలు మార్చి తక్తునెక్కిన నక్కకి నెలకి మూడువేలు—నిజంగా నరాలు పిండి, రక్తం వుడుకెత్తి, వ్రాసి సొమ్మసిలిన వ్యాసాలకి; కథలకి; కవిత్వాలకి పోస్టేజి ఖర్చు." (పుట 20)

ప్రజలందరూ సమానులనే భావంపట్ల చలానికి విభేదం వున్నా, ఆహారం అందరికీ అందాలని విశ్వసిస్తాడు :

"ప్రజలందరికీ సమానంగా పంచాలి, అనే దారిలోంచి ప్రజలందరూ సమానులనే భావం వుత్పత్తి అవుతోంది. చాలా మనుష్యం అది. సమానులు కానీ, కాకపోనీ తిండి దొరక్కుండా అడ్డుపడడం, లోకంలో ఆహారం వుండగా అది అందరికీ అందకపోవడం, అందకండా చూడడం అన్యాయం." (పుట 294)

కానీ

"ఆకలి పాటల తప్ప తక్కిన ఏ మానవ సృష్టీ సామాన్యమైతే — పనుల్లో, మాటల్లో, ఆలోచనల్లో అందాలే వొదులుకుంటే, తిని, శృంగారమే లేక కని ...బతుకు ఎంత దుర్భరం !"
(పుట 295)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అంటూ అందాలు వొదులుకునే జీవితధోరణిని నిరసిస్తాడు. ఆకలి తీర్చుకునే పద్ధతుల్లో, ప్రయత్నాల్లో యిన్ని వంకర్లూ, అసంబద్ధతలూ వుండడానికి కారణాలు యోచిస్తే

> "ఇది వుత్త ఆకలి అవసరంకాదనీ, లేనివాళ్ళ మీద జాలికాదనీ ఇంకేవో మనుషులకే తెలీని యీర్ష్యలు ప్రోత్సహిస్తున్నాయనీ" (పుట 295)

సందేహం కలుగుతుందని చలం భావిస్తాడు. బీదలూ ధనికులూ అన్న భేదం కన్న వాళ్ళని వున్నతుల్ని చేసే విలువలున్నాయనీ వాటిని గుర్తించాలనీ చలం వాదిస్తాడు.

డబ్బు వొక ముఖ్యమైన విలువకింద తయారైనప్పుడు అది ప్రతి కార్యానికీ, ప్రయత్నానికీ వెనక మూల ప్రేరకశక్తిగా యెట్లా పనిచేస్తోందో పేర్కొంటూ

> "చీరె అందమా కాదా? కాదు. ఎంత పెట్టి కొన్నారు, ఈ పటం, ఈ సంగీతం, యీ స్నేహం....... ఎంత డబ్బు ఖర్చు. ప్రేమా, కామం, స్త్రీ పురుష సంబంధం....అంతా యెంత డబ్బు? ఎంత కట్నం? ఎంత జీతం? ఎంత ఆస్తి?
>
> దేశస్వాతంత్ర్యం యెందుకు? ధన ధాన్యాదులతో తులతూగే టందుకు.
>
> ఎందుకు చదువు? ఎందుకు పెళ్ళి; ఎందుకు తంత్రి? ఎందుకు యత్నం? డబ్బుకోసం.
>
> కవిత్వం, కళా యెందుకు? ప్రజల ఉపయోగం కోసం, అంటే వారి ఆర్థిక లాభం కోసం" (పుట 378)

అని వ్యాపార సంస్కృతిని హేళన చేస్తాడు. చివరికి యీ డబ్బు విలువ కళా రంగాల్లో ప్రబలి కళాత్మక విలువలు కూడా డబ్బు ఆధారంగానే యెట్లా నిర్ణయింపబడుతున్నాయో విమర్శిస్తూ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

> "డబ్బు తెచ్చిన చిత్రాల మనుషులకి సన్మానాలు చేస్తున్నారు. మాకు డబ్బు తెప్పించారు గనక సంతోషంతో మేము మిమ్మల్ని ఊరేగిస్తున్నామనడం న్యాయంగానే వుంది. కాని దాంటో కళా ప్రసక్తి వొస్తుంది. డబ్బు రావడం వల్ల చిత్రం కళాసృష్టి, నటించినవారు దురంధరులౌతారు. డబ్బు రాలేదనుకో.డి—ఆ చిత్రంలో యెంత మంచి కళ కనబడ్డా సరే, ఏ సన్మానాలుండవు, ఏ కళా కనపడదు" (పుట 405)

అంటాడు.

ప్రభుత్వం జరిపే ఆర్థిక సమాలోచనలూ, మారకపు విలువలూ, ధరల హెచ్చింపులూ తనకర్థం కాలేదని అంటూ

> "యీ ధరల సూత్రాలు తెలిసినవాళ్ళు 'ఇకనామిక్ ఎక్స్‌పర్ట్స్' వుంటారనీ, వాళ్ళకి అర్థమౌతాయనీ నమ్మకం వుండేది. కాని ఆ విశ్వాసం పోయింది యిప్పుడు. రహస్యం బైటపడ్డది. ఎవరికీ తెలీదు. తెలిసిన మనుషులే వుంటే, యీ ఆర్థిక కాన్ఫరెన్సులూ, ధరలుతగ్గించేందుకు యింతమంది యోధుల ఆలోచనలు ఎందుకు? నాకు మల్లేనే ప్రభుత్వం కూడా వెతుకుతున్నట్లుంది - ఎవరా టెంకాయల ధరని యిట్లా హెచ్చిస్తోండి, అతన్ని పట్టుకుందామని" (పుట 418)

అని వ్యంగ్యంగా ప్రభుత్వాన్ని విమర్శిస్తాడు.

ఆర్థికపరమైన గొడవల్లో మనిషి చాలామటుకు వొక యంత్రంలా తయారవుతున్నాడని అంతకు మించిన అందాలు, ఆనందాలు యోచించడం కూడా నేరమవుతూ వుందని భావిస్తూ

> "ఎంత పండుతుంది? పంచితే ఎంత వొస్తుంది? తరుగుని ఎట్లా భర్తీ చెయ్యడం? రాజ్యాలు, యుద్ధాలు, రాజకీయాలు అన్నీ యిదే ఇరుసుమీద తిరుగుతున్నాయి" (పుట : 471)

అంటాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శ్రమ, కృషి అనే పదాలు ఆధునిక జీవనంలో యెంత ప్రాముఖ్యతను పొందాయో ప్రస్తావిస్తూ

> "ప్రస్తుతం పెద్ద అక్షరాలతో ప్రతివారూ మాట్లాడేదేమిటంటే - కృషి, కృషి, కృషి. అంత కృషిచేసి తినడంకన్న, అంత కృషి లేకుండా పస్తుండడమే నయమేమోననుకుంటాను. నేనే కాదు, ఈ దేశంలో నాలుగోవంతు జనమన్నా నాతో యేకీభవిస్తారు. ముష్టివాళ్ళు, ఆడవాళ్లు, బైరాగులు సోమరులు - నాచుట్టూ నాలాంటివాళ్ళే కనపడుతున్నారు. సరిగా తిండి లేదు, కాని పని చెయ్యరు. ఎన్ని లక్షలమంది ఏనాదులు, ఎరికలవాళ్ళు అంతేకాదు మృగాలు కూడా. అంత కృషిచేసి సంపదతో తులతూగకపోతే పోయిందేమో అర్థంకాదు" (పుట 414)

అని చలం ఆలోచిస్తాడు. శ్రమను గురించిన చలం పరిజ్ఞానం అసమగ్రమైంది, ముష్టివాళ్లు, బైరాగులు, సోమరులు సరసన ఆడవాళ్ళనికూడా చేర్చడం బట్టి. సగటు భారతీయ గృహిణి గృహ జీవిత శ్రమను చలం గుర్తించలేకపోయాడని అనిపిస్తుంది. సంఘంలో స్త్రీ జీతంలేని బానిస అని గుర్తించిన చలం యిలాంటి వ్యాఖ్య చేయటంలో అర్థం కనిపించదు. కాని యిలాంటి వైరుధ్యాలు చలంలో కోకొల్లలుగా దొరుకుతాయి మౌలికంగా ఆయన స్త్రీ శ్రమ దోపిడీని, సెక్స్ దోపిడీని గుర్తించిన వాడే దానిపట్ల నిరసనా, ఆవేదనా తన సృజనకు మూల ప్రేరకశక్తిగా చేసుకొని రచనలు చేసినవాడే.

రచయితగా, భావుకుడుగా చలం వ్యాపార నాగరికతలోని అస్వస్థతను గుర్తించగలిగాడు. ఆ అస్వస్థతపట్ల అతనికి చిరాకు వుంది; కానీ వ్యాపార నాగరికతకు మూలమైన పునాది యేదో, కారణాలు యేవో యితర కాల్పనిక రచయితలకు లాగే చలానికి కూడా తెలియదు. తెలియకపోబట్టి చలం శ్రమను కేవలం వుపయోగ సంబంధమైన విలువగానే (*utilitarian value*) భావించాడు. బుద్ధిజీవిగా భౌతిక శ్రమకంటే మానసిక శ్రమకు అధిక గౌరవాన్ని ఆపాదించాడు. అందువల్లనే శ్రమ సంస్కృతికి మూలకందమని నిర్దుష్టంగా గుర్తించలేకపోయాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రాజకీయం

చలం సాహిత్యంలో రాజకీయ చైతన్యం యెక్కువగా కన్పించదు. చలం సమకాలీన సాంఘికోద్యమాలకు ప్రతిస్పందించినంతగా రాజకీయ వుద్యమాలకు స్పందించలేదు. రాజకీయోద్యమ జనితమైన చైతన్యాన్ని తన రచనల్లో ప్రతిబింబించలేదు.

జాతీయోద్యమం చలాన్ని ఆకర్షించలేదు. గాంధీ వొక రాజకీయవాదిగా కన్న నాయకుడుగా కన్న వ్యక్తిగా చలాన్ని యెక్కువ ఆకర్షించాడు. రెండవ ప్రపంచయుద్ధ కాలంలోనూ, ఆతర్వాతా భారతీయ సమాజంలో ప్రజ్వరిల్లిన 'కమ్యూనిజం' ప్రభంజనం కూడా చలాన్ని బలంగా తాకలేదు. చలం కమ్యూనిజాన్ని గురించీ, కమ్యూనిస్టుదేశాల గురించీ, వాటి అభివృద్ధి గురించీ అనుకూల వ్యతిరేక ప్రచారాలను వినడం ద్వారా పరస్పర విరుద్ధమైన అభిప్రాయాలను యేర్పరచుకున్నాడని చెప్పవచ్చు. 'మ్యూజింగ్స్'లో అక్కడక్కడా వెలిబుచ్చిన అభిప్రాయాల్లో యీ పరస్పర విరుద్ధమైన భావాలు మనకు కన్పిస్తాయి.

కమ్యూనిజం బోధించేదీ కోరేదీ కృషి, నిరంతర శ్రమ అని భావిస్తూ చలం యిలా అంటాడు :

> "సంతోషం, సుఖం, ఆనందం అన్నీ బూర్జువా శబ్దాలైనాయి వాళ్ళకి. జీవితంలో తిండీ, బట్టా, ఇల్లూ ఎందుకు ? అవి తీరింతర్వాత సుఖపడదానికి. అందాలూ, ఆనందాలూ అనుభవించడానికి. కమ్యూనిజం స్థాపించింతరువాత కూడా శ్రమ, శ్రమ, శ్రమ, పండించు, కల్పించు, తయారుచెయ్యి, కష్టించు. నిరంతర శ్రమ" (పుట 297)

వుద్యమాల్లో, ముఖ్యంగా ధనికులపై ద్వేషంతో సాగించే విప్లవాల్లో పాల్గొనేవాళ్లు క్రూరులుగా తయారవుతున్నారని చలం అంటాడు. ఆకలి, ఆకలి అంటూ మనసులో యేవో ఆశయాలను, వుద్రేకాలను కల్పించుకుని, విలువల్ని నాశనం చేసుకుని ఘోరరాక్షసులవుతున్న మనుషులుగా, వారిని భావిస్తాడు :

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"మతంమీద మమతతో ఉపవాసాలు - ముళ్ళమీద పడుకునే మూర్ఖులకి, అగ్నులలో మాగే అవివేకులకీ యీ ఉద్యమాల వాళ్ళకీ భేదం చాలా తక్కువ. మతాల్ని విరోధించే యీ కమ్యూనిస్టులంత మూఢ మతస్థులు వేరులేరు" (పుట 293)

అని చలం కమ్యూనిస్టుల్ని మూఢ మతస్థుల కింద జమకడతాడు. వుద్యమాల్లో కనిపించే విశ్వాసాలూ నాయకత్వ అనుసరణ, దీక్ష, త్యాగంలోని గాఢతకూ; మతానుయాయులలో కనిపించే విశ్వాసం, కార్యదీక్ష, మత నియమాల అనుసరణకూ బాహ్య ఆచరణలో భేదం తక్కువగా కనిపించడంలో ఆశ్చర్యం లేదు. కానీ యిక్కడ మతస్థులకూ, కమ్యూనిస్టులకూ వున్న ఆశయ ప్రాతి పదికనూ అందులో తేడాలను చలం గ్రహించలేదు.

అయితే తన కాలంనాటి యువకుల్లో వున్న అశాంతినీ, అనిశ్చితనూ చలం గుర్తించాడు. కాబట్టే

"మొన్నటివరకూ యూరప్ తన scientific philosophy లో డెమాక్రెసీలో మెషినరీలో language of nations లో విశ్వాసముంచింది. ఈదేశమూ ఆ నమ్మకంలోనే పలవరించింది. కాని యీ యుద్ధంతో అవన్నీ పూర్తిగా తుడుచుకు పోయినాయి. లోకం ఏం కాబోతుంది ముందు కాలంలో? ఎట్లా లోకకల్యాణం, క్షేమం కలుగచెయ్యాలని ఆలోచిస్తే, ఒక కమ్యూనిజమే మిగిలింది ఆధారంగా. ఎవరు మాట్లాడినా, యోచించినా లోకం వంక చూసి ఆలోచించేవాడెవడూ ఆ కమ్యూనిజం భావాల్ని వొదిలి మాట్లాడితే ఆ మాటల్ని ఓ లెక్కలోకి తీసుకోవలసిన అవసరం లేదు, యువకులకి" (పుట 801)

అని కమ్యూనిజం పట్ల మొగ్గును ప్రదర్శిస్తాడు.

మార్క్స్ బోధనలు ఆత్మాధిక్యతా భావాన్ని సామాన్యపు మనిషిలో కలిగిస్తున్నాయని చలం అంటాడు :

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"ఏ ప్రత్యేక శక్తి, ఏ ప్రత్యేకతా, విలువా, ప్రాముఖ్యతా ని సామాన్యపు మనిషి. తనకి ఓ ప్రాముఖ్యతనీ, ఉద్దేశాన్ని ఇచ్చు కోడానికై తనెన్నడూ కలలోనన్నా తెలుసుకోని కరుణనీ, ఉత్సాహాన్నీ, వుత్త మాటలతో పలికి, వ్రాసి తానీ ప్రపంచ ఉద్ధరణ ప్రయత్న భారంతో నిండిపోయినట్టు సుపీరియారిటీని నటించి మోసపుచ్చుకునేందుకు చాలా విని యోగపడుతున్నాడు మార్క్స్" (పుట 384)

"రష్యాలో కార్మికుల యేర్పాట్లు చదివితే భూలోకంలో యింత కన్న స్వర్గం సాధ్యమా అనిపిస్తుంది. కొంతమంది అంతకన్న నరకం లేదంటారు. వెళ్ళి వొచ్చిన వాళ్ళు ఆదేశంలో వేరువేరు భాగాలు చూడడంవల్ల యీ అభిప్రాయ భేదం వొచ్చిందా: లేక రెండువేపులా కూడా 'ఇంటరెస్టెడ్ ప్రోపగేండా' జరుగుతోందా" (పుట 416)

అనే అనుమానాన్ని చలం ప్రకటిస్తాడు. రష్యాలో జరిగే రాజకీయ హత్యావార్తల గురించి, గూఢచారి చర్యల గురించి చలం ప్రస్తావిస్తాడు. అక్కడ ప్రజలు అంత హాయిగా వున్నారా లేదా అన్న ప్రశ్నకి సమాధానం కొన్నియేళ్ళ మీదటగాని లభించదని భావిస్తాడు :

"కాని ధనం, ఆస్తి కూడ పెట్టడమనేది చాల నేరమయిన విషయం ఇతరులకి కన్న తనకే యెక్కువ అపచారం. ప్రభుత్వం జీవిత బాధ్యత తీసుకుంటానందే ఇంకా సందేహించేవాడు వుత్తమూర్ఖుడు" (పుట 417)

అంటూ కమ్యూనిస్టు వ్యవస్థను బలపరుస్తాడు.

కమ్యూనిజంలో వున్న ప్రజాక్షేమ దృష్టిని చలం మెచ్చుకుంటాడు. కానీ కమ్యూనిజం పట్ల సందేహాల్నీ సంశయాల్నీ వెలిపుచ్చుతాడు.

కమ్యూనిస్టులు తమసిద్ధాంతంపట్ల అచంచల విశ్వాసాన్ని ప్రకటించడం ధలానికి మతానుయాయులు దేవునిపట్ల విశ్వాసాన్ని ప్రకటించడంలాగే కనిపిస్తుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కాని మార్క్సిస్టు సిద్ధాంతం నిరంతరగతి శీలమైంది అనే విషయం ఆ సిద్ధాంత మౌలిక స్వరూపాన్ని తెలుసుకున్న వాళ్ళెవరైనా వొప్పుకునే సంగతి. సిద్ధాంతాన్ని అనుసరించే ప్రపంచించే అప్పటి భారతీయ కమ్యూనిస్టు వుద్యమ కార్యకర్తలూ వారి ప్రచారాలూ చలంలో యిలాంటి ఆలోచనలకు ప్రేరణ కావచ్చు.

"కమ్యూనిజంలో వుండే గొప్పశక్తి యేమిటంటే, ఏ విషయాన్నయినా సరే ఆరోగ్యము, విద్య, ఆర్థిక విధానము, దేవుడు, నీతి దేనినయినా సరే - పాత బూజుల్ని దులిపి, ఈనాటి ప్రజా క్షేమపు దృష్టితో చూడగలడం. పెద్ద బలహీనతేమంటే కమ్యూనిజం సిద్ధాంతం లోంచి తప్ప దేనినీ చూడలేక పోవడం, దానికి విరుద్ధమైయిన దాంట్లో సత్యం కనపడక పోవడం బలహీనత కాదేమో! ఎంత తర్కంతోనూ, సత్యప్రదర్శనంతో కూడా కమ్యూనిస్టు విశ్వాసాన్ని చలింప చెయ్యలేము." (పుట 461)

"కమ్యూనిజం ఆశయించుస్తే అందుకునే అంత ఆశపడ్డాను. లోపల్నించి మనసుని బంధించేగుణాల్ని నిర్మూలించి స్వేచ్ఛనిస్తాను అని యోగి అంటే, బయటనించి పరిస్థితుల్ని మార్చి మనసు బంధంలో పడనవసరం లేకండా చేసి శాంతిసుఖాల్ని స్థాపిస్తామన్నారు కమ్యూనిస్టులు ఆశపడి లాభంలేదు. భయం అనవసరం. ఇంకేం కావాలి? ఒక పెద్దదేశం కోట్లకొలది మనుషులతో ఒక దయాల్బాగ్ కాలనీ, లేక అరవిందాశ్రమమో అయిపోతే? (పుట 568)

కాని అయిందా?"

యీ ప్రశ్నలోనే చలం సంశయవాదం వుంది.

అందువల్లనే కమ్యూనిస్టు దేశాల్లో కళలకి 'సెన్సార్' వుందని, అక్కడ కళని సంకుచితం చేసి నిత్య జీవితపు యాంత్రికతలోకి దిగలాగు తారని చలం విశ్వసించ గలిగాడు. సోవియట్ కళలో వుత్తమ కళాలక్షణాలులేవని భావించాడు:

"ఎట్లా జరుగుతుందో యెందుకు జరుగుతుందో కమ్యూనిజం కళని చంపేస్తుంది. ఇది 'కళ' అని యెవరూ ఇదమిద్ధమని నిర్ణయించ లేరు. కాని అనాదిగా యీనాటి వరకు ఉత్తమ కళాలక్షణాలని మానవుడు అన్నాదే వాటి ప్రకారం సోవియెట్ కళ అంతా వుత్త

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చత్త. వాళ్ళు కళకి కొత్త నిర్వచనాన్ని యిచ్చుకున్నట్టూ కనపడదు." (పుట 580)

వ్యక్తి అనుభూతి కేంద్రకమైన చలం కళా ప్రమాణాలకూ, ప్రజాసమూహ అనుభూతి కేంద్రకమూ, ప్రజా చైతన్య లక్ష్యభూతమూ అయిన సోవియట్ కళా ప్రమాణాలకు వున్న భేదాన్ని చలం గుర్తించలేదు.

కమ్యూనిజాన్ని గురించికానీ రష్యాలో కమ్యూనిస్టు ప్రభుత్వ స్థాపన తర్వాత ఆదేశంలో జరిగిన విప్లవాత్మకమైన మార్పుల గురించికానీ చలానికి సమగ్రమైన పరిజ్ఞానంలేదు. వాటిపట్ల వొక నిర్దుష్టమైన అవగాహన లేదు. కానీ భౌతిక సుఖాపేక్షను కోరిన చలం కమ్యూనిజంలోని మానవతావాదాన్ని గుర్తించాడు; ఆధ్యాత్మిక సుఖ తత్పరతను కోరిన చలం కమ్యూనిజంలోని భౌతిక వాదాన్ని సంపూర్ణంగా అర్థం చేసుకోలేక పోయాడు.

జాతీయోద్యమం గాంధీ నాయకత్వంలో పుంజుకుంటున్న రోజుల్లో వేలాది మంది ఆ వుద్యమాల్లో పాల్గొనడం చలం గుర్తిస్తాడు. కానీ వారిలో చోరులూ, మోసగాళ్ళూ కూడా పాల్గొన్నారనీ, ఆ పాల్గొనడమే వొక అర్హతగా దేశభక్తులనే గౌరవాన్ని పొందారనీ చలం అభిప్రాయం. అయితే అసంఖ్యాకమైన యువతీ యువకులను ఆకర్షించి వొక తాటిమీద నడిపించిన వుద్యమశక్తిని చలం మెచ్చుకున్నాడు.

చలం జాతీయోద్యమంలో యేదశలోనూ ప్రత్యక్షంగా పాల్గొనలేదు. వుద్యమాన్నీ, దాన్ని నడిపే నాయకుల్నీ పరిశీలనా దృష్టితో రచయితగా చలం గమనించాడు. జాతీయోద్యమంలో హరిజనోద్ధరణ వొక భాగంగా వుండేది. కాంగ్రెస్ ప్రచారకులు గాంధీ అనుయాయులు హరిజనులపై అమితమైన జాలినీ, శ్రద్ధనూ ప్రకటించడం చలం గమనించాడు:

"రాజకీయం వారికీ సంస్కర్తలకీ. వాళ్ళను చూసి జాలి, రోగాలతో, ఆశలతో, నిరాశలతో, టాపరపు చిరాకులతో, కాఫీ హోటళ్ళకే డబ్బులేని చింతలతో, ఎదుటి పార్టీపైన ద్వేషాలతో, ఎగబాకుళ్ళతో కుమిలి చచ్చే యీ ప్రచారకులకి ఆ హరిజనుల్ని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చూసి జాలి. పట్టణాలలో యీ విద్యార్థికుల గదులలోకి ప్రవేశించ లేము. రెండు నిమిషాలసేపు శుభ్రంగా మాట్లాడలేము వాళ్ళతో. వాళ్ళకి హరిజనులపైన జాలి" (పుట 371)

అని వారిని విమర్శించాడు.

అహింసాయుత పద్ధతుల్లో గాంధీ స్వాతంత్రోద్యమాన్ని నడపడం చలాన్ని బాగా ఆకర్షించింది. కానీ దాని ఫలితాలపట్ల అనుమానాలూ చలానికి వున్నాయి. భారతదేశానికి ప్రత్యేకమైన విశిష్టాంశంగా అహింసాయుత వుద్యమాన్ని గుర్తిస్తూనే

"అహింస పూర్తిగా అపజయం పొందింది. సహాయ నిరాకరణ చాలా కొద్దివరకే సార్థక పద్ధతి. ప్రపంచ పరిస్థితులు తోడ్పడక పోతే, ఈ ఉద్యమాలవల్ల యిప్పటప్పటో స్వతంత్రం వొచ్చేది కాదనీ, ఈ ఉద్యమాలపట్ల విశ్వాసం క్రమంగా బలహీనమవు తోందనీ తెలుసు. కాని యిది గొప్ప సాధనమౌనా కాదా? అన్ని ఆదర్శాలూ గొప్ప సాధనాలే. అవి యెంత వరకు ప్రజా సామాన్యపు ఆచరణకి సాధ్యాలనేదే ప్రశ్న" (పుట 880)

అని చలం అంటాడు. అహింసాయుత వుద్యమం అనేది ఆచరణ సాధ్యంకాదనీ, యేదేశంలోనూ ప్రజలు యీ సాధనాన్ని అనుష్ఠించగలరనడం సందేహమేననీ చలం అభిప్రాయం.

రాజకీయ నాయకుల గురించీ, రాజపాలకుల గురించీ చేసిన ప్రస్తావనలో వారికి వుపన్యాసాలివ్వడం ముఖ్యలక్షణమేమో అన్న చలం వ్యంగ్య విమర్శ కన్పిస్తుంది :

"పైగా ఉపన్యాసాలతో ఎట్లా వుంటుందంటే ఈ నాయకులు పుట్టినప్పటినించీ ఎక్కడా స్వార్థమనేది లేకండా ప్రజాక్షేమం కోసమే అహోరాత్రాలు తపిస్తున్నట్లు వినిపిస్తుంది. ఈ ఉపన్యాస కులు సంపూర్ణ జ్ఞానవంతులు కూడాను. వీరిమాటల్లో ఏసందేహ లేశమూ వినిపించదు." (పుట 412)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యెక్కడ యేదన్నా సమస్య వుత్పన్న మవుతుందా అని వేయికళ్ళతో కనిపెట్టి చూడడం, దానితో సంబంధం వున్నా లేకున్నా, దాని సంగతి తెలిసినా తెలీకున్నా వీలునిబట్టి అక్కడికే వెళ్ళడమో, లేక వున్నచోటు నుంచే వుపన్యాసా లివ్వడమో చేయడం మొదలైన రాజకీయనాయకుల లక్షణాల్ని చలం అపహాస్యం చేస్తూ యిలా అంటాడు :

> "ఏ ఉద్యోగాలకన్నా అర్హతలు వుండాలి గాని. పత్రికాధిపతులు కావడానికి, నాయకులు కావడానికీ విజ్ఞాన విషయమైన అర్హతలు అక్కర్లేనట్లున్నాయి. ఒకరికిరాతా, ఇంకొకరికి మాటాచాతకావాలి. ఇద్దరికీ కోతలు కావాలి" (పుట 413)

జాతీయోద్యమంలో గాంధీజీ వ్యక్తిత్వాన్ని రాజకీయమార్గాన్నీ చలం మెచ్చుకున్నప్పటికీ, ఆవుద్యమంతో యేనాడూ తాదాత్మ్యం చెందలేదు.

చలం రాజకీయ భావాలు యే విధమైన వుద్యమానికి సంపూర్ణంగా అనుకూలమైనవి కావు. వుద్యమాలలో చలం రుణాంశ (*negative*) న్నే యెక్కువగా గుర్తించాడు. అట్లాగే చలం వొకవైపు సకల మానవ కల్యాణానికి ప్రస్తుత పరిస్థితుల్లో కమ్యూనిజం విధానాన్ని సమర్థిస్తూనే మరోవైపు ఆ విధానంలో తను ఆశించిన మానసిక స్థాయి దుస్సాధ్యమనీ, వ్యక్తి స్వేచ్ఛ, కళాస్వేచ్ఛ దుర్లభమనీ విశ్వసించాడు.

వుద్యమ సంబంధం

చలం జీవించిన నాటి కాలంలో సంఘ సంస్కరణోద్యమాలూ, మత సంస్కరణోద్యమాలూ వ్యాప్తిలో వున్నాయి. వాటిలో చలం నిమగ్నుడు కాలేదు. బ్రహ్మసమాజంలో చలానికి సంబంధం కొంత కాలం లేకపోలేదు. కానీ మౌలికంగా చలానిది వుద్యమ నిమగ్న స్వభావం కాదు. సమకాలిక వుద్యమాల పట్ల చలం కొన్ని అభిప్రాయాలు ప్రకటించాడు. ఆ అభిప్రాయాలను బట్టి సాంఘిక మతోద్యమ భావాలు చలంలో యే తీరులో వున్నదేవో పరిశీలించవచ్చు.

యే వుద్యమాన్నైనా కొనసాగించాలంటే దృష్టిని సంకుచిత పరచుకోవడం అవసరమని చలం భావిస్తాడు. అంతేకాదు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"సందేహాలూ, విశాల దృష్టి మనిషిని నిష్కర్ముణ్ణి చేస్తాయి. అందువల్లనే కర్మ వీరులు అంత గొప్పవారైనా కవులకూ మత స్థాపకులకూ *inferiors* అయినారు. సంఘ, దేశ, కార్మిక సంస్కర్తలు తమ కళ్ళ ఎదటి *fact* నే *study* చేసి గొప్ప చేసి రేపటి వంకే చూసి మనసుని కేంద్రీకరింప చేస్తారు, వాటి మీద" (పుట 254)

అని అభిప్రాయ పడతాడు.

"యీ సంస్కర్తలూ, యుద్ధ వీరులూ, దేశ భక్తులూ వ్యక్తుల సౌఖ్యాన్ని, *rights* రైట్సుని ప్రాణాల్ని లెక్కచేయరు. చెయ్య డానికి వీల్లేదు. తమ ప్రోత్సాహానికి త్యాగాన్ని కోరతారు" (పుట–255)

అంటూ వుద్యమంలో వ్యక్తుల సౌఖ్యం, హక్కులూ, ప్రాణాలూ త్యాగాన్ని అపేక్షిస్తాయని గుర్తిస్తాడు.

"తన భార్యని తెచ్చుకోడానికి లక్షలకొలది కోతుల్ని వితంతువులు చేసిన శ్రీరాముడు వీళ్ళకి గురువు. ఎంత స్వార్థం? ఎంత *false propaganda*? ఎంత మోసం? ఎన్ని *vested interests*" (పుట 255)

అనే సందర్భంలో నాయకుల లక్ష్యం కోసం బలి అయిన వారి కోసం వాదిస్తాడు.

వీరేశలింగం పంతులు ప్రారంభించిన సంస్కరణోద్యమంలో వితంతు పునర్వివాహం కూడా వొక భాగం. వితంతు వివాహాల వెనుక వున్న సదుద్దేశాన్ని చలం సమర్థిస్తాడు. కానీ వధూవరుల యిష్టా యిష్టాలతో ప్రమేయం లేకుండా, వారి సంస్కార స్థాయీ భేదాలను గుర్తించకుండా సంస్కరణ కోసం చేసే బొమ్మం పెళ్ళిళ్ళు అంటే చలానికి మంట.

వితంతు వివాహాన్ని రెండుసార్లు చేసుకున్న వొకరితో తన సంభాషణను చలం మ్యూజింగ్స్‌లో పేర్కొంటాడు. తన రెండో వితంతు వివాహ సందర్భంలో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆ వ్యక్తి అమ్మాయిని శ్రోత్రియుల యింటి నుంచీ గోడ దూకించి దొంగతనంగా తీసుకు వచ్చాడన్న సంగతిని చలం ఖండిస్తాడు; వితంతు వివాహ పద్ధతిని వ్యంగ్యంగా విమర్శిస్తాడు:

"వితంతువులకి వివాహాలు చెయ్యాలంటే దానికి దొంగతనం తోడ్పడడం నీచమనిపిస్తుంది నాకు. ఆ వితంతువు తన బంధువుల్ని ఎదిరించి బైటికి రావాలి. రానీకపోతే పోలీసుల సహాయం అడగాలి. కాని దొంగతనం అక్రమం....

మరి అట్లా ఐతే ఇంత మందికి వివాహాలెట్లా అవుతాయి? సంఘ సంస్కారం ఎట్లా జరుగుతుంది"? (పుట-256)

వీరేశలింగం పంతులు వితంతు స్వేచ్ఛను గురించి ఆలోచించలేదన్నది చలం ఆరోపణ :

"వీరేశలింగం గారికి రోగాల వాళ్ళు, నిరుద్యోగులు, *scamps* వీళ్ళందరూ వీరులే. *Martyrs widow marriage heroes* ఐనారు. అట్లాకాక యీమెకి తగిన వరుడు కావాలి, స్వయంవరం వుండాలి అని ఆలోచిస్తే - ఏమయ్యేది? పర్యవసానం .... వితంతువులు వివాహం చేసుకోవడం .... మామూలైంది. కాని ఆ వివాహాలు చేసుకున్న కుటుంబాల సంగతి పరిశీలిస్తే .... దీనికా మీరు ఇళ్ళనీ, సంఘాల్నీ వొదిలి వచ్చింది? అని జాలి వేస్తుంది." (పుట-257)

లక్ష్యంతో పాటు సాధనం కూడా ముఖ్యమైంది అనీ, ఏదో విధాన పని సాధించుకోవడం అన్నది మూర్ఖమనీ, అల్పత్వమనీ చలం భావిస్తాడు. వుద్యమం సాగించే మనిషి యెంత చాతనైతే అంత తన మనసు పరిశుద్ధం చేసుకోవడం అవసరమని అతని భావన.

"అందరికీ సమానంగా పంచాలి. బీదలకి తిండి పెట్టాలి - అనే వుద్యమాలలో ఎంత నిజమైన బీదల మీద ప్రేమ, ఎంత

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

> *advertisement*, ఎంత ప్రాముఖ్యత కోసం పెనుగులాడడం, ఎంత కడుపు మంట, ఎంత ద్వేషం - అని ఆత్మ పరీక్ష చేసుకోవాలి" (పుట-268)

అంటూ ఆత్మ పరీక్ష ప్రాధాన్యాన్ని నొక్కిచెబుతాడు. యీ వైఖరి వల్లనే గాంధీజీ అంటే చలానికి యిష్టం.

వీరేశలింగం పంతులు అడుగుజాడల్లో నడవడం అంటే, వితంతు వివాహాలు యెక్కువగా చెయ్యడమూ, వితంతువుల పెళ్ళిళ్ళ ఫిల్ములు తియ్యడమూ కాదంటాడు:

> "సంఘంలో వున్న యీనాటి అన్యాయాలకి ధైర్యంగా యెదురు తిరగడం, వ్యక్తుల సుఖాల్ని హక్కుల్ని అవాంతర పెట్టే ఆచారాల్ని ధిక్కరించడం, అలా ధిక్కరించే నూతన సంస్కర్తలకి, నూతన ఆశయాలతో విజృంభించే యువకులకి ప్రోత్సాహమివ్వడం" (పుట-406)

-నిజంగా వీరేశలింగాన్ని అనుసరించడమని అంటాడు.

> "బ్రహ్మ సమాజాన్ని పూర్తిగా "*logical conclusions*"కి తీసుకువెడితే వుత్త *absurd* గా అయింది. నేనే అది రుజువు చేసింది practical గా" (పుట-570)

అంటూ బ్రహ్మ సమాజంలో వొదులుకోమన్న ఆచారాన్ని వొదిలి, ఈశ్వరానుగ్రహం పొందుదామనుకోవడమే గాని, ఆ మతం బోధించే నిరంతర సత్యాన్వేషణ కొద్ది మందే అనుష్ఠించడం జరిగిందని విమర్శిస్తాడు.

వీరేశలింగం సంస్కరణలను చలం వెక్కిరించినా, వాటి ఫలితాలను విమర్శించినా ఆనాటి వుద్యమ నేతల గొప్పతనాన్ని, నిజాయితీని మెచ్చుకోవడం కన్పిస్తుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మతం

బాల్యంలో చలం పరమ నైష్టికుడు. బ్రహ్మ సమాజంలో చేరిన తరువాత కులమత భేదాల కతీతంగా యేకేశ్వరోపాసనను అనుష్టించాడు. బ్రహ్మ సమాజాన్ని వొదిలి పెట్టిన తదుపరి దశలో కూడా అతన్ని ఈశ్వర చింతన సంపూర్ణంగా వొదిలి పోలేదు. ఈశ్వరుడి వునికిని సందేహించిన దశలో హేతు వాదాన్ని ఆశ్రయించాడు. మలి దశలో సంశయవాదం స్థానంలో 'ఈశ్వరుడు' చోటు చేసుకున్నాడు.

ఈశ్వరుడనే భావనను చలం బ్రహ్మ సమాజంలో వున్నప్పుడు, అంతకు ముందు కూడా యెక్కువ తర్కించలేదు. బ్రహ్మ సమాజం నుంచి విడివడ్డాకనే అతనిలో ఈశ్వరుడి వునికిపట్ల సంశయాలు యేర్పడ్డాయి. లోకంలో కనిపించే క్రూరత్వం, తనకు తటస్థించిన వేదనానుభవాలు మనసును కలచివేస్తే ఈశ్వరుని వునికిని ప్రశ్నిస్తూ తర్కిస్తూ సందేహిస్తూ వచ్చాడు చలం. అయితే తాత్వికంగా వొక క్రమాన్వేషణలో చలం పురోగమించినట్లు కనపడదు.

నిజ జీవితంలో యెప్పుడూ యెక్కడా చలం తన కులం పేరు చెప్పు కోలేదు. మతాన్ని గురించి చర్చలకు దిగలేదు.

> "నేను మతాన్నీ, కులాన్నీ వొదిలినా యివన్నీ ఉత్త బాహ్య విష యాలనిపిస్తుంది. ఈ మత కుల కలాపం. వాటిని వొదిలిపెట్టడం వొక మహత్కార్యం కాదు. కాని వొదిలి పెట్టలేక పోవడం అల్పత్వం కాదు. భీరుత్వం, అంధత్వం. వీటి అన్నిటికన్నా గొప్పది అసలు మనిషి *character*".

అంటూ చలం మనిషి శీలానికి ప్రాధాన్యమిచ్చాడు.

> "మతగ్రంథాల్లో కనపడితే చాలు యేదన్నా సంగతి! దాన్ని గురించి మంచి చెడ్డలు విచారించే శక్తి ప్రజలకి పూర్తిగా నశిస్తుంది. అదంతా సత్యమేననీ యెవరన్నా ప్రశ్నిస్తే వాళ్ళు దుర్మార్గులనీ" (పుట. 29.)

విమర్శలకు గురౌతారనీ చలం మతగ్రంథాల ప్రామాణ్యాన్ని ప్రశ్నిస్తాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈశ్వరేచ్ఛ, కర్మపరిపాకం అంటూ గుడ్లు తేలవేసే వాళ్ళని విమర్శిస్తూ వాళ్ళు

"ఎట్లాగో వచ్చాం, బాధలు వొస్తే అనుభవిద్దాము నోరుమూసుకుని. చాతనయినంత వరకు ఒకరికొకరం సహాయం చేసుకుందాం. వీల యినంత వరకు విచారాలు తగ్గించుకుందాం. కారణాలు నిర్మూ లిద్దాం అంటే యెంత బావుంటుంది ?" (పుట. 80)

అని వూహిస్తాడు.

"ఈ రుషులూ, బైరాగులూ, వేదాంతులంత అప్రయోజకులూ, మూఢులూ, లేరు. యీ మత పాంసకులవల్లనే యీ లోకమింత మోసంలో పడ్డది." (పుట. 80)

అని మతానుయాయులను చెండాడుతాడు.

మతం యీ దేశంలో యెంత వికృతంగా తయారైందో చెబుతూ
"Half sentiments, half superstitions and all through selfishness.
హరనాద్, సాయిబాబా, రమణ మహర్షి.
నేనిస్తాను పుచ్చుకో.
నేనడిగింది ఇచ్చుకో.
కాకపోతే నువ్వెందుకు ?
నేనడిగిందానికి,
నీకు నేనేమివ్వాలి ?
భజనలూ, స్తోత్రాలూ చాలా ? ఇంకా దానాలూ, సంతర్పణలూ, మొక్కుబళ్ళు కావాలా ?

చాలా ఖర్చుగా వుందే ? నాకు కాలవసింది తీరా చేస్తాడో చెయ్యడో ఆ రుషి. ఇంతకన్న తిరపతి మొక్కులు నయం. పని జరిగితేనే *fees*" (పుట. 189)

అంటూ చలం భక్తిలో ప్రవేశించిన వ్యాపార నాగరికత లక్షణాల్ని యెత్తి చూపిస్తాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మానవుని బాధిస్తున్న మౌలిక సమస్యలకు పరిష్కారం చూపని యే మతమైనా వ్యర్థమని చలం భావిస్తాడు.

"లోకంలో యీ బాధకీ, మృత్యువుకీ అర్థం తెలియ చెప్పిందాకా యేమతమూ యేమీ విజ్ఞానం యివ్వలేదు. వూరికే చెప్పడం కాదు. మన *reason*న్ని ఔనని వొప్పించాలి. ఆ పని చెయ్యంది యీ మతాలు మనుష్య జీవితానికి అనవసరంగా పట్టిన చీడలు. వుత్త మూర్ఖాలకీ, ద్వేషాలకి కారణాలు. ప్రతి ఉత్సాహానికి ప్రయత్నానికి ఆటంకాలు." (పుట. 348)

"మతాలన్నీ ఒక 'ఆత్మ'ని పెట్టాయి మనిషికి ఒక్క అద్వైతం, బౌద్ధమతం తప్ప తక్కిన మతాలన్నీ ఆత్మకి శాశ్వతమైన ప్రత్యేకత నిచ్చాయి. ఆత్మ ఆదర్శం ఈశ్వరుణ్ణి భజించటం. ఆ వేదాంతాల్లోకి ప్రవేశిస్తే వాళ్ళు చెప్పేదంతా మనసు కల్పించే ఆత్మలు,దేవుళ్ళు,లోకాలు, స్వర్గాలు, నరకాలతో నిండి వున్నాయి. రీజన్‌కి చాలా దూరం. అదంతా ఉత్త విశ్వాసం కనక వాటి సంగతి యీనాడు గట్టిగా ఆలోచించవలసిన పనిలేదు." (పుట. 490)

అని చలం అనడంలో తర్కానికి, అనుభవానికి యే మాత్రమూ అందని మత తత్వాన్ని, బోధనల్ని, వాటి పునాదుల్ని ప్రశ్నించి నిరాకరించడం కనిపిస్తుంది.

మతాలూ, వాటిని ప్రబోధించే మేధావులూ, అనుష్ఠించే సత్యాన్వేషకులూ కూడా మతసహనం లేకుండాపరస్పరం విరోధిస్తూ వుండడం, యితర మతాల్ని అంగీకరించక పోవడం గమనార్హం అని పేర్కొంటూ యిలా అంటాడు:

"అన్ని మతాల సారాంశమూ ఒకటే, అన్నీ ఒక చోటకే తీసుకుని పొయ్యే మార్గాలు అన్నవాడు వుత్త మోసగాడు. అట్లా ఐతే మతమే అవసరం లేదు. మతంలేని మార్గం కూడా అక్కడికే తీసుకుపోవాలి. అసలు ఎక్కడికీ తీసుకుపోదు, తీసుకుపోయేందుకు ఏమీ లేదనే మతాన్ని కూడా అంగీకరించాలి." (పుట. 511)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తన మనసుకు తోచిందే సత్యమనీ, కాబట్టి దానిని నిజంకాదని అన్నవాడికి సత్యం తెలీదనే విశ్వాసం ప్రతి మనిషిలో అంతర్గతంగా వుండబట్టే ప్రపంచంలో యిన్ని తగాదాలున్నాయనీ, మత భేదాలకి సంబంధించిన వాదాలకి అదే కారణమనీ చలం భావిస్తాడు.

'మ్యూజింగ్స్'లో అక్కడక్కడా 'దేవుడు' అనే భావన ప్రస్తావన చోటు చేసుకోవడం మనం గమనించవచ్చు. పురాణాల్లో, భక్తి కావ్యాల్లో భగవంతుని గూర్చిన కథలూ, అవతారాలూ, వాటిల్లో అబద్ధపు ఆదర్శాలూ గురించి చలం యిట్లా విమర్శిస్తాడు:

> "వ్రతమెక్కువో, కొడుకెక్కువో పరీక్షించడానికి కొడుకుల్ని చంపుకున్నారు. ముగ్గురు మహాభక్తులు. ఇట్లాంటి దొంగకథలు, అబద్ధపు ఆదర్శాలు బోధించి తికమకలు పెట్టారు ప్రజల మనసుల్ని" (పుట. 30)

యీ బాధల్ని సృష్టించిన దేవుడు యెంత ప్రార్థించనీ, యాడవనీ కనికరం చూపని రాయి అనీ మొద్దు అనీ

> "పూర్వకాలం యంత్రాలకి, మందులకి, యజ్ఞాలకి, పూజలకి కట్టుపడే వాట్ట. దర్శనాలిచ్చేవాట్ట. ఇప్పటికీ కలల్లో, కాలవల్లో దర్శనాలు యిస్తున్నాడుగాని మూఢుల్నీ మోసగాళ్ళనీ యెక్కువగా ప్రేమిస్తున్నట్టు తోస్తుంది"
> (పుట. 31)

అనీ నవీన భక్తుల్ని దృష్టిలో వుంచుకుని చలం విమర్శిస్తాడు.

ఈశ్వరుడు అంటే ఆనందం ప్రేమల పరిపూర్ణ రూపమనే తాత్విక ధోరణితో ప్రేమా, ఆనందాలు మనసు కల్పించుకుంటున్న మాయలు అనుకునే వారికి ఆ సత్యం అందదనీ చలం భావిస్తాడు.

> "ఆధ్యాత్మిక మార్గం, ప్రేమయాత్ర, ఈశ్వరుడితో దోబూచులు, సరసాలు, సల్లాపాలు, అన్నీ ఆనందాలలో, లీలలలో ఈశ్వరుణ్ణి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

> హృదయంలో సాక్షాత్కరింపచేసుకోడమని మరిచారు" (పు.620)

అని సాకార సగుణ ఈశ్వరోపాసనాతత్వాన్ని వ్యక్తీకరిస్తాడు.

ఈశ్వరుడిలో విశ్వాసం అన్నదానికి అర్థం, అవసరమున్నప్పుడు ప్రార్థించడాలూ, మామూలు పండగలూ, వుత్సవాలూ చెయ్యడాలు కాదనీ,

> "ఈశ్వరుడు ఉన్నాడు అనేది *Living faith* అయినప్పుడు గొప్ప భక్తితో వెలిగిపోతాడు మానవుడు" (పుట 622)

అనీ చలం నిర్వచిస్తాడు.

చలం ఈశ్వరుడు ఆనందమయుడు. ప్రేమమయుడు. వైష్ణవ మధుర భక్తితత్వమూ, ప్రణయభక్తీ, టాగూరు మార్మికతలోంచి చలానికి సంక్రమించిన సాకార సగుణ యీశ్వరోపాసనా చలం వెల్లడించిన అభిప్రాయాల్లో మనకు కన్పిస్తాయి.

కర్మ, పునర్జన్మ, జాతకాలు, నరకం - స్వర్గం మొదలైనవాటి ప్రసక్తి 'మ్యూజింగ్స్'లో చాలా తక్కువచోట్ల కన్పిస్తుంది. యీజన్మలో తాను చేసిన కర్మఫలితం వొచ్చేజన్మలో అనుభవించడం సాధ్యమని అనడం చాలా ఆశ్చర్యంగా వుంటుందని చలం అంటాడు:

> "ఈజన్మలోని సూర్యనారాయణ వొచ్చేజన్మలో చంద్రమ్మ అయితే, యీ సూర్యనారాయణా, చంద్రమ్మా ఒకరేనా? అసలు నిన్నటి మనిషీ, ఈనాటి మనిషీ ఒకడే యెట్లా అవుతున్నాడు? నా చిన్ననాటికి యీనాటికీ ఏంసంబంధం? చిన్నతనమంతా మర్చిపోయినాను కద! జ్ఞాపకం అనేది ఓ సంబంధంకాదు, కాని ఏదో సంబంధంవుంది. ఒకటేఆత్మ - ఒకటే వ్యక్తిత్వం, జీవితం వెనకాల *run* అవుతోంది ఒక *continuation* యిస్తో" (పుట 622)

అని యేదో అదృశ్య సూత్రాన్ని గురించి వూహిస్తూ...

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"అది మిస్టరీ .... కాని యింకోజన్మ వొచ్చినప్పుడు అది యింకో *personality*, ఇంకో వ్యక్తిత్వం. ఈమాత్రం ఛాయామాత్ర మైన జ్ఞాపకంకూడా పనిచెయ్యదు." (పుట 622)

అని నిర్ధారిస్తారు.

చాలా మతాలలో పునర్జన్మ అనేదేలేదు వినికూడా వుండరు చాలామంది అని పేర్కొంటూ

"కాని యీజన్మల మధ్య ***connection*** ఓ ***unity*** వుందంటారు ఈశ్వరుడు నాకర్థంకాదు అది. ***Even a trace of memory*** లేనిచోట ***personality continuation*** ఎక్కడవుంది? (పుట 628)

అని ప్రశ్నిస్తారు. కానీ వెంటనే అప్పటికే తాను విశ్వసించిన రమణమహర్షి బోధనల్లో యీప్రశ్నకి సమాధానం లభించగలదనే భావంతో చలం యిట్లా అనడం కనిపిస్తుంది:

"ఆ సాధన కొనసాగించి తేల్చుకుందేనేగాని, యీసమస్య యీ ***personality*** అనేది ఏమిటో, అది దేనిపైన ఆధారపడిందో, ఈ ***continuity of experience*** ఎంతవరకు పనిచేస్తుందో, జ్ఞాపకం అనే దానిపైన ఎంతవరకు ఆధారపడిందో తెలుస్తుంది. ***Who am I?*** అనేదానికి జవాబు - ***I am not*** ఈ ***personality*** వుత్త మోసం. యీ విడి అనేదే ఈ మాయానాటకం. అక్కడగాని జవాబు దొరకదు - యీ పునర్జన్మలకి, కర్మకి" (పుట 628)

జాతకాల గురించి ప్రస్తావిస్తూ

"జాతకాలు అంతే. **strange coincidents, mysterious accidents, chance, telepathy** మొదలైన మహిమల్నీ, వింతల్నీ ఆరోపిస్తారుగానీ యుగాల్నించి మనిషి సంపాయించిన

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

> ఓ శాస్త్రశక్తితో కొంతవరకు భవిష్యత్తుని చూడకలుగుతున్నాడంటే ఒప్పుకోరు" (పుట 258)

అని చలం జాతకాలపట్ల తనకున్న కొద్దివిశ్వాసాన్ని ప్రకటిస్తాడు.

> "పుటకకీ పుటకకీమధ్య స్వర్గ నరకాలున్నాయా! జీవితం అంటేనే చాలామందికి పాపం పెంచుకోడం. నరకానికి యింకా యెక్కువగా యోగ్యులు కావడం. ఇంకా పాపంచేసి నరకభారం పెంచుకోడం కంటే యెంత త్వరగా చస్తే అంతనయం" (పుట 28)

అని చలం వొకచోట భావిస్తాడు. పాత మతాల్లో నరకం స్వర్గంలాంటి అబద్ధపు భయాలు నమ్మకాలు కల్పించినప్పటి అవసరం యిప్పటికీ వున్నట్లు కనిపిస్తోంది అనే భావనతో

> "మనుషుల్ని నీతిమార్గాన వుంచేందుకు నరకం స్వర్గం అని పాత మతాల వాళ్లు యెన్ని అబద్ధాలు మాట్లాడారో ఇంకోవిధంగా యీ కొత్త శాస్త్రజ్ఞులు కూడా యేదో లోకపు అభివృద్ధి, మానవ జీవిత ప్రవాహం, ఆత్మశాంతి ఇట్లాంటి కొత్త అబద్ధాలు కల్పించి మతం లేకుండా నీతిని లోకంలో నిలబెట్టాలని చూస్తున్నారు" (పుట 335)

అని అభిప్రాయపడతాడు.

ఈశ్వరుడి వునికిని గూర్చిన అన్వేషణ చలం రకరకాలుగా కొనసాగించాడు. రమణమహర్షి బోధనల్ని అనుసరించి, ఈశ్వరుడిలో నమ్మకం వుంచి తరువాత జన్మలూ, పునర్జన్మలూ, జాతకాలూ, అష్టగ్రహ కూటాలూ, ప్రళయాలూ మొదలైన అంశాలన్నిటిపట్లా నమ్మకం ప్రదర్శించాడనే అనాలి. చలంలోని మతభావాలకూ మతవిశ్వాసాలకూ వొక నిర్దిష్ట స్వరూపంలేదు. అతని జీవితంలోని మలుపులు వాటి రూపాన్ని నిర్ణయించాయి. అందువల్ల వొకప్పుడు బ్రహ్మ సమాజికుడుగా, మరోదశలో సకల మూఢాచారాలను పాటించిన అంధ భక్తుడుగా వివిధ రూపాల్లో చలం దర్శనమిస్తాడు. మ్యూజింగ్స్‌లో కన్పించే మతపరమైన చర్చలకు మేధాగతమైన పునాది మృగ్యం. అవి చెప్పింది ఆచరించాలనే వొక నిజాయితీపరుడైన వొక తీవ్ర భావుకుని జీవిత ప్రస్థానంలోని హృదయ ప్రకంపనలు మాత్రమే.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తాత్త్వికం

చలం జీవిత దృక్పథంలో తనదైన వొక నిశ్చిత నిస్సంశయ తాత్త్విక పునాదిలేదు. ప్రశ్నా మన స్తత్వం వుంది, శాస్త్ర విజ్ఞానానికి మతజ్ఞానాన్ని తర్కబద్ధంగా జోడించాలని ప్రయత్నిస్తూ మార్మికంగా అన్వేషించే కళాప్రవృత్తివుంది. రమణమహర్షి 'నేనెవరు?' అనే సాధన ప్రభావంవుంది. అద్వైత వేదాంత భావన వుంది. టాగూరు కాల్పనికతలోని సౌందర్య సత్యాన్వేషణ వుంది. వివిధ పాశ్చాత్య తాత్త్విక సమాలోచనల ప్రేరణవుంది. ఫ్రాయిడ్‌వంటి మన స్తత్వ శాస్త్రవేత్తల ప్రభావంవుంది. 'మ్యూజింగ్స్'లో యీ విధమైన రకరకాల తాత్త్వికాంశాలూ కన్పిస్తాయి. యీ అంశాలను గురించిన చర్చలూ, వ్యాఖ్యలూ 'మ్యూజింగ్స్'లో దర్శనమిస్తాయి. అవి యేకసిద్ధాంత ముఖమైనవి కావు; చాలా వరకు అవి వ్యక్తిగత విశ్వాసాలపై ఆధారపడినవి; అవి కేవల వూహాచిత్రాలు'

> విశ్వంలో చైతన్య పరిణామాన్ని గురించిన ఆలోచన చేసిన సందర్భంలో
>
> "*Human Consciousness*"ని తలుచుకుంటే తక్కిన *Conslousness* తో పోల్చిచూస్తే ఏమనిపిస్తుందంటే – యీ ప్రపంచమనేది ఒక *diffused consciousness* సముద్రమనీ, అది క్రమేపీ చిక్కనై *Concentrate* అయిన కొద్దీ జడపదార్థాల, వృక్షాల మృగాల - మానవుల *consciousness*గా తయారవుతోందనీ తోస్తున్నది. ఒకదాని కొకటి భేదం లేదు. అంతా వొకటే. *Different Stages*" (పుట : 97)

అని కేవల భావాత్మకమైన చర్చ (*metaphysical*) చేస్తాడు.

మన స్తత్వశాస్త్రం ప్రకారం సుఖదుఃఖాలు నరాల సంచలనం చేతనే కలుగుతున్నాయనీ. బయటి ప్రపంచం అవసరం లేకుండానే నరాల సంచలనం కలిగించుకోగలగడంలో పొందే ఆనందాన్నే యోగానందం అంటారు కాబోలనీ భావిస్తూ యిలా అంటాడు :

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"ఈశ్వరుణ్ణి చూశామనీ, పరమానందమనుభవించామనీ అనే ఈ ఋషుల ఆధ్యాత్మికానుభవమంతా ఈనరాల సంచలనమేనేమో ! దేవుడైనా మెదడులో పుట్టవలసిందేగా" (పుట : 21)

చలం రమణ మహర్షిని చూసిం తర్వాత 'నేనెవరు' ? సాధన ప్రారంభించాడు. అప్పటి నుంచి చలం ఆలోచనలు యెక్కువగా 'నేను' చుట్టూ పరిభ్రమించడం మొదలుపెట్టాయి.

"నేను మాత్రం వుండను, అంటే లోకమే వుండదు. ఎట్లా వుంటుంది? నేను లేకపోయింతరువాత? కాని వుంటుందే! మరియెట్లా వుంటుంది ? యిట్లా యోచించి అర్థరాత్రులు యీ సమస్య అంతం కాక మెదడు వేడెక్కి నిద్రరాక, మరచి పోవాలంటే యీ సమస్య వదలక, పక్కమీద దొర్లుతాను" (పుట : 86)

అని తన మనోవేదన తెల్పుతాడు.

"జీవితం మీద మనసుకి అంత ఆసక్తి వుంది. అంత అనురాగం వుంది. అందువల్లనే 'నేను లేకపోతే లోకం యేదీ' అనే అహంభావం, ఈ లోకమంతా మనసు కల్పించిన పటమేమో అనిపిస్తుంది" (పుట : 85).

అంటూ భౌతిక జీవితం మీద మనస్సుకు పట్టం గడతాడు.

"పశ్చిమ ఖండవాసులు యీ *material* భౌతికమైన ప్లేన్‌లో అన్వేషణ ప్రారంభించి మొన్న మొన్ననే సైకాలజీని అందుకున్నారు. హిందూదేశంలో డికార్టే వలె 'నేను' అనే మనోమాత్రతో ప్రారంభించి భౌతికానికి దిగారు" (పుట : 90)

అంటూ ప్రాచ్య పాశ్చాత్యులకు మధ్య భేదాన్ని తర్కించడానికి ప్రయత్నిస్తాడు. వారు ప్రారంభించిన చోటికి వీరూ వీరు ప్రారంభమయినచోటికి వారూ చేరక తప్పదు అని చలం దృష్టి.

అన్ని పుత్సాహాలకూ ఆనందాలకూ మృత్యువూ, అన్ని ఆనందాలకూ అనుభవాలకూ శత్రువూ అయిన మిథ్యావేదాంతం యేదో మానవాతీతమైన

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆనందాన్నిస్తుందనటాన్ని యెలా సమ్మతం ! అని చలం సందేహిస్తాడు:

"మన ఇంద్రియాల్ని ఒక్కరవ్వ *doubt* చేశామా *logic* సులభంగా 'ఐర్కలే' వేదాంతానికి, శంకరాచార్యుడి వాళ్ళోకి లాక్కెళ్ళి వొదులుతుంది మనని'' (పుట . 104)

అని తర్కబలాన్ని గుర్తిస్తాడు.

చలం యింద్రియ గతానుభవం నుంచి లభించే ఆనందంకన్న వున్నతమైన ఆనందం ఆధ్యాత్మిక పథంలో లభిస్తుందని విశ్వసించడం వల్లనే రమణ మహర్షి వేదాంతంలోకి అడుగు పెట్టడం జరిగింది.

''నీ పెదవుల్ని, కళ్ళని, చేతుల్ని నా వాటిని చేసుకోలేను, కావిలించుకోగలను అంతే. కాని వాటి వెనకవున్న అందంలోని జీవాన్ని నాతో ఐక్యం చేసుకునే పద్ధతి ఆధ్యాత్మిక లోకాల్లో వుందేమోనని నా అన్వేషణ'' (పుట 105).

అన్నప్పుడు ఆధ్యాత్మిక పథంలో కూడా చలం ఆనందోపాసకుడుగానే అడుగు పెట్టాడన్నది వెల్లడవుతోంది. అయితే యీ ఆనందోపాసన కేవలం భావనాత్మకమైంది.

ప్రపంచమంతా మాయ అయినా, అనుభవం మాయ కాదు. అనుభవం మాయ కాకపోతే ఆ అనుభవాన్ని కలిగించే అందాలు, విచారాలు మాయకావు, అని భావిస్తూ, బ్రతుకు క్షణికమైన, అశాశ్వతమైన అనుభవాలపై ఆధారపడ్డప్పుడు

''క్షణాలనే నమ్మి, పరిగెత్తిపోయే స్వల్ప ఆనందాలలోనే సుఖపడదాము. ఏదో వొరుగుతుందని నమ్మి మాడి చావనీ వేదాంతుల్ని''(పుట : 178)

అని చలం అంటున్నప్పుడు యీ ఆనందోపాసన భౌతికరూపం వెల్లడవుతుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చలం 'రీజన్'కు జీవితంలో ప్రాధాన్యత తక్కువ అని భావిస్తాడు :

"రీజన్ మనిషిని జీవిత సోపానంలో కొన్ని చిన్న మెట్లని మాత్రమే తీసుకు వెడుతుంది. పోయిన యుద్ధంతోనే ముగిసింది రీజన్ ఆధిపత్యం." (పుట 252)

చలం దృష్టిలో-

"*Reasonable man* - అంటే అన్ని విషయాలకూ సరైన విలువల్నిచ్చేవాడు (ఎంత హద్దు వుండాలో అంత.) రీజన్‌ను మాత్రమే నమ్మి వ్యవహరించేవాడు కాదు." (పుట -252)

రీజనింగుతో సాధించలేని విషయాలున్నాయనీ, అది మానవునిలో విజ్ఞానం అభివృద్ధి చెందుతున్నకొద్దీ బలమై సందేహాల్ని యెక్కువ చేస్తోంది అని విశ్వసిస్తాడు.

"రీజనింగుతో సాధించలేని విషయాలకి యీ రీజనింగ్ *apply* చేసి, ఏమీలేదనే తప్పుడు విశ్వాసపు శూన్యత్వంవల్లనే ఈకాలంలో ఇంత అశాంతి పుడుతోంది గావును" (పుట 388)

అని అశాంతికి కారణాలు తనలోతాను అన్వేషించుకుంటాడు.

విశ్వాసాల్నీ, విలువల్నీ ప్రశ్నించి వాటిని చీల్చుకుని అన్వేషించే తన నిర్నిద్ర తపనను గురించి ప్రస్తావిస్తూ యిట్లా అంటాడు:

"ఉపనిషత్కారులు ఈ దృశ్య ప్రపంచాన్ని అంగీకరించక యుగాలు చీల్చి చూసిన యత్నపు బలిమి, ఈనాటి సయింటిస్టులు న్యూటన్ డార్విన్ విలువల్ని ధిక్కరించి, వొప్పుకున్న *physical laws*ని ఛేదించి, అబద్ధమని నిరాకరించి చేసే కొత్త అన్వేషణ అవన్నీ నిరర్థకాలు అబద్ధాలైతే నాయత్నమూ అంతే నిరంతరం మానవజాతిని నిలవనీక, నిద్రపోనీక వెతికించే ప్రోద్బలమే నారక్తంలోనూ పలుకుతోంది. టాగూరు గీతాల్లోని అవతలి వొడ్డు పిలుపే నన్నూ ఆరాటపెడుతోంది" (పుట 259)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆలోచించడంలో పాత పద్ధతుల్ని అలవాట్లని చీల్చుకుని, తోవలేని చీకట్లో తడుముకుంటూ నడవడంలో బాధ, భయం వున్నాయని, యేనాటికి దొరికిన కాంతిని ఆ నాటికి అనుష్ఠిస్తూ వొచ్చే వాడిని భరించలేక అందరూ వొదిలి వెళ్ళుతారనీ, అతని జీవితమే అగ్నికి ఆహుతి అవుతుందనీ చలం భావిస్తాడు.

స్వేచ్ఛతో కూడిన అన్వేషణ మానవజాతి లక్షణమనీ, యెక్కడా నిలవని నిరంతర నిర్నిద్ర ప్రయత్నం మన దేశాల్లో, సంఘాల్లో, మనుషుల్లో గమనింప వచ్చునీ చలం భావన. చలం దృష్టిలో :

> ''దేనికో వెతుకుతోంది ఈ హ్యూమానిటీ- ఏఅందానికో. కాంతికో ఎక్కడా కనపడని జ్ఞానానికో. సర్వసామాన్యులయత్నాల, కలల ఫలితంగా యుగానికి ఏ కొద్ది మందిలోనో వికసిస్తుంది గొప్ప అందం, ఆదర్శం. వాళ్ళలోకానికి మార్గదర్శకులౌతారు! చెట్టు కలల ఫలితంగా పువ్వులు పూసినట్లు. వాళ్ళని అప్పటికి ద్వేషించినా ప్రపంచం వాళ్ళ అడుగుల్లో ముందుకి సాగుతుంది.''
> (పుట : 304)

మరణానంతరం జీవితాన్ని గురించి చలం తర్కిస్తూ ద్వైత మతాలవాళ్ళు, వైష్ణవులు, మహమ్మదీయులు, క్రిష్టియనులు, బ్రహ్మసమాజం వాళ్ళు చావు తరువాత ఈశ్వరుడి సమక్షంలో ఆనందంగా బ్రతుకుతామని నమ్మడాన్ని పేర్కొంటాడు:

> ''మిగులుతామంటారే! ఏమిటి మిగిలేది? 'నేను' అనేది తక్కిన వాటికన్న భిన్నంగా కావడంచేతనే నిలిచి వుంది. ఒకే ఆనందాన్ని ఒకే విధంగా అనుభవించేందుకు అందరూ భేదం లేకుండా ఒకే విధంగా కావాలి. భేదమే లేకపోతే యీ 'నేను' లన్ని యేకత్వాన్ని పొందితే అద్వైతం అయింది'' (పుట : 388)

అని 'నేను' అనే గుర్తింపు భేదం లేకపోయిన తరువాత యే శూన్యమైతే యేమిటి! శక్తిగా మిగిలి వుండే యేమిటి! అన్న భావాన్ని వెలిబుచ్చుతాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మనం స్వయంగా అనుభవించి తెలుసుకున్నవీ, మనం స్వయంగా అనుభవించక పోయినా యితరులు అనుభవించామంటే మనం నమ్మగలవీ, నమ్మీ, నమ్మక పూరకే అలా వొదిలేసి వుంచుకున్నవీ మన జ్ఞాన విధాలని అంటాడు.

లోకంలో వున్న శక్తులన్నిటిలోనూ మనశ్శక్తి గొప్పదనీ, మనశ్శక్తిని వృద్ధి చేసేందుకే యీ దేశంలో ధ్యానమార్గాన్ని సాధనంగా చూపుతున్నారనీ భావిస్తాడు. విజ్ఞానాధిక్యతను పొందిన ప్రస్తుత యూరోపు మనశ్శాస్త్రాలు యేకాగ్రతను బోధిస్తున్నాయనీ, వాళ్ళు ఆ యేకాగ్రతే చివరి ఆధ్యాత్మిక స్థితికి మార్గమని అన్నారనీ చలం పేర్కొంటాడు.

చలం భౌతిక శక్తికి, చిత్‌శక్తికి* తేడా లేదనిభావించడం కనిపిస్తుంది.

"వేదాంతంతో సయన్సుకి యెక్కడ తగాదా వొస్తుందంటే,
వేదాంతంలోని చిత్తుగాక, లోకం రూపాన్ని తీసుకోని చిత్తువుందనీ.
అదే అంత్య పరిణామావస్థలో వుందనీ, అందే పరిపూర్ణమైనదనీ,
దాన్ని సాధించి తెచ్చుకోడమే మానవుడి పరమావధి అనీ, దాన్ని
వొప్పుకోడానికి సయన్సుకి ఆధారాలు లేవు" (పుట : 348)

అని చలం అంటున్నప్పుడు వేదాంతానికీ, సైన్సుకు మధ్య వైరుధ్యముందని భావం.

"లెక్కల ప్రకారం *experiments* ప్రకారం ప్రపంచమంతా ఉత్తశక్తి ఐనా, అని మనసు *reason out* చేసుకున్నా, ఆ నమ్మకం ప్రకారం ప్రవర్తించదు మనసు. ఇవన్నీ నిజంగా ఉన్నాయనే అంటుంది. తనక యీ మనసు అనే పొరని తొలగించి

---

*చలం సత్‌శక్తి అనడానికి బదులు చిత్‌శక్తి అన్నాడని అనుకోవాలి. యెందుకంటే సత్ అంటే 'పరమ అస్తిత్వం' (*existence absolute*) అని, చిత్ అంటే పరమ జ్ఞానం (*knowledge absolute*) అని.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చూస్తేనే గాని అసలు నిజం గ్రహించలేము. అంటే ఆ నిజాన్ని పూర్తిగా అనుభవంలోకి తెచ్చుకోలేము" (పుట : 487)

అని చలం ఆలోచించడంలో పదార్థాన్నీ చైతన్యాన్నీ వేరుచేసి చూసే భావవాద ధోరణి కనిపిస్తుంది.

"ఇదంతా పైన మాయ ఐనా దీన్ని కల్పించే ఒక పదార్థమో శక్తో వుందా లేదా? ప్రతివారూ వుందని వొప్పుకుంటారు. సయింటిస్టు దాన్ని అణుశక్తి అంటాడు. వేదాంతి ఈశ్వరుడంటాడు. విద్యుచ్ఛక్తి అని ఒకరూ, గొప్ప చిత్తు (*consciousness*) అని యింకొకరూ అంటారు" (పుట : 491)

అని చలం అణుశక్తి స్థానంలో ఈశ్వర భావానికి చోటిచ్చి, ఆధ్యాత్మిక అన్వేషణ ఫలితాన్నీ, నేటి శాస్త్ర విజ్ఞాన ఫలితాన్నీ కలగలిపే ప్రయత్నం చేయడం కనిపిస్తుంది.

"ప్రస్తుతం ఫిజిక్సు - ఈ కనపడే ప్రపంచాన్నీ పరమాణువులనీ వాటికి భౌతికంగా స్వరూపం లేదనీ (*matter*) కాదనీ, విద్యుచ్ఛక్తి వంటి శక్తి అనీ అంటోంది. అంటే యీ ప్రపంచంలో యివేమీ లేవు. కొండలు, సముద్రాలు, మనుషులు అన్నీ ఒకే ఒక శక్తి. ఆ శక్తికి చిత్తును అంటే జ్ఞానాన్ని (*consciousness*)ని ఇచ్చామా, ఫలితంగా అది ఈశ్వరుడయిపోతుంది" (పుట : 489)

అనడంలోనూ ఆ ప్రయత్నమే కనిపిస్తుంది. నవీన విజ్ఞాన యుగంలో మతం శాస్త్రజ్ఞానం ఆసరాతో నిలదొక్కుకోవాలని చేసే ప్రయత్నం యిది. కనబడే ప్రపంచాన్ని పరిశీలించడానికి, నిరూపణ సాధ్యమయ్యే శాస్త్రవిజ్ఞాన పద్ధతివుంది. ఈశ్వర విశ్వాసానికి అటువంటిపద్ధతి మృగ్యం. చలం ఉందని భ్రమపడ్డారు.

శంకరాచార్యుడి కాలం నుంచి వేదాంతం తప్పు మార్గం పట్టిందని చలం దృష్టి:

"శంకరాచార్యుడు వేదాలూ ఉపనిషత్తులూ ఆధ్యాత్మికానుభవంలో యే ఆనందం వొస్తుందని *positive*గా ఘోషిస్తున్నాయో ఆ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

> ఆనందం సంగతి చాలా వెనక్కి నెట్టి పుత్ర *negative side* వైరాగ్యం, అన్ని సుఖాలు, కామాలూ వొదులుకోవలసిన అవసరం మీదే వొత్తి వొత్తి బోధించాడు" (పుట : 342)

దానివల్లనే సంసారం దుఃఖసాగరం కావడం, కామినీ కాంచనాలకు విరోధం కావడం మొదలైన విపరీతాలు ప్రబలాయి అని చలం అంటాడు.

> "శంకరాచార్యులు చెప్పే దాంట్లో నిజం లేకపోలేదు. దుర్మార్గమల్లా అతని *emphasis*'' (పుట : 342)

లో అంటూ చలం వారు చెప్పే ఆధ్యాత్మిక సాధనలో అంత గొప్ప ఆనందం వుంటే వేరే వైరాగ్యం బోధించనవసరం లేదని భావిస్తాడు. యిక్కడే చలం తాత్విక భావాలకు మూలమైన ప్రధానాంశం వుంది. చలం ఆధ్యాత్మికానుభవంలో కోరింది కూడా వైరాగ్యం కాదు ఆనందమే; సుఖమే. అందుకే ఆధ్యాత్మిక విద్య అన్నిటికన్నా గొప్ప సుఖమిస్తే అది చాలా వాంఛనీయమని చలం అంటాడు:

> "లోకం యివ్వగల ఉన్నత సౌఖ్యాన్ని, ధనాన్ని, శృంగారాన్ని, పదవుల్ని అన్నిటినీ అనుభవించి అంతు కనుక్కున్న వాళ్ళు ఆధ్యాత్మికానుభవంతో యేదీ ఏమూలా తులతూగదంటున్నారు, చాలా ఘంటాపథంగా. మరి వాళ్ళన్నా మోసపోవాలి. మననన్నా మోసం చెయ్యాలి" (పుట : 343)

ఆధ్యాత్మిక విద్యకు మార్గాలూ మెట్లూ అన్నీ మనదేశంలో రాసి వుంచారనీ, కాని దాని చుట్టూ వైరాగ్యాలూ, మతాలూ, పూజలూ, మూఢత్వాలూ, శుశ్రూషలూ అల్లుకున్నాయనీ, వాటితోబాటు దేవుడూ, నీతీ, పరలోకాలూ, ఆత్మలూ మొదలైన విశ్వాసాలూ కలిగాయనీ, వీటినన్నిటినీ తొలగించి ఆధ్యాత్మిక విద్య సాధనకు ఆలయాలు స్థాపించి నేర్చుకోవడానికి వీలుని కల్పించాలనీ చలం వాంఛ.

> "చాలావరకు ఆధ్యాత్మిక విద్య అంటే *subconscious* ని తరచడం లాగ తోస్తుంది. *psycho - analysis* వెళ్ళిన కొద్ది దూరాన్ని పట్టి పరిశీలిస్తే, యీ ఆధ్యాత్మిక విద్యవల్ల కలుగుతా యని మౌనులూ, ఋషులూ చెప్పే ఆనందాలూ, మహిమలూ యేమాత్రమూ అతిశయోక్తులు కావనిపిస్తుంది" (పుట : 344)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అని చలం ఆధ్యాత్మిక విద్యవల్ల లభించే ఆనందానికి సమర్థనలూ మన స్తత్వ శాస్త్రం నుంచీ యివ్వడానికి ప్రయత్నం చేస్తాడు.

ఆధ్యాత్మిక ఆనందాన్ని గురించి మార్మికులు చేసిన వర్ణనలన్నీ చలాన్ని ఆకర్షించడం కనిపిస్తుంది.

> "కబీర్ ఆనందంలోని అమృతం సంగతి మాట్లాడుతో వుంటే, శృంగారంలోంచి నాకు వొచ్చే ఆనందం కన్న నిశ్చయంతో అనుభవంతో పట్టలేక, అణచుకోలేక విరగబడి పాడుతున్నట్టుంటుంది. నా శృంగారపు పొంగూ, నేను పలికించే గొప్ప అనుభవమూ ఆ విలువలు లేని మనుషులకీ, నపుంసకులకీ పుత్త దూరపు పేలాపనలాగే వుంటుంది గావును! నాకు ఆ అనుభవంలో అంత సత్యం, నిశ్చయం కనపడుతుంది. కాని కబీరు పొందిన అమృతాన్ని చవి చూచే విద్యోఅర్హతో ఎట్లా సంపాయించడం?" (పుట : 349)

అని చలం ఆనంద పిపాసిగా ఆధ్యాత్మికానందం వేపు అర్రులు చాచడం కనిపిస్తుంది.

> "కాని కబీర్ అమృతానుభవం, టాగూరు భక్తి ప్రణయం, భగవాన్ యేకత్వభావం అబద్ధం కావన్నంత మాత్రాన తక్కిన భక్తి చాదస్తం, కర్మలో నమ్మకం, పూజలూ, వ్రతాలూ, దేవుడూ నరకం, ఇతర లోకాలూ, పురాణాలూ నిజమని అంగీకరించ వలసిన అవసరం యేమాత్రమూ లేదు'' (పుట : 360)

అంటూ కబీర్ అమృతానుభవం, టాగూరు భక్తి ప్రణయం, భగవాన్ అద్వైత భావం అన్నీ నిజాలనీ చలం వాటిపట్ల విశ్వాసాన్ని ప్రకటిస్తాడు.

తన నిరంతర ప్రశ్నా మనస్తత్వాన్ని, అన్వేషణా తత్వాన్ని గురించి ప్రస్తావిస్తూ చలం

> "ఎందుకా? నాది అట్లాంటి మనసు. ఎప్పుడూ ప్రశ్నిస్తుంది, ఎన్ని తిట్లు తిన్నా, ఎన్ని యిబ్బందులు వొచ్చినా, ఎంతమంది పాడు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

> మాటలన్నా యింకా అర్థరాత్రులు యిట్లా యోచిస్తుంది. ఏదో విశ్వాసం, ఇతరుల మనసుల్ని యోచించేట్టు చేసి, జీవితమార్గం మీద కాంతిని పడేస్తానని ఆధారంలేని నమ్మకం. పట్టు విడవక యింకా వెతుకుతున్నానని నాకు గర్వం" (పుట 362)

అని తన్ను తాను సమర్థించుకుంటాడు. మానవుడు యెప్పుడూ వొకచోట ఆగదనీ మనిషికి తనకు సౌఖ్యాన్నిస్తున్న పరిస్థితి గురించిన నిజాన్నిగానీ, నీతినిగానీ సందేహించడం చాలా బాధాకరమనీ పేర్కొంటూ

> "ఈ ప్రశ్నించడం అనవసరమని, మూర్ఖమని, బలహీనమని, చౌర్యమనీ అన్నవాళ్లు తమ అభివృద్ధిని అక్కడితో బలవంతంగా ఆపుకుంటున్నారు" (పుట 498)

అంటాడు.

> "సత్యం? సత్యం ఏమిటి? ఎక్కడ వుంది? అన్నది అనాదిగా వొస్తున్న ప్రశ్న. ఈ ప్రశ్నని పట్టుకుని జీవితాన్ని తరిస్తే అంతరాంతరాలుగా సత్యం కనపడ్డట్టు వుంది, ఒక 'లేయర్' నించి ఒక ప్లేన్‌నించి ఇంకొక ప్లేన్‌కి దూరంగా వెడుతుంది. ఏదో ఒక మాయలో ఒక అబద్ధంలో ఇదే సత్యమని ఆగవలసిందే గాని అది ఎన్నటికీ దొరకదు" (పుట 431)

అని చలం పేర్కొంటాడు. మనసు మనసుకూ భేదం వుందనీ, అది క్షణ క్షణానికి మారుతూ వుంటుందనీ మనసు లేనిది సత్యంలేదనీ భావిస్తాడు. మనసు స్వభావమే కల్పన కాబట్టి సత్యం యెట్లా దొరుకుతుంది? అని ప్రశ్నిస్తాడు. చివరికి వాస్తవం అన్నది దాన్ని చూసేవారి మనసుల్లో వుందని చలం స్వీకరించడం గమనించవచ్చు. మనసులేకుండా చూస్తేనేగాని సత్యం తెలీదు అంటే మనసుని తసేస్తే తెలుసుకునే సాధనం మరేది లేదని, అప్పుడు తెలుసుకునేది యేది? తెలుసుకొనేందుకు యేముంది? అనే సమస్య వొస్తుందని చలం భావన.

> "పైగా మనసు మృత్యువుతోనో ఎట్లానో పోయిననాడు పోవాలి గాని దాన్ని తీసేసుకోడ మెట్లా?" (పుట 497)

అన్న సందేహాన్ని చలం వ్యక్తంచేస్తాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"సత్యాన్ని అన్వేషించే గుణం మనిషి మనసుని విడవదు. కనక మనసు అనేది పని చేస్తున్నంతసేపు ఏనిజాన్నీ అసంపూర్ణంగా తప్ప తెలుసుకోలేదనీ, ఇతరుల మనసులోని నిజాన్ని గుర్తించి విశాలత్వాన్ని సంపాయించడమే అవధి అనీ తెలుసుకోగలిగితే చాలునేమో !" (పుట 516)

అని చలం భావిస్తూ

"మనకి సంపూర్ణమైన సత్యస్వరూపం తెలీదు గనక 'ఏది సత్యం, ఏది నిత్యం' అని అడుగుతో కూచోనక్కరలేదు. ఏనాటికి మనకి నిజమని నిశ్చయంగా తోస్తుందో ఆనాటికి అది నిజం" (పుట 516)

అనే నిర్ణయానికి రావడం కనిపిస్తుంది. చలం తన నిజజీవితంలో కూడా యీ నిర్ణయాన్నే అనుష్ఠించాడు.

"మనసు ఎట్లా మారితే లోకం అట్లా మారుతుంది. మనిషికి, దూడకి, దోమకి, కోడికి, చేపకి, సముద్రం అడుగున ఆక్టొపస్ అన్నిటికీ అన్ని విధాలుగా కనపడుతుంది లోకం. మనసు ఏమంటే అదేనంటుంది లోకం తాను" (పుట 537)

అని చలం మనసుకు సంపూర్ణమైన ప్రతిపత్తిని, భావవాదులు చైతన్యానికి యిచ్చే స్వయం ప్రతిపత్తిని యిస్తాడు.

ఏదో అందని ప్రయత్నంలో కాలం గడపడంకన్నా తన జీవితానికి యేమీ మిగలలేదనీ, మామూలు యత్నాలతో, తృప్తితో, ఆశలతో బతకలేని తనకు, యేమీలేని యేమీ చాతగాని తనకు చివరికి యీ ఆధ్యాత్మిక యత్నంతప్ప మరేదీ కనిపించలేదని సమాధాన పడతాడు.

"ఈ ఆధ్యాత్మిక యత్నం మూర్ఖంగానీ, అర్థంలేనిదికానీ, వ్యర్థం కానీ దీనికన్న యీనాడు గతిలేదు. అంతేకాదు నేను అనుభవించిన కొంచెంవల్లనూ అంతకన్న ఆనందమూ, శాంతీ యీ జీవితంలో యింక ఎక్కడా దొరకదనికూడా తోచి. ఎంతవరకు యీ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

> మార్గాన వెళ్ళకలిగినా సరే, మార్గంలో ప్రతి అడుగూ శ్రమ అయినా మధురం.
>
> తన శక్తి అంతతో ప్రయత్నించి తప్పకుండా ప్రత్యుత్తరం దొరుకుతుందనీ, భగవాన్ వాగ్దత్తం ఎన్నటికీ వ్యర్థంకాదనీ విశ్వాసం" (పుట 55!)

అంటూ చలం భగవాన్ రమణ మహర్షిపై భారం వేస్తాడు. చలం రమణప్రపత్తి యోగం యిది.

ఈశ్వరునినుంచి విడిపడి, వేరే వ్యక్తిత్వం రూపొందినప్పటినుంచి ఆత్మ తనకు తెలీకుండానే విరహంలో వుంటుందనీ, తన స్వస్థితిని అందుకోవాలని తపనపడుతూ వుంటుందనీ చలం వివరిస్తాడు. ఆత్మ ఈశ్వరునీ చేరడానికి అహంకారం కట్టుకున్న గోడలు అడ్డుగా నిలుస్తాయనీ, వాటిని ఈశ్వర కరుణ పడగొడుతూ వుంటుందని గురువు సహాయంతోనో, స్వయంగానో మనిషి తెలుసుకుని పరమాత్మ అయిన ఈశ్వరునిలో లీనం కావడానికి చేసే ప్రయత్నమే ఆధ్యాత్మిక సాధనఅనీ చలం అంటాడు. యిక్కడ అద్వైతచ్ఛాయలు చలంలో మనకు కనిపిస్తాయి.

రమణమహర్షి వేదాంతానికి చలం దగ్గర కావడానికీ, ఆధ్యాత్మిక సాధనలోకి ప్రవేశించడానికీ దారితీసిన పరిస్థితులనూ, తన పరిస్థితినీ 'మ్యూజింగ్స్'లో చలం వివరించాడు :

> "సౌఖ్యానికి మూడేదోవలు కనపడుతున్నాయి. మొదటిది - ఏదో అర్థంలేని ఓ జీవితంలోకి పుట్టాము. కొంతకాలానికి చస్తాము. ఇంక యే ఆలోచనా లేకుండా వీలయినంతవరకు చిక్కులూ, కష్టాలూ తప్పుకుంటో, చాతనయిన సౌఖ్యాలు అమర్చుకో. చివరికి నాకు ఆ వేదాంతమే నిశ్చయమయింది చాలా యేళ్ళ కిందటే. జీవితం అదృష్టవంతమై వుంటే, అందే బయట పరిస్థితులు కలిసివొస్తే, అట్లానే బతకగలిగే వాణ్ణనుకుంటాను. కాని లోపలి వ్యధ, బయట వ్యధ శరీరానికీ, మనసుకీ నిన్న సాయంత్రం బిగ్గిరగా యేడవాలన్నంత వ్యధ. కారణం? ఏమీ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కనపడదు. జీవితంలో సాయంత్రాలకు సాయంత్రాలు, రాత్రులకు రాత్రులు యిట్లా గడిపాను, నామనసుని నేను భరించలేక, రెండోది జీవితాన్ని మండించే ఇంకా ఉత్సాహంలో యత్నంలో ఐక్యమై పోవడం. స్నేహాలు, ప్రేమలు, ఉద్యమాలు, సేవ వీటిల్లో వేటిల్లోనూ చొరవా, విశ్వాసమూ లేకపోయినాయి నాకు. ప్రేమలకి దేనికీ నిలవలేకపోయినాను, నా స్వభావం వల్లనేమో !

మిగిలింది భగవాన్ అన్న సందేహం. ఏం సందేహాలుంటేనేం, అదొక్కటే మిగిలింది. నాకే భగవాన్ దొరక్కుండా వుంటే, ఈనాటికి మంచి సినిక్‌ని అయ్యేవాణ్ణి. ఏ ఆశా వుండేది కాదు. అదో యత్నం మిణుకు మిణుకుమంటో మిగిలింది యీనాటికి. దానిమీద ఆశకూడా పోతుందా? పోయేట్టు లేదు. క్రమంగా స్థిర మౌతున్నట్లుంది అబద్ధమైతేనేం? తక్కిన యీ అబద్ధాలన్నిటి కన్న తక్కువ అబద్ధం అది" (పుట : 547)

అని చలం అనడంలో చివరికి రమణమహర్షి ఆశ్రయం అతనికి అనివార్యం యెలా అయిందో వ్యక్తమవుతుంది.

రమణమహర్షిలోని ఆకర్షణ, గొప్పతనం గురించి ప్రస్తావిస్తూ చలం యిట్లా అంటాడు :

"మనసుని నాశనం చేసుకుని మేలుకున్న నిద్రలోకి వెళ్ళామనే భగవాన్‌వంటి వారిని చూస్తే మానవాతీతమైన గొప్పతనం కనపడుతుంది. పెద్ద తేజస్సు, మనం వారిని విడవలేక ఆకర్షణలో పడిపోవడం, సర్వశక్తిత్వం- కళా, ప్రేమా, జ్ఞానం, కాంతీ, సౌందర్యం అన్నీ వారిలో కేంద్రీకరించాయా ? అనిపిస్తుంది" (పుట : 539)

"నాకు కారణం తెలీకండానే భగవాన్‌కి కట్టుపడ్డాను. కాని ఈ కొత్త కాంతి నన్ను వారి వేదాంతానికి దగ్గర చేసింది. అది అర్థమయ్యేందుకు దారి సద్దింది" (పుట 555)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అంటూ చలం తాను అందుకున్న సత్యాన్ని గురించి ప్రస్తావనలో

"ఒకటే సత్యం వుంది. ఆ సత్యమనే తెరమీదనే ఈ లోకం వున్నదనే భ్రాంతిని కల్పించుకుంటోంది మనసు. అదే ఆధారం ఇంకో ఆధారం లేదు.

అందుకే ఈలోకానికి చివరి సత్యం సయన్టిస్టుకి కనపడలేదు. ఫిలాసఫర్‌కీ కనపడలేదు," (పుట 555)

అని అనడంలో హిందూ సాధకులధోరణి వ్యక్త మవుతుంది.

చలం ప్రధానంగా వ్యష్టివాది. వ్యక్తి కేంద్ర వాదం అతని జీవితంలోనూ రచనల్లోనూ మనకు కనిపిస్తుంది.

"లోపల్నించి మార్పు రావాలి. ఒక్క వ్యక్తిలో జరిగే నిజమైన మార్పు సంఘంలో కాలక్రమేపి జరిగే మార్పుకన్న చాలా విలువైనదని నావుద్దేశ్యం" (పుట 258)

అనడంలోనూ

"ప్రపంచం మొత్తం మీద శాంతిని తీసురావడమనేది అతికష్టమైన ప్రయత్నం. అయినా, ప్రతి వ్యక్తిలో శాంతిని తీసుకురావడమనే ప్రయత్నంకన్న అది సులభం. ఏ శాంతిని ప్రపంచానికి తీసుకుని వొచ్చినా, వ్యక్తి మారంది ఆ శాంతి నిలవదు" (పుట 525)

అనడంలోనూ చలం వ్యష్టి వాద దృష్టే బలంగా కనిపిస్తుంది. యీ వ్యష్టివాద దృక్పథంతోనే చలం తాత్విక చర్చలూ, వ్యాఖ్యలూ సాగాయి. వాటి పరమావధి సుఖ పారమ్య సాధన. ఆ సాధన వొక దశలో భౌతికమూ, మరొక దశలో ఆధి భౌతికమూ. యీ ఆధి భౌతికదశ 'మ్యూజింగ్స్'లో ప్రాధాన్యం వహించింది.

సత్య దర్శనానికి చలం అవలంబించిన తాత్విక విచారంలో హేతుపూర్వక విధానం (*rational method*), అనుభవాత్మక పద్ధతీ (*empirical method*), అంతః ప్రవృత్తి విధానం (*intuitive method*), అతీంద్రియ విధానం (*transcendental method*) కలగా పులగంగా కన్పిస్తాయి. అందు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వల్లనే చలానికి వొక నిశ్చితమైన, నిస్సంశయ తాత్విక పునాది లేదనడం. తాత్విక పునాది లేదన్నంతమాత్రాన చలంలో తాత్విక సమాలోచన మృగ్యమని అర్థం కాదు.

విద్య

చలం వుపాధ్యాయుడుగా, స్కూళ్ళ యిన్‌స్పెక్టర్‌గా చాలాయేళ్ళు పనిచేయడం వల్ల విద్యావిధానంలోని లోపాలు అనుభవ పూర్వకంగా గ్రహించాడు. 'మ్యూజింగ్స్' పరీక్షహాల్లో విద్యార్థులకు కావలి కాయడం గురించి చలం ఆలోచనల్తో ప్రారంభమవుతుంది.

విద్యార్థులు పరీక్షలు రాస్తుండే కావలి కూర్చోవడంలో వున్న నైతిక నీచత్వాన్ని గురించి ప్రస్తావిస్తూ చలంయిట్లా అంటాడు :

> "ఈ పరీక్ష కాయితాలకి మార్కులు వెయ్యడం యెక్కువ బాధో, లేక వీళ్ళు వ్రాస్తో వుండగా కావలి కాయడం ఎక్కువ బాధో నిర్ణయించుకోలేకండా వున్నాను. ఈ కావలి కాయడంలోని యీ అనుమానంలో నైతిక నీచత్వం స్ఫురిస్తుంది." (పుట 14)
> ''మలేరియా, క్షయ, దారిద్ర్యం, కుష్టు కల్పించిన శక్తులే మానవ జాతికి యీ విద్యా విధానాన్నీ వివాహ సంస్కారాన్నీ కటాక్షించి నాయి." (పుట 177)

యీ రకంగా చలం భావించడంలో విద్యా విధానంపై చలానికున్న యేహ్యాభావం వ్యక్త మవుతుంది. విద్య వలన మానవ జీవనంలో కలిగిన అనర్థాన్ని వివరిస్తూ

> "యీ లోకాన్నే అర్థం చేసుకొని, జీవితాన్ని సమన్వయం చేసుకొని జ్ఞాన తృష్ణని సంతుష్టి పరచుకోడానికి సహాయపడవలసిన విద్య, విద్యావంతుల్ని యేసామరస్యమూ లేక సంఘంతో, భార్యలతో, సృష్టితో, తమ వాంఛలతో మెలిగే విధం తెలియక నశించే వారినిగా చేసింది" (పుట 178)

అని చలం తీవ్రంగా అభిశంసిస్తాడు. దీనినిబట్టి విద్యావిధానంలోని లోపాలు అంత దుర్భరమైన ప్రభావం కల్పిస్తోన్నాయా అని అనుమానం కలుగుతుంది. చలానికి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పిల్లలపై వున్న ప్రేమ, ఆయన కాల్పనికత యిందుకు ప్రధాన కారణాలుగా చెప్పుకోవచ్చు. బళ్ళలో, నేర్చుకునే చదువుల్లో పిల్లలు పడే యాతనను వర్ణిస్తూ

> "ఈ బళ్లు, ఆ చీకటి, మురికి, దుమ్ము, ఆ టీచర్లు, బెత్తాలు ఆ పాఠాలు, వాచకాలు, ఆ సన్నని బల్లలు, ఆవాసనలు - ఆ శుష్క పాఠక్రమాలూ - ఎన్నటికి విముక్తి!" (పుట 179)

అని చలం ఆవేదనను ప్రకటిస్తాడు. తన శైలిని పొగిడే వాళ్ళను వుద్దేశించి

> "*Style* ఏమి *Style*! నా మొహం *style*! మిమ్మల్ని కదలించింది నా మాటలు కావు, నా మాటలలోని వాస్తవత. పసిపిల్లల పిచ్చి చూపులు నా హృదయంలో పుట్టించిన బాధ - లక్షల కొలదీ దిక్కుమాలిన పిల్లలు దరిద్రపు బళ్లలో దినదినము, గంట గంటా పడుతున్న దిక్కుమాలిన నోరులేని వేదన" (పుట 180)

అనడంలో చలాన్ని పిల్లలపై విధింపబడిన నియత విద్యలోని దుర్భరత్వం, లోపాలూ యెంతగా కదిల్చాయో వ్యక్తమవుతుంది.

> "శాంతిలో నిద్రపోయ్యే ప్రజల్ని - విద్య పేర, స్వేచ్ఛ పేర, మతం పేర జ్ఞానం పేర అభివృద్ధిలోకి, అశాంతిలోకి లాగడం ఘోర కార్య మనిపిస్తుంది" (పుట 282,

అంటూ

> "అశాంతి వాళ్ళలో వుదయించినప్పుడు తోవచూపడం, బాగా కళ్ళుతెరవడం చెయ్యడమే దయాపరుల ధర్మం. పిల్లల విద్యలో ఇది ముఖ్యమైన విషయం. కాని ఎవరూ గమనించనిది ఇది. ఇదే పెద్దవారి యెడలా వర్తిస్తుంది" (పుట 288)

అనడంలో వాత్తిడికి, అధికారానికి గురిచేసి ప్రజలకు, ముఖ్యం పిల్లలకు జ్ఞానాన్ని ఇవ్వాలనుకోవడం,యివ్వడం అవివేకం అనే భావనను వ్యక్తీకరించడంతన్పిస్తుంది.

> "విద్య స్వభావం క్షీణించడానికి చాలా పెద్దకారణం ఉపాధ్యాయులు. ఉపాధ్యాయులకి యిచ్చే జీతాలకి కుక్కలు కూడా పని చెయ్యవు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కాకులు కూడా బతకలేవు. అందుకని యింక దేనికి పనికిరాని
నాబోటివాళ్ళు యీ విద్యా శాఖలో చేరుతున్నారు" (పుట 578)

అని విద్యార్థులు సమ్మెలు చేయడానికి కొంత కారణం వుపాధ్యాయుల్లో చేలిక తనమేనని చలం భావిస్తాడు.

పల్లెటూరి పంతుళ్ళు, యెండకూ చలికీ కాపులేని బళ్ళు, వారి గానుగెద్దు బతుకులూ వర్ణిస్తూ

"సాహసంతో దీనినంతా మార్చగల జ్ఞాని పుట్టలేదు యీ
లోకంలో'' (పుట 579)

అని చలం వాపోతాడు. గురువూ శిష్యుల సంబంధం గురించి ప్రస్తావిస్తూ చలం యిట్లా అంటాడు:

"గురువునించి శిష్యులు తాము నేర్చుకునే విద్యపైన ప్రేమ,
అభిమానమూ, ఇంకా తెలుసుకోవాలనే ఆసక్తి, ఇవేగాక
ధైర్యమూ, స్వాభిమానమూ, ఆత్మగౌరవమూ, ఉన్నతమయిన
విలువలూ *characters* సంపాయించాలి'' (పుట 179)

విద్యావిధానం బాగుపడాలంటే రాజకీయాలు పరిశుద్ధం కావాలి అనే మౌలిక అవగాహనతో చలం

''రాజకీయాలతో పెనవేసుకుని వుండడం వల్ల రాజకీయాలూ,
ప్రభుత్వపు *policy* పరిశుద్ధమైతే గాని విద్యా విధానం చక్క-
పడదు'' (పుట 583)

అని భావిస్తాడు. విద్యకూ, రాజ్య స్వభావానికీ మధ్య వుండే సంబంధాన్ని చలం సూచాయగా గుర్తించాడు.

తన వుద్యోగధర్మ నిర్వహణలో తాను అనుభవించే నరకయాతనను గుర్తుకు తెచ్చుకుంటూ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"పరీక్షల్లో నాకు నమ్మకంలేదు. అసలు ఆ చదువుల్లోనే నమ్మకం లేదు. నా సానుభూతి అంతా వాళ్ళతోనే. పెనుభూతం వంటి ఓ *Stupid System* నన్ను దబ్బిచ్చి కొనుక్కుంది. నా హృదయానికి అక్కడ చోటులేదు" (పుట 607)

అని బాధపడడం కనిపిస్తుంది. చలం దృష్టిలో -

"విద్య అంటే ఆనందించే శక్తిని వృద్ధి చెయ్యడం. సౌందర్యాలకి కళ్ళు తెరవడం. బాధల్నించి,కష్టాలనించి తప్పించుకునే నేర్పునివ్వడం,ఇతరుల స్వేచ్ఛల్ని అడ్డగించే స్వార్థపరత్వంనించి, అంతా తనకే కావాలని దాచుకునే కాపీనంనించి, భయాలనించి తప్పించడం." (పుట 188)

తన బాధ యెందుకూ వుపయోగం కాదని, తాను వొక్కడూ యేమీ చెయ్యలేడనీ తన అశక్తతను గుర్తిస్తూ

"నాస్థితిలోనే జవ్హార్‌లాల్ వుంటే, వెంటనే విద్యాధికారుల్ని, ప్రభుత్వపు మంత్రుల్నిచూసి మాట్లాడతారు. ఈవిద్యలో లోపాలపైన వూరూరా ఉపన్యాసా లివ్వడం, పత్రికలకి రాయడం చేస్తారు గావును!"(పుట 611)

అని వూహిస్తాడు చలం.

విద్యార్థులపై అధికారాల్ని చలాయించి; వారిపై విద్యల బరువుల్ని మోపే వారిని వుద్దేశిస్తూ

"పాపం వాళ్ళని బతకనీండి యీ టీచర్లనించి, నరకకూపాలవంటి ఆ చీకటి గదులనించి - బెత్తాన్నుంచి, అర్ధరాత్రి చదువులనించి, ప్రాణాల్ని పిండే పరీక్షలనించి తప్పించండి.

పెద్దపరీక్షలు కాకుండానే, విద్య లేకుండానే మేమూ మానవులమే అనే ఆత్మ గౌరవాన్నివ్వండి" (పుట 612)

అని ప్రాధేయ పూర్వకంగా ఆవేదనతో చలం అనడం కనిపిస్తుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పిల్లలపట్ల చలానికి వున్న అమితమైన ప్రేమవల్ల వారివ్యక్తిత్వ వికాసం స్వేచ్ఛగా సాగాలనీ, స్వచ్ఛమైనవాతావరణంతో స్వతంత్రంగా జరగాలనీ చలం వాంఛించాడు. యీ ప్రయోగాత్మక దృక్పథంవల్లనే చలం యిన్ని ఆలోచనలు చేశాడు. యింత వ్యథను అనుభవించాడు. విద్యా విధానంపైన, దాన్ని నిర్ణయించే తల్లిదండ్రులపైన, అధికారులపైన, రాజ్యంపైన తీవ్ర విమర్శలు చేశాడు.

ఆనందం

చలం అస్థిగతమైన అంశాల్లో ఆనందోపాసన ప్రముఖమైంది. ఆనందోపాసకుడుగానే చలం ఆధ్యాత్మిక పథంలోకి అడుగు పెట్టాడు. ఆనందం గురించి 'మ్యూజింగ్స్'లో చెదురుమదురుగా చలం చర్చించాడు. జీవితం చరమ విలువల్లో ఆనందాన్ని కూడా చలం ప్రతిపాదించడం 'మ్యూజింగ్స్'లో కన్పిస్తుంది.

ఆనంద స్వభావం గూర్చి భావిస్తూ చలం

> "నలుగురిలో స్నేహంలో, ప్రేమలో, ప్రపంచ సంస్కార ప్రయత్నంలో తనని మైమరచి, తానున్నానని మరచిపోవడమే అధికమైన ఆనందం"(పుట 8)

అన్న బెర్ట్రాండ్ రస్సెల్ అభిప్రాయాన్ని ఖండిస్తూ

> "నాకట్లా అనిపించదు. అది వృత్త గేదెలు నీళ్ళల్లో పడుకునే ఆనందం, కుక్కలు ప్రేమతో కొరుక్కుంటో గంతులేసే ఆనందమనిపిస్తుంది. ఆనందించేప్పుడు ఆనందిస్తున్నాననే జ్ఞానం కలిగి వుండడం అతీతమయిందనుకుంటాను నా అనుభవం వల్ల" (పుట 8)

అంటాడు.

సుఖ దుఃఖాలు నరాల సంచలనంవల్లే కలుగుతున్నాయని, బహిః ప్రపంచం ఆధారం లేకుండానే నరాల సంచలనం కల్పించుకోగల వాడికి యిష్టాను సారం ఆనందం కలుగుతుందని, యోగానందం అనబడే ఆధ్యాత్మిక అనుభవానికి అది కారణం అయి వుంటుందని చలం భావిస్తాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆనందాన్ని జారవిడుచుకుంటున్నామనేబాధ. భావన్రాపజల్లో పెచ్చిందనీ ఆనందించాలనుకుని బీచ్ కి వెళ్ళేవారూ, 'సైగల్నీ', 'కె సి దే'ని విన్నామని చెప్పుకునే వాళ్ళు నిజంగా ఆక్కడ ఆనందాన్ని చూడడం ద్వారా. వినడంద్వారా పొందరంలేదనీ చలం విమర్శిస్తాడు.

స్త్రీ సౌందర్యం తనకిచ్చే ఆనందం సృష్టి సౌందర్యం నుంచి కూడా పొందాలని చలం ఆకాంక్షిస్తూ

> "స్త్రీనించి పొందే ఆనందాన్ని ఆకాశపు నీలత్వం లోంచి, నీళ్ళ చల్లదనంలోంచి, గడ్డిమెత్తదనం లోంచి, పువ్వుల మెరుగులోంచి పొందాలి''(పుట 619)

అనడంలో అతని నిజ జీవితంలోనూ, సృజనలోనూ చోటు చేసుకున్న ఆనందో పాసన స్పష్టంగా గోచరిస్తుంది.

ఆనందమనేది కవికి కల్పించడంలోనే వుంటుందనీ, కల్పనలో వుండే ఆనందమే కవిని ప్రోత్సహించి ధైర్యాన్నిస్తుంది, వోదార్పునిస్తుంది అనీ చలం అంటాడు.

ప్రపంచంలో యెలాంటి పరిస్థితులువొచ్చినా, ప్రజలందరికీ సమత్వం కల్పించినా

> "ఒకటే పదార్థాలని అనుభవం కోసం అందరికీ పంచనీ, యీ *tastes* లో అనుభవ ప్రజ్ఞల్లో భేదాలు తప్పవు" (పుట 283)

అని చలం భావిస్తాడు.

> "పచ్చిగడ్డినీ, మంచుబొట్టునీ, చీమల గుంపునీ, మనిషి నడకనీ, మిణుగురుల వెలుగుగీతల్నీ చూసి అద్భుతమైన ఆనందంలో పడడం ప్రతివారికీ సాతనవుతుందా? రాత్రి ఆకాశం వంక చూసి నిశ్చలత్వం పొందగలగడం ఎట్లా పంచుతారు? Art and enjoyment of art is always exclusive,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లోకంలోని సుందర ప్రతిమలన్నిటినీ రోడ్డు ప్రక్కన వరసగా పాతినా, వాటికి వీపుల్ని రాస్తారు దురద పోవడానికి" (పుట 288)

అంటూ ఆనందానుభవంలో మనిషికి మనిషికీ స్థాయీభేదం వుందని చలం వివరించడానికి ప్రయత్నిస్తాడు.

మనిషికి కావలసింది సుఖం అని సూత్రీకరించి, సుఖంలో కొన్ని దశలున్నాయని, యెక్కడా నిలవక మానవుడు నిర్నిద్రంగా ప్రయత్నిస్తుంటాడని చలం పేర్కొంటాడు:

"ఎప్పుడూ మానవుడికి ఇంకో మానవుడుగాని, ప్రభుత్వంగాని యీ సుఖంలో నువ్వు నిలుచుకో అని బైటనించి బలవంతం చెయ్యలేదు. తన స్వంత సుఖాన్ని తనలోపల్నించి కట్టుకోవాలి మానవుడు. మనం ఏర్పరచిన సుఖపద్ధతి, జంతు ప్రదర్శనశాల జంతువులకిచ్చినంత సుఖాన్నే ఇస్తుంది" (పుట 304)

అని చలం స్వేచ్ఛలేని సుఖంలో మానవుడు నిలవలేడన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తాడు.

జీవించడం అర్పణ కోసం అనేభావం ఆత్మహత్యా హేతువనీ

"ఈనాటి దేశ ప్రజలకైనా సరే ముందు యుగపునాటి వారికైనా సరే విద్యకి, జ్ఞానానికి, ధనానికి, మర్యాదకి, మతానికి, ఈశ్వరుడికి, ఆత్మస్వరూపానికి–దేనికైనా సరే. అర్పణలోంచి కూడా సుఖం కావాలి'' (పుట 287)

అనీ చలం భావించడంలో సుఖం జీవితంలో సాధించుకోవలసిన ప్రధానమైన విలువ అనే దృక్పథం కలిగివున్నట్లు విశదమవుతుంది.

"సుఖమూ, బాధా యీరెండే విలువలు. ఏదయినా సరే, ఏ ప్రశ్నమైనా అన్నీ, అన్నీ విడతీసి చూస్తే చివరికి మిగిలే అసలు విలువలు బాధనించి తప్పించుకోడమూ, సుఖాన్ని అనుభవించడమూ'' (పుట 370)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అని భావిస్తూ ఆనందోపాసకుడుగా చలం దివరికి జీవితానికి సంబంధించిన చరమ విలువగా సుఖాన్ని మాత్రమే పేర్కొంటాడు.

బాహ్యప్రపంచం నుంచి పొందగలిగే ఆనందంకన్నా అంతరంగిక ప్రపంచంలో గొప్ప ఆనందముందని నమ్మి చలం ఆధ్యాత్మిక సాధనకు పూనుకున్నట్టు తెలుస్తుంది.

> "మనిషిలో ఎట్లావుందో, ఎందుకు వుందో అతనిలోపలే గొప్ప ఆనందం వుంది. అతను ఆనందం అనుభవించే నిమిషాల తన లోపలి ఆనందాన్నే పైవస్తువుల సహాయంతో అనుభవిస్తున్నాడు. ఆ ఆనందాన్ని అందుకోగలిగితే అతని జీవితం ప్రతినిమిషం ఆనందమయమై పోతోంది'' (పుట 562)

అని చలం భావించడంలో మనిషి అంతః ప్రపంచంలోనే ఆనందం దాగివుందనే విశ్వాసం కన్పిస్తుంది.

చలం ఆనందోపాసన మొదట శరీరగతమూ, తర్వాత మనోగతమూ.

స్వేచ్ఛ

మనుషులు భోజనంకన్న, సుఖంకన్న స్వేచ్ఛని యెక్కువగా ప్రేమిస్తారని చలం దృష్టి. స్వేచ్ఛలేని కృషిలో మనిషికి ఆనందం వుండదనీ, వుపయోగమూ వుండదనీ దానిని కమ్యూనిస్టులు గుర్తించలేదనీ చలం భావన.

> ''స్వేచ్ఛగల సన్యాసుల్ని, ముష్టివాళ్ళని, వితంతుల్ని, గొడ్లనీ, పిల్లల్ని బలవంతంగా పనిలోపెట్టే కాలం వొచ్చినరోజు తలుచుకుంటే ఎంతబాధ'' (పుట 236)

అని చలం అనడంలో మానవ జీవిత పురోభివృద్ధికి సామూహిక శ్రమలో ఐచ్ఛికంగానో, నిర్బంధంగానో సంఘజీవి అయిన వ్యక్తి పాల్గొనక తప్పదనే విషయం విస్మరించినట్లు తెలుస్తుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తిండికన్న, రక్షణకన్న, అన్నిటికన్న మానవుడు కోరేది స్వేచ్ఛ అనీ, కాని తన శరీరానికీ మనసుకూసుఖాన్ని మరిగి మనిషి పిట్టలకూ, మృగాలకూ వున్న స్వేచ్ఛను పోగొట్టుకున్నాడు అనీ చలం భావిస్తాడు. సామాజిక జీవనం లోని అనివార్యమైన నియమాల్ని నిరసించే తత్వం, పరిణామంలో మృగాలకన్న వున్నతస్థాయిలో సంఘజీవనం గడపడం వల్ల మనిషి పొందుతున్న రక్షణ, ఆనందం, విజ్ఞానం మొదలైన అంశాల విస్మరణ చలంలో మనకు కన్పిస్తాయి. చలం దృష్టిలో

> "దీనికి స్వతంత్రం యిచ్చాం, ఒప్పుకున్నాం, తీసుకో. నువ్వు సరిగా ప్రవర్తించినన్నాళ్లూ యీ స్వతంత్రం వుంటుంది అని యెవరూ అనకుండావుండే స్వతంత్రం ఆదర్శం.
> (పుట 377)"

తనజోలికి యెవరూ రాని, దేనికీ బలవంతంలేని స్వతంత్రంకావాలి అని కోరుకుంటాడు చలం. ప్రభుత్వంలాంటి యే సంస్థాగతమైన అధికారాలకు లొంగని వ్యక్తిగతమైన అరాజకవాద ధోరణికి (*Individual anarchism*) యీ భావన సన్నిహితంగా కనిపిస్తుంది.

సుఖాన్ని పోగొట్టుకుని పొందే స్వేచ్ఛవల్ల వుపయోగమేమిటి? అని చలం ప్రశ్నిస్తాడు.

007380

> ''కాని స్వేచ్ఛలోనే ఏదో శాంతి. బాధలున్నాసరే. బానిసత్వంలోనే ఏదో అశాంతి. బాధలేకపోయినా సరే. (పుట 389)

అని అంటాడు. స్వేచ్ఛకోసం అందుకనే యింత సంఘర్షణ పెనుగులాట జరుగుతోందనీ

> ''ఈ దేహం యీ గుణాలు, యీమృత్యువు అనేదాంట్లోనే గొప్ప ఇరుకు. అందుకనే యీ ఆత్మపడే ఆరాటం స్వేచ్ఛకోసం''
> (పుట 388)

అని వేదాంతపరమైన భావనని వ్యక్తీకరిస్తాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చలం 'మ్యూజింగ్స్'లో కోరినస్వేచ్ఛ హద్దులులేని పరమస్వేచ్ఛ, యే రకం ఆత్మ అయినా ఆరాటపడే స్వేచ్ఛ, దానికొక సామాజిక స్వరూపమూలేదు, స్వభావమూలేదు.

ప్రేమ

చలం 'మ్యూజింగ్స్'లో ప్రేమను గురించి తర్కించాడు. ప్రేమ అనే పదంపైన మనుషులకు చాలా ప్రేమ అంటూ ప్రేమ అంటూనే శారీరకమైన అవధి దాటి చాలామంది యోచించరు అని చలం విమర్శిస్తాడు. తన రచనల్లో -

> ''మోహాన్ని అలవాటుని అతిక్రమించే ప్రేమను గురించి వ్రాయ బోతే అర్థంకాక అర్థంచేసుకోవాలని ప్రయత్నించి వ్యభిచారం, పశుత్వం అని అరుస్తారు'' (పుట 42) అని అంటాడు.

అమలిన శృంగారం అనే భావాన్ని చలం విమర్శిస్తాడు:

> ''ఈ నవీన స్వాతంత్ర్యం, దేశసేవ, సోషలిజం నిప్పులు కక్కే యువకులకి ప్రేమజ్యోతులూ, ప్రేమాగ్నులూ, ప్రేమమూర్ఛలూ పొయ్యే యువకులకి, ప్రేమగీతాలు స్రవించే యువతులకి కూడా: ప్రతిదీ మానసం. అంతా మనోవాంఛ. మనోశూరత్వం, మనో కర్మ వీరత్వం'' (పుట 42)

భౌతికం కాని కేవల మానసిక శృంగారాన్ని చలం నిరసిస్తాడు.

చలం దృష్టిలో

> ''ప్రేమలో విశాలత్వం కాదు, వెరయిటీకాదు, ఇన్టెన్సిటీ ముఖ్యం.'' (పుట 62)

ప్రేమసామ్రాజ్యం తరువాత దానితో తులతూగ గలిగేది ఆత్మ సామ్రాజ్యమేనని చలం భావన.

> ''ఎందుకు బతుకుతున్నావు? అని ప్రశ్నిస్తే
> 'ప్రేమించేందుకు'

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'ప్రేమని వెతుక్కునేందుకు'
అని చెప్పగలగాలి.

'ఏం చేస్తున్నావు?' అంటే
'చివరికి రోజూ సంభోగిస్తున్నాను.
ప్రేమిస్తున్నాను'
అని చెప్పగలిగిన ధీరులు కావాలి ఈ ప్రపంచాన్ని ఉద్ధరించడానికి
అంతకన్న ముఖ్యమయిన దేముంది" (పుట 76)

అని చలం భావించడంలో అతి కాల్పనికవాది మనస్తత్వం వ్యక్తమవుతుంది.

ప్రేమలో స్వార్థముందనీ, తన ఆనందం కోసమే ప్రియుడు ప్రేమిస్తాడనీ, కానీ ఆ ప్రేమవల్ల ప్రేయసిజీవితంకూడా ధన్య మవుతుందనీ చలం భావన. ప్రేమలో స్వేచ్ఛ వుండదనే అంశాన్ని చర్చిస్తూ

"ప్రేమని త్యజించి స్వేచ్ఛని పొందగలరా? స్వేచ్ఛలేకపోతేనేం? అతని ప్రేమ ఏం ప్రేమ! స్త్రీ తన బలహీనత్వంతో, ప్రేమతో, శృంగారంతో చూపే బలవంతం ఏ హృదయమున్నవాడు తప్పించుకోగలడు? స్వతంత్రమైన ప్రేమలో బానిసత్వం ఎక్కడ వుంటుంది?" (పుట 390)

అని ప్రశ్నిస్తాడు. చలం దృష్టిలో

"ప్రేమ అంత ఘాతుకమైన బలవంతం ప్రపంచంలో లేదు."
(పుట 390)

'మ్యూజింగ్స్'లో ప్రేమగురించి చలం సాగించిన ఆలోచనల్లో అతని కాల్పనిక మనస్తత్వం కన్పిస్తుంది. అమలిన శృంగారాన్ని ప్రతిపాదించిన కాల్పనికులకు చలం బద్ధవిరోధి. ప్రేమలో చలం శరీరాన్నీ, మనసునూ గుర్తించాడు. అయితే అందరు కాల్పనికుల్లాగే చలం ప్రేమను వాళ ఆరాధ్య భావనగా గ్రహించాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నీతి

నీతి, ధర్మం మొదలైన సామాజిక నియమాల గురించి చలం 'మ్యూజింగ్స్' చివరలో వొకటి రెండు సందర్భాలలో తర్కించాడు.

> "మృగాలలోనూ నీతులు కాకపోయినా, ఏ జాతికి ఆ జాతికి ధర్మాలున్నాయి. వాటిని మనం *instincts* అనవొచ్చు. మన ధర్మాలూ కొంత వరకు అంతే" (పుట-౬౧౬)

అంటూ మృగాలు ధర్మాలు మీరి ప్రవర్తించవనీ, ప్రశ్నించవనీ, ప్రాణివల్లనే ప్రాణి బ్రతికినా మృగలోకంలో శాంతి వుందనీ చలం భావించడం కన్పిస్తుంది. మనిషి తన జ్ఞానంతో ధర్మాల్ని మార్చుకోగలుగుతున్నాడనీ, మీరగల్గుతున్నాడనీ పేర్కొంటూ

> "ధర్మాన్ని యింకా *clarify* చెయ్యవలసిన *intellect* అతన్ని *confuse* చెయ్యడానికి తోడ్పడుతోంది" (పుట ౬౧౬)

అని చలం అంటాడు.

> "ఇంతకాలం నేను వెతికిందీ, సందేహించిందీ లోకంలోని నీతుల సంగతి. కాలంలో, దేశంలో మనిషి నించి మనిషికి యీ నీతులు మారుతున్నాయే, ఏది నీతి? అని. కాని నా మనసు లోపల నేనే చూసుకుంటే, నాకు యేది నీతో, ఏది ధర్మమో తెలుస్తోనేవుంది." (పుట ౬౧౬)

అని చలం అనడంలో తన మనసుకు తోచింది ధర్మమనీ, నీతి అనీ అది అనుష్ఠానయోగ్యమనీ భావించడం కన్పిస్తుంది. యీ నీతుల్నీ నియమాల్నీ కఠినంగా ఆచరిస్తూ, వాటి వల్ల బాధకి తట్టుకోలేక, వాటి వాస్తవాన్ని ప్రశ్నించినప్పుడు, వాటి వల్ల తనకు యితర్లకు బాధ తప్ప యేం ప్రయోజనం? అని తర్కించినప్పుడు తన నైతికాభివృద్ధి ఆగడమే కాకుండా దిగజారిపోయే దంటూ చలం వివరిస్తాడు. తన జీవితంలో చాలా నియమాలని వొదల్లేకపోవడం వల్లనే, రాజీపడలేక పోవడం వల్లనే లీల లాంటి వ్యక్తుల చేత కూడా ద్వేషింపబడ్డానని, గౌరవింపబడ్డాననీ అభిప్రాయపడతాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నీతిని అనుష్ఠించడంలో మానవుడు తనకు తానే ప్రమాణంగా భావించి సాగాలి అని చలం విశ్వాసం.

> "కాలం వల్ల, దేశం వల్ల నీతులు, ధర్మాలూ యెంత మారినా, ఒక మనిషికీ, ఇంకో మనిషికీ ఈ విషయాల్లో యెంత భేదం కనిపించినా, ఏ నిమిషానికా నిమిషం, ఏ మనిషి కామనిషికి ఏది తనకి ధర్మమో, కర్తవ్యమో స్పష్టంగా తెలుస్తో వుంటుంది. ఆ ప్రకారం అనుష్ఠించడమే మానవుడి విధి" (పుట 617)

అనడంలో అంతరాత్మే నీతికి ప్రమాణం అన్న భావనను చలం వ్యక్తం చేయడం గమనార్హం.

ప్రాణుల భౌతిక పరిణామంలాగే, నైతికంగా కూడా పరిణామం జరుగుతూ వుంటుందనీ, మనిషి తనకు తాను నిజాయితీగా, తన అంతరాత్మ కనుగుణంగా నడచుకుంటే ధీరుడౌతాడని, తన స్వార్థం నుంచి యెంత దూరం కాగలిగితే అంత వున్నతుడవుతాడనీ చలం భావన.

నీతి అన్నది అంతరాత్మకి సంబంధించిన విషయంగా చలం భావిస్తాడు. సామాజిక నీతికి, వైయక్తిక నీతికి వైరుధ్యముంటుందనీ, వాటిని సమన్వయం చేయాల్సిన అవసరం వుందనీ చలం గుర్తించినట్లు కన్పించదు. స్వార్థరహితుడై, అంతరాత్మ ప్రబోధాన్ని అనుసరించి నైతికానైతిక నిర్ణయం తీసుకుని మనుగడ సాగించాలని ఆశించడంలో చలం వ్యష్టి వాదం కన్పిస్తుంది. చలం నీతినీ, ధర్మాన్నీ చారిత్రకంగా పరిశీలించలేదు; వాటి వర్గ స్వభావాలనూ విచారించలేదు.

సౌందర్యం

కాల్పనికుల్లో కనిపించే ప్రధానమైన లక్షణాల్లో సౌందర్యారాధన వొకటి. షెల్లీ, కీట్స్, బైరన్, టాగూర్, కృష్ణశాస్త్రి మొదలైన కాల్పనికుల కవిత్వంలో తలమున్కలైన చలం సౌందర్యాన్ని ఆరాధించాడు. సౌందర్య స్థాయీ భేదాల్ని మ్యూజింగ్స్‌లో వివేచించాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చలం సౌందర్య ప్రపంచంలో స్త్రీ, సుందరమైన జీవితం, సృష్టి సౌందర్యం యిమిడి వున్నాయి. స్త్రీ సౌందర్యం గురించి ప్రస్తావిస్తూ చలం కొందరి స్త్రీల సౌందర్యాలు —

"టాగూర్ వర్ణనలవలె, వుడ్‌హౌస్ చక్కలిగింతలవలె,
మైకెల్ ఆర్లెన్ ఉపమానాలవలె,జపాన్ దేశపు రేడి యోసంగీతంవలె
నరాల్ని అందంతో లాగ బాధిస్తాయి" (పుట 48)

అంటాడు. పురుష హృదయాలను యేలిన స్త్రీలు గొప్ప సౌందర్యవతులుకారనీ, పురుష హృదయందేన్ని ప్రేమిస్తోందో,దేన్ని చూసి మంటనువదలలేని కీటకంలాగా అయిపోతుందో ఆ గుణాన్ని మాత్రమే ప్రదర్శించగలరు అనీ భావిస్తాడు.

"ఏ విధమైన అందమూ లేని జుట్టు, ఏ వుపమానానికీ సరిపోని కళ్ళు, ఏ సన్నదనమూ లేని నడుములూ, ఏ మెరుగూ లేని రంగు ఏదో రహస్యమైన ఆకర్షణవల్ల ఏ నడకో, ఏ మాట మాధుర్యమో, ఏ కామ విస్ఫురణో రసికుల్ని దాసుల్ని చేసుకుంటాయి"
(పుట 48)

అని యే పోలికలకూ వుపమానాలకూ అందని యీ స్వభావం ఆత్మకు సంబం ధించినదనే భావనను వ్యక్తం చేయడం కనిపిస్తుంది.

సౌందర్యభావం ప్రజలలో చచ్చిందనీ, చూస్తున్న సౌందర్యాన్ని యెట్లా వుపయోగించుకుందామా అనే ధ్యాస యెక్కువయిందనీ బాధను వ్యక్తం చేస్తూ యిట్లా అంటాడు :

"*Dead beauty* ని అనుభవిస్తున్నారు. ఆత్మల్ని నాశనం చేసి స్వేచ్ఛకాళ్ళు విరగగొట్టి కళేబరాల్ని కావిలించుకుని సుఖపడు తున్నా రీనాటి ప్రజలు. సౌందర్యానికి అంధులు కావటం కన్నా సౌందర్యం మామూలయి పోవడం కన్న మృత్యువు లేదు"
(పుట 45)

చలం దృష్టిలో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"సౌందర్యాలన్నిట్లోకి సుందరమైనది సుందరమయిన జీవితం. దానికి సూత్రం సుందరమయిన ఆత్మ." (పుట 45)

చలం సౌందర్య దృష్టి స్త్రీ లావణ్యం పైనే యెక్కువ కేంద్రీకృతమవడం గమనార్హం. కళ్ళలో, నడకలో, మాటలో, చిరునవ్వులో, చేతివేళ్ళలో అందాన్ని చూసినప్పుడల్లా అది అక్కడితో ఆగక వాంఛగా మారి తనని బాధిస్తుందని చలం అంటాడు.

"అనాది నుంచి పుట్టి చచ్చిన సౌందర్యవతులు, కవులు భావించిన స్వరూపాలు, పుట్ట బొయ్యేవారు అందరూ వేధిస్తారు. నవ్వుకాదు. ఇప్పుడు చిన్నగా వున్నవారిని చూసి బాధ కలుగుతుంది. వాళ్ళు యెదిగేటప్పటికి నేను యెక్కడో నని" (పుట 109)

అనడంలో చలం సౌందర్య దాహం వ్యక్తమవుతుంది.

శృంగారం, సౌందర్యభావం బోధిస్తే విరోధించే ద్వేషించే సనాతనులను చలం యిలా అధిక్షేపిస్తాడు :

"శృంగారభావం, సౌందర్య తృష్ణ మలినమే అయితే నేను మలినుణ్ణి. పశుత్వమే అయితే మీ నుంచి దూరమయి పశువుల్లో కలవడం గౌరవం నాకు. అది నాకు వున్న సౌందర్య తృష్ణ. అనేకమందికి వుంది జడులకు తప్ప. తీవ్రతలోనే భేదం అంతే" (పుట 110)

సౌందర్యభావాన్ని మనుష్య సంబంధంగాకాకుండా, జడ ప్రపంచ సంబంధంగా కాక తనలోనే కల్పించుకోగలిగితే ఆ ఆనందానికి, సౌందర్యారాధనకు, మాధుర్యానికి అంతం వుండదని వూహిస్తాడు చలం.

"స్త్రీ చవక కావడంవల్ల స్త్రీ సౌందర్యాన్ని పూజించడం మానేశాడు పురుషుడు" (పుట 139)

అనీ చలం అంటాడు. స్త్రీ సౌందర్యాన్ని నాశనం చేసి తృప్తిపడాలని పురుషుడు ప్రయత్నిస్తాడని చలం భావన, స్త్రీ సౌందర్యాన్ని వుపయోగించుకోవాలని, సృష్టి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సౌందర్యాన్ని వుపయోగించుకోవాలని పురుషుడు చేసే ప్రయత్నాల్ని చెబుతూ యిలా అంటాడు :

"అప్పటికీ పువ్వుల్ని తలలోనూ, కోట్లకీ తగిలించుకుంటోనేవున్నారు కాని అవి అందక నవ్వుతాయి. అయినా స్త్రీని మాత్రం యేం ఉపయోగించుకొని ఏం సౌఖ్యపడుతున్నారు? ఈ తృప్తినిచ్చేది కామంగాని, సౌందర్యభావంకాదు. కోటులో పువ్వు అందంవలెనే, యింటో స్త్రీ అందం నీకు అందక నీ గోడలకి, తలుపులకి, పరదాలకి, చేతులకి, చూపులకి, సంభోగాలకి, పేరంటాలకి, వియ్యాలకి అతీతమై దేవత్వాన్ని పొంది నిన్ను శుద్ధ మూర్ఖుణ్ణి చేసి నవ్వుతోంది. నువ్వు అనుభవించేది చర్మం! సౌందర్యం కాదు" (పుట 170)

సృష్టి సౌందర్యానికి, స్త్రీ సౌందర్యానికి భేదం లేదనీ, రెంటిలోనూ వాంఛని కలిగించే గుణం వుందనీ చలం భావిస్తాడు. యీ సౌందర్యం వెనుక వున్నదంతా వొకటే శక్తి స్వరూపమనీ పేర్కొంటూ

"అది మన పెదిమెలకే అందదు, అధికారాలకి లోబడదు. వూరికే హృదయాన్ని పిలిచి పిలిచి అందుకోవాలని నడిచిన కొద్దీ, ప్రతిధ్వనివలె దూరంగా పోయి నవ్వుతుంది. అదే యెండమావులు, అదే ఆకాశం, అదే వెన్నెల చుట్టూ వుంది. చిక్కదు. అదే స్త్రీ ముఖం మీది చిరునవ్వు. పిల్లల వొంటిమీద కొత్త మెరుగు" (పుట 170)

అంటాడు.

అందం, అందవికారం అనే భేదం మనసు నేర్చుకున్న అలవాట్ల నుంచే కలుగుతున్నదని భావిస్తూ చలం యిలా అంటాడు :

"ఈ అలవాట్ల నించి మనసు తప్పించుకున్నప్పుడు యే సాధన వల్లనో ఈ చిక్కులోంచి బైటపడ్డప్పుడు ఈ లోకమంతా మనుషులు,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రాళ్ళు, ముళ్ళు, పాములు అన్నీ ఒక్కటే సౌందర్య సముద్రంగా కనబడతాయేమో!" (పుట 171)

"సౌందర్యం నన్ను దిగులులో ముంచుతుంది. ముఖ్యంగా ముఖ సౌందర్యం కన్న సృష్టి సౌందర్యం'' (పుట 37)

అని తనలో సౌందర్యం రేపే అశాంతిని ప్రస్తావిస్తూ చలం

"ఆలోచించగా యేమనిపిస్తుందంటే యీ సౌందర్యాన్ని ఆకర్షకంగా చేసే సూత్రం వుందే, దాంటో సౌందర్యం నించి మనసుని, సౌందర్యాన్ని మించి ఆ వస్తువుకి ఆ సౌందర్యాన్ని కల్పించే శక్తి దగ్గరికి యీ బాధ ద్వారా దృష్టిని మళ్ళించే ప్రయత్నం వుందేమో" (పుట 187)

అనడంలో సౌందర్యాన్ని కల్పిస్తున్న శక్తిని వేరుగా గుర్తించి, దానిని చేరడానికి జరిగే ప్రయత్నంగా సౌందర్య తృష్ణను భావించడం కనిపిస్తుంది.

సౌందర్య రసా స్వాదన సంస్కారం మీద ఆధారపడ్డ విషయమనీ, యీ రసానుభవంలో యెక్కువ తక్కువలూ, అభివృద్ధీ యింకొకరితో పోల్చుకోవడానికి వీలు లేదనీ, యెవరికి వారు గ్రహించవలసిందేననీ చలం అంటాడు.

"లోకమంతా ఒక సుందర సముద్రం. అందాన్ని నిరంతరం అనేక రూపాలు వెదజల్లుతోంది ప్రపంచం మీద. ఏకోణం నించైనా చూడనీ కీటకాల నించి గొప్ప మేధావంతులదాకా అనుభవిస్తున్నారు సౌందర్యాన్ని" (పుట-190)

అంటూ తాము అనుభవిస్తున్న సౌందర్యాలన్నీ యితరులు కూడా అనుభవించ గలిగేట్లు చేయాలనే వుద్దేశంతో వుదారత్వాన్ని చలం గుర్తిస్తాడు. కానీ అలా చేయాలనే తపనలో మూర్ఖత్వమే వుందని చలం భావన.

సౌందర్యం గురించి చలం చేసిన వివేచన అతని వ్యక్తిత్వంలోని కాల్పనికోద్వేగ పూరితమైన సౌందర్యోపాసనను వ్యక్తం చేస్తుంది. చలం సౌందర్య దాహం శారీరక, వస్తుగత పరిధిని దాటి ఆత్మికంగా పరిణమించడం మనం గమనించవచ్చు. చలం దృష్టి యెక్కువ పాళ్ళు స్త్రీ సౌందర్యం చేపే కేంద్రీకృత

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మైంది. సృష్టిలాగే కాల్పనికులకు స్త్రీ వొక ప్రణయార్హమైన పదార్థం. వొక 'తీరని దాహం.'

కళ

చలం 'మ్యూజింగ్స్' లో కళ గురించీ, అందులో ముఖ్యంగా రచనను గురించీ. కళాకారుని వెనుక వున్న ప్రేరణల గురించీ పరిశీలించడానికి చేసిన ప్రయత్నాలు కనిపిస్తాయి. కళాకారుడుగానే కాకుండా చలం జీవితంలోనూ కాల్పనికుడు. అతని పరిశీలనలో యీ దృక్పథమే ప్రధానంగా కనిపిస్తుంది.

కవిత్వానికీ, జీవితానికీ సంబంధం గురించి ప్రస్తావనలో తన జీవితాన్నే దృష్టాంతంగా చూపుతూ చలం యిలా అంటాడు:

> "నాలో చూసుకుంటే నా జీవితానికీ, నా వ్రాతలకీ ఎంతో కలయిక కనపడుతుంది నాకు. నాతో నా వ్రాత మారుతోంది. నా కలలు, నా ప్రేమలు, నా ఆశలు, నా నిరాశలూ అన్నిటినీ పాడుతుంది - నా కలం. ఒకప్పుడు శ్రావ్యంగా, ఒకప్పుడు కఠోరంగా" (పుట 67)

సంఘర్షణ, తిరుగుబాటు, ఆవర్శాలు కలిగిన కవుల జీవితాలు పరిశీలిస్తే అట్లాంటి వారే గొప్ప కవిత్వం రాయగలగడం గమనించ వచ్చునీ

> "కవిత్వానికి (కవిత్వ మంటే వ్రాతలన్నీ) కవికీ, దీపానికీ కాంతికీ వున్న సంబంధం'' (పుట 68)

వుందనీ చలం భావిస్తాడు. జీవితమంటేనే సంఘర్షణ అనీ, ప్రతి పదార్థమూ వున్నత దశను అందుకోవాలని పెనుగులాడుతుంటుందనీ, యీ సంఘర్షణ, ప్రయత్న బలం యెక్కువ వున్న వారిలో కొందరు తమ అనుభవాల్ని కళా రూపాల్లో వెలువరించడం జరుగుతుందనీ, వున్నతమైన కళ యెప్పుడూ మానవుడు ఔన్నత్యాన్ని అందుకోవాలని చేసే ప్రయత్నాన్ని ప్రతి ఫలిస్తుందనీ, అందువల్లనే నిరంతరగమన శీలమైన జీవితంతో సంబంధం కలిగి వుంటుందనీ చలం కళ వెనుక వున్న ప్రేరణలనూ, కళనీ వివరించే ప్రయత్నం చేస్తాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చలం దృష్టిలో

"గొప్ప కావ్యం వ్రాయాలంటే పదాలు కాదు. సమాసాలు కాదు వ్యాకరణం కాదు కావలసింది ఆత్మ ఔన్నత్యం, *struggle, rebellion.*" (పుట 78)

కఠిన పదాలతో పుస్తకాల్ని నింపి కళ్ళు బెదరకొట్టాలనే పండితుల ప్రయత్నాల్ని పేర్కొంటూ

"*Thought provoking ideas* కనపడవు. ఊరికే భాషా మార్దవంతో భారంతో మూల్గుతాయి గ్రంథాలు - జరకవు, చలించవు, ఉద్రేకించవు" (పుట 78)

అని విమర్శిస్తాడు.

నవీన కవులు కూడా కవి సమయాల్ని, ప్రాచీన వర్ణనా సంప్రదాయాల్ని పాటించడాన్ని పేర్కొంటూ చలం

"మతం పేరిట యే వికృతమయినా చలామణి ఐనట్టే కవిత్వం పేరిట యే అసందర్భమయినా మెప్పు పొందుతుంది" (పుట 136)

అని విమర్శించడం కనిపిస్తుంది.

తన శైలిని మాత్రం మెచ్చుకుని విషయాన్ని విస్మరించే విమర్శకు లంటే చలానికి చాలా అసహనం.

"*style! style! style* ని పొగిడి, *style* ని ప్రోత్సహించే నా బాధని, నా బాధ వెనుక మండుతో యీ సిరాలోంచి మీ హృదయాలలోకి పలకాలని చూసే మూగ కంఠాల షోభ వినబడకపోతే, మూల మూలల అణిగి నలిగి నశించే ధీరవనితల ఆర్యత్వం మీకు తట్టకపోతే నేను వ్రాసి యేం లాభం, మీరు చదివి యేం లాభం"? (పుట 145)

అని తన శైలి వెనక మండే సంవేదనను అర్థం చేసుకోని వారిని వుద్దేశించి చలం అంటాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తాను రచనలు చేసేప్పుడు శిల్ప నియమాలను, శిల్పపరిపూర్ణతను దృష్టిలో పెట్టుకోకుండా రాయడానికి కారణాన్ని చలం వొక సందర్భంలో చెప్పడం గమనార్హం :

> "ఎక్కడ నా అనుభవం, నా ఆలోచనాపద్ధతి చదివే ప్రజలకి అర్థం కాకపోతోందోనని చెప్పే విధంలో సొగసుల్ని, బింకాల్ని, బిగింపులని, శైలి నడకల్ని, కళని చేతులారా ధ్వంసం చేసి నా *thought* ని *dilute* చేసే నా ప్రయత్నం, నాబాధ, నాకు జ్ఞాపకం వొచ్చాయి" (పుట : 185)

చలం శిల్పనియమాల్ని పట్టించుకోకపోవడం కొంతవరకు వుద్దేశపూర్వకంగా జరిగిందని అనుకోవడానికి ఆస్కారం కనిపిస్తుంది.

> "కవి తన కల్పనలతో లోకాన్ని అందాలతో నింపుతాడు. అందాలు దొరక్క కుళ్ళిపొయ్యే జీవితాలకి విశ్వతేజాన్ని వ్యాఖ్యానం చేసి సుందరమయిన పాతాలకింద మార్చి తోవచూపి ఉద్ధరిస్తాడు" (పుట : 216)

అని చలం భావిస్తాడు. నిజమైన కళాకారునికి తనలో తనకు వున్న విశ్వాసం యింకెవరికీ దేన్లోనూ వుండదనీ, ఆతను జనులందరినీ యేకం చేసే విశ్వ మేధస్సులో కుంచె ముంచి చిత్రిస్తాడని చలం అంటాడు.

కళ వెనుక దాగివుండే శక్తి సౌందర్యమనీ, కళాకారుడన్నవాడు యెంతగా సౌందర్యాన్ని తాను స్వాధీనం చేసుకుంటున్నాననుకుంటున్నాడో అంత కన్న గొప్పగా సౌందర్యం ఆతన్ని వశ్యన్ని చేసుకుంటోందనీ, అందుకనే కళాకారుడు యితర అధికారాలకు దాస్యం చేయవలసివచ్చినప్పుడు అంత గొప్ప బాధతో తిరుగుబాటు చేస్తాడనీ, దాసుడైన కళాకారుడికి పతనం తప్పదనీ చలం భావిస్తాడు. అందుకు దృష్టాంతాలుగా స్వార్థ ప్రయోజనాలకు కళను అమ్ముకొని పతనాన్ని పొందిన కళాకారుల గురించి వ్యాఖ్యానించడం కనిపిస్తుంది.

కళ వుపయోగాన్ని గురించి చర్చిస్తూ కళని యేదో వొక ప్రత్యేకమైన పనికి వినియోగించుకోవాలనుకోవడంలో అర్థం లేదనీ, కాని తనతోసహా అందరూ కళని వినియోగించుకునే ప్రయత్నం చేస్తారనీ అంటాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

> "ఏం చెపుతున్నామని కాదు .కళ ప్రయత్నం ఎంత అందంగా చెపుతున్నామని కూడా కాదు. ఎంత రసం అనుభవింప చేస్తున్నామని. రసం కళలోని అమృతం" (పుట : 264)

అనడంలో కళ కళకోసమే అనే సిద్ధాంతాన్ని చలం ప్రతిపాదిస్తున్నట్లనిపిస్తుంది. కాని చలం, తన రచనల్లో విషయ ప్రాధాన్యాన్ని విస్మరించి శైలిని పొగిడేవాళ్లని విమర్శించడం, తన రచనలకు బలాన్నిచ్చింది వాస్తవికతే అని పేర్కొనడం అతనిలోని భావవైరుధ్యాన్ని సూచిస్తుంది. తాను చెపుతున్న విషయంపట్ల తన నిమగ్నతని కూడా మనం గుర్తించవచ్చు.

> "కళకి ఉద్దేశ్యం వుండాలి. ప్రజాసేవ చెయ్యాలి అని ఆందోళన పడినకొద్దీ అందానికి దూరమవుతున్నారు రచయితలు. దూరమే కాదు విరోధులౌతున్నారు" (పుట : 309)

అనడంలో వుద్దేశాన్ని మించిన అందం, రసానుభూతి కళకు ముఖ్యం అని చలం భావించినట్లు స్పష్టమవుతుంది.

అభ్యుదయ సాహిత్యోద్యమం కొత్తగా తెచ్చిన నినాదం సామాజిక ప్రయోజనం. ఆ వుద్యమం గురించి ప్రస్తావిస్తూ

> "అభ్యుదయ రచన అని ఈ తెలుగుదేశంలో ప్రారంభించిన రోజుల్లో అట్లాంటిదే జరిగింది. ప్రతి రసపుష్టిగల రచయితనీ కళకి విరోధి అని చండాడారు. ఓనాడు చుట్టూ చూశారు. యెవరు మిగిలారని. ఆ మిగిలినవాళ్ల మొహాలు ఒకరినొకరు చూసుకుని కళ్ళు మూసుకున్నారు : వీళ్ళా అభ్యుదయ రచయితలకింద మనకి మిగిలింది? అని. తప్పు తెలుసుకుని లొంగినవాళ్ళనందర్నీ చేర్చుకున్నారు. దాంతో వచ్చింది అభ్యుదయమనే పేరు" (పుట : 581)

అనడంలో కళకు సామాజిక ప్రయోజనంకన్నా మించిన ప్రయోజనం వుందనీ, అది రసానుభవమనీ, అది గుర్తించకపోవడంవల్లనే ఆ వుద్యమం నీరసించిందనీ చలం అభిప్రాయంగా వ్యక్తమవుతుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వ్యక్తిగతమైన స్వేచ్ఛకు తావులేని కమ్యూనిజంలో కళకుకూడా స్వేచ్ఛ లేదనీ, అందుకనే అక్కడి కళలో టెక్నిక్ యెక్కువా, రసం తక్కువా అనీ చలం విమర్శించడం గమనించవచ్చు.

> "ఆ నాయకులు గ్రహించారనుకుంటాను - కళని స్వేచ్ఛగా విజృంభింపనిచ్చామా, ఆకళలోని రసం - మానవ జీవితపు నిత్యావసరాన్ని మించిన - ఏదో మహత్తరమైన వైశాల్యాన్ని స్ఫురింప చేస్తుందనీ, అందువల్లనే కళని సంకుచితం చేసి, నిత్య జీవితపు *routine level* కి దిగలాగారు చాలా వివేకంగా సోవియట్‌లో - దాన్ని సెన్‌సారులో పెట్టి" (పుట : 681)

అని చలం కళకు నియమాలు, హద్దులు పనికిరావని, స్వేచ్ఛలేనిదే కళవున్నంతగా వుద్భవించదనీ భావిస్తాడు.

> "కళని సృష్టించే ఆర్టిస్టులూ, దాన్ని పూర్తిగా అనుభవించే మనుషులూ వాళ్ళు ఒక cultural aristocracy. ఏ *aristocracy* నీ అంగీకరించని దేశంలో కళ విజృంభించదు" (పుట : 688)

అనడంలో కళాకారులు, కళాపిపాసులు వొక సాంస్కృతికపరమైన ఆభిజాత్యం కలవారనీ, వారి ప్రత్యేకతను, స్వేచ్ఛను గుర్తించకపోతే కళ అన్నది వికసించదనీ చలం భావించడం గమనార్హం. యిది భూస్వామ్య సంస్కృతీపరమైన లక్షణాన్నీ సాహిత్యకారులు శాస్త్రలనే కాల్పనికుల భావాన్నీ సూచిస్తుంది.

కళ కలుగజేసే ప్రభావాన్ని గురించి ప్రస్తావనలో కళ, ఆత్మ అంతరాళాల్లోని సౌందర్య పిపాసను తాకి, కదిల్చి, వెలికి తెచ్చి అనుభవింపచేస్తుందని చలం భావించడం కనిపిస్తుంది. కళ కొందరి మనసుల్ని తాత్కాలికంగా తబ్బిబ్బు చేస్తుందనీ, కొందరిమీద యెట్లాంటి ప్రభావమూ చూపకనే జారిపోతుందని, ప్రజా బాహుళ్యంపై గొప్పకళ యేమర్పూ తీసుకుని రానట్టు కనిపించినా, కనిపించని లోతైన మార్పు జరగడం గమనించవచ్చునీ చలం వివరిస్తాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కళాకారుల గురించి చెబుతూ, కళ తాగుడంత పని చేస్తుందనీ, వారిని అర్థం చేసుకోవడం అందరికీ సాధ్యంకాదనీ, కళాకారుల భార్యలు, వారి మిత్రులు, కళాకారులను భరించేవాళ్లు పడే బాధలు వారికే తెలియాలి అని, కళాకారులు నిజ జీవితంలో యెలా దుర్భరులుగా కనిపిస్తారో విశదీకరిస్తాడు.

కళాకారుడు ధనానికీ, స్త్రీకీ, పదవికీ, కీర్తికీ అమ్ముడుపోకుండా ధీరుడై నిలిస్తే శాంతిసౌఖ్యాలకు దూరమౌతాడనీ, అర్థంకాని వేదనతో యెక్కడా నిలవ లేక పోతాడనీ, అతన్ని భరించలేక ప్రతివారూ వొదిలేస్తారనీ అంటాడు. అట్లాంటి వారికి చనిపోయింతర్వాత గుర్తింపు వొస్తుందంటాడు. బ్రతికి వుండగానే ప్రజాదరణ వొచ్చిన కళాకారుడు కళాకారుడుగా మరణిస్తాడనీ, ప్రజలనుంచి ప్రలోభాలకు లొంగకుండా యుద్ధంచేసే కళాకారులు తప్ప, తక్కినవారిని లోకమో, కళో చిన్నతనంలోనే చంపుతుందనీ చలం భావిస్తాడు.

> "**Artist** చేవుల్లాదేదే *popularity* కోసం. అతన్ని *artist* కాకుండా చంపే శత్రువే ఆ *popularity* " (పుట : 588)

అనీ అంటాడు చలం.

చలం దృష్టిలో రచయితలు రెండు రకాలు. *'Inspired'* రచయితలనీ, *'Talented'* రచయితలనీ.

> "రాసిందంతా *even* గా వుండి ఎప్పుడు పడితే అప్పుడు, ఎంతంటే అంతరాసే రాతగాడు వున్నాడే, అతను వుత్త *talented writer.* తనకి ఆ *mood* వొచ్చినపుడు తప్ప వ్రాయలేనివాడు యెక్కువ *artist.* ఒకే రచయితలో *inspired and un-inspired* రెండూకూడా వుంటోవుంటాయి'' (పుట : 604)

అంటాడు చలం. కళాసృష్టి అన్నది హృదయానికి సంబంధించిందనీ మనసుతో చేసేపని చాలా తక్కువ బజారుపని అనీ చలం భావన.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సాహిత్యంలో విమర్శ యెలా వుండాలో వివరిస్తూ

"సుగుణత్వాలకి అంధత్వమిచ్చేది విమర్శకాదు'' (పుట 808)

అంటాడు చలం. తెలుగువారి విమర్శనా తత్వం గురించి ప్రస్తావిస్తూ

"విమర్శించడం తప్పుకాదు. తెలుగువాళ్ళకి తెలీనిదే యిది. తెలుగు గాలి పీల్చిన నాకు తెలీలేదు, ఎవరినన్నా, దేనినన్నా విమర్శించ వొచ్చు. కానిమనకన్న యెంతో యెత్తున వున్న దాన్ని - ముందుశిరసు వొంచి, తరువాతనే విమర్శించాలి చాలా నమ్రతతో, కాని తెలుగు బుద్ధి తన విమర్శవల్ల హిమాలయాన్ని పెంటకుప్ప కింద ఈడ్చి చూపాలని చూస్తుంది" (పుట 803) అంటాడు.

తెలుగు వారిపై చలానికి వున్న వొక రకమైన అసహన భావం కూడా యిందులో ప్రకటితం కావడం మనం గమనించవచ్చు.

కళ గురించి, కళాకారుల గురించి చలం చేసిన ఆలోచనలు, అతను ప్రకటించిన అభిప్రాయాలూస్థూలంగా కళకళకోసమే అన్న వాదాన్ని సమర్థిస్తాయి. చలం కళాదృక్పథం కూడా చలం జీవిత దృక్పథం లాగే వ్యష్టివాదం వెంట ఛాయలా సాగిపోవడం గమనార్హం.

సినిమాలు

సమకాలిక సినిమా రంగంపై చెణుకులూ, విసుర్లూ, విమర్శలూ 'మ్యూజింగ్స్' లో మనకు కనిపిస్తాయి. ముఖ్యంగా తెలుగు చిత్రాలన్నా, వాటి లోని అసహజత్వమన్నా చలానికి మంట. చలం తాను నివసిస్తున్నయింటి పక్కనే వున్న సినిమాహాలు గురించీ, అందులో సినిమాల నుంచీ వెలువడే దుస్సహమైన శబ్దాల గురించి నిర్దాక్షిణ్యమైన విమర్శ చేస్తాడు :

"ఫిల్ము మారుతోంది అనేప్పటికి గుండెలు దడదడలాడాయి, ఏ కొత్తరకం ఉపద్రవం రాబోతోందో అని. అర్థరాత్రులు మెళుకువగా గడిపే వాళ్ళ మనశ్శాంతి యీ డైరెక్టర్ల శ్రవణ సౌకుమార్యం మీద ఆధారపడవలసి వొచ్చింది. తెలుగు ఫిల్ములను

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చూడనివాళ్ళ అశ్రద్ధ మీద మంచి కసి తీర్చుకుంటున్నారు వారాలకి వారాలు వాటి దుస్సహమైన శబ్దాలను వినిపించి" (పుట 210)

పెళ్ళిళ్ళలో కిళ్ళీలు, టీకప్పు ఎంగిళ్ళు ద్వారా ప్రేమను బహిర్గత పరచుకున్నట్టు

"ఫిల్ముల్లో ఈ వస్తువుల్నే కాకండా పాటల్ని కూడా హీరో కొరికి నాయకి నోటికి విసిరేస్తాడు. ఆమె దాన్ని బాగా ఎంగిలిచేసి ఆతనికి అందిస్తుంది. అతను బాగా నోరు తెరిచి పడేసుకుని, ఇటూ ఇటూ చప్పరించి ఆమెమీద విసురుతాడు. ప్రేమ స్థిరపడుతుంది. దీన్నే *Duet* అంటారు'' (పుట 212)

అని చలం యుగళ గీతాల్ని, వాటి చిత్రీకరణలో అసహజమైన వాతావరణాన్నీ అసహనంతో విమర్శిస్తాడు.

సినిమా వాతావరణంలో నిజమైన కళ మనలేదనీ, ఆ వాతావరణం ఆత్మని చంపేస్తుందనీ చలం భావిస్తాడు. కళాకారుడు దాస్యం చెయ్యవలసి వచ్చినప్పుడు నిజమైన కళాత్మక విలువలతో దేనినీ సృష్టించలేడనీ చలం నమ్మకం.

లైలా మజ్ను సినిమా గురించి ప్రస్తావిస్తూ

''ఆప్రేమ గాథని ఏంగా తయారు చేశారో ప్రతిరాత్రి రెండుసార్లు వినడం తప్పలేదు నాకు. ఈ చిత్రం శబ్ద పటుత్వంలో తెనాలి రామకృష్ణనీ, బాలనాగమ్మనీ జయించింది. ఫిల్ము అంతా ఏడుపే. అంతకన్న ఏడుపు ఇంక కల్పించడం ఎవరికి అసాధ్యం చేసేశారు (పుట 476)

అని చలం విమర్శిస్తాడు. ఆ చిత్రంలోనే కథానాయకీ నాయకులు ప్రేమ పేరుతో చేసిన ఆర్భాటాన్ని వర్ణిస్తూ, యిట్లాంటి చిత్రాన్ని

"ఆసలు చప్పుడూ లేకుండా, సగం వినపడే ఒకమాట - ఎప్పుడో స్మూద్‌గా పాడిన ఒక చరణం - అట్లా నడవకూడదా అని....

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

> ప్రేమని ముఖంలో, కళలో, దేహం వునికిలో చూపకూడదా''
> (పుట 480)

అని చలం భావిస్తాడు. ఆడవాళ్ల బట్టలు తీసేసి చూపించడం లాంటి ఆకర్షణలు, అశ్లీలాలు చిత్రాల్లోకి యెక్కకుండా ప్రభుత్వం జాగ్రత్త పడాలనీ

> ''ఎందుకంటే తెలుగు సినిమా తారలు పూసుకునే రంగులూ, కట్టుకునే బట్టలూ, ఉండలూ తీసేసి అసలు స్వరూపాల్ని ఒక్కసారి చూపారంటే, ఇంక యెటువంటి ప్రేక్షకుడూ ఆ సినిమాల వేపు పోడు'' (పుట 477)

అనీ, అందువల్ల ప్రభుత్వ ఆదాయం తగ్గుతుందనీ, అప్పుడు ప్రభుత్వం సినిమాలకు వెళ్ళని వారిమీద పన్నులు వెయ్యగల పద్ధతి గురించి యోచించాల్సిన అవసరం వస్తుందనీ చలం వ్యంగ్యంగా విమర్శిస్తాడు.

రేడియోలు

రేడియోలో వెలువడే కార్యక్రమాలనూ, రేడియో కేంద్రాల నిర్వాహకులనూ 'మ్యూజింగ్స్' లో చలం విమర్శించిన ఘట్టాలున్నాయి.

తాను విన్న రేడియో నవల 'ఆదర్శజీవులు' గురించి వివరిస్తూ దానిని తెలుగులో మేటి కథకులు తయారు చేశారనీ, వాళ్ళపై నిబంధన విధించడం వల్లనో, లేక అందరూ కలిసి చర్చించకపోవడం వల్లనో ఆ నవలను వికృతం చేశారనీ చలం విమర్శిస్తాడు :

> "అది నవలాకాదు, కథాకాదు, సైకాలజీ కాదు. అదేదో ఒక డెవిల్. సైకలాజికల్ నవల వుంటుందనీ, దాని ముఖ్యమయిన *feature* కథ వుండకపోవడమనీ ఆ రేడియో అధికార్లు యెవరో దూరంగా విన్నట్టున్నారు." (పుట 396)

రేడియో వారి నిబంధనలు లేకుండే యింతకన్న మంచి కథ తయారై వుండవచ్చునని భావిస్తూ

> "పత్రికాధి పతులు వొక్క *intellectual* సర్వజ్ఞులైతే, యీ రేడియో వారు విజ్ఞానానికే గాక, కళకి సారస్వతానికి సంపూర్ణాధి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

> కారం తీసుకున్నట్టున్నారు దేశంలో'' అనీ, ''గొప్ప యూనివర్సిటీ చేయవలసిన పనిని చేస్తోంది రేడియో ఆఫీసు. క్రమంగా కొన్నేళ్లలో ఏ రాగాలు సంగీతానికి పనికి వొస్తాయో, ఏ వాయిద్యాలో, ఏ నవలలు ఎట్లా రాయాలో, ఏ నాటకాలు ఎట్లా వుండాలో సూత్రంగా నిర్ణయించేసేట్టున్నారు'' (పుట 339)

అనీ చలం రేడియో అధికారుల్ని చెండాడతాడు,

రేడియో ప్రభువుల్ని ఆశ్రయించి, దేబిరించి కళని తూచి విలువ కట్టి అమ్ముకుంటున్న కవులనూ, గాయకులనూ పేర్కొంటూ

> ''యాచించగా యాచించగా అప్పుడప్పుడు ఓయాభై రూపాయలు యాచకత్వం తప్పదు. *talent* లేని అధికారికి ఏడువందలు'' (పుట 339)

అని యాచక కళాకారుల ఆర్థిక దుస్థితిని చలం వివరిస్తాడు.

రేడియో వారిపట్ల చలానికి యేనాడూ సద్భావం లేదు. వాటిల్లో చేరి తమ సహజమైన కళను పోగొట్టుకున్న కళాకారులంటే చలానికి జాలి, కోపం.

పత్రికలు

చలం రచనల్ని పత్రికలు ప్రచురించకుండా నిషేధించిన కాలమూ వుంది, అతని రచనల కోసం తహతహలాడిన రోజులూ వున్నాయి. 'మ్యూజింగ్స్' లో వొకటి రెండు సందర్భాలలో చలం పత్రికల గురించి చేసిన ప్రస్తావన వుంది.

> "శ్రీవిశ్వనాథ, కవికోకిల, సహదేవ, కవికొండల, మల్లాది, చిలుకూరి.... యిత్యాదుల రచనలన్నీ వచ్చాయ్. కాని తమరి రచన లేనిదే పత్రికకు ప్రేతకళే. కాబట్టి ఏలాగైనా ఒక పేజీ అయినా తమ రచన ఒక దానిని పంపాలని నమ్రతతో ప్రార్థిస్తున్నాను'' (పుట 227)

అంటూ వొక పత్రికాధిపతి తనకు రాయడాన్ని చలం చెబుతాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"ఈవ్యాసాలెందుకు? కథలు పంపు' అంటున్నాయి పత్రికలు. నన్ను యిన్నేళ్ళూ తిట్టిన పత్రికలు.

'తమ అమూల్య రచన ....'

ఈనాడూ మాటల్లో తిట్టే పత్రికాధిపతులు, వేరే పేర్లతో నన్ను వెక్కిరించే సంపాదకులు.

'తమరి రచన యీ సంవత్సరాది సంచికలో లేని లోపం ....' అంటాయి.

చలం కథవేస్తే పత్రికా ప్రారంభానికి అశుభమనే పురోహితులు 'తమరు ఆంధ్రలోకానికి చేస్తున్న అపార సేవ ....' అని కులుకుతారు" (పుట 352)

అని పత్రికలు తన రచనల్ని వెక్కిరించడాన్నీ, మెచ్చుకోడాన్నీ గురించి చలం పేర్కొంటాడు.

వొకపక్క ప్రపంచంలో విప్లవాలు చెలరేగుతుంటే, యింకా హిందూవేదం అనీ, యిదిధర్మం, యిది వివేకంఅనీ, యీ బాధ్యతలు పోతే లోకంగతి యేమిటనీ ఘోషించే పాలుతాగే పిల్లలు తెలుగు సారస్వతంలో చలామణి ఐ పత్రికలు నడుపుతున్నారనీ, ఆనాటి సంప్రదాయ బద్ధులైన పత్రికాధిపతుల్ని చలం విమర్శిస్తాడు.

కుటుంబం

చలం తనదృష్టిని కుటుంబవ్యవస్థ మీదనే ప్రధానంగా కేంద్రీకరించాడు. అందులోనూ స్త్రీపురుష సంబంధాల గురించి యెక్కువగా ఆలోచించాడు. 'మ్యూజింగ్స్'లో వివాహం, స్త్రీ, పిల్లల పెంపకం - వీటిని విశ్లేషించాడు.

హిందూజాతి కుటుంబపద్ధతి మానవ స్వభావపు లోతుల్ని గుర్తించి యేర్పరచినట్లు భావిస్తూ చలం

"చాలా తెలివితో యీనాడు కొత్తగా మాట్లాడుతున్న *psycological, sociological, geographical, biological,*

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

> *economic factors* అన్నిటినీ గుర్తెరిగి చాలా సమర్థతతో ప్రజాక్షేమం, స్థిమితం, సుఖం అన్నీ వాంఛించి ఏర్పరచిన పద్ధతి లాగ కనబడుతుంది" (పుట 340) అంటాడు.

> "కుటుంబాల్లోనూ యింతే. ఇంటి అధికారి యింట్లోవాళ్ళని అదర కొట్టి వెళ్ళగొడతాననే భయంలో పెట్టి యెదురుచెప్పే సారాన్ని పీల్చేసి తన కుటుంబం యెంత శాంతంగా జరుగుతోందో అంటాడు. తనయింట్లో వున్న వాళ్ళకి జాగ్రత్తగా కావలసిన సదుపాయాల్ని చూసి సుఖపెడతాడు. కాని యిదంతా తన మాటకి యెదురు చెప్పనంత వరకే. తన యింటినుంచి పోతే వాళ్ళు బతకగల సామర్థ్యాన్ని పూర్తిగా పీల్చేస్తాడు. అతనుయిచ్చే సౌఖ్యాల్ని మరిగి అదుపులకి కోపానికి జడిసి, యత్నంలేకుండా చాలా తృప్తిపడి బ్రతుకుతారు అతని అధీనులు" (పుట 402)

అనడంలో ఆనాడు పితృస్వామ్య పద్ధతి అమలులోవున్న కుటుంబాల్ని చలం బాగా పరిశీలించినట్లు తెలుస్తుంది. ఆ పద్ధతిలో వున్న అధికార కేంద్రీకరణను తత్ఫలిత మైన బానిసత్వాన్నీ చలం అసహ్యించుకున్నాడు.

వివాహం

వివాహం గురించి 'మ్యూజింగ్స్'లో చలం కూలంకషంగా చర్చించక పోయినా అక్కడక్కడ ప్రస్తావించడం కనిపిస్తుంది. ఆనాటి వివాహ వ్యవస్థలో పేరుకుపోయిన కుళ్ళునుచూసి చలం మండిపడ్డాడు.

'ప్రజామిత్ర' అనే పత్రికలో 'పాపం' కథల సంపుటని విమర్శిస్తూ, వాకరు చలం వివాహవ్యవస్థను నిర్మూలించాలని చూస్తున్నాడని చేసిన అభి యోగం గురించి ప్రస్తావిస్తూ చలం యిలా అంటాడు:

> "వివాహం విచ్ఛేదం అవుతుంటే, స్త్రీపురుషులు స్వేచ్ఛగా ప్రేమించుకుంటారంటే, నేనందుకోసమే ప్రయత్నిస్తున్నానంటే నాకేమీ భయపడవలసిందిగాని, సిగ్గుపడవలసిందిగాని కనిపించదు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

> నాకి *scandals* చూస్తే భయంలేదు. యిక్కడప్రశ్న యేమిటంటే నిజంగా నాప్రయత్నం అదేనా అని" (పుట 32)

ఆ కథల్లోని వాస్తవికతను అంగీకరించలేక నేరారోపణ చేసి తప్పుకుంటున్నారేమో యీ విమర్శకులు అని చలం విమర్శ.

పెళ్ళి అయినా, కాకున్నా మోహంవల్ల మాత్రమే కాకుండా స్త్రీ పురుషులు కొంతకాలం కలిసి జీవించడంచేత స్థిరంగా పరస్పరం అల్లుకుపోయే తత్వం మానవ స్వభావంలోనే దాగివుందని చలం వాదన:

> "నేను వాంఛించే మార్పు యీ వివాహంలో వున్న అక్రమాలు అన్యాయాలు పోవాలని. ఈ దుర్మార్గాలు వొదిలించినంత మాత్రాన అసలు చచ్చేటంత దుర్భరం కాదు వివాహం. అంతేకాకుండా వివాహం వొద్దన్నవాళ్ళకి బలవంతంగా కట్టకూడదనీ, వివాహం అయినంత మాత్రాన సర్వమూ నీతిగా తలచడమూ, కానంత మాత్రాన అవినీతి అనడమూ మూర్ఖమనీ నా వాదన!" (పుట 38)

ప్రేమలో మాయలూ, బలవంతాలూ అనేవి పోతే కళ్ళముందు సుందర లోకాలు సాక్షాత్కరిస్తాయనీ, యీ ప్రజలకు యిప్పుడున్న స్థితిలో నిర్బంధ వివాహం అవసరం అనిపిస్తుందనీ, నిర్బంధం లేకపోతే యింతమాత్రం స్త్రీసౌఖ్యం దొరకదని వాళ్ళకి భయమనీ చలం భావించడం గమనించవచ్చు.

> వివాహానికయ్యే ఖర్చులూ, వివాహపుతంతులూ అంటే చలానికి అసహనం:
>
> "శోభనం గదిముందు - పెళ్ళాలులేని బీదవాళ్ళు పులిస్తరాకుల కోసం -
>
> లోపల పరిమళాలు - ఫలహారాలు -
>
> ప్రతికుక్కా, దోమా చేసేపనికి అంత ఖర్చు! అందరూ కలిసి శోభనం కూతుర్నెత్తుకుపోతే! సిగ్గులేదు.
>
> 'మా అమ్మాయికి గర్భాదానమండి' .... 'మీరు భోజనానికి' సిగ్గులేదూ?

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'గర్భాదానానికి అల్లుడికి ఏమిచ్చారు? అయిదు వొందలు. ఎంత కష్టం? అయిదు వందలకే వొప్పుకున్నాడా? నేనై తేనా? సరేలెండి. నాకెందుకు? భోజనం పెట్టండి ఆదేచాలు,' ఇన్ని ఘోరాలు జరుగుతున్నా, పెళ్ళిళ్ళన్నా, గర్భాదానాలన్నా సంతోషం విడవదు. భోజనాలు - మేళాలు - బోగం మేళాలు." (పుట 207)

స్త్రీ పురుష సంబంధాల్లో ప్రేమ ముఖ్యమైన పాత్ర వహిస్తుందనీ, అట్లాంటి ప్రేమ సంబంధం రసహీనమై, భారమైన రోజున విడిపోవడమే శ్రేయస్కరమనీ చలం భావిస్తాడు.

"పురుషుడికి బహుభార్యాత్వం కూడదు అనే చట్టం యెందువల్ల ఆమోదం పొందింది ? ముఖ్యంగా స్త్రీలలో కసి తమకులేని హక్కు పురుషులకి యెందుకు వుండాలని. తమకు ఆ హక్కు కావాలని అడగడానికి సిగ్గూ పాతివ్రత్యభావం అడ్డు. కొందరు పురుషులు ఏదో అనుభవించిపోతున్నారని తక్కిన పురుషుల యీర్ష్య. అట్లాంటి చట్టం వల్ల యెవరికి ఉపకారం జరుగుతుందని అనుకుని మోసపుచ్చుకొంటున్నారో ఆ ఉపకారం జరుగుతుందా అని ప్రశ్నయినా రాదు" (పుట 395)

అని చలం ఆలోచించడంలో స్త్రీలకు అట్లాంటి వుపకారమేమీ జరుగలేదనే భావం యిమిడి వుంది.

వివాహ వ్యవస్థపై చలం వెలిబుచ్చిన అభిప్రాయాల్లో కాల్పనిక దృక్పథమే కన్పిస్తుంది. సమకాలికసమాజరూపంలో స్త్రీపురుషులమధ్య సమానత్వంసాధ్యపడదు అన్న విషయాన్ని చలంస్థూలంగా అవగాహన చేసుకున్నట్లు కనిపిస్తుంది. చలం ఆనాటి భూస్వామ్యపితృస్వామ్య సమాజసంస్కృతినీ మన శాస్త్రాన్నీ యేవగించుకుని విమర్శించాడు. కానీ స్త్రీలకు ఆస్తిహక్కులు మొదలైన అంశాలపట్ల చలంనిశితమైన దృష్టినిసారించలేదు. ప్రేమలేని వివాహసంబంధాన్నీ, స్త్రీ పురుష సంబంధాన్నీ అసహ్యించుకొని తూలనాడడం, ప్రేమకు అత్యంత ప్రాధాన్యత నివ్వడం మేరకు చలానిది ముందుచూపు. స్త్రీ దాస్యాన్ని తిరస్కరించిన పురోగామి దృక్పథం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

స్త్రీ

స్త్రీపట్ల తన దృక్పథాన్ని విమర్శించే వారి పట్ల చలం చాలా అసహనం ప్రకటిస్తాడు:

"నిర్భాగ్యులయిన ప్రస్తుత స్త్రీలలో వారి క్షుద్రత్వంలో, బానిసత్వంలోనే దేవత్వాన్ని అధికత్వాన్ని చూసి ప్రకటించ దలచిన నా *faith in womanhood* ని వక్రంచేసి స్త్రీ పాతివ్రత్యాన్ని, శీలాన్ని, *modesty* ని ధ్వంసం చెయ్యాలని చూస్తున్నానని సాగించే దుష్టప్రచారం అసాధారణంకాదు లోక చరిత్రచూస్తే" (పుట 35)

స్త్రీ సమస్యనే అనేక కోణాల్లో ప్రధానంగా చిత్రిస్తున్నందుకు తెలుగు సంప్రదాయ విమర్శకలోకం, సంప్రదాయాభిమానులూ తనపై సాగించిన ప్రచారం పట్ల అతని అసహనం పై వాక్యాల్లో వ్యక్తమవుతుంది.

సమస్తమైన శాశ్వత ఘనకార్యాలకూ, వాఙ్మయాలకూ వెనుక వున్నది స్త్రీ శక్తి అని చలం భావిస్తాడు యెప్పుడూ స్త్రీ గురించి రాయడాన్నీ, ఆలోచించ డాన్నీ ప్రశ్నించే వారికి సమాధానంగా

"శక్తి అంతా స్త్రీ శక్తి. స్త్రీశక్తిని అధిగమించిన శక్తి ఏదైనా (ఏమో) వుంటే అది దివ్యశక్తి. దివ్యశక్తి నెరుగని నేను స్త్రీశక్తి నారాధించి కథలు వ్రాశాను" (పుట 106)

అంటాడు. స్త్రీని ఆరాధ్యదేవతగా, భావించడంలో, చిత్రించడంలో చలం వొళ్ళు మరచిపోతాడు.

నవీన స్త్రీలు స్వాతంత్ర్యాన్వేషణలో, విద్యావ్యామోహంలో శాంతికీ, సుఖానికీ, మార్దవాలకూ, సుకుమార స్పందనలకూ దూరమయ్యారనీ, వొక విధమైన బానిసత్వం నుంచి మరో విధమైన బానిసత్వానికి మరలుతున్నారనీ పేర్కొంటూ :

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

''ఆర్థిక స్వాతంత్ర్యం వచ్చినా సెక్సు స్వాతంత్ర్యం రాలేదు. భర్త కోసం వెతకడం, భర్త దొరికింతరవాత తగాదాలు, యీర్షలు, దాచుకోడాలు, నటనలూ. భర్త దొరక్కపోతే రహస్య ప్రియులు -ఇవీ నవీన స్త్రీల చరిత్రలు'' (పుట 121)

అని చలం విమర్శిస్తాడు.

ముఖ్యంగా నవీన స్త్రీలకు నాగరికత వల్లా, చదువువల్లా రావలసినంత స్వేచ్ఛా, ఆత్మ విశ్వాసమూ రాలేదని చలం భావిస్తాడు. తమ ఆకారానికి సరి పోతున్నాయా లేదా అనికూడా ఆలోచించకుండా అలంకారాల్లో స్త్రీలు అనుకరణ చాపల్యం చూపుతారనీ

''జుట్టులో ఎన్ని పిన్నులు, రంగుల రిబ్బన్లు, జాకెట్టుకి ఎన్ని అంచులు, ఎంత పౌడరు - ఎంతస్నో - ఎన్ని ఎక్కువగా వుండే అంత అందం, అంత ఆకర్షణ, అంత సాంఘిక విలువ'' (పుట 180)

అంటూ చలం వ్యాఖ్యానిస్తాడు.

స్త్రీని వుపయోగించుకోవాలని చూసే పురుష దౌర్జన్యాన్ని చలం నిరసిస్తాడు :

''స్త్రీని పూర్తిగా తన మురికి అనుభవంలోకి యీడ్వడం చాతగాక చివాట్లూ, దెబ్బలూ, నీచత్వాలూ, అవమానాలూ ఏమీ ఆమె హృదయ ధీరత్వాన్ని వొంపలేకపోతే నిరాశచెంది, కసిపూని పురుషుడు శాస్త్రాలలో కథలలో తిట్టి పోశాడు." (పుట 170)

స్త్రీ సంసారంకోసం, పిల్లలకోసం చేసినత్యాగాల్ని పురుషుడు అవకాశంగా తీసుకుని ఆమెను యెన్నో నీచత్వాలకు గురిచేశాడని చలం అంటాడు:

"గతిలేక తిరగపడి, మగవాడి అవసరం, అధికారం లేకుండా బ్రతకాలనే ప్రయత్నంలో ధిక్కారం చేస్తోంది స్త్రీ. కనకనే ప్రస్తుతంనాగరికత పొందిన స్త్రీతో సుఖించడం అంత అసాధ్యమై

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మౌతోంది. అది స్త్రీ తప్పుకాదు, తన పూర్వపు అధికార ప్రతిష్టని మరవలేని పురుషుడి తప్పు" (పుట 287)

విద్యవల్ల, విజ్ఞానంవల్ల అనాదిగా పురుషుడి అధికారంలో మగ్గి యీ లోకం కాంతుల్నించీ. అందాల్నించీ, విలువల్నించీ వేరై పోతున్న తమ వ్యక్తిత్వాల్ని గుర్తించిన స్త్రీలు తమలో కొత్తగా పెల్లుబికిన తిరుగుబాటుతో వుక్కిరి బిక్కిరి అవుతున్నారని చలం భావిస్తాడు:

"నరాల్లో, వెముకల్లో పొందేశాంతికి సౌఖ్యానికీ తిండి సరిగా వంట పట్టడం, పక్కలమీద నరాలు శాంతి పడడం, పిల్లల పాలదాహం తీర్చడం లేంది స్త్రీ అంత క్షుద్రురాలూ, వ్యర్థురాలూ, పాపిష్టీ, నరకవాసీ ఎవరూ వుండరు. వీటినుంచి దూరంచేసేచదువూ, నాగరికతా, నీతీ – అంత అనర్థాలు, విరోధులు, మృత్యువ్యలు- ఇంక కనబడవు" (పుట 287)

స్త్రీని సహజ ప్రవృత్తి నుంచీ ఆధునిక విజ్ఞానం దూరం చేస్తున్నదనీ చలం విశ్వాసం. స్త్రీలో వుద్వేగ ప్రవృత్తి యెక్కువనీ, ప్రస్తుతం ఆమెచేస్తున్న తిరుగుబాటు తాత్కాలికం కావచ్చనీ చలం అభిప్రాయం.

"కొత్త స్వేచ్ఛాసమరం వల్ల స్త్రీ చాలా త్వరలో పురుష అధికారాన్ని తెగకొట్టి. బాధ్యతల్ని గుర్తించి తనని గౌరవించేటట్టుగా పురుషుణ్ణి మచ్చిక చెయ్యాలి. లేకపోతే తన స్త్రీత్వాన్ని శాంతిని వేళ్ళతో కదిలించేసుకుంటుంది" (పుట 288)

అని అనడంలో స్త్రీత్వం నాశనం అయ్యే అవకాశం వుందని ధ్వని.

నిజమైన పాతివ్రత్యమంటే, ఇచ్ఛికంగా తనను సంసారానికో, భర్తకో అర్పించుకోవడం అని, చలం భావన, అందులో బలవంతం వుంటే అది బానిసత్వం అవుతుందని అంటాడు.

"స్త్రీ తన వ్యక్తిత్వాన్ని స్వచ్ఛందంగా ఏభర్త సేవకో, పిల్లల అభివృద్ధికో సంసారంలో ఐక్యం చేసుకుండే అది ఆమెకి ఆత్మశాంతినీ, చుట్టూ వాళ్ళకి సుఖాన్ని: గృహానికి తేజస్సుని ఇచ్చే

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ట్లుండాలి, ఆ ఆదర్శాన్ని మనసులో పెట్టుకునే యీ పురాణాల్లో యీ వికృత స్వరూపాల్ని, సీత, చంద్రమతి, సావిత్రుల్ని సృజించారు." (పుట. 288)

"సంసారం లేని స్త్రీలూ సరైన సంసారం లేనివాళ్ళూ ఏమీ కోరక, ప్రత్యుపకారం అడక్కుండా మోహానికి తమని తాము ఇచ్చుకున్న స్త్రీలు వున్నారు. పతి వ్రతలు ఎవరి పాద ధూళిని తలల ధరించ దానికి పనికిరారో అటువంటి శృంగార మూర్తులు" (పుట. 288)

అంటూ తాయారు వంటి తానెరిగిన స్త్రీలనీ, మోహానికి తమని తాము అర్పించు కున్న వారినీ పేర్కొంటాడు. ఐచ్ఛికంగా తమ హృదయ ప్రవృత్తి ననుసరించి సామాజిక నియమాల కతీతంగా ప్రత్యేకంగా ప్రవర్తించే స్త్రీలని చలం గొప్ప చేస్తాడు.

స్త్రీ, స్త్రీత్వం పట్ల మ్యూజింగ్స్‌లోని చలం అభిప్రాయాలు పరస్పర విరుద్ధమైనవి. వొకవైపు సర్వవిధాలా స్త్రీవిముక్తిని చలం కోరాడు. మరొకవైపు స్త్రీని వొక సౌందర్యానుభవంగా, మహాశక్తిగా, సృష్టి శక్తిగా ఆరాధిస్తాడు.

పిల్లల పెంపకం

చిన్న పిల్లల పట్ల చలానికి అమితమైన ప్రేమ. వారి మానసిక వికాసానికి స్వేచ్ఛ అవసరమని నమ్మి ప్రయోగాత్మకంగా తన నిజ జీవితంలో తన పిల్లల్ని పెంచడం కనిపిస్తుంది. 'బిడ్డల శిక్షణ' పుస్తకంలో చలం తన ఆలోచనలను పొందుపరచాడు. 'మ్యూజింగ్స్'లో విద్యావిధానం చిన్న పిల్లలను యెలా బాధ పెడుతోందో, వారిలోని సహజ శక్తులను యెలా నాశనం చేస్తోందో వివరించడం కనిపిస్తుంది. విద్య గురించి పరిశీలించినప్పుడు యిందులో కొన్ని అంశాలను అక్కడే చర్చించడం కూడా జరిగింది.

"పిల్లల్ని బడికి పంపడం - పిల్లల క్షేమానికి కాదు అనేవాడికి పిచ్చి పట్టిందనుకుంటారు. మొగ పిల్లలకి చదువు, ఆడపిల్లలకి పెళ్ళి - యీ రెండూ పెద్దవారి *callousness, stupidity, helplessness* స్వచ్ఛంగా కనపరుస్తున్నాయి. పిల్లల స్వభా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

> వంలో విశ్వాసం లేక వాళ్ళ పొగరు అణచడానికి, *castigate* చేసేందుకు ఈ గిత్తల్నీ, పెయ్యల్నీ పొగరణచి గుమాస్తాలనీ, వంటవాళ్ళనీగా చేసేందుకు ఏర్పరచిన వికృత రాక్షస సంస్థలు" (పుట. 179)

అని చలం విద్యావ్యవస్థ పిల్లల సహజ స్వభావాన్ని యెలా నాశనం చేస్తుందో, మానసిక వికాసానికి యెంత అడ్డంకిగా తయారైందో విమర్శిస్తారు. పిల్లల స్వేచ్ఛకు విద్య ఆటంకం కలిగిస్తోందనీ, స్వేచ్ఛ లేనిదే పిల్లల మనసు వికసించదనీ చలం భావన.

...

పిల్లల మనసును అర్థం చేసుకుని దయగా చూడాలనీ, వారికి ప్రేమ దృష్టినీ, జ్ఞానాన్నీ, విశాలత్వాన్నీ కలిగించాలని చలం భావిస్తారు. యీ విషయాన్నే ప్రస్తావిస్తూ చలం యిలా అంటారు:

> "చిన్న పిల్లల శిక్షణలో కూడా యిదే సమస్య. కొట్ట కూడదు పిల్లల్ని, కాని శిక్ష తప్పదు తన్నడానికి ఆ గదిలో బలవంతంగా కూచో పెట్టడానికీ అట్టే భేదం లేదు, కొట్టడం పశుత్వము కావడమూ, ఎక్కువ క్రోధానికి ఆస్కారం కావడమూ అనేవి తప్ప చాలా దయతో తన్ననూ వొచ్చు. క్రోధంతో గదిలో పారెయ్యనూ వొచ్చు - ముఖ్యం బిడ్డని అర్థం చేసుకోడం. జ్ఞానం వల్లనూ, ప్రేమవల్లనూ కోపాల్ని హృదయం లోంచి తీసేసుకోడం అనేవి" (పుట. 394)

పెద్దవారికీ, తల్లిదండ్రులకూ పిల్లల మీద ద్వేషం వుంటుందనీ, వారి మెదలు వొంచాలనీ, అదుపులో పెట్టాలనీ భావిస్తూ టీచర్ల సాయం కోరుతారనీ, చదువులూ, పరీక్షలూ అని భారాలువేసి వుత్సాహం - శక్తిలేని నడపీనుగులుగా పిల్లలను తయారు చెయ్యడం జరుగుతుందనీ చలం విమర్శిస్తారు. పిల్లలకి స్వేచ్ఛ నివ్వని, వికాసాన్నివ్వని తల్లిదండ్రుల పెంపకాలను చలం తిట్టిపోస్తారు.

చిన్న పిల్లలపైన ప్రేమతో మొత్తం విద్యా విధానాన్ని విమర్శించడం మాత్రమే కాకుండా, చదువు, విజ్ఞానం వారిని వికసించనీయకుండా అడ్డుపడతాయని భావించడం చలం ఆదర్శవాదం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'మ్యూజింగ్స్' వస్తు పరామర్శ చలం జీవిత, సాహిత్య దృక్పథాన్ని అర్థం చేసుకోవడానికి వుపకరిస్తుంది. చలం ప్రధానంగా కాల్పనికుడుగా కనిపిస్తాడు. కాల్పనికవాదంలో విభిన్నమైన అంశాలు చలం దృక్పథంలో మనకు కనిపిస్తాయి. తనదైన నిశ్చితమైన నిస్సంశయమైన తాత్విక పునాది చలానికి లేకపోవడం గమనార్హం. వివిధ సామాజిక అంశాలపై చలం సాగించిన ఆలోచనలూ, చర్చలూ గమనిస్తే ఆ విషయమే స్పష్టమవుతుంది. చలం జీవిత దృక్పథంలో సుఖవాద ధాయల పాత్ర తక్కువైనదేమీ కాదనే విషయం తెలుస్తుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

4

ఆధునిక సాహిత్య ప్రక్రియల్లో వ్యాసం చాలావ్యాప్తి పొందింది. వ్యాస లక్షణాలను విమర్శనాత్మకంగా పరిశీలించి వివరించడానికి ప్రయత్నించిన డా॥ కొలకలూరి ఇనాక్ అభిప్రాయంలో[1]

"వ్యాసం ఆంగ్లాంధ్రాలలో వచనం పటిష్ఠంగా రూపొందితే ఏర్పడ్డ ప్రక్రియ. అందుచేత వ్యాసం ఉత్తమ వచన నేపథ్యం కలిగి వుంటుంది. పరిపుష్ట వచన సహకారంమీద కాసిన కమనీయాస్త్రం వ్యాసం. బుద్ధిజన్య వచనం, హృదయజన్య వచనం సంగమించే కూడలి వ్యాసం."[1]

డా॥ కొలకలూరి ఇనాక్ వ్యాసాన్ని సృజన వ్యాసం, విమర్శన వ్యాసం అని రెండు విభాగాలు చేశారు. సృజన వ్యాస పరిణామాన్ని నవయుగ వ్యాసం,

---

1. డా॥ కొలకలూరి ఇనాక్, "తెలుగు వ్యాస పరిణామం.", (అనంతపురం, జ్యోతి గ్రంథమాల, 1980), పుట, 108.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

స్త్రీ వ్యాసం, పత్రికావ్యాసం, వివాదవ్యాసం అని విభజించ వచ్చునని డా. ఇనాక్ అభిప్రాయం. విమర్శన వ్యాసాన్ని ఆయన కావ్యతత్వ, కావ్యాత్మ, కావ్యగుణ, కవ్యాత్మ, కావ్యచరిత్ర, జీవిత చరిత్ర, భాషా, అన్యభాషా, అనువాద, పీఠికా, వేదాంత, వైజ్ఞానిక, రాజకీయ, ఆర్థిక మొదలైన వ్యాసాలుగా విభజించారు. వ్యాసాల్లో గానీ వ్యాస వుపప్రక్రియల్లో (*Sub-genres*) గానీ, ఆయన మ్యూజింగ్స్‌ను ప్రత్యేక మైన వొక ప్రక్రియగానో వుపప్రక్రియగానో పేర్కొనలేదు. నవయుగ వ్యాసాల్లో చలం యుగాన్ని (1947-1970) విశిష్టంగా పేర్కొంటూ డా. ఇనాక్ 'మ్యూజింగ్స్'ను సృజన వ్యాసాల్లోనే చేర్చాడు.

Dictionary of Literary terms లో యివ్వబడిన ప్రక్క పేజీలోని వ్యాస విభజన[2] లో కూడా 'మ్యూజింగ్స్' వొక వుపప్రక్రియగా కనిపించదు.

'మ్యూజింగ్స్' తెలుగులో చలం ద్వారా ప్రాచుర్యం పొందిన సాహిత్య రూపం.

'మ్యూజింగ్స్' స్వరూప స్వభావాలను పరిశీలించినపుడు అందులో భావిక (*feature*) లక్షణాలు కొన్ని కనిపిస్తాయి. ఆషామాషీ వ్యాస లక్షణాలన్నీ 'మ్యూజింగ్స్'లో మనం గుర్తించవచ్చు.

'మ్యూజింగ్స్'లో భావిక లక్షణాల్ని గుర్తించే ముందు భావిక లక్షణాల్ని పరిశీలించడం అవసరం. భావికలు ఆషామాషీ వ్యాసాల కోవకు చెందినవి. భావిక ప్రధానంగా పాత్రికేయ ప్రక్రియ. 1947 తరువాతనే భావికారచన చాలా వ్యాప్తి చెందింది.

వ్యాసంలోనూ భావికలోనూ యించుమించు సమాన లక్షణాలే కనిపిస్తాయి. కాని దేని ప్రత్యేకత దానిదుంది. రెండూ వార్తారచన విధానానికి భిన్నమైనవి. వుత్తమ వచనానికి అవసరమైన గుణాలతో వృద్ధి పొందుతున్నాయి. భావిక వ్యాస లక్షణాలనూ, వ్యాసం భావిక లక్షణాలనూ తరచుగా కలిగి వుంటాయి. వొకదాని

---

2. *Joseph T. Shipley, "Dictionary of World Literary terms,"* *(London, George Allen & Unwin Ltd, 1971), Page.106.*

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పరిధిని మరొకటి అతిక్రమిస్తుంటాయి. కాబట్టి వాటి రెంటిమధ్య వొక గిరిగీయడం అంత సులభంకాదు.[3] వ్యాసానికి భావికకూ మధ్యవున్న భేదం వాటి వస్తునిర్వహణ పద్ధతిలోనే వుంటుంది.

> "The difference in the two lies in a approach rather than in subject matter. It is the manner of handling a theme that determines whether a particular piece of writing becomes an article or a feature"[4]

వ్యాసంలో వొక నిర్దిష్ట సమస్యనుకానీ, ఆ సమస్యలో భాగాన్ని కానీ అధ్యయనం చేయడం వుంటుంది. వ్యాసానికి సాంప్రదాయకమైన ఆది మధ్యాంతాలు వుంటాయి. భావికకు కూడా అట్లాంటి లక్షణాలే వున్నా కొంత తేడావుంది. హఠాత్తుగా భావిక మొదలు కావచ్చు. హఠాత్తుగా ముగియనూవచ్చు. అది వివరణాత్మకమైన కూర్పుకాదు. సంక్షిప్తత వుంటుంది. భావికలో వొకే మానసిక

---

3. "Though the feature and the article have many common characteristics, yet each has developed a character and a personality of its own. Both are non-news forms of writing; Both thrive on qualities essential to good prose. An article often acquires the character of a feature and a feature often takes on the characteristics of an article. It is not easy to draw a line between the two. Each encroaches on the other's territory.

   P.D. Tandon, Feature and the Article writing, journalism in Modern India, ed. by Roland, E. Wolseley (Bombay, Asia Publishing House, 1964), Page : 97-105.

4. Ibid, Page : 97-105.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

స్థాయి కొనసాగుతుంది. అది ఒకవిధమైన వచనగేయం 'పదబంధితమైన క్షణిక మనస్థితి' లాంటిది. కానీ వ్యాసంలో రకరకాల స్థాయీ భావాలుంటాయి.

> "An article is generally a comprehensive studY of a problem. It has generally the conventional begining, the conventional middle and the conventional end. A feature also will necessarily have a begining, middle and end, but with a difference. It may begin and end abruptly. It is not an elaborate piece of composition. Brevity is the soul of a feature. Prolixity and differences detract from its merit. A feature deals with a single mood. It is some sort of a lyric in prose, 'a momentary mood garnered in words.' An article may deal with several moods ranging from grave to the gay."[5]

భావికను ప్రత్యేక శీర్షికగా డా. కొలకలూరి ఇనాక్ పేర్కొన్నారు: "సంపాదకీయం కాక, సంపాదకుడో ఉపసంపాదకుడో, మరే రచయితో, రచయిత్రో ఆ పత్రిక ప్రతి సంచికలోనూ ఆపేరుతో ఆ రచయితే సృజనంగానో, హాస్యంగానో, హృదయావిష్కరణం గానో వ్రాసే రచనకే ఈ ప్రత్యేక శీర్షిక ఉద్దిష్టం. ఆంధ్రప్రభ వారపత్రికలో ఊహాగానం, మాణిక్యవీణ, దినపత్రికలో ఆషామాషీ, ఆంధ్రజ్యోతి వారపత్రికలో ఇల్లాలిముచ్చట్లు ఈ కోవలోని రచనలు."[6]

---

5. P. D. Tandon, op., Cit, Page: 97-105.

6. డా. కొలకలూరి ఇనాక్, "తెలుగు వ్యాస పరిణామం", (అనంతపురం, జ్యోతి గ్రంథమాల, 1980), పుట: 394.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"ఈ రచనా రీతిలో రచయిత వ్యక్తిత్వం హృదయం బాహాటంగా కనిపిస్తూ ఉన్నాయి. ఇది సృజనంగా ఉంటూ వచ్చింది. భాష జీవితం దగ్గరగా ఉంది. హాస్యం అనుపానంగా అవతరించింది. కొన్నింటిలో కవితాస్థాయి నిలిచింది. సమకాలీన సమాజ సమస్య లకు వీటిలో స్థానం లభించింది. సాహిత్యాది విషయాలు వీటిలో చర్చనీయాంశాలుగా రూపొందాయి. పత్రికలలో ఈ శీర్షికలు రచ యితను పాఠకుల ఎదుట నిలిపి స్వచ్ఛంగా ప్రదర్శించి అనుభూతి తరంగా సృష్టించి ఆనందం కలిగించాయి."[7]

భావికల లక్షణాలను డా. ఇనాక్ స్థూలంగా మాత్రమే పరామర్శించాడు. అయితే సృజనధర్మం యెక్కువగా వున్నవిగా ఆయన వీటిని గుర్తించడం వొక విశేషం.

భావికలు చాలారకాలు. అవి: 1. వ్యక్తిత్వ భావిక (*personality feature*), 2 పౌరాణిక భావిక (*Mythological feature*), 3. మానవ కౌతూహల భావిక (*Human interest feature*), 4. చిత్రభావిక (*pictorial feature*) 5. హాస్యభావిక (*comic strip*), 6. వ్యంగ్యచిత్ర భావిక (*cartoons*).

భావిక అన్నది వర్తమాన కాలంలో పత్రికలలో అత్యధికమైన ప్రాచు ర్యాన్ని పొందింది. సమకాలిక జీవితాన్ని వివిధ కోణాల్లో ప్రదర్శించగలిగిన పాత్రికేయ ప్రక్రియగా రూపొందడమే దాని ప్రాచుర్యానికి ప్రధాన కారణం.

'మ్యూజింగ్స్' భావిక లక్షణాలను కలిగివున్నా, స్థూలంగా ఆషామాషీ వ్యాసలక్షణాలే కనిపిస్తాయని గుర్తించాము. 'మ్యూజింగ్స్'తో సంక్షిప్తత మృగ్యం. వొకే మానసికస్థితి రచన ఆసాంతం కొనసాగదు. భావికల్లో సామా న్యంగా కనిపించే విషయ వైవిధ్యం, ఆత్మీయమైన రచనా విధానం 'మ్యూజింగ్స్'

7. డా. కొలకలూరి ఇనాక్: "తెలుగు వ్యాస పరిణామం", (అనంతపురం, జ్యోతి గ్రంథమాల, 1980), పుట: 395.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లోనూ కనిపిస్తాయి. సమకాలీన వస్తువూ, వస్తువిన్యాసమూ, అనుభూతి తత్పరతా-యీ విషయాలలో 'మ్యూజింగ్స్'కూ భావికకూ పోలిక వుంటుంది.

లాంఛనయుత వ్యాసాలకూ, అషామాషీ వ్యాసాలకూ మధ్య వొక మౌలికమైన భేదం కనిపిస్తుంది. లాంఛనయుత వ్యాసం నియతమైంది. విషయపూర్వకమైంది. తర్కబద్ధమైంది. శాస్త్రీయమైంది. ఆధికారికమైంది. అషామాషీవ్యాసం మౌలికంగా సృజనాత్మకమైంది. కల్పనా, వాస్తవికతా కలిసి వున్నటువంటిది. వొక పక్షిని గురించి చర్చిస్తూ అదేసమయంలో వొక మనిషిని గూర్చి, యంత్రాన్ని గూర్చి పరామర్శించే కల్పనాస్వేచ్ఛ యీరకం వ్యాసంలో వుంటుంది. చేపలులేని సరస్సును గూర్చి చర్చిస్తూ ఆ క్రమంలోనే మానవ స్వభావంగూర్చి ప్రముఖంగా వ్యాఖ్యానించే స్వేచ్ఛ అది. రచయిత అన్వేషణా, దర్శనాత్మక దృష్టీ, జిజ్ఞాసా ఆ స్వేచ్ఛలో యిమిడివుంటాయి. అషామాషీవ్యాసరచయిత లాంఛనయుత వ్యాసరచయితకంటే పాఠకులకు ఆత్మీయుడు. పాఠకులను తనతో సమానంగా భావించడం వల్లనే ఆత్మీయుడవుతాడు.

"We have already suggested some of these but perhaps the most important difference is that the formal essay is mainly factual, informative and argumentative as such is limited to a factual, intellectual exposition of precise areas. At its best it is exact and totally clear. The informal essay on the other hand has no such limitations. It is creative and eclectic, its subject matter can be manipulated so that it becomes related to the larger some times total human experience. The informal essayist is free to wander off into the future or to the farthest star. He may discuss a bird and in doing so say something about man and machines; or he may discuss a fishless pool and in

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

the process comment significantly upon the nature of the man."[8]

"One might even suggest that the formal essay is essentially scientific and inductive in its approach, while the informal essay - though it can easily be as logical as the formal essay - is usually more speculative, exploratory and far ranging in its treatment of its materials. Two in the matter of tone and attitude, the writer of the formal essay speaks as an authority who is explicating his subject to those who know less about it than he does, while the author of the informal essay, it may be pointed out again, speaks, at least apparently as an equal to equals."[9]

లాంఛనయుత వ్యాసం గంభీరమైంది. తర్కసహిత పరిణామంతో వొక జాగరూకమైన అమరికతో లాంఛన వ్యాసం విషయాన్ని అందిస్తుంది. వొప్పిస్తుంది.[10] ఆషామాషీ వ్యాసంలో వొకఖచ్చితమైన నిర్మాణపద్ధతి మృగ్యం. ఆషామాషీ వ్యాసం యీ తరహా వ్యాసాల రూపంలోనూ చలామణి అవుతుంది. 1. సన్నిహిత వ్యాసం (*familiar essay*) 2. కులాసా వ్యాసం (*light essay*)

---

8. Paul. A. Jorgensen and frederick B. Shroyer, ed., The Informal essay, (NewYork. W. W. Norton & Company, 1961), P. IX - XII.

9. Ibid, Page : IX - XII.

10. Formal essay - A serious, carefully organised, logically developed composition designed to inform or persuade.

    Harry shaw, 'Dictionary of literary terms', (New York, Mc. Graw - Hill Book company), Page. 165.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

3. ఆత్మీయ వ్యాసం (*personal essay*). వీటి వస్తువు అనంతం. రచయిత వేలాది మానసిక స్థితుల్లోనూ అనుభూతుల్లోనూ దేన్నైనా ప్రతిబింబించవచ్చు.[11]

అందువల్లనే 'మ్యూజింగ్స్' ఆషామాషీ వ్యాస పరిధిలోకి చేరుతుంది. 'మ్యూజింగ్స్' వొక రచయితా, మేధావీ అయిన వ్యక్తి అంతరంగ ఆలోచనా తరంగాలు. అందులో ఆత్మీయత వుంటుంది. వొక భావుకుడైన రచయిత తన పాఠకులతో సమాన స్థాయిలో మాటాడడం వుంటుంది. స్వీయ జీవితానుభవాల ఆధారంగా సాగిన అన్వేషణా, దర్శనాత్మక దృష్టీ, జిజ్ఞాసా వుంటాయి. వొక విషయం తరువాత మరొక విషయం క్రమ రహితంగా లక్ష్య రహితంగా అక్షర రూపం పొందుతూ వొచ్చినా అందులో వొక నిష్ణాతుడైన రచయిత సృజన శక్తీ, సృజనాత్మక వ్యక్తిత్వమూ మనకు అంతర్లీనంగా కనిపిస్తాయి. చాలా తేలికైన విషయాన్ని ప్రస్తావిస్తూ, మానవీయమైన విలువల్ని గురించి చర్చించడం, వెంటనే గంభీరమైన తాత్వికాన్వేషణా పూరితమైన జిజ్ఞాసను కనబరచడం 'మ్యూజింగ్స్' లో గమనించవచ్చు.

ఆషామాషీ వ్యాసం సాధారణంగా సృజనాత్మకమే. తాత్వికపరమూ, సౌందర్యపరమూ, వుద్యమపరమూ, వ్యక్తిపరమూ అయిన భావనలూ, ఆలోచనలూ రచయిత యిచ్చాను సారం రచనా రూపాన్ని పొందుతాయి. రచన అన్నది రచయిత అనుభవసారం. రచనలో రచయిత వర్తమానం నుంచీ గతం లోకి మళ్ళుతూ అదే సమయంలో భవిష్యత్తులోకి దృష్టి సారిస్తాడు.

"మ్యూజింగ్స్" రచయిత సాధారణంగా తేలికైన సూటిఅయిన శైలిలో తన పాఠకులతో సంభాషిస్తున్నట్లు కనిపిస్తుంది. పాఠకులతో అట్లాంటి తేలికైన సూటిఅయిన శైలిలో సంభాషించాలంటే రచయితకు యెంతో సృజన ప్రజ్ఞా, శైలీ

---

11. Informal essay - A composition without set form or obvious pattern which also goes by the names of familiar essay, Light essay and personal essay, subject matter for an informal essay is infinite; It may reflect any of a thousand moods or feelings.
Harry shaw, op cit, P. 202.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పాటవమూ వుండాలి. జీవితంలో చోటు చేసుకునే ప్రముఖమైన విషయాలు, వొక లాంఛనమైన క్రమ బద్ధమైన చట్రంలో, వాక్య సరళిలో యిమడవు అన్న అవగాహన ఆషామాషీ వ్యాస రచయిత కలిగివున్నట్లు మనకు కనిపిస్తుంది. తేలికైన, సూటి అయిన శైలిని సాధించడం, ఆ సరళమైన శైలిలో తాను చెప్ప దల్చుకున్న ప్రతి విషయాన్ని చక్కగా చెప్పగలగడం రచయిత లక్ష్యంగా వుండాలని ఆషామాషీ వ్యాసరచనలో నిష్ణాతుడైన రచయిత భావిస్తాడు.

> "This casualness, this lightness is the product of a great skill drawing upon intelligence. It also derives from the writer's awareness that the really important things of life are too deep to be framed by formalism, pretensions and syntactical affections. The master of the informal essay has learned that the most difficult attainment of the writer is the ability to write simply - and yet with in that simplicity, to say directly and well every thing that he wants to say."[12]

చలం కూడా ఆ విధంగానే భావించి రోమరోలా వాక్యాల్ని 'మ్యూజింగ్స్'లో వొక సందర్భంలో వుదహరించడం గమనార్హం.[13] ఆషామాషీ వ్యాస రచయిత లక్ష్యమూ అదే. ఆ వ్యాస లక్షణమూ అదే.

---

12. Paul A. Jorgenson and Frederick B. Shroyer, ed., The informal essay, (Newyork, W. W. Norton & Company, 1961), P : IX-XII.

13. "Write it simple, as simple as it's unfolding. Waste no thoght upon the word and the letter, and the subtle vain researches in what the force of the artists today is turned to nought. You are addressing all men; use the language of all men There are no words noble or vulgar ; there is

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆషామాషీ వ్యాసాల్లో మరో వుత్తమమైన సాహిత్య లక్షణం కనిపిస్తుంది. ఆషామాషీ వ్యాసాలు యదార్థ భావన, వూహాత్మక భావనల మధ్య వారధులుగా కనిపిస్తాయి. అవి సాహిత్య ప్రమాణాలను అందుకునే స్థాయిలో వుంటాయి. ఆషామాషీ వ్యాసకారుడు తన రచనలో కొన్ని అంశాలను శక్తి మేరకు సాధించటానికి ప్రయత్నిస్తాడు. అవి: పదబంధాల ఔచిత్యం, సరైన పదాల యెన్నికా, వుద్వేగ పూరిత భావనల సమ్మేళనమూ, విస్తృత మానవ జీవితానుభవాంతర్గతమైన అనంత సూత్రాల స్వేచ్ఛావగాహనా, ప్రగాఢమైన స్పందనా మొదలైనవి.

> "Finally, the informal essay bridges the "factual" and the "imaginative." It is probable that the informal essay best meets the admittedly ambiguous standards of "Literature." Felicity of phrase, precision of word selection, the use of poetic and emotive imagery, symphonic intellectual and emotional patterns unfettered awareness of the broad texture of all human experience and of the infinite threads with which it is woven and the sensitivity of the artist - all are the substances upon which the writer of the informal essay can, and at his best does, draw."[14]

---

no style chaste or impure; there are only words and styles which say exactly what they have to say. Be sound and thorough in all you do; think just what you think - and feel just what you feel. Let the rythm of your heart prevail in your writings ! The style is the soul."
చలం, "మ్యూజింగ్స్," (హైదరాబాద్, చలం సాహితి, 1976), పుట:145.

14. Paul A. Jorgenson and Frederick B. Shroyer, ed., The informal essay, (Newyork, W. W. Norton & Company, 1961). Page ; IX-XII.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'మ్యూజింగ్స్' రచనలో కూడా యీ అంశాల సారం మనం గుర్తించవచ్చు. నిర్భరమైన వుద్వేగమూ, గాఢస్పందనా, అనితర సాధ్యమైన ప్రత్యేక శైలీ, కవితాత్మకమైన వాతావరణమూ, కాల్పనికావేశ పూరితమైన జీవితావగాహనా 'మ్యూజింగ్స్' వ్యాసాల్లో కనిపిస్తాయి.

పైన వివరించిన విధంగా 'మ్యూజింగ్స్' వ్యాసాల్లో ఆషామాషీ వ్యాస లక్షణాలే అధికంగా కనిపిస్తుండడం గమనార్హం.

> 'మ్యూజింగ్స్'ను
> "*Stream of consciousness* రచనలుగా *Surrealist* రచనలుగా కాదు—యెవరయినా వ్యాఖ్యానిస్తే చూడాలని వుంది నాకు" [15]

అని విమర్శకుడు రాచమల్లు రామచంద్రారెడ్డి ఆకాంక్షించాడు.

రా.రా. ఆకాంక్షకు కారణం 'మ్యూజింగ్స్'లో కొన్ని భాగాలు చైతన్య స్రవంతి ధోరణి[16]కి సన్నిహితంగా వుండడమే. అంతే తప్ప అవి చైతన్య

---

15. రాచమల్లు రామచంద్రారెడ్డి, 'సారస్వత వివేచన', (విజయవాడ, విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, 1976), పుట: 54.
16. చైతన్య స్రవంతి *stream of consciousness* అన్నది (నవలా) శిల్పానికి, సంబంధించిన వొక ప్రయోగం. మొదటి ప్రపంచ యుద్ధం తరువాత 'చైతన్య స్రవంతి' నవలలు విశ్వ సాహిత్యం లోకి వొచ్చాయి. యీ నవలలపై విలియం జేమ్సు, హెన్రీ, బెర్గ్‌సన్, ఫ్రాయిడ్‌ల మనస్తత్వ సిద్ధాంతాల ప్రభావం వుంది. ఐన్‌స్టైన్ వంటి శాస్త్రజ్ఞుల సిద్ధాంతాల ప్రభావమూ, ప్లాంక్ ప్రతిపాదించిన 'క్వాంటమ్ థియరీ' ప్రభావమూ వుంది. చిత్ర లేఖనంలో వొచ్చిన 'క్యూబిజమ్' మొదలైన సిద్ధాంతాలూ, కొన్ని సంగీత రచనా ధోరణులూ కూడా యీ తరహా రచనా విధానంపై ప్రభావాన్ని చూపాయి. మనిషి అంతరంగంలో 'యిడ్' 'యీగో'ల మధ్య జరిగే సంఘర్షణను గురించి, 'యిడ్'లో దాగిన తర్కాతీత భావాల గురించి ఫ్రాయిడ్ ఆలోచనలు ప్రపంచ మేధావులకు ప్రేరణాలయ్యాయి. ఆ ప్రేరణా ఫలితమే 'చైతన్యస్రవంతి' విధానం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

స్రవంతి ధోరణిలో రాయబడినవని కాదు. రాయబడ్డ రచనలని రా.రా. వుద్దేశ్యం కూడా కాదు. 1948 కి ముందు చలం జేమ్స్ జాయిస్‌ను కానీ వర్జీనీయా వుల్ఫ్‌ను గానీ యెరగడు.[17] దీన్ని బట్టి చైతన్య స్రవంతి విధానంలో చలానికి సాహిత్య పరచయం లేదని తెలుస్తుంది. 'మ్యూజింగ్స్' రచన 1937 లోనే ప్రారంభమైంది

చైతన్య స్రవంతి ధోరణి ప్రధానంగా అంతరంగ చిత్రణకు సంబంధించింది :

> "Stream of consciousness : A term coined by William James in principles of psychology(1890) to denote the flow of inner experiences. Now an almost indispensable term in literary criticism, It refers to that technique which seeks to depict the multitudinous thoughts and feelings which pass through the mind. Another phrase for it is 'Interior Monologue..'"[18]

చైతన్య స్రవంతి విధానంలో కథకు ప్రాధాన్యం లేదు. పాత్రల ఆలోచనా సరళి ఆవిష్కరణా మనస్తత్వ విశ్లేషణా యీ విధానంలో ప్రధానం. కాల నియమం స్వల్పం. పాత్రల ఆలోచనా ధోరణుల వల్ల వాటి సంబంధాలు అర్థ మవుతాయి. పాఠకుల మధ్యగానీ వెనుకగానీ రచయిత నిలబడి తన పాత్రలన్నిటి. గురించి సర్వజ్ఞత్వాన్ని ప్రదర్శించడు. పాత్రల ఆలోచనలను ఆవిష్కరిస్తాడు. పాఠకులనే పాత్రలగురించి తెలుసుకోమని పురికొల్పుతాడు. యీ విధానంలో గతం, వర్తమానం కలగలిసి పరుగులు తీస్తాయి. చైతన్య స్రవంతులలో పాఠ కులు వర్తమానంలోంచీ గతంలోకి గతంలోంచి మళ్ళీ వర్తమానంలోకి, భవిష్యత్తు లోనే ప్రయాణిస్తారు. వొక రచనలోని చైతన్య స్రవంతులలో వొక ఖచ్చితమైన వరుస పొందిక వుండవు.

---

17. చలం, 'అముద్రిత వుత్తరం' చూ. చేకి రాసిన వుత్తరం.

18. J. A. Cuddon, "A dictionary of Literary terms," (Delhi, Clarion Books, Jan, 1980), Page ; 661.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చైతన్య స్రవంతి అంటే మనం సాధారణంగా చెప్పుకునే స్వగతాలు కావు. చైతన్య స్రవంతివిధానమూ, ఫ్లేష్‌బాక్ ధోరణీ వొకటి కాదు. 'స్వగతం' అన్నది సాహిత్యంలో యెప్పటి నుంచో కనిపిస్తుంది. సంప్రదాయ ధోరణిలో కనిపించేది స్వగతం (*monologue*).[19] అయితే చైతన్య స్రవంతి విధానంలో కనిపించేది అంతరంగ భాషణం(*Interior monologue*)అని చెప్పాలి. స్వగతానికీ అంతరంగ భాషణకూ తేడా వుంది. స్వగతం ద్వారా పాత్ర వెల్లడించే భావాలలో తర్కబద్ధమైన అమరిక వుంటుంది. అంతరంగ భాషణలో తర్కబద్ధమైన అమరిక సూటిగా స్పష్టంగా వుండదు. అందులో వొక కాలక్రమం వుండదు. అంతర సంభాషణలో మెదడు నుంచి ప్రసరించే ఆలోచనలనూ, స్పందనలనూ జాగ్రదవస్థలోనే సరాసరి వెలిబుచ్చడం వుంటుంది :

> "Interior monologue is then a direct quotation from the mind in the process of creating either thoughts or impressions and is carried on completely in the active state. It may concern itself with the entire area of consciousness (not merely the language area) or with any part there of."[20]

అంతరంగ భాషణలో ప్రత్యక్ష ధోరణీ, పరోక్ష ధోరణీ వున్నాయి. చైతన్య స్రవంతి ధోరణిలో రాయబడే రచనలు వేటికవే ప్రత్యేకత కలిగి వుంటాయి. వాటిలో వొకదానికి మరొకదానికి చాలా భేదాలుంటాయి. రచయిత శిల్ప ప్రజ్ఞను బట్టి చైతన్య స్రవంతి రచనా విధానంలో వైవిధ్యమూ, వైలక్షణ్యమూ వుంటాయి.

---

19. Monologue : A term used in a number of senses, with the basic meaning of a single person speaking alone - with or without audience.
J.A. Cuddon, op., cit, Page : 40).

20. Melvin fried man, "stream of consciousness a study in literary method", (New Haven : Yale University press, 1955), page ; 7.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'మ్యూజింగ్స్' లోని ప్రతి ఖండికలోనూ చైతన్య స్రవంతి ధోరణి ఛాయలు మనకు కొన్ని గోచరిస్తాయి. ఆలోచనా సరళిలో క్రమరాహిత్యం, స్పందనలనూ, ఆలోచనలనూ మెదడు నుంచి సరాసరి వ్యక్తీకరించడం, వర్తమానంనుంచి గతంలోకి, గతంనుంచి వర్తమానంలోకి వెంటవెంటనే వెళ్లడం యింద్రియానుభూతులను యథాతథంగా ఆవిష్కరించడం మొదలైన అంశాలన్నీ 'మ్యూజింగ్స్'లో మనం గుర్తించవచ్చు.

వివిధ చైతన్యావస్థల్లో రచయిత తన అంతరంగాన్ని కూడా తరచడం 'మ్యూజింగ్స్'లో కనిపిస్తుంది. రచయిత తన 'లిబిడో'లో దాగిన విషయాలను కూడా వ్యక్తీకరిస్తాడు. తద్వారా రచయిత మనస్తత్వం ఆవిష్కరింపబడుతూ వుంటుంది. 'మ్యూజింగ్స్' వొక పాత్ర (రచయిత) అంతరంగ ఆలోచనా సరళికి అక్షర రూపం మాత్రమే. యిందులో మరో పాత్రకు తావులేదు. ఆ పాత్ర కల్పిత పాత్ర కాదు. వొక యితివృత్త ప్రయోజనాన్ని ఆశించి చిత్రీకరించిన రచన కాదు. చైతన్య స్రవంతి ధోరణికి సన్నిహితంగా కొన్ని లక్షణాలు మాత్రం మ్యూజింగ్స్‌లో కనిపిస్తాయి. 'మ్యూజింగ్స్'లో కనిపించే కొందరు వ్యక్తులూ, చిత్రణా రచయిత దృష్టి నుంచీ జరిగింది. వొక విధంగా చైతన్య స్రవంతి విధానంలో పాత్రల అంతరంగ కథనం బట్టి యితివృత్తం లేదా పాత్ర జీవితం తెలిసినట్లు 'మ్యూజింగ్స్'లో రచయిత అంతరంగ మథనం (ఆలోచనల సమాహారం) నుంచీ, రచయిత వ్యక్తిత్వమూ, అనుభవాలూ, ఆలోచనా విధానమూ మనకు తెలుస్తాయి. చైతన్యస్రవంతి ధోరణి 'మ్యూజింగ్స్'లో కన్పించినా శిల్ప ప్రక్రియగా చైతన్యస్రవంతి సాహిత్య సూత్రాలు 'మ్యూజింగ్స్'కు పూర్తిగా అన్వయింపబడవన్న విషయాన్ని గుర్తించాలి.

'మ్యూజింగ్స్'లో భావికకు సంబంధించిన కొన్ని లక్షణాలున్నాయి. అంతమాత్రం చేత వీటిని పూర్తిగా భావికలనడానికి వీలులేదు. యెందుకంటే భావికేతర లక్షణాలు కూడా వీటిలో చోటు చేసుకున్నాయి కాబట్టి. అలాగే 'మ్యూజింగ్స్'లో ఆషామాషీ వ్యాసలక్షణాలన్నీ వున్నాయి. కానీ ఆషామాషీ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వ్యాసం అనడానికి వీలులేదు. చైతన్య స్రవంతి ధోరణులను కూడా మనం యీ వ్యాసాల్లో గుర్తించవచ్చు. ఆ ధోరణికి సన్నిహితంగా కనిపించినా చైతన్య స్రవంతి సాహిత్య ప్రక్రియ సూత్రాలు వీటికి వర్తించకపోవడం గమనార్హం. భావిక లక్షణాలూ, చైతన్య స్రవంతి ధోరణీ. కొంత కొంత; ఆషామాషీ వ్యాస లక్షణాలు పూర్తిగా కలగలిసిన వొక విలక్షణ వ్యాస సంబంధి వుపప్రక్రియగా రచయిత ప్రత్యేక ముద్రతో యీ రచన కనిపిస్తుంది. 'మ్యూజింగ్స్' తెలుగులో వ్యాస విభాగానికి చెంది చైతన్య స్రవంతి లక్షణాలున్న వొక వుపప్రక్రియ అని స్థూలంగా నిర్వచించుకోవచ్చు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

5

చలం ప్రధానంగా కాల్పనికుడు.[1] ఆ కాల్పనికతలోని విభిన్నాంశాలే చలం జీవితంలోనూ, సాహిత్యంలోనూ చోటు చేసుకున్నాయి. అతని కాల్పనిక ప్రాపంచిక దృక్పథమే అతని సృజననుకూడా నిర్ణయించింది. కాల్పనిక వాదంలోని తాత్విక మూలాలను గమనిస్తే చలం సృజనాత్మక వ్యక్తిత్వాన్ని అర్థం చేసుకోవచ్చు.

కాల్పనిక వాదంలో ప్రధానంగా వుద్రేకపూరితమైన, అతీంద్రియమైన తాత్విక పద్ధతి కనిపిస్తుంది. పరిపూర్ణమైన అనుభవమూ, ప్రగాఢమైన అనుభూతి సంపదా సత్యాన్వేషణకు అత్యావశ్యకాలుగా కాల్పనిక వాదం భావిస్తుంది. హేతువు కృత్రిమమూ, విశ్లేషణాత్మకమూ కాబట్టి అది పరమసత్యాన్ని తెలుసుకోవడానికి అసమర్థమని కూడా యీవాదం భావిస్తుంది :

---

1. యీ అధ్యాయంలో చలం ప్రాపంచిక దృక్పథాన్ని సూత్ర ప్రాయంగా తెల్పడంవుంది. మూడవ అధ్యాయంలోని వస్తు పరామర్శను యీసందర్భంలో దృష్టాంతంగా తీసుకోవచ్చు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"......the epistemology of romanticism is exclusively emotional and intuitive, stressing the necessity for fullness of experience and depth of feeling if reality is to be understood. Reason, being artificial and analytical, is inadequate to the task of comprehending the Absolute: Knowing is living, and the Philosopher must approach nature through inspiration, longing and sympathy."[2]

ఆత్మాశ్రయమైన ధోరణితో ప్రపంచాన్ని చలం చూశాడు స్వీయానుభవాలు, అనుభూతులు ఆధారంగా సత్యాన్వేషణకు పూనుకున్నాడు. హేతువిధానం సత్యాన్ని తెలుసుకోవడానికి అసమర్థమని భావించాడు. యీ కాల్పనిక భావనల నుంచే అతని సృజనా, వ్యక్తిత్వమూ రూపుదిద్దుకున్నాయి. అరుణాచలంలోని అవసానదశవరకు చలంలో ప్రకృతి ప్రీతి కనిపిస్తుంది. ఆత్మాశ్రయమైన గాఢమైన అనుభూతిసంపదా, నిజాయితీ, ఆవేశం, స్వేచ్ఛాకాంక్ష, వ్యక్తిత్వ ప్రకర్ష కనిపిస్తాయి. యింకా కాల్పనికుల్లో సాధారణంగా కనిపించే వివిధ ఋణాంశాలూ, ధనాంశాలూ చలం సృజనాత్మక వ్యక్తిత్వంలో మనం గమనించవచ్చు. సుఖవాద ఛాయలుకూడా మనం గుర్తించవచ్చు. వొక్కమాటలో చెప్పాలంటే చలంలోని కాల్పనిక ధోరణి సంకీర్ణమైంది.

కాల్పనికవాదం ప్రధాన లక్షణాలలో ప్రకృతి ప్రీతి వొకటి. వ్యాపార నాగరికతావిర్భావ దశలో తలయెత్తే యాంత్రిక నాగరికతనుంచీ నిసర్గ ప్రకృతి మధ్యకు తరలి పోవాలనే తత్వం చాలామంది కాల్పనికవాద రచయితల్లో వుంది. యిది చలంలోనూ కనిపిస్తుంది. చలం ప్రకృతి ఆరాధన కేవల ప్రకృతివుపాసన కాదు. దానివెంట చలం సుఖవాద దృష్టికూడా వుంది. ప్రకృతి వుపాసనలో చలం ప్రకృతి పరిణామాన్నీ, జంతుజీవన విధానాన్నీ, ప్రకృతికీ మానవ

2. *Dagobert D. Runes, 'The Dictionary of Philosophy'* (*New York, Philosophical Library, 1942*), *P ; 272-273.*

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సమాజానికీవున్న సంబంధాన్ని సమగ్రంగా సమాలోచన చేయకపోవడంవల్ల ఆ వుపాసన కాల్పనికంగానే కనిపిస్తుంది. అయితే ఆ కాల్పనికోపాసనలో నిజాయితీ వుంది. నిర్భరావేశం వుంది.

ప్రకృతిద్వారా లభించే అనుభూతులను నిసర్గంగా ఆవిష్కరించాలని కాల్పనికవాదం భావిస్తుంది. సామాజికమైన లేదా కళలకు సంబంధించిన భావాలను స్వేచ్ఛగా లోతుగా యేవిధమైన నిబంధనలు లేకుండా అనుభూతి చెంది ప్రకటించాలని నిర్దేశిస్తుంది. కాబట్టి వూహలో, అనుభూతిలో కాల్పనికవాదం వుత్తేజాన్ని వెతుకుతుంది.

> "Romanticism stresses the values of sincerity, spontaneity and passion as against the restraint and cultivation demanded by artistic forms and modes. It reasserts the primacy of feeling, imagination and sentiment, as opposed to reason. It maintains that art should concern itself with the particular and concrete, observing and reporting accurately the feelings aroused by nature, with no idealization or generalization. It commands the artist to feel freely and deeply and to express what he has felt with no restraints, either artistic or social. It seeks in works of art a stimulus to imagination and feeling, a point of departure for free activity, rather than an object that it can accept and contemplate."[3]

చలంలోని భావ ప్రకటనాస్వేచ్ఛ, గాఢమైన అనుభూతి, సామాజికాంశాల పట్ల నిర్భయమైన అభిప్రాయ ప్రకటనా, తదనుగుణమైన వైయక్తి కాచరణా

3. Dagobert D. Runes, 'The Dictonary of Philosophy' (New York, Philosophical library, 1942), Page : 272-273.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గమనార్హమైనవి. విగ్రహ విధ్వంసకుడుగా చలం చేసిన విమర్శ, తిరుగుబాటూ యీ అంశంలోని భాగాలే.

కళారూపంలో ఆత్మాశ్రయాంశాలు, పరాశ్రయాంశాలూ కలిసివుంటాయి :

'The artistic image embraces an organic unity of objective and subjective elements."[4]

జీవితంలోని కొన్ని భాగాలను కళ ప్రతిబింబించడమే కాకుండా వొక విధంగా కళాకారుని ఆత్మకథా చిత్రణ కూడా అయివుంటుంది. కళలో ఆత్మాశ్రయధోరణి మౌలికతకూ, తాజాతనానికీ నిదర్శనం :

"Every artistic image represents not only a reflection of specific "slices" of life. but in a certain sense a kind of self-portrait of the artist. Behind the image there always stands its creator. The subjective factor is an indication of the originality and freshness of an artist."[5]

చలం 'మ్యూజింగ్స్'లో వస్తువు సామాజికమైందే. అయితే చలం ఆత్మాశ్రయధోరణివల్ల అది రచయిత అంతరంగ చిత్రణగా రూపొందింది.

ఆత్మాశ్రయధోరణివల్ల కళాకారుని కళలోని ప్రాపంచిక దృక్పథం వక్రీకరణ చెందుతుంది- అన్నమాట చలం పట్లా వాస్తవమైంది.

"The subjective factor in an artist's work, his ideological and aesthetic standpoint and his creative activity are shaped by his world outlook. In the final analysis the subjective factor in artist's work represents a fruit of

---

4. Avner Zis, 'Foundations of Marxist aesthetics', (Moscow, Progress Publishers, 1977), : 94.
5. Ibid, 208 Page : 94.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

> the age, the social structure of his immediate world and his particular psychological make-up and ideology. Ultimately, the artist's world out look is aesthetically refracted in his subjective approach."[6]

చలం ప్రాపంచిక దృక్పథాన్ని నియమించింది యీధోరణే. చలం దృష్టిని శాస్త్రీయమైన, వాస్తవికమైన భౌతిక ప్రపంచావగాహననుంచి మార్మికంగా మరల్చి అతని ప్రాపంచిక దృక్పథాన్ని పాక్షికమూ, పారలౌకికాకర్షకమూ చేయగలిగిందీ యీధోరణే.

ఏ కళ రచనలోని వస్తువు రచయిత అంతరంగ ప్రపంచంద్వారా అతని ఉద్రేకాలద్వారా, ఆలోచనలద్వారా ప్రసారితమవుతుంది. రచయిత అవగాహనకు అందిన జీవితం, జీవితంపట్ల అతని దృక్పథం. ఒక్కమాటలో చెప్పాలంటే అతని ప్రాపంచిక దృక్పథం వస్తువునుంచి విడదీయరానిది :

> "It was remarked earlier that when depecting this or that phenomenon drawn from life the artist always lets it pass through the prism of his own inner world. his emotions, ideas and musings as he evaluates them from an ideological and aesthetic point of view: thus his understanding of life, his attitude to it, in a word, his world out look is an essential ingredient the content of his work."[7]

చలం ప్రాపంచిక దృక్పథం కాల్పనికమైంది. 'మ్యూజింగ్స్'లోని వస్తువు చలం ఉద్వేగపూరితమైన, కాల్పనికమైన, ఆదర్శపరమైన అంతరంగం ద్వారానే ప్రసారితమైంది. అందువల్లనే వివిధ సామాజికాంశాలపై చలం చేసిన వ్యాఖ్యానాల్లో చర్చల్లో ధనాంశాలూ కనిపిస్తాయి. ఋణాంశాలూ కనిపిస్తాయి. సాధారణంగా

---

6. Avner Zis, Op., Cit, Page : 96.
7. *Ibid* 125.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కాల్పనికుల్లో సాహసమూ, దార్శనికతా, అతిశయమూ, అన్వేషణాసక్తీ, స్వాతంత్ర్య కాంక్షా మొదలైన ధనాంశాలు వుంటాయి. ఆత్మపరాయణత్వం, మార్మికత, మతావేశం, చాంచల్యం మొదలైన ఋణాంశాలూ వుంటాయి.

> "Romantic charactaristics tended to be negatively fanaticism, crankiness, mysticism and egotism : and positively insight, daring, grandeur' exploration and independence."[8]

చలంలో బలంగా కనిపించే స్వేచ్ఛాకాంక్ష ప్రధానమైన కాల్పనికాంశం. చలం కోరిన స్వేచ్ఛ పరమస్వేచ్ఛ. చలం కోరిన స్వేచ్ఛకు సామాజికమైన నిర్దిష్ట స్వరూపములేదు. స్వభావములేదు. అయితే వ్యక్తివికాసానికి అడ్డుతగిలిన కొన్ని సామాజిక భావాలనూ, నియమాలనూ ఖండించడంలో, యెదుర్కొనడంలో చలం చేసిన యుద్ధం అభ్యుదయకరమైంది. తెలుగు సాహిత్యంలోని కాల్పనిక వాదుల్లో చలంలాంటి అతివాదులు మృగ్యం. అందువల్ల చలం తన యుద్ధంద్వారా సాధించిన అభ్యుదయం అనితర సాధ్యమైన పాత్ర నిర్వహించింది.

ఆ యుద్ధం కొంతకాలం చలం జీవితంలో, తెలుగు సాహిత్యంలో అభ్యుదయకరమైన పాత్రను నిర్వహించింది. ఆ పోరాటంలో ఆవేశంవుంది. ఆదర్శం వుంది. అంతులేని సాహసంవుంది. సామాజిక ప్రగతికి నిరోధకంగా నిలిచిన పాత విలువల్ని పునాదుల్తో కూలదోసిన చలం, పీడననూ, అధికారాన్నీ సహించలేదు. సహించక పోవడంలో చలంలో అరాజకవాది (*anarchist*) లక్షణాలు కనిపిస్తాయి. అందువల్లనే తర్వాత తర్వాత చలంకోరిన స్వేచ్ఛ పూర్తిగా ఆత్మాశ్రయమై ఆధ్యాత్మికమైన దశలో ఆత్మపడే ఆరాటానికి సంకేతంగా నిల్చింది.

చలంలేవనెత్తిన కొన్ని ప్రశ్నల్లో, ఆలోచనల్లో దార్శనికత వుంది. స్త్రీ పురుష సంబంధాల్లో చలం ఆశించిన స్వేచ్ఛ, సమానత్వం అన్నవి కేవలం భౌతిక పరిస్థితుల్లో మార్పువల్లే రావు. సంస్కార స్థాయిలో మార్పుద్వారానే అది

---

8. Bliss perry, "A study of prose fiction", (Boston, Houghton Miffir company, 1920), page ; 261.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పూర్తిగా సాధ్యం. వ్యష్టివాది అయిన చలానికి యే సంస్థాగతమైన మార్పుల్లోనూ నమ్మకంలేదు, యే నూతన వ్యవస్థా నిర్మాణం పట్ల శ్రద్ధలేదు. అతనిలోని చాంచల్యం, సంశయ మనస్తత్వం దేనికీ నిబద్ధుణ్ణి కానివ్వలేదు. అయితే స్త్రీ పురుష సంబంధాల్లో మోహగతమూ, ప్రేమగతమూ అయిన అపారమైన స్వేచ్ఛను కోరిన ఆదర్శ సమాజం చలం దర్శనం. ఆ దర్శనంలో స్త్రీపురుషుల సమానత్వ ప్రకటన కూడా వుంది. తన దర్శనాన్ని ఆచరణలో రుజువుపరచడానికి వ్యక్తిగా జీవిత పర్యంతం ప్రయత్నించాడు. ఆ అనుభవాలనూ, అనుభవాలనుంచీ కలిగిన స్పందనలనూ తన సృజనలో వ్యక్తీకరించాడు. సమకాలిక సామాజిక చైతన్యాన్ని వాస్తవికంగా వ్యక్తీకరించిన మేరకు అది విప్లవకరం అయింది. అందని ఆదర్శంగా వ్యక్తీకరించిన మేరకు అది ఆకర్షణగా తయారైంది. కానీ అసహనానికి గురి అయింది. సామాజిక ఆచరణకు పనికిరానిదైంది. దానివల్ల ఆ ఆకర్షణపట్ల సమాజంలో భయమూ మెచ్చుకోలూ రెండూ కనిపిస్తాయి. చలం సమాజం నుంచి ప్రతిఘటనను యెదుర్కోవాల్సి వచ్చింది. వొంటరివాడు కావలసి వచ్చింది. చలం కాల్పనిక ఆదర్శ దర్శనంలో నిర్మాణ దృక్పథం, సమగ్ర సామాజిక దృష్టీ లుప్తం అయ్యాయి.

చలం ఆత్మవంచన యెరగడు. నిర్భయుడుగా నిజాయితీపరుడుగా తన జీవితమంతా తాను నమ్మినదానిని తన అనుభవంలో అన్వేషిస్తూ జిజ్ఞాసతో, సత్యాన్వేషణా తత్పరతతో చలం జీవించాడు. కొన్ని నూతనమైన విలువల ప్రతిపాదనలో చలం చేసిన సాహసం, పూనిన వుద్యమత్వం చారిత్రకంగా కొన్ని పరిమితుల్లో ప్రయోజనాన్ని సాధించాయి అన్న విషయాన్ని గుర్తించక తప్పదు. కాబట్టి చలాన్ని అర్థం చేసుకోవడం అంటే వొక చారిత్రక దశను అర్థం చేసుకోవడమే అవుతుంది. చలంలో కనిపించే కాల్పనిక ధనాంశాలే అతని సాహిత్యానికి వొక చారిత్రక ప్రయోజనాన్ని కలిగించాయి.

చలం రచనాంశాలలో ప్రధానమైంది మార్మికవాదం.[9] వొకసారి మత సంప్రదాయ విచ్ఛేదకుడుగా దర్శనమిచ్చే చలం మరొకసారి విశ్వమత బోధకుడుగా

---

9. Mysticism : The belief in the spiritual intuition of truths beyond the reach of reasoned under

(మిగతా 212వ పేజీలో)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గోచరిస్తాడు మూఢ నమ్మకాలను నిరసించే చలం అష్టగ్రహ కూటాలను విశ్వసించడమూ కనిపిస్తుంది. యీ వైరుధ్యాలకు ప్రధానకారణం తాత్విక స్థాయిలో అతనికిపున్న చాంచల్యం. కాల్పనికుల్లో కనిపించే యీ చాంచల్యం చలంలో ఆతని జీవితమంతటా పరచుకున్నట్లు గుర్తించవచ్చు.

అలాగే అతని సంశయ మనస్తత్వంకూడా. చలం జీవితంలో వొక నిశ్చితమైన నిస్సంశయ తాత్విక నిమగ్నత లేకపోవడానికి యీ చాంచల్యమే యీ సంశయవాదమే కారణం. చలం మార్మికతలోకూడా వైష్ణవ మధురభక్తి తత్వం, సూఫీప్రణయ తత్వం, టాగూరు సౌందర్య సత్యాన్వేషణాతత్వం, రమణ మహర్షి సాధన మార్గం యివన్నీ సంకీర్ణంగా కనిపిస్తాయి. కాల్పనికుల్లో కనిపించే యీ రుణాంశ చలం జీవిత చరమ భాగంలో పరాకాష్టనందుకుంది. మార్మికుడుగా చలం సాధించింది యేమిటి? మార్మికవాద ఛాయలున్న మౌలిక సాహిత్యాన్ని యేమాత్రం ఆయన సృష్టించలేకపోయాడు. (యశోదా గీతాలు, సుధ చలం అపరిపక్వ మార్మిక ప్రతిధ్వనులే).

చలం జీవితాన్ని వ్యాఖ్యానించగల ప్రధానసూత్రం సుఖవాదమని రాచమల్లు రామచంద్రారెడ్డి వొక ప్రతిపాదన చేశాడు:

> "చలం జీవితాన్ని మొదటినుండి చివరిదాకా *drive* చేసింది *hedonism* అందే సుఖవాదం. లేదా స్వసుఖవాదం. చలం మేధావి గనుక ఆ వాదాన్ని సిద్ధాంత స్థాయికి తీసుకుపోయి, ఒక ఉద్యమంగా - ఒక సాహిత్య ఉద్యమంగా రూపొందించినాడు : కానీ

---

standing : direct contact with supernal powers without the intervention of the reason or of a offciating priest. By virtue of its meaning, mysticism itself defies reasoned exposition. It has been facetiously defined as 'I' surrounded by mist and shism. Yet almost every artist hope for it's functioning.

Joseph T. shipley, 'Dictionary of world literary terms', (London, George Allen & unwin Ltd. 1970), page ; 206.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆ వాదంలో ఒక క్రమ పరిణామం వచ్చింది. రూసోలో లేని భావుకత్వమూ, చిత్తశుద్ధీ చలంలో వున్నందువల్లా : వాటి కారణంగా చలంలో విశ్వాసం స్థిరపడకుండా నిరంతర సందేహమూ, జిజ్ఞాసా యేర్పడినందువల్లా, బహుశా వయసుతోనూ, జీవితానుభవంతోనూ వచ్చిన మార్పులవల్ల కూడానేమో, చలంలో ఒక క్రమ పరిణామం వచ్చింది."[10]

సుఖవాద తాత్వికులుగా ప్రసిద్ధి పొందిన అరిస్టిపస్ (*Aristippus B C 435-355*), ఎపిక్యూరస్ (*Epicurus BC* 341 - 270), హాబ్స్ (*Hobbes A.D* 1588-1679), బెన్థామ్ (*Bentham A.D* 1748-1832) మొదలైన వారందరూ కొద్దికొద్ది విభేదాలతో జీవితగమ్యం సుఖమనే సిద్ధాంతాన్ని అంగీకరించినవారే. సుఖవాదం సాంప్రదాయిక ప్రయోజనవాదం (*traditional utilitarianism*)లో భాగమే.

సుఖవాదంలో రెండు దృక్పథాలున్నాయి. వొకటి నైతిక సుఖవాదం (*Ethical Hedonism*), రెండు మనోవైజ్ఞానిక సుఖవాదం (*psychological hedonism*).

> "Hedonism (Greek, 'n d o r n', "pleasure") is a term which refers to either of two distinct but related views, one a thesis in normative ethics the other a generalization about human psychology."[11]

సుఖం మాత్రమే వాంఛనీయం అన్న విషయాన్ని నైతిక సుఖవాదం బలపరుస్తుంది. సుఖం కలిగించే విషయాలు వుపేక్షనీయాలని యీ వాదం

---

10. రాచమల్లు రామచంద్రారెడ్డి, 'సారస్వత వివేచన', (విజయవాడ, విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, 1976), పుట : 67.
11. Paul Edwards, 'The Encylopedia of Philosophy' (Newyork, The MacMillian company & The Free Press, 1967), Vol. 3.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భావిస్తుంది. దీనికి అనుబంధించి మన శాస్త్రపరంగా మనోవైజ్ఞానిక సుఖవాద దృక్పథం రూపుదిద్దుకుంది. వీటి రెంటి సాధారణ లక్షణం మనిషి క్రియలు, కోర్కెలు, సుఖం లేదా బాధలచే నిర్ణయింపబడతాయి అని ప్రతిపాదించడం. మనోవైజ్ఞానిక సుఖవాదం వొక స్థాయిలో వున్న విషయాలు మరోస్థాయిలో వున్న విషయాల కంటే యెక్కువ ఆనందాన్నిచ్చే పక్షంలో లేదా యెక్కువ బాధని కలిగించే పక్షంలో మనిషి వాటికే ప్రాముఖ్యం యిచ్చేందుకు సిద్ధపడతాడని మానసిక ప్రేరణకు సంబంధించి సిద్ధాంతం చేస్తుంది.

> "Ethical Hedonism the first view called 'Ethical Hedonism' affirms that only pleasure is intrinsically desirable and only displeasure (or pain) is instrinsically undesirable. More fully stated, it is the thesis that only pleasant states of mind are desirable in themselves; and that one state of affairs is more desirable in itself than another state of affairs if and if only it contains more (in some sense) pleasant state of mind than the other (the quantity of value in a state of affairs being measured by the quantity of pleasure in it)."[12]

> "Goal is pleasure : The first and historically most important form of the theory of psychological hedonism may be called the goal is pleasure theory, according to which a person is motivated to produce one state of affairs in preference to another if he thinks it will be more pleasant or less unpleasant, for himself."[13]

లోకంలో సుఖం, దుఃఖం రెండే విలువన్నాయని చలం భావిస్తాడు. అతని దృష్టిలో జీవితం అంటే బాధని తప్పించుకుంటూ సుఖాన్ని వెతుకుతూ మనిషి

12. Paul Edwards, op., cit, Vol. 3.
13. Ibid,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చేసే ప్రయత్నం. చలం ఆనందాన్ని యివ్వని జ్ఞానం వ్యర్థమంటాడు. చలం ఆనందోపాసి. సుఖమూ బాధా యీ రెండు విలువలూ, అతని జీవితంలో క్రియల్నీ, ఆలోచనల్నీ, ఆకాంక్షల్నీ, కొంతమేరకి నిర్దేశించాయి. చలం వొక స్థాయినుంచి మరొక స్థాయికి ఆనందాన్వేషణాసక్తుడై పరిణమించడం గమనార్హం. చలం ఆనందోపాసన వొక దశలో (1921-1936) శరీరగతమూ మరొక దశలో (1936-1979) ఆత్మగతమూ. శరీరగతమైన ఆనందోపాసన భౌతికమైంది. ఆత్మగతమైన ఆనందోపాసన అధి భౌతికమైంది. ఆధ్యాత్మిక పథంలో చలం ప్రవేశంకూడా యీ ఆనందాన్వేషణలో భాగమే.[14] చలంజీవితంలోనూ సృజనలోనూ బలంగా అల్లుకుపోయిన అంశంగాయిది కనిపిస్తుంది. చలం కాల్పనిక సాహిత్య జీవిత దృక్పథానికి యీ అంశం తోడవడంవల్ల వొక విధమైన ప్రత్యేకత యేర్పడడం గమనార్హం. సుఖవాదం ప్రకారం పూర్తిగా చలం తన జీవితాన్ని సాహిత్యాన్ని నడుపుకున్నాడనడం సరికాదు. చలంలో కాల్పనికవాదంలోని యెన్నో అంశాలు సంకీర్ణంగా యెట్లా అయితే కలసిపోయాయో, యీ సుఖవాద తత్వం కూడా అంతర్లీనంగా అతని వైయక్తిక జీవితాన్నీ సృజనాత్మకతనూ ప్రభావితం చేస్తూ వొచ్చింది. చలం ప్రధానంగా కాల్పనికుడు సుఖవాద తత్వం అతని జీవితంలో సాహిత్యంలో వొక బలమైన అంశం.

చలంలో విభిన్నాంశాల సమ్మిశ్రం కనిపిస్తుంది. వీటి సంకీర్ణత అతని సృజననూ, జీవితాన్నీ అవగాహన చేసుకునే వారికి ప్రతిబంధకమవుతూ వుంటుంది. వొక చారిత్రక సంధి దశలో పుట్టిన మేధావి రచయిత అయిన చలం వ్యక్తిత్వంలోని యీ సంకీర్ణతను కె. వి. రమణారెడ్డి గుర్తించాడు :

14. "You see I am giving a chance to Bhagavan. ఆడపిల్లల నుంచి నేను పొందిన ఆనందంకన్న గొప్ప ఆనందాన్ని స్తానంటున్నారు భగవాన్, ఆ ఆనందం కోసమే నా అన్వేషణ. And beeing a constant experimenter. I seek and wish to know, what this new (or most ancient) happiness is."
చలం, 'చలం ఉత్తరాలు', (విజయవాడ, దేశి ప్రచురణ, 1957), పుట. 118.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"చలం సామాజిక విప్లవకారుడా ? కాదు. ప్రేమ, పెళ్ళి, సెక్సు, సౌఖ్యం విషయాలలో పితూరీదారా ? ఔను. సోషలిస్టా ? కాదు. రేడికలా ? ఔను. అతనీ గమ్యం శ్మశానమా ? కాదు. పోనీ ఉద్యానమా ? అదీ పూర్తిగా కాదు, చలం పూర్తిగా ఏదీ కాదు. హెడొనిస్టా? స్పిరిచువలిస్టా? మహానుభావుడా? ప్రవక్తా? కాస్త కాస్త." 15

డా॥ కేతు విశ్వనాథరెడ్డి అభిప్రాయంలో :

"వీరేశలింగ యుగ సంస్కరణ భావాలూ, అర్థమత భావాలూ, కాల్పనిక యుగ వ్యక్తివాద, అజ్ఞేయవాద, సుఖవాద, విగ్రహ విధ్వంసక భావాలూ - వీటి సంకీర్ణ సమ్మిశ్రమంతో జీవితసత్యాలను చెప్పకపోయినా జీవితంలోని అసత్యాలను కాల్పనిక విప్లవ భావుకతతో ఖండించి ఒంటరివాడుగా జీవించిన రచయిత. 16

యీ విభిన్నాంశాల సంకీర్ణ సమ్మిశ్రంవల్ల చలం సృజనాత్మక వ్యక్తిత్వం సాహిత్య ప్రపంచంలో వొక కొరుకుడు పడని అంశంగా తయారైంది.

చలం తాత్త్విక మూలాలు కాల్పనిక వాదంలో వున్నాయి. తెలుగుసాహిత్యంలోని చాలామంది కాల్పనికులలాగా చలం నిష్క్రియాపరుడైన కాల్పనికవాది (*Pastive romanticist*) కాదు. చలంలోని నిర్భయత్వం, నిజాయితీ, సాహసం ప్రత్యేకమైనవి. వ్యష్టివాది అయినప్పటికీ తన జీవితాన్ని 'చలం కుటుంబం' కేంద్రంగావొక వుద్యమంగా ప్రయోగంగానడుపుకున్నాడు. కాబట్టేచలం క్రియాశీలకమైన కాల్పనిక

15. వెన్నవరం ఈదారెడ్డి, 'చలం నవలలు - సామాజిక చైతన్యం,' (హన్మకొండ, మయూరి ప్రింటింగ్ ప్రెస్ 1980), పుట *xxI.*

16. కేతు విశ్వనాథరెడ్డి (సం), 'కుటుంబరావు సాహిత్యం' (విజయవాడ విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, 1982), పుట : 108.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వాది (*Acive romanticist*)గా కనిపిస్తాడు. అందువల్లనే అతని సాహిత్యంతో బాటు అతనిజీవితమూ విమర్శలకూ, పొగడ్తలకూ. వివాదాలకూ గురయ్యింది.

చలం జీవితం,చలం సాహిత్యం యెన్ని విమర్శలకూ, వివాదాలకూ గురి అయినప్పటికీ తెలుగు చరిత్రలో చలం జీవితం విశిష్టమైంది. తెలుగు సాహిత్యచరిత్రలోఆయన సాహిత్యం ప్రయోజనకరమైంది. భారతీయసాహిత్యంలో వెలసిన అగ్రశ్రేణి కాల్పనికవాదుల్లో చలం సర్వవిధాలా ధ్రువతారగా నిలుస్తాడని చెప్పడం అతిశయోక్తి కాదు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కృష్ణశాస్త్రి (1897-1980)

సమకాలిక కాల్పనిక కవుల్లో దేవులపల్లి కృష్ణశాస్త్రి, నండూరి సుబ్బారావు లందే చలానికి చాలా యిష్టం. కృష్ణశాస్త్రి తరచూ చలం యింటికి వస్తూ పోతూ వుండేవారు. బ్రహ్మసమాజం రోజుల్నుంచీ వాళ్ళ స్నేహం ప్రవర్ధమాన మవుతూ వచ్చింది. కృష్ణశాస్త్రి 'ఊర్వశి' అంటే చలానికి అమిత యిష్టం.

---

1. చలం 'మ్యూజింగ్స్' లో తన చిన్ననాటి ప్రియురాళ్ళనూ, ప్రేమలనూ, విరహాలనూ ప్రస్తావిస్తాడు. చి,ణ అన్న పొడి అక్షరాలతో వున్న వ్యక్తులు అతని ప్రియురాళ్ళు. వాళ్లే కాకుండా బంగారమ్మ, పె - నా, తాయారు మొదలైన స్త్రీల గురించీ చలం ప్రస్తావిస్తాడు.

   బి. వి. నరసింహారావు, సుబ్రమణ్యం దేవర వంటి కళాకారుల గురించీ, దీక్షితులు, కొ. కుటుంబరావు, జలసూత్రం రుక్మిణీనాధ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కృష్ణశాస్త్రి ప్రసక్తి 'మ్యూజింగ్స్' లో అక్కడక్కడా చోటు చేసు కుంది. ఆ నాటికి కవుల్లో కృష్ణశాస్త్రి మంచి ప్రాచుర్యాన్ని సంపాదించుకోవడం, సత్కారాల్ని పొందడం జరుగుతూ వుంది. చలం భావనలో కవికి సత్కారాలు అతనిలోని సృజనను చంపుతాయి. ప్రజలు బతికి వున్న కవిని గొప్పచేస్తే భరించలేరనీ, సన్మానాలతో బిరుదులతో అతనిని అగౌరవ పరచి తమలో కలుపు కుంటారనీ వ్యంగ్యంగా పేర్కొంటూ

"శాస్త్రిగారూ ఊర్వశి గాఢాలింగన ప్రవాసీ, వెలితి మనుషుల వెకిలి సన్మానాలలో సంతుష్టిని వెతికారా !"[2] అని ప్రశ్నిస్తాడు. 'యుగయుగంబుల కలల్ పాదనా' అన్న కృష్ణశాస్త్రిని "ఇంకా అజ్జ కూడ లేదా ? గొంతుముడి పీడలేదా ? శాస్త్రిగారూ! ఊర్వశి దేవతైతేనేం, వేశ్య అజ్జ కూడితేనేగాని, గొంతు ముడి పీడ దనే మధుర వాక్కు రాలదా?"[3]

అని చలం దేవవేశ్య అయిన ఊర్వశికి కృష్ణశాస్త్రి అంత వున్నత మయిన శృంగార, ప్రేమ స్థాయిని కల్పించడాన్ని ప్రశంసిస్తాడు.

స్వేచ్ఛలేనిదే కళలు విజృంభించవని చలం దృక్పథం. కోయిలకు స్థలమూ, స్వరమూ, కాలమూ ప్రత్యేకించి పేర్కొని పాడమంటే యెలా వికృ తంగా వుంటుందో వివరిస్తూ, కృష్ణశాస్త్రి సినిమాలో చేరిన తర్వాత అంతకన్న దుర్గతి పాలయ్యాడని చలం విమర్శిస్తాడు.

శాస్త్రి, విశ్వేశ్వరరావు, ముద్దుకృష్ణ మొదలైన రచయితల గురించీ కవుల గురించీ ప్రస్తావన అక్కడక్కడా కనిపిస్తుంది. 'మ్యూజింగ్స్' లో చలానికి మిత్రులైన అహోబలరావు, పెద్ద మ్మాయిగారు, తారానాథ్ మొదలైన వారి ప్రస్తావనలు కూడా వున్నాయి.

2. చలం 'మ్యూజింగ్స్', (హైదరాబాద్, చలం సాహితి, ప్రచురణ 1976), పుట : 67.

3. *Ibid. Page* : 218.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కవుల, తాత్వికుల చూపులు యేవో అందరాని వాటికోసం యెప్పుడూ అర్రులు చాస్తూ వుంటాయనీ, కానీ యీనాడు వారి ప్రయత్నాలు, వారి కవిత్వాలు విలువ గ్రహింపలేని స్థితిలో ప్రజలున్నారనీ చలం భావిస్తాడు. కృష్ణశాస్త్రి యీనాడు పడుతున్న శృంగార బాధా, సంకుచితత్వాన్ని దాటి వ్యాపించాలని పడే వేదనా యేనాటికైనా యెవరికీ తప్పించుకోవటం సాధ్యంకాదని కృష్ణశాస్త్రి అన్వేషణను వివరించి చెప్పడానికి ప్రయత్నం చేస్తాడు.

"వనరు చేద్వగలేను, చచ్చి దావగలేను
కనలేని వెలుగు కొఱకై
ఎన్నడును,
కనరాని దాని కొరకై"

యీ పాదాల్ని వుదహరిస్తూ "కృష్ణశాస్త్రిగారి కవిత్వమంతా గొప్ప అన్వేషణ. అందుకనే అంత దిగులు. అంత నిరాశ"[4] అంటాడు చలం.

కృష్ణశాస్త్రి కవిత్వాన్ని విమర్శించే వారికి చలం సమాధానం 'మ్యూజింగ్స్' లో కనిపిస్తుంది :

"ఎవరో రాస్తున్నారు కృష్ణశాస్త్రి కవిత్వం వెనక చూపు అని. నీకూ, నీ చీమల పుట్టకి గింజలకోసం వెతికి రాసే నీ రెండు అంగుళాల దృష్టికి శాస్త్రిగారి కవిత్వం వెనక చూపు కాదు; అసలు చూపే లేదు. ఆయన కవిత్వపు చూపు మేరని నీ కలలో నన్నా అందుకో గలవా ? శాస్త్రి యెందుకు 'ఏద్వగానీరు' అంటున్నాడో చెప్పాలిట యింకో ఆయనికి. ఎందుకు యేడుస్తున్నాడు ? నీకోసం, నాకోసం, లోకం కోసం, ఇట్లా యింత బాగా తనని అర్థం చేసుకునే విమర్శకుల కోసం."[5]

4. చలం, *OP., cit, page* : 518.
5. *Ibid page* : 378.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కృష్ణశాస్త్రి కవిత్వం చలాన్ని ఆకర్షించింది. కాని కృష్ణశాస్త్రి సినిమాలలో ప్రవేశించిన తర్వాత వచ్చిన కవిత్వంలో లోతూ, వైశాల్యమూ లేదని చలం విమర్శించాడు.

నండూరి సుబ్బారావు (1895-1959)

కవిగా అంగీకరించి. కవుల స్థానంలో నండూరి సుబ్బారావుకు చలం పెద్దపీట వేశాడు. ఎంకి పాటల గొప్పతనాన్ని 'మ్యూజింగ్స్' లోనూ, ప్రత్యేక వ్యాసాల్లోనూ చలం స్తుతించాడు. నండూరి సుబ్బారావుకు చలంతో సన్నిహిత పరిచయముంది. తాను రాసిన గేయాల్ని చలానికి అప్పటికప్పుడు వినిపిస్తుండే వాడు. నండూరి సుబ్బారావు ఎంకి పాటల్లో పాత పాటలను యెంతగా మెచ్చుకున్నాడో, తరువాత దశలో రాసిన కొత్త పాటలను అంతగానూ విమర్శించాడు.

"యెంకెవ్వరని లోకమెపుడైన కదిపితే,
యెలుగు నీడల కేసి యేలు చూపింతు" - అని.

ఆ రెండు పాదాలకి యీడైన కవిత్వం ఈ ప్రపంచ వాఙ్మయంలో ఎక్కడా కనిపించదు. నాయందు ఆరాటపడే ఈ సముద్రపు అగాధత్వమూ, నిరంతర అశాంతి, నా హృదయంలోని అర్థంలేని ఆరాటమూ, నిర్నిద్ర, ఆదర్శ వాంఛా, సఫలంలేని, కాని నాఘోష, జీవితంలోని మాధుర్యమూ, విషమూ, నిష్ఫలత్వమూ, నిరాశా, నిరంతరమూ ఆకర్షించే ఈ ఆనందాల అల్పత్వమూ, వ్యర్థమూ అన్నీ గోచరిస్తాయి నాకు ఆ పాదాలలో'"[6]

అంటూ ఎంకి పాటల మాధుర్యాన్ని, అది తనలో పలికించే అనుభవాన్ని గురించి చలం పేర్కొంటాడు.

"ఈ రేయి నన్నొల్ల నేరవా రాజా
యెన్నెలల సొగసంత ఏటి పాలేనటరా"

---

6. చలం, *op.*, *cit*, *page* : 51.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అన్న పాదాల్ని తన సమక్షంలో నండూరి పాడుతుండే తాను పొందిన అనుభూతిని చలం వర్ణిస్తాడు :

> "ఈ పాట ఎంతమంది యువకుల హృదయాల్ని ఉత్సహింప చేస్తుందో ! నా మూలాన కవి హృదయంలో ఉదయమందింది ! ఆ పాట ఆయన కవి జీవితానికి (*swan song*) స్వాన్ సాంగ్ అనుకుంటాను. అదీ నా గర్వం." 7

చలం దృష్టిలో ఎంకి పాటలు

> "ఉర్దూలోని ప్రేమ గీతాలవలె - బరన్సు (*Burns*) స్కాచ్ పద్యాలవలె - పూర్వకాలపు పర్షియన్ కవుల ధీరమయినకవిత్వం వలె - వైష్ణవ గోపికా గానంవలె ప్రత్యేకమైన విలువ గలిగిన ఆంధ్ర ఐశ్వర్యం."8

ఎంకి పాటల గొప్పతనాన్ని యెన్నటికీ గ్రహించలేరనీ, నండూరి యీ యుగానికి మొదటి కవి అనీ. అతని పాటల ఆధిక్యతను యే కొంచెమో మాటలతో చెప్ప గలిగింది తానేననీ, చలం విశ్వాసం. ఎంకి పాటల పుట్టుక వెనుక కారణం చాలా నిగూఢం అనీ, ఆ కవికే అసలు తెలీదనీ చలం భావిస్తాడు.

ఎంకి పాటల్ని తెలుగుదేశం యెలా స్వీకరించిందో పేర్కొంటూ వొక పక్క ఎంకికి జోహార్లర్పిస్తాడు. ఎంకి వీపు వెనక లోకం నవ్వుతూందని గుర్తించిన కవి నండూరి ఎంకిని తీర్థయాత్రలు పంపించి, గంగాస్నానం చేయించి' విశ్వేశ్వరుని ఆశీర్వచన మిప్పించడాన్ని నిరసిస్తాడు. ఊర్వశి, హృదయేశ్వరి, కాంతం, కిన్నెరసాని, తెలుగుతల్లి పక్కన ఎంకిని కూచోనివ్వక పోవడం చూసి కవి ఎంకి నాయుడుబావల శృంగారాన్ని కాస్త నీతివంతమూ, ధర్మవంతమూ చెయ్యాలని ప్రయత్నించి వారి శృంగారాన్ని కాస్తా ఆధ్యాత్మికం చేశాడు. సహజంగానే అందమైన వారి ప్రణయం కాస్తా కృత్రిమం కావడంతో ముందు

---

7. చలం, *op., cit, page* : 64.
8. *Ibid, page* : 64.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సొంపులను ముఖ్యంగా ఆత్మను కోల్పోయిన కవిత్వంగా తయారైందనీ చలం విమర్శిస్తాడు.

నండూరి సుబ్బారావు పాటల్లో వుండే ఆధిక్యతను, అందాన్ని తెలుగు దేశం గ్రహించలేదని చలం అభిప్రాయం. అవి ప్రజావాఙ్మయం కింద ప్రజలూ, సాహిత్యం కింద పండితులూ స్వీకరించలేక పోయారని చలం అంటాడు :

> "ఓ వంద మంది హృదయాల్లోకి ఆ పాటల్ని తీసుకునేప్పటికి పొంగిపోయినాడు కవి. కాని ఆ వందమంది అయినా యెంత గాఢంగా తీసుకున్నారు? తెలుగుదేశానికి వొచ్చిన లోపమే అవి."[9]

శ్రీశ్రీ (1910 - 1983)

చలం గౌరవించిన తెలుగు కవులు ముగ్గురిలో శ్రీశ్రీ వొకరు. శ్రీశ్రీ 'మహాప్రస్థానానికి ?' 'యోగ్యతా పత్రం' సమకూర్చి శ్రీశ్రీని భవిష్యత్కవిగా ఆహ్వానించాడు. చలం.

శ్రీశ్రీ తరచూ చలం యింటికి రాక పోకలు కూడా కొనసాగిస్తుండేవాడు. చలం శ్రీశ్రీల సంధాన కర్త జలసూత్రం రుక్మిణీనాథ శాస్త్రి. శ్రీశ్రీ కవిత్వాన్ని గురించి 'మ్యూజింగ్స్'లో చలం ప్రస్తావించాడు.

శ్రీశ్రీ కవిత్వాన్ని చలానికి పరిచయం చేసింది జరుక్ శాస్త్రి. ఆ విషయాన్నే ప్రస్తావిస్తూ

> "ఒకానొకప్పుడు రుక్మిణీనాథ శాస్త్రిగారు నాకు శ్రీశ్రీ కవిత్వానికి కళ్ళు తెరిచారు"[10]

అని చలం అంటాడు.

---

9. చలం, *op., cit, page* : 587.

10. *Ibid. page* : 457.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శ్రీశ్రీ కవిత్వ పాదాల్ని చలం 'మ్యూజింగ్స్'లో కొన్ని చోట్ల వుదహరించడం గమనించవచ్చు.

"సయింటిస్టులూ, నిరీశ్వరవాదులూ, నిజమైన సోషలిస్టులూ ఈ జీవిత ప్రవాహంలో తాము అలలై తమ త్యాగం వల్ల, ఐక్యంవల్ల విశ్వజీవితంలో శాశ్వతత్వాన్ని వెదుకుతారు."[11]

అట్లాగే కవికూడా కవిత్వంలో విశ్వతత్వంలో యేకమై శాశ్వతమైన జీవితాన్ని అనుభవించాలని చూస్తాడని భావిస్తూ -

".... ....
నేను సైతం
విశ్వవీణకు
తంత్రినై మూర్ఛనలు పోతాను"[12]

అని కవిత్వీకరించడంలో ఆభావనే బలంగా గోచరిస్తుందనీ చలం అంటాడు.

యేదో సందర్భంలో శ్రీశ్రీ టాగూరు గీతాంజలి కన్నా 'వాడేవీడు' అనే డిటెక్టివ్ నవల గొప్పదని రాయడం గురించి చలం చాలా నొచ్చుకున్నాడు. ఆ ప్రసక్తి తెస్తూ

"శ్రీశ్రీ నిజమైన కవి. ఆయనకి గొప్ప కవిత్వ దృష్టి మెలోడీకి చెవి లేకపోతే, ఆ కవిత్వం ఆయన లోనించి రాదు. మిస్టిక్ కవిత్వం ఆయనకి నచ్చక పోవచ్చు. కానీ గీతాంజలిలో ప్రతి మాటలో స్ఫురించే కవిత్వం, అందం, ఆ కలల విశాలత్వం మూలిగే నలిగే ఆత్మలకి శాంతీ, ఆశ, జీవితానికి ఓ అర్థమివ్వాలనే ప్రయత్నం, యీ చిరాకుల్లోంచి, అల్పత్వాల్లోంచి గొప్పతనం చూడగల దృష్టి, ఇవన్నీ యెట్లా మిస్కాగలిగారు శ్రీశ్రీ"[13]

11. *Ibid*, *page* : 225.
12. *Ibid*. *page* : 225.
13. *Ibid*. *page*, 468.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అని చలం ప్రశ్నిస్తాడు. టాగూరుగారి కవిత్వం హానికరమంటే అది చర్చనీయమైన విషయం కానీ దానిలో గొప్పదనం లేదంటే చాలా అన్యాయమని చలం దృష్టి.

> "శ్రీశ్రీ *free - lance* మీ బాధ్యత లేని రోజులై పోయినాయి. వొద్దంటున్నా మీకు చాలా ప్రధానమైన స్థానమిచ్చి చూస్తున్నారు తెలుగు వాఙ్మయంలో! మీరే మంటున్నారో, చాలా దీక్షతో, ఆశతో చూచే వాళ్ళల్లో నేనూఒకణ్ణి. మీరు యింకాఅల్లరిచేస్తే ఎట్లా? మీ అల్లరిని కూడా దీంటో అర్థమేమా అని వెతుకుతాం మరి ! [14]

అని చలం అనడంలో ఆనాటి కవులందరిలోనూ శ్రీశ్రీపై చలానికి వున్న విశ్వాసం, యిష్టం వ్యక్తమవుతూ వుంది.

కాల్పనికుడైన చలం శ్రీశ్రీని మెచ్చుకోవడం భవిష్యత్కవిగా అతన్ని ఆహ్వానించడం కొంత విస్మయాన్ని కలిగిస్తుంది. అయితే కవిత్వం యెక్కడున్నా స్పందించి, అనుభవించి పలవరించే భావుక హృదయం కలిగినవాడు కావడం వల్ల శ్రీశ్రీ కవిత్వాన్ని చలం అంతగా మెచ్చుకొన్నాడని అర్థం చేసుకోవచ్చు.

టాగూరు

చలానికి బ్రహ్మసమాజంలో వున్న రోజుల్నించి టాగూరు అంటే చాలా యిష్టం. టాగూరు గీతాంజలి అప్పటినుంచీ అతని నిత్య పారాయణ గ్రంథంగా వుండిపోయినట్లు చలమే చెప్పకున్నాడు. టాగూరు కవిత్వాన్ని చాలావరకు తెలుగులోకి చలం అనువాదం చేశాడు. 'మ్యూజింగ్స్'లో టాగూరు ప్రసక్తి అక్కడక్కడా కనిపిస్తుంది.

టాగూరు కీర్తికి ఆధారాలుగా అతని పుస్తకాలూ, శాంతినికేతనం నిలిచి వుండకపోతే అవి

---

14. చలం, *OP., Cit, page* - 517.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"రెండూ కళ్ళకి కనపడకపోతే, పాటలు వినకపోతే, రాకపోతే టాగూరు ఎక్కడ వుండేవాడు ? ఎక్కడ లేకపోయినా ఆయన కవిత్వపు హృదయం, విస్తృత చిరకీర్తి అన్వేషణ అంధమయ్యేవా?"[15]

అంటూ చలం ప్రశ్నిస్తాడు. టాగూరు గొప్పతనానికి చిహ్నాలుగా అవి లేకుంటే ప్రజలు గుర్తుపెట్టుకుని వుండేవారు కారనే భావం యీ ప్రశ్నలో ధ్వనిస్తుంది.

టాగూరు కవిత్వంలో మార్మికత చలాన్ని ఆకట్టుకుంది.

"టాగూరు కలలు, సౌందర్యాన్వేషణ, సమన్వయ ప్రయత్నం యీనాటి యువక వీరులకి ఉత్తపనికిరాని మూలుగు అయిపోయింది"[16]

అని చలం ఆనాడు టాగూరు కవిత్వాన్ని మెచ్చుకోలేక పోయిన వాస్తవిక వాదులైన యువకులను ఎత్తి పొడుస్తాడు.

టాగూరు కవిత్వంలోని మధురభక్తి ఝరిలో చలం తలమున్కలైనాడు. టాగూరు సౌందర్యాన్వేషణలో, మార్మికతలో వోలలాడాడు.

"టాగూరే లేకపోతే, ఎండలో ఆకుల్లో నీడలు నిద్రపోవడం, మబ్బుల్లో కన్నీళ్లు కరిగిపోవడం, సూర్యోదయంలో ప్రేమని భరించలేని దయగల నవ్వు, అర్థరాత్రి నక్షత్రాల 'మిస్టరీ' నాకెవరు చెప్పగలిగేవారు ? గాలి, ఆకాశం, కాంతి విలవలేని వరాలని నన్నెవరు నమ్మించగలిగేవారు"[17]

అని చలం టాగూరు కవితలోని మార్మికానుభవాన్ని పలవరిస్తాడు.

కొనకళ్ళ వెంకటరత్నం

కొనకళ్ళ వెంకటరత్నం జానపద గీతాలు రాసే కవిగా ప్రసిద్ధికాక పోవచ్చు. అతని పాటలు కొన్ని యింకా ఆంధ్రుల నాలుకలపై నాట్యమాడు

15. చలం, *OP., Cit, Page* : 232.
16. *Ibid, page* : 307.
17. *Ibid : page* : 426

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తున్నాయి వెంకటరత్నం చలం యింటికి బి. వి. నరసింహారావుతో కలిసి వొస్తూ వుండేవాడు. బి వి. నరసింహారావు గాయకుడు. అతను చాలా శ్రావ్యంగా కొనకళ్ళ కవిత్వాన్ని చలానికి వినిపించి వెళుతుండేవాడు. ఆ కవిత్వాన్ని విన్నప్పుడు చలం మొదటిసారిగా తనలో కలిగిన సంచలనాన్ని ప్రస్తావిస్తాడు.

"పంటబోది పరిమడితో
పకపక నవ్వే వేళా –
చీకటి మిణుగురు జోతుల
చిటిలి చిల్లులడక మున్నే"

అంటూ వుంటే హడలిపోయి చూశాను, ఈ పాటలు ఇంతకాలం వినక బతికిన నా అలసత్వానికి సిగ్గుపడుతో. ఆ పాదాలలోని సంగీతాన్ని, కవిత్వాన్నీ వినలేకపోయినా, వినికూడా 'ఎంత గొప్ప' అని తలవొంచలేకపోయినా - ఎంత దౌర్భాగ్యం." [18]

కొనకళ్ళ పాటలు ఎంకిపాటలకు అనుకరణలు కావని చలం అభిప్రాయం.

"కొన్ని కొన్ని పాదాల్లో ఎంకి పాటల్ని మించిన లయ-విరుపులు, శబ్దంలో సంగీతం, ఎక్కడినుంచో అపురూపపు పుష్పాల్ని ఏరి తెచ్చినట్టు ఆ మాటలు, మాటతో మాట ఐక్యం - అంతా ఒక గొప్ప అపురూపమయిన, చాలా అందమయిన కవిత్వపు పటం" [19]

అని చలం ప్రశంసిస్తాడు. చలం కాల్పనిక హృదయం కొనకళ్ళలోని కాల్పని కాంశ పట్లనే యెక్కువగా ఆకర్షింపబడింది.

---

18. చలం, *op, cit, page* : 457.
19. *Ibib, page* : 454

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

హరీంద్రనాథ ఛటోపాధ్యాయ (1-4-1898 - ....

హరీంద్రనాథ ఛటోపాధ్యాయ ప్రసిద్ధ కళాకారుడు[20] చలం కుటుంబ మిత్రుడు. హరీన్ గురించి రాస్తూ చలం

"హరీన్ గురించి రాయగలిగినంత బాగా ఎరగను అతన్ని. కాని బాగా ఎరిగివుంటే రాయకనే పోదునేమో? నేనేమనుకుంటానంటే ఆ మనిషే కళ. కళని తననించి వేరుచేసి చూపడం అతనిలో కొంత బలవంతం - ఇది అతని వచనానికే కాదు - కవిత్వానికి - గానానికి, నటనకి, నాటకాలకి కూడా అన్వయిస్తుంది"[21] అంటాడు.

హరీన్‌పై రమణమహర్షి ప్రభావం వుంది. హరీన్ రమణ మహర్షి ప్రభావంతో ధూమపానం, మద్యపానం మొదలైన దురభ్యాసాలను త్యజించాడన్న విషయం గురించి చలం యిలా వ్యాఖ్యానిస్తాడు :

"అవన్నీ దురభ్యాసాలనడం, వాటిని భగవాన్ వొదిలించారనడం ....అందుకు కృతజ్ఞత చూపడం, సంతోషించడం! అయ్యో! భక్తీ, దేవుడూ, ఆధ్యాత్మిక మార్గం అందుకునే యింత అప్రతిష్ట పాలయినాయి. ఏ మాత్రం ఆత్మగౌరవము వున్న మానవుల దృష్టిలోనూ."[22]

చలం కుమారుడు రవి జబ్బు నయం చెయ్యడానికి సిద్ధారూఢస్వామి వద్దకు తీసికెళ్ళమని హరీన్ సలహాయిస్తూ, తాను ఆ స్వామి మాహాత్మ్యం వల్ల

---

20. హరీంద్రనాథ ఛటోపాధ్యాయ (2-4-1898) – తల్లిపేరు వరదా సుందరి తండ్రి అఘోరనాథ ఛటోపాధ్యాయ. హరీన్ మూర్తీభవించిన కళాకారుడు. కవి, నాటక రచయిత, నటుడు, సంగీతకారుడు, చిత్రకారుడు.
21. చలం, 'మ్యూజింగ్స్', (హైదరాబాద్, చలం సాహితి, ప్రచురణ 1976), పుట : 420.
22. *Ibid, Page* : 446.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కొండమీది నుంచి రెండడుగుల యెత్తులో యెగురుతూ దిగానని చెప్పడం చలానికి ఆశ్చర్యాన్ని కలిగించింది. అతను అబద్ధం చెప్పడం లేదనీ, సులభంగా మోసపోయే మూర్ఖుడూ కాదనీ చలం విశ్వాసం.

> "ఈనాడూ హరీన్ ఆ నాటి ఆ ఎగరడం నిజమేనంటే అతని అనుభవం కాదనడానికి చాలా ధైర్యం కావాలి. అట్లానే ఈనాడు హరీన్‌గాని నేనుగాని భగవాన్‌నించి మామీద ప్రసరించిన అనుగ్రహం మా అనుభవమంటే, మేము మూర్ఖులమని తీసెయ్యడం చాలా అవివేకం" 28

అని తన నూతన విశ్వాసం నుంచీ కలిగిన వుత్తేజంలో ఆ ఘటనని సమర్థిస్తాడు.

బితొావెన్ (1770 *to* 1827)

బితొావెన్ 24 ప్రస్తావన 'మ్యూజింగ్స్'లో వో చోట మాత్రం ప్రముఖంగా కనిపిస్తుంది. బితొావెన్ సంగీతం ఆధ్యాత్మికం అనడం యెంతవరకు సబబో చర్చిస్తాడు చలం.

> "బితొావెన్ ఎప్పుడు రాశాడో, *C. Gharff Minor quartet.* ఆ స్వరాల ప్రకారం ఎప్పుడు దాన్ని రాయించినా ఆది ఆధ్యాత్మిక వాతావరణాన్ని కల్పిస్తుంది. ప్రతివారిలోనూ? కాకపోవచ్చు.

---

28. చలం, *op., cit, Page*: 468.

24. బితొావెన్ : వియన్నాకు చెందిన ప్రపంచ ప్రసిద్ధ సంగీత కళాకారుడు. ఫ్రెంచి విప్లవాదర్శాలపట్ల, మానవ హక్కులపట్లప్రగాఢ విశ్వాసం వున్నవాడు. యూరోపు సంగీత ప్రపంచంలో నూతన యుగావిర్భావానికి ముందు సంధి దశలో ప్రసిద్ధికెక్కినవాడు. బధిరుడైన తరువాత కూడా చలించని ఆత్మ విశ్వాసంతో తన జీవితాంతం సంగీత కళాసేవకే అంకితమైనవాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

> వారికా సంస్కారం వుండాలి. కాని అది నిశ్చయంగా ఈ ప్రపం
> చాన భవాల్ని దాటిన సంగీతం" [25]

అనడంలో చలం బిథోవెన్ సంగీతం అలౌకికమనే భావనను ధ్వనింపచేస్తాడు.

బిథోవెన్ సంగీతం అతనిలోంచి వూరికే అలవోకగా రాలేదనీ, అతనికి శాంతి సౌఖ్యాలు లేకుండా సామరస్యం లేని అగ్ని సదృశ వేదనలో కాల్చి, అతనికి తెలీకుండానే అతనినుంచి చీల్చుకుని వొచ్చిందనీ

> "ప్రతి గొప్ప *artistic genius* పడే నరకాన్ని బిథోవెన్ కూడా
> అనుభవించాడు" [26]

అనీ చలం భావిస్తాడు.

గాంధీ

స్వాతంత్ర్యోద్యమం చలాన్ని పెద్దగా ఆకర్షించలేదు. కాని స్వాతంత్ర్యోద్యమాన్ని నడిపిన గాంధీ వ్యక్తిత్వమూ గాంధీ దృక్పథమూ చలాన్ని ప్రభావితం చేశాయని చెప్పవచ్చు.

> "నాకు గాంధీగారు గొప్ప *Politician, tactician, mob psychologist*—వాటి తరవాతే, వాటిలోబడే ఆయన *Sincerity & religion*" [27]

అనీ, తరువాత తరువాత కొన్నేళ్ళుగా ఆయన వ్యక్తిగతంగా వున్నతుడయ్యాడనీ హిమాలయాలంత వున్నతంగా యెదిగాడనీ చలం అంచనా వేయడానికి ప్రయత్నిస్తాడు.

---

25. చలం, 'మ్యూజింగ్స్', (హైదరాబాద్, చలం సాహితి, ప్రచురణ 1976), పుట : 584.
26. *Ibid. Page* : 586.
27. *Ibid. page* : 233.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గాంధీ అహింసా విధానం అపజయం పొందిందని చలం భావం :

> "అహింస పూర్తిగా అపజయం పొందింది. సహాయ నిరాకరణ చాలా కొద్దిపరకే సార్థకపద్ధతి. ప్రపంచ పరిస్థితులు తోడ్పకపోతే ఈ ఉద్యమాలవల్ల యిప్పటప్పట్లో స్వతంత్రం వొచ్చేదికాదనీ, ఈ ఉద్యమాలపట్ల విశ్వాసం క్రమంగా బలహీనమవుతోందనీ తెలుసు." [28]

స్వాతంత్రోద్యమంలో అహింసా సాధనం విజయం పొందడానికి కారణం ఆనాటి పరిస్థితులేననీ, కేవలం యీ ఆదర్శసాధనం గొప్పతనంవల్ల, ఆచరణవల్ల మాత్రమే సాధింపబడలేదనీ చలం అభిప్రాయం.

> "రాజకీయ దీక్షాపరుడైన నాయకుడికి ఉండవలసిన దానికన్న గాంధీగారి హృదయం ఎక్కువ విశాలమైపోయింది. క్రమంగా ఆయన దృష్టి చాలా దీర్ఘమైపోయి చాలా దూరానికి చూడసాగింది. అదే కారణం అపజయానికి" [29]

అని చలం భావిస్తాడు. గాంధీ క్రమంగా కార్యరంగంనుంచి తప్పుకోవడానికి కారణాలుగా చలం కొన్నిటిని పేర్కొంటాడు. గాంధీ పాటించిన నీతీ, ధర్మం, భగవద్గీత సారం, రామభక్తి, హిందూవేదాంతం; అతని మనసులో పెరిగిపోతున్న వైరుధ్యాలు, అతని సూత్రాలు అతని కళ్ళముందే అల్పుల ఆచరణలో వికృత రూపాలలో సాక్షాత్కరించడం మొదలైనవన్నీ క్రమంగా అతన్ని కార్యదీక్షనుంచి విముఖుణ్ణి చేశాయని చలం అభిప్రాయం.

చలం దృష్టిలో గాంధీ మహాత్ముల కోవకు చెందినవాడు. గాంధీ గురించి కన్నవాటిని బట్టీ, విన్న వాటినిబట్టీ, ఆయనే స్వయంగా రాసుకున్న వాటిని బట్టీ నలుగురూ ప్రశంసించడం కనిపిస్తుందిగానీ, కోట్లమంది మనుష్యులతో సన్నిహితత్వం యేర్పరచుకున్న గాంధీజీ గొప్ప వ్యక్తిత్వం గురించిన చిత్రణ యింతవరకూ జరగలేదని చలం నొచ్చుకుంటాడు. గాంధీ గొప్పతనం ఆయన సాధనవల్ల సమకూరిందని చలం పేర్కొంటాడు:

---

28. చలం, *op. cit*, *Page* : 380.
29. *Ibid*, *page* : 380.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"ప్రతి వ్యక్తిలోవుండే గోడల్ని తనలో చాలావరకు పగలగొట్టుకుని, ఇతరులు తమకితాము నిర్మించుకున్న గోడల్ని భేదించి వారితో ఐక్యాన్ని సాధించాడు ఆయన."[80]

నవీన నాగరికతను, యాంత్రిక నాగరికతను గాంధీ ఆ రోజుల్లో విమర్శించడాన్ని చలం పేర్కొంటూ

"ఆయన ఏ నవీన నాగరికతా పరికరాల్ని తిట్టాడో, ఆటెలిగ్రాం, అచ్చుయంత్రం, వార్తాపత్రికలూ లేకపోతే ఆయన సత్యం ఆయనలోనే అణగారి పోయేది"[81] అని విమర్శిస్తాడు.

గోడ్సేను మెచ్చుకోవాలంటే యీదేశంలో మతంమీద నమ్మకమున్నవాళ్ల, మతంకోసం మూర్ఖంగా తమ మతం బోధించిన విలువల్నే నాశనం చేసుకోడానికి సిద్ధపడే మనుష్యులు తయారుకావాలి అని చలం భావిస్తూ:

"గాంధీగారిని హత్యచెయ్యడంలో తన మతాన్నే హత్యచేశాడు గోడ్సే. ఏ దేశస్తులకి ఉపకారం చెయ్యాలనుకున్నాడో వాళ్ళకే ప్రపంచంముందు తీరని తలవొంపులు కలిగించాడు"[82]

అని గాడ్సే చర్యను తీవ్రంగా గర్హిస్తాడు.

గాంధీ, తన ప్రేమ, సహనం మొదలైన సాధనాలతో ద్వేషాన్నీ, హింసనూ ఆపాలనీ, జయించాలనీ చూశాడనీ, ఆ సత్యాన్ని తాను అనుష్ఠించడమే కాకుండా కొంత బలవంతంగానైనా యితరులచేత అనుష్ఠింపచెయ్యాలని చూడడంతో అది దారుణ ఫలితాల్నిచ్చిందనీ చలం అభిప్రాయం:

"ఎన్నిసార్లు తెలిసీ తెలీక విమర్శించానో గాంధీగార్ని. నావిమర్శలో న్యాయం వుండనీ వుండకపోనీ, ఆయనముందు నేను - ఆయన

---

80. చలం, *op, cit*, *page* : 448.

81. *Ibid*, *page* : 509

82. *Ibid*, *page* : 509.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పాదధూళి రేణువుని. దూరంగా సమీపించడానికి నాకర్హతలేదు"[83]

అని చలం అనడంలో గాంధీపై చలానికున్న అపారగౌరవం వ్యక్తమవుతుంది.

రామ్మూర్తి (.... - 1927)

మొక్కపాటి రామ్మూర్తి చలం ప్రియమిత్రుడు. చలం రచనలకూ, ప్రత్యేక జీవనవిధానానికీ వెన్నుతట్టి ప్రోత్సాహాన్ని యిచ్చిన మిత్రుడే రామ్మూర్తి. రామ్మూర్తి మరదలు రత్నంతో చలం ప్రేమవ్యవహారం, రామ్మూర్తి చలంల మధ్య అపార్థాలకు దారితీసినా, త్వరగానే చలం నిజాయితీని గుర్తించి రామ్మూర్తి చలానికి మరింత సన్నిహితుడయ్యాడు. రత్నంమీది ప్రేమవల్లే, ప్రేమింపబడా లనే లాలసత్వం వల్లే రామ్మూర్తి ఆత్మహత్య చేసుకున్నట్లు అతను చలానికి రాసిన వుత్తరాలవల్ల తెలుస్తుంది. చలం బ్రహ్మసమాజంలో వున్నప్పుడు కూడా రామ్మూర్తి చలం స్నేహితుడుగా వుండేవాడు. అప్పటికే అతను జీవితంలో దగాపడ్డ స్త్రీలకూ, అనాధలకూ చేయూత నివ్వడంలో, భార్యల్ని హింసించే భర్త లకు సింహస్వప్నం కావడంలో ధీరత్వం ప్రదర్శించేవాడని చలం మెచ్చుకున్నాడు.

రామ్మూర్తి చనిపోవడానికి కొన్నాళ్ల ముందు చలానికి రాసిన వుత్తరం అట్లాగే 'మ్యూజింగ్స్'లో పొందుపరచాడు చలం.[84] చలం దృష్టిలో

- "ప్రపంచాన్నంతా స్త్రీకోసం వొదిలి, స్త్రీకూడా తనని వొదిలితే భరించలేక వ్రాసిన వుత్తరం అది,[85]

ఆ వుత్తరంలో రామ్మూర్తి ప్రేమకోసం పడిన తీవ్ర తపన కనిపిస్తుంది.

> ''కాంతికోసం సత్యంకోసం ఎవరి మాటనీ, ఏ శాస్త్రాన్నీ నమ్మక, మా అనుభవాలు, మా *emotions* మా ఆధారాలుగా చచ్చిపోయిన అతనిబాధ, ఆశయాలు, సందేహాలు, గాఢత్వాలు నాలోకలిసి నారక్తానికి,నావేళ్ళ కొనలకి విపరీతమైన ఉద్రేకాన్నిచ్చి, మీరు 'ఏం

---

83. చలం, *op, cit, page* : 603.

84. *Ibid. page*: 223.

85. *Ibid. page* : 224.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

స్టయిలండీ' అని చప్పుట్లొట్టలు వేస్తారే, దానిలోపలి జీవనానికే
కారణమయింది, ఆనాటి అతనిబాధ ఈనాటి నాశక్తి''

అంటూ రామ్మూర్తి తన జీవితానికీ ఆచరణకూ యెట్లా ప్రేరకశక్తిగా నిలిచాడో చలం వివరిస్తాడు.

చావడానికని రామ్మూర్తి పేర్కొన్న కారణాలు చలానికి పూర్తిగా నచ్చలేదు తనబోటి యేకాకి మనిషికి ధైర్యమివ్వడానికీ, నిరంకుశ భర్తలకు పక్కలో బల్లెం కావడానికీ, పారిపోయిన భార్యలకు ఆశ్రయం యివ్వడానికీ, కాంతినెరగని చీకటి హృదయాలకు శృంగారపు గవాక్షాలు తెరవడానికీ, శాశ్వతంగా సత్యమైన వనుకునే హక్కుల్లో, విలువల్లో నిద్రపోయే మొద్దుల్ని పూపి లేవతన్నడానికి రామ్మూర్తివంటి వాళ్ళు బతికే అవసరంవుంది అని చలం అభిప్రాయపడతాడు.

''నాకు నడవాలనిలేదు. ఈ అంధకారంలో ప్రయాణానికి అర్థం లేదు. నీకేదో దోవ కనపడుతోంది. *Art .... stories .... children .... women* .... ఈ గోతులన్నీ నాకేంకనపడవు. నీకు కనపడే ఆ సన్నని వెలుగు నాకు కనపడదు నేనిటు అంధకారం లోకి పోతున్నాను''[87] ''కానీ, సాగనీ, నువ్వుచేస్తున్న మంచిపని స్త్రీ పురుషులకి రక్తమూ మాంసమూ వున్న హృదయాలు ఉన్నన్నాళ్లు నీపుస్తకాలు జీవిస్తాయి. ఆటు తరువాత కూడా ... ''[88] - ''జీవితంలో నాకు ఏమీ పనివున్నదని తోచదు, కొరగాని ముసలి తొక్కుకింద పెరగడం నాకు యిష్టంలేదు. నువ్వు ఆర్టిస్టువి. జీవితంకన్న ఎక్కువకాలం బతకాలి నువ్వు.[89]

చలం వుల్లేఖించిన యీ లేఖాంశాలు రామ్మూర్తి మనస్థితినీ, అతను చనిపోతున్నప్పుడు కూడా చలానికి యిచ్చిన మానసిక ధైర్యాన్నీ, వుత్సాహాన్నీ తెలుపుతాయి.

---

87. చలం, *op., cit, page* : 224.

88,89. *Ibid, page* : 231.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రామ్మూర్తి మరణం అపజయం కాదనీ, అది సంఘంమీద, మనుష్య స్వభావం మీద జయ ధ్వానమనీ చలం ప్రశంసిస్తాడు. ముద్దుకృష్ణ, కృష్ణశాస్త్రి, చలంల నుంచి రచనలకు అంకితం పుచ్చుకున్న మొక్కపాటి రామ్మూర్తిని లోకం తప్పకుండా గుర్తు పెట్టుకుంటుందనే విశ్వాసాన్ని ప్రకటిస్తాడు.

లీల (.... - 1956)

లీల చలం జీవితంలో ప్రవేశించడం వొక ముఖ్య ఘటన. 'మ్యూజింగ్స్' లీలకే అంకితమివ్వబడింది. చలం లీలతో జరిపిన చర్చలనూ, వాగ్వివాదాలనూ కొన్నిటిని 'మ్యూజింగ్స్'లో పొందుపరిచాడు.

ఆమె తన అందంతో, చాతుర్యంతో, సంగీతంతో, వ్యక్తిత్వంతో చలాన్ని ప్రభావితుణ్ణి చేసింది. లీల చలం నమ్మిన అనేక విషయాలను తర్కించి వాదనలో వోడించి యెన్నో సందర్భాల్లో కూలదోసింది. తనకు అందకుండా పోయే చలం విశ్వాసాలనూ, నియమాలనూ, ప్రయత్నాల బలిమినీ లీల ప్రశ్నించింది.

పిల్లలమీద ప్రేమతో పిల్లలు అల్లరి చేసినా వాళ్లను దండించకూడదనీ బోధించి చక్క దిద్దాలనీ చలం అభిప్రాయపడడాన్ని లీల వొక సందర్భంలో వ్యతిరేకిస్తుంది. జీవితమంతా వాళ్ళకు యీ విధంగా బోధించడం, వాళ్ళలో వొకరై కలిసిపోయి వాళ్ళ అభివృద్ధికి తోడ్పడడం అవివేకమనీ, జీవితంలో యేయే భాగానికి యెంత విలువ యివ్వాలో గుర్తించి అంతే యివ్వాలనీ లీల భావిస్తుంది :

> "ఏం విశాలత్వం! తన పిల్లల్ని తాను ప్రేమించి, వాళ్ళలోనే నిలిచి, తన తక్కిన విశాలత్వాన్నీ, ఇతరుల యెడల తన ధర్మంలో అందాల్ని, సమదృష్టిని ప్రపంచం యెడల తన ధర్మాన్ని ఎంతకి అందుదైనాడో యోచించారా? అందుకనే జీవితంలో హద్దులు, *proprotion* అన్ని వంకలా ఎదగడం కావాలంటున్నాను"[40]

అంటుంది లీల.

---

40. చలం, *op., cit, page* : 247.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గొప్ప ప్రయత్నాలు చేసే పురుషులు తమ స్త్రీలపట్ల చూపే నిర్లక్ష్యాన్ని లీల విమర్శిస్తుంది :

"ప్రయత్నాలు మానమనడం లేదు. తన స్త్రీ బాధ మాత్రమేనా ఓ లెక్కలోది కాంది ? ఆమెకి యివ్వవలసిన భాగాన్ని ఆమెకి, పిల్లల భాగాన్ని పిల్లలకీ యిచ్చి తక్కింది ఇతరులకి ! ఎవరి ప్రత్యేక స్థానం వారికి వుండాలి అతని మనస్సులో"[41]

అని లీల అంటుంది. చలం జీవితంలో, హృదయంలో తనకివ్వవలసిన స్థానం యివ్వలేదనే బాధ ఆమె వాదనల్లో ధ్వనిస్తుంది.

లీలతో పరిచయం, భగవాన్ రమణ మహర్షి వల్లే జరిగిందని చలం విశ్వాసం. లీలచేసే వాదన స్వప్రయోజనానికి చేసిందే కానీ, తనకు జ్ఞానమివ్వాలనే వుద్దేశంతో చేసింది కాదని చలం అభిప్రాయపడతాడు. అందువల్ల తను నమ్ముకున్నదంతా పరీక్షకు నిలబడాల్సి వొచ్చిందని అంటాడు. తన పనుల్నీ, మాటల్నీ ఆమె తప్పుగా అర్థం చేసుకుందనీ, సత్యం చూడడం ఆమెకు బాధాకరం కావడం వల్ల అబద్ధాలని తెలిసినా తనను తాను నిలబెట్టుకోవాలని నమ్ముతుందనీ చలం విమర్శ.

"ఎప్పుడో పశ్చాత్తాపంతో 'ఇదంతా తప్పు నమ్మాను. నన్ను క్షమించమ'ని అంటారనే నా విశ్వాసం"[42]

అని చలం లీల అవగాహనను విశ్లేషిస్తాడు.

లీలతో తన తగాదాలకు మూలకారణం తనకు సత్యం అని తోచింది సత్యమని పేరుపెట్టకుండా, అనుష్టించ లేకుండా వుండలేక పోవడమేనని చలం నమ్మకం. పిల్లలపై ప్రేమా, భగవాన్‌పై భక్తీ, సత్యంపై దీక్ష మొదలైన అంశాలపై లీల విరోధం వహించారనీ, ఆమె తనలో వున్నత భాగాన్ని వశ్యం చేసుకోవాలని ప్రయత్నించడం చాలా దుర్మార్గమనీ, దానికి తాను లొంగిపోవడం తన బలహీనమనీ చలం ఆత్మవిచారణ చేసుకుంటాడు :

---

41. చలం, *op., cit, page* : 249.

42. *Ibid, page* : 554.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

> "లీలగారితో అయిదేళ్ల తరువాత సత్యంలో, సూనృతంలో చాలా విశ్వాసం నశించింది. ఒకరి సత్యం ఇంకొరిలో పలుకుతుందనే నమ్మకం ఏమీలేదు. నిజం నిలకడమీద తేలుతుంది అనే మాట ఏమీ నిజం కాదు. ఆ తేలేది ఏ నిజమో మరి!"[43]

అని చలం నిస్పృహ పడతాడు.

చలం లీలతో యెక్కువ కాలం (1941-'47) గడపలేదు. చలం ఆధ్యాత్మిక పథంలో అడుగుపెట్టుతున్న సమయంలోనే (1940) ఆమె అతని జీవితంలో ప్రవేశించింది. కానీ చలం నమ్మిన విశ్వాసాల నుంచీ, నియమాలనుంచీ పూర్తిగా అతన్ని తన వైపుకు తిప్పుకోలేక పోయింది. చలాన్ని ఆధ్యాత్మిక పథం నుంచి మరల్చలేక పోయింది. తన ప్రయత్నాల్లో విఫలమైంది. అది త్వరలోనే వారి యెడబాటుకు కారణమైంది.

కమ్యూనిజంపై చలానికున్న అభిప్రాయాలే లీలకీ వున్నాయి. కమ్యూనిజంలో స్వేచ్ఛకి వీలులేదు అన్న అవగాహనతో లీల తిండికన్న మానవుడికి స్వేచ్ఛ ప్రియమని కమ్యూనిస్టులు గుర్తించలేక పోయారన్న అభిప్రాయాన్ని వ్యక్తీకరిస్తుంది.

> 'మ్యూజింగ్స్' గురించి లీల యిలా ప్రస్తావిస్తుంది :
>
> "ఇది వరకు పుస్తకాల్లో ఏదో వొకటి గట్టిగా చెప్పారు, ఈ 'మ్యూజింగ్స్' లో అన్నిటి అడుగు భాగాలూ వూడగొట్టారు. ఎక్కడ నిలవడం?"[44]

లీల తనతో వాదించడం వల్ల తనకు ఆత్మ పరీక్ష చేసుకోవడానికి అవకాశం దొరికిందని చలం అంటాడు. లీలతో వాదనలో, పరస్పర వ్యతిరేక అభిప్రాయాల్లో, తర్కాల్లో యెన్నో కొత్త కోణాలపై వెలుతురు పడుతోందనీ, తన

---

43. చలం, *op., cit*, *page* : 564.

44. *Ibid. page* : 364.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మనస్సులో కొత్త వూహలూ, సత్యాలూ దర్శన మిస్తున్నాయనీ చలం భావిస్తాడు.

పురాణ పాత్రల్ని గురించి చర్చలో - రామాయణం గొప్ప కావ్యమైనంత మాత్రాన రాముడు ఆదర్శం కానక్కర్లేదనీ లీల అభిప్రాయం :

"ఈనాటికీ ఆ పాత్రలలో లోపాలూ, అన్యాయాలూ ప్రజలకు కనపడకపోతే, ఇంక కొత్త గ్రంథాలకి విలువకట్టి విమర్శనలు వ్రాయగలరా మరి ? ఎంతో ముందుకు సాగాం, అనుకుంటారే గాని, ఆ పాత పాత్ర పట్ల యేమాత్రమూ పట్టు వొదలలేదు యీ పత్రికల గాళ్ళ మనసుల్లోంచి. అందుకనే యే కొత్త ఆశయాలూ, పాత్రలూ వాళ్ళకి అర్థంకావు. పైకి నీతీ, సంఘం, సభ్యతా అని అరుస్తారు" 45

అని లీల అనడంలో ఆమెకున్న సాహిత్యాభినివేశం, విమర్శనా నైపుణ్యం వ్యక్త మవుతుంది.

లీల మంచి గాయకురాలూ, వైణికురాలూ కూడా. ఆమె యే పాటనన్నా యెంచుకుని బాగుందని మెచ్చుకుని పాడితే చాలా గొప్పగా వుంటుందని చలం నమ్మకం :

"అందరూ ఆమె వీణ గొప్ప వాద్యమంటారు. నాకు ఆమె కంఠంలో బలం, మాధుర్యం, స్పష్టత, *melody* అపూర్వం. నాకు ఆమె కంఠం యెన్నటికీ మరవలేనిది" 46

అని లీల కంఠ మాధుర్యాన్ని చలం మెచ్చుకుంటాడు.

సౌరిస్ (1921........)

సౌరిస్ చలం మొదటి కుమార్తె. ఆమె జీవితంపై, సృజనపై చలం ప్రభావం అమితం. చలం సాహిత్య చర్చల్లో, వూహల్లో, కలల్లో సౌరిస్ భాగ

45. చలం, *op , cit, page* : 315.

46. *Ibid, page* : 522.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

స్వామి. సౌరిస్‌తో జరిపిన చర్చల్లో కొన్ని విషయాల్నీ, వాటి పట్ల ఆమె అభి ప్రాయాల్నీ 'మ్యూజింగ్స్' లో చలం పొందు పరచాడు.

గాంధీ కొడుకు మహమ్మదీయుడు కావడాన్నీ, అతనికి తాగుడుకు జుల్మానా పడడాన్నీ చలం తర్కిస్తూ "వారి జీవితాల్ని విశ్లేషిస్తే కొడుకు తాగుడు మీది ప్రేమకూ, తండ్రి దేశంమీది ప్రేమకూ ఆధారం వొకటేననీ తేల్చ వచ్చునంటాడు. యీ సందర్భంగా సౌరిస్

"ఈ గాంధీగారు కొడుకుని తిడతారు. తననే అతనిలో చూసుకో లేక : అతను తన వికృతమయిన ప్రతిబింబమేనని అంగీక రించక" 47

అని అనడాన్ని చలం పేర్కొంటాడు. యీ సందర్భంగా చలం, సౌరిస్‌ల అభిప్రాయం వొకటే.

ప్రతి సాయంత్రం వ్యాహ్యాళికి వెళ్ళడం చలం, సౌరిస్‌లకు అలవాటు, యిద్దరిదీ కాల్పనిక ప్రవృత్తే. ప్రకృతి సౌందర్యాస్వాదనలో యిద్దరూ తన్మ యులే చెరువు వొడ్డున షికారుకు వెళ్ళినప్పుడు

"ఈ చెరువు వొడ్డున కుటీరంలో కొలనులో తామర పువ్వుల వంక చూస్తో జీవితం గడపలేమా" 48

అన్న సౌరిస్ సందేహంలో కాల్పనిక భావుకత కనిపిస్తుంది.

పురాణ పురుషుల్లో రాముడంత తెలివి తక్కువ వాడు లేడని భావిస్తూ చలం లేవనెత్తిన చర్చ సందర్భంలో సౌరిస్ యిలా అంటుంది :

''ఆ రాముడికి ప్రతిసారి ఎవరో ఒకరు 'నువ్వు మనిషివి కావు దేవుడివి; నువ్వు మనిషివి కావు విష్ణువి' అని యెప్పుడూ జ్ఞాపకం

---

47. చలం, *op; cit, page* : 28.

48. *Ibid, page* : 107.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

> చేయవలసిందే కదా! అంత చెప్పినా తెలివి రాదు. పైగా కృష్ణుడు తానే చెప్పుకుంటాడు మాటకి ముందు తానే భగవం తుణ్ణని." 49

చలం, లీల, సౌరిస్‌ల మధ్య తరచూ చర్చలు జరుగుతూ వుండేవి. పురుషుడు గొప్ప ప్రయత్నాలలో నిమగ్నుడైనా, తన స్త్రీకి, పిల్లలకు యెవరి కివ్వాల్సిన స్థానం, విలువ వారికివ్వాలనే లీల వాదనకు సమాధానంగా సౌరిస్

> "గొప్ప ప్రయత్నాలు చేసే పురుషుల్ని సామాన్యుల్ని కోరినట్లు కోరకూడదు స్త్రీ. ఆ పురుషుడిలో ప్రత్యేకమైన అధికృత కన పడ్డప్పుడు దానికి ప్రోత్సాహ మివ్వడంలో నిమగ్నురాలు కావాలి. అట్లా గొప్ప యోధుల్నీ, మహాపురుషుల్నీ లోకానికిచ్చిన తల్లుల్నీ, భార్యల్నీ, ప్రియుల్నీ తలచుకోండి'' 50

అని అంటుంది. ప్రోత్సాహ శక్తిగా పురుషునిలో వున్న గొప్పతనానికి వెలుతురునూ, బలాన్నీ ప్రసాదించే చైతన్య శక్తిగా స్త్రీని సౌరిస్ భావిస్తుంది.

"ఆర్టిస్టుకి 'ఎర్త్' అనేది లేదు. 'హెల్ అండ్ హెవెన్' మాత్రమే"51 అని సౌరిస్ అనడాన్ని చలం ప్రశంసిస్తాడు. చలం భావాలూ, సౌరిస్ భావాలూ వేరు వేరుగా కనిపించవు. మూర్తీభవించిన మువ్వురు ముమ్మూర్తులా 'నాన్న కూతురు' సౌరిస్. 'సౌరిస్ నాన్న' చలం.

49. చలం, *op., cit*, *page* : 177.
50. *Ibid. page* : 250.
51. *Ibid. page* : 445.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సౌరిస్‌తో...

1. సౌరిస్‌గారూ! 'మ్యూజింగ్స్' రచనాకాలంలో, 'మ్యూజింగ్స్' గురించి తరచూ చలంగారు మీతో ప్రస్తావించేవారా? చర్చించేవారా?

జ : 'మ్యూజింగ్స్' ఎప్పటికప్పుడు తాజాగా రాయడమే కానీ ముందుగా ప్లాన్ చేసినవి కాదు. అందుకనే చర్చించేవారు కాదు చలంగారు.

2. చలంగారి తక్కిన రచనల్లాగే 'మ్యూజింగ్స్' కూడా అనాడు పాఠక లోకంలో సంచలనం రేకెత్తించిందా?

జ : తప్పకుండా ; అన్నిటికన్నా ఎక్కువగా ; అందే అయిష్టంతో కాదు. ఇష్టంతో.

3. మీ సృజనాత్మకతపై చలం ప్రభావం అమితంగా వుంది కదా? 'మ్యూజింగ్స్' మీపై యెలాంటి ప్రభావం కలిగించిందో చెప్పగలరా ?

జ : నాపై ఏ ప్రభావం కలిగించలేదు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

4. 'మ్యూజింగ్స్'లోని విషయాలు కొన్ని లీలగారితోను, మీతోనూ *discuss* చేసినవిగా కనిపిస్తాయి. రాతప్రతులను మీకుకూడా చూపించేవారా రాసిం తర్వాత?

జ : రాస్తోండగానే చదివేదాన్ని ఆ రోజుల్లో.

5. 'మ్యూజింగ్స్' వొకటే యేక బిగిన సాగిన రచన కాదు అనిపిస్తుంది. తక్కిన రచనల్లాగే వొక *sitting* లో ముగించకుండా చాలా జాగ్రత్తగా ఆలోచించి రాసేవారా? లేదూ, అలాగే *emotional* గా అదే *mood* లో రాసుకు పోతుండేవారా?

జ : ఏకబిగిగా రాసినవి కాదుగానీ ప్రీప్లాన్డ్ మాత్రం కాదు.

6. 'మ్యూజింగ్స్'లోని భావాలు, ఆలోచనలు ఆయన దృక్పథాన్ని అంచనా వేసేందుకు authentic and authoritative గా తీసుకోవచ్చంటారా లేదా stray thoughts గా తీసుకోవాలా ? Thinking aloud గా తీసుకోవాలా?

జ : Thinking aloud గా తీసుకోవాలి.

7. 'మ్యూజింగ్స్' ప్రచురణ 'వీణ'లో, 'ఆంధ్రజ్యోతి'లో 'ఆంధ్రశిల్పి'లో కాక మరే పత్రికల్లో అయినా జరిగిందా? దాని పుస్తకరూప వివరాలు యివ్వగలరా?

జ : నాకు అవేవీ గుర్తులేవు ?

8. ప్రచురణకర్తలందరూ చలాన్ని బాగా మోసగించారనీ, ప్రచురణ వివరాలుకూడా యిచ్చేవారు కాదనీ చలంగారు రాసుకున్నారు. మీకు తెలిసిన అలాంటి గుర్తువున్న గొడవ యేదైనా వుంటే చెప్పగలరా ?

జ : గొడవ ఏంలేదు. ఇట్లా చేశారు అనుకొనేవాడు. ఏ చర్యా తీసుకొనేవాడు కాదు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

9. చలం సాహిత్యంలో 'మ్యూజింగ్స్' కున్న స్థానం, తెలుగు సాహిత్యంలో 'మ్యూజింగ్స్' కున్న స్థానం, ఒక రచయిత్రిగా మీ దృష్టిలో ఎలాంటిది?

జ : నేనెరిగినంతవరకు ప్రపంచంలో ఇటువంటి రచన ఎక్కడా సాగలేదు. చలంని తెలుసుకోవాలంటే మ్యూజింగ్స్ చదివి తెలుసుకోవలసిందే.

10. 'మ్యూజింగ్స్'లో వేదాంతం నిండిన చాలా భాగాలు తీసివెయ్యాల్సి వొచ్చింది అన్నారు చలం ఒక సందర్భంలో, అలా తీసివేసిన భాగా లేవో, అవి మరేవైనా పత్రికల్లో విడిగా ప్రచురించబడ్డాయా చెప్పగలరా?

జ : ప్రచురించలేదు. మరి అవి యేమైనాయో కూడా నాకు తెలియదు

11. 'మ్యూజింగ్స్' లాంటి కొత్త ప్రక్రియలో రచన చేసేటందుకు చలాన్ని ప్రోత్సహించిన శక్తులు అటు సాహిత్యపరంగా కానీ, యిటు సామాజిక, వైయక్తిక పరంగా కానీ యేవో చెప్పగలరా?

జ : ఏమీలేదు. తన ఇన్స్పిరేషనే.

12. 'మ్యూజింగ్స్' ప్రచురింపబడుతోన్న కాలంలో సాహిత్య లోకంలో సంచలనం రేగి వుంటుంది. ఆ సంచలనం గురించి మీకు గుర్తు వున్న మేరకి చెప్పగలరా?

జ : పెద్ద సంచలనం ఏమీలేదు. చాలా పాప్యులర్ అయినవి మ్యూజింగ్స్.

13. 'మ్యూజింగ్స్' రచనా కాలంలో చలం జీవిత దృక్పథంలో, జీవితంలో ప్రధానమైన మార్పులు సంభవిస్తూ వొచ్చాయి అన్న విషయం స్పష్టం. మార్మికతలోకి, మౌనంలోకి పరిక్రమిస్తున్న అప్పటి చలం అద్వైత తాత్విక రూపం గురించి యేమైనా చెబుతారా?

జ : ఏమీలేదు. తీవ్రమైన సాధన చేస్తూ ఉండేవారు ఆ రోజుల్లో.

14. 'మ్యూజింగ్స్'లో వ్యక్తుల ప్రస్తావనలు మరీ ఘాటుగా వుండే తీసివేసిన సందర్భాలు గుర్తున్నాయా? అవియేవి?

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జ : ఎక్కడా తీసివేసినట్టు నాకేం గుర్తులేదు. కానీ మనుష్యుల పేర్లు మాత్రం రాయలేదు.

15. 'మ్యూజింగ్స్' రచనలు మొదలైనప్పుడు, అవి వెలువడుతున్నప్పుడు చలం దృక్పథాన్ని కొంత వివరిస్తారా?

జ : చలం దృక్పథం ఎప్పుడూ *struggle*. ఆ స్ట్రగుల్ నించి వచ్చినవే ఈ మ్యూజింగ్స్ కూడా. సత్యాన్వేషణ కోసమే ఆ **struggle**. మీరు మ్యూజింగ్స్ జాగ్రత్తగా చదివితే అతనిలోని పరిణామం మీకు స్పష్టంగా కనపడుతుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చలం వుత్తరం

Ellore,

28-4-'39

My dear Sourls,

మూడు రోజులనించి ఒక మనిషి వానపాముల నించి నాకోసం ఈవూళ్ళో తిరుగుతున్నాడు అన్నారు. చివరికి నన్ని స్కూల్లో కలుసుకున్నాడా - ఇదీ సంభాషణ -

"మీరేనా వెంకట చెలంగారు....సరే....స్త్రీలు హక్కులు కావాలంటున్నారు."

హడిలి పోయినాను.

"ఏ స్త్రీలు ?"

"మా వూళ్ళో స్త్రీలు"

ఆలోచించాను.

"ఖతే నాతో ఎందుకు చెప్పడం"

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"మరి రంగనాయకమ్మగారు మీ భార్యగారటగా"

"ఐతే -"

"మరి కాగడాలో ఆమె వ్రాసింది చదివి మాస్త్రీలు హక్కులు కావాలంటున్నారు"

"ఆమె నడగండి! నేను చదవలేదు ఆమె ఏం వ్రాసిందో''

"బాగానే వుంది. మీ భార్యగారుగా, మీరే రాయించారటగా"

"లేదు"

"సరే లెండి మీరు చెప్పండి. వాళ్ళు భాగం పంచమంటున్నారు నా ఆస్తిలో"

"ఎవళ్ళు"

"మా చెల్లెళ్లు"

"వొచ్చే శుక్రవారం బెజవాడ రండి. చూపుతాను మీకు"

"సరే వొస్తాను. ఆమెని మావూరు తీసుకొని వెళ్ళి ఈ హక్కుల మీద ఉపన్యాసాలు ఇప్పించుకోవాలి. ఎట్లా పంచాలో. 'లా' ఏమిటో ఏం చెయ్యాలో - అంతా ఆమె స్త్రీలకు తెలియజెబితేగాని ఆగేట్టులేరు." ఏమంటావు. అమ్మని జరం నయం చేయాలని సిద్ధంగా వుండమను. తలనెప్పి ఇప్పుడే కొంచెం తగ్గింది కాసేపులో —

- నాన్న

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మ్యూజింగ్స్ ప్రచురణ గురించి ...

'మ్యూజింగ్స్' - ప్రథమ పత్రికా ముద్రణ
'వీణ', ఆగస్టు 1937, సంపాదకుడు : పాటిబండ మాధవశర్మ.
'కథావీధి', మాసపత్రిక, (సెప్టెంబర్, 1941).
'ఆంధ్ర శిల్పి' (1947-'47) సంవత్సరాలు.
'ఆంధ్రజ్యోతి' మాసపత్రికలో కొంతకాలంపాటు 'మ్యూజింగ్స్' ప్రచురిత మయ్యాయి. (పూర్తి వివరాలు అలభ్యం).

పుస్తకరూప ప్రచురణ వివరాలు :

మ్యూజింగ్స్ (రెండు భాగాలు) 1940-48 మధ్య ప్రచురితం -
అభిసారికా గ్రంథమాల, సామర్లకోట (ప్రచురణ వివరాలు అలభ్యం).
మ్యూజింగ్స్ (మూడు భాగాలు) 1967 ప్రచురితం - దేశీప్రచురణలు,
విజయవాడ.

'నేను' 'మ్యూజింగ్స్'లో విడి భాగం, వ్యాసతోరణము
(ప్రాసంగిక వ్యాస సంకలనం), సం॥ ప్రోలాప్రగడ సత్యనారాయణ
మూర్తి, హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి, 1974.
మ్యూజింగ్స్ (సంపూర్ణం) ఒక సంపుటంగా 1976 మే ప్రచురితం.
చలం సాహితి, హైదరాబాదు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

MUSINGS

"చలం"

పది అయినట్టుంది. గంటకొట్టారు. యమ లాళ్ళలాగు పరీక్షకి యిద్దరు పెద్దమనుషులు తయారైనారు. మేంముగ్గురం యీ గదిలో మూడుగంటలసేపు పడివుండాలి. వాళ్లు పరీక్ష వ్రాస్తారు. నేను కావలి. చుట్టూచూశాను, ఆ కొత్త గది చుట్టూ, తలుపులు తెరిచిన కైదు తలుపులోంచి చిన్నదొడ్డి కనపడు తోంది. దొడ్డిగోడ వెనక చెరువు. అవతల గట్టున మర్రి చెట్టు నా కుర్చీవీపు వీళ్లవేపుతిప్పి ఆ చెరువు వేపు మొహం తిప్పడానికి వీలుంటే కొంత కన్సొలేషన్, ఆరు గజాల దూరంలో కూచున్న కళ్ళీ కనిపిడుతో వుండే, వీటికేమన్నా కష్టాలూ దుఃఖాలూ వుంటాయా అనిపిస్తుంది. కష్టాలున్నా జ్ఞాపకం వుండవు. ఈ మెమోరీ అనేది మనుషులకి యెన్ని లేనిపోని వేదనల్ని తెచ్చిపెట్టింది!

చెరువులోనించి లేచి గేదెలు మర్రిచెట్టు కింద పోగవుతున్నాయి. ఆ చెట్టువొంగి ఆ గేదెల కేసి చూస్తున్నట్టే వుంది నాకు నిజంగా చూట్టంలేదా? నిన్న నేను మాధనధారకి వెళ్ళేప్పుడు కొండమీదికి నా *old horse* వెళ్ళలే

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కవిత్వపు వాక్యాలు నోటికి చప్పున అందేవి కావు. ఆ పాకా, ఆ బండీ, చీకట్లో నాతో యెందుకంతా వోపికగా గంటలకొలది కూచున్నేదో, వెడతానని అంటుందని భయం. ఆమె బుజానికీ బండీకీ మధ్య నా వేలు నలుగుతోంది. ఆమె జుట్టు నా మెడమీద గిలిగింతలు పెడుతోంది. కర్రుడిలాగు ధీరంగా కదలక కూచున్నాను. మెల్లిగా నా మెడకింద ఆమె పెదిమలు కదిలాయి. అది ముద్దు అవునా కాదా అని ఈ నాటికీ తర్కించుకుంటో వున్నాను. అడుగుదామా అనుకుంటాను ఆమెని. మర్యాదస్తురాలు నన్ను యిట్లాంటి మధ్యాహ్నమే నువ్వడిగిన ప్రశ్న ప్రతి మధ్యాహ్నమూ నాకు వినపడి నరాల్ని ఝల్లుమనిపించి *wonder* చేసేట్టు చేస్తుంది.

వొంటిగంట. అమ్మా ! విడుదల.

Musings అంటే ఏవో తలపులు వొచ్చి తనలో తానే గొణుక్కోవడం అన్నమాట. దీని సరైన తెలుగు మాట దొరక్క చలంగారు ఇంగ్లీషుమాటనే ఉపయోగించారు. ఆ ఇంగ్లీషు మాట తెలుగు లిపిలో సరిగ్గా యిమడదని యింగ్లీషు లిపినే వాడారు. ఇవి క్రమంగా ప్రకటితమవుతవి. వీటిలో అనేక విషయాలు వస్తవి.

సం. వీణ.

---

* వీణలో వెలువడ్డ మ్యూజింగ్స్ మొదటి పేజీ, చివరి పేజీ భాగాలను యథాతథంగా యివ్వడం జరిగింది.

వీణ
(సంపుటి 8 సంచిక 1 ఈశ్వర సంవత్సరం
శ్రావణం) 1937 ఆగస్టు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చలం 'చే'కి రాసిన వుత్తరం

25/9/48

[illegible],

[illegible]

[illegible] James Joyce' Ulysses [illegible]

[illegible]

[illegible] American Judge [illegible]

[illegible]

[illegible] - Transition [illegible]

[illegible]

[illegible] clear [illegible]

[illegible]?

[illegible],

[illegible]

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సంప్రదించిన పుస్తకాలు

1. ఇనాక్, కొలకలూరి. తెలుగు వ్యాస పరిణామం. అనంతపురం : జ్యోతి గ్రంథమాల, 1980.
2. ఈదారెడ్డి, వెన్నవరం. చలం నవలలు - సామాజిక చైతన్యం. హన్మకొండ : వెన్నవరం ఈదారెడ్డి, 1980.
3. కుటుంబరావు, కొడవటిగంటి. సాహిత్య ప్రయోజనం. విజయవాడ: విశాలాంధ్ర పబ్లికేషన్స్, 1969.
4. కుటుంబరావు, కొడవటిగంటి. కళలు - శాస్త్రీయ విజ్ఞానం. వరంగల్ : విప్లవ రచయితల సంఘం, 1980.
5. చలం, ఆనందం. విజయవాడ : దేశీ ప్రచురణ, 1956.
6. 'చలం కలం వెలుగులు', తిరువణ్ణామలై : శ్రీరమణస్థాన్ పబ్లికేషన్స్, 1978.
7. చలం, కవి హృదయం. విశాఖపట్నం : బుక్ సెంటర్, 1962.
8. చలం, చలం. తిరువణ్ణామలై : శ్రీరమణస్థాన్ పబ్లికేషన్స్, 1978.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

9. చలం, చలం ఉత్తరాలు. విజయవాడ : దేశికవితామండలి, 1957.
10. చలం, చలం మిత్రులు. తిరువణ్ణామలై : శ్రీరమణస్థాన్ పబ్లికేషన్స్, 1977.
11. చలం, చుక్కమ్మ. విజయవాడ : దేశీప్రచురణ, 1956.
12. చలం, ధర్మసాధన. గుంటూరు : అరుణా పబ్లికేషన్స్, 1977.
13. చలం, ప్రేమలేఖలు. హైదరాబాదు : చలం సాహితి, 1976.
14. చలం, బుజ్జిగాడు. విజయవాడ : అరుణా పబ్లిషింగ్ హౌస్, 1982.
15. చలం, మహాస్థాన్. ఏలూరు : ప్రజాప్రచురణలు, 1960.
16. చలం, మ్యూజింగ్స్. హైదరాబాద్ : చలం సాహితి, 1976.
17. చలం, రవీంద్ర గీతాంజలి. హైదరాబాద్ : చలం సాహితి, 1975.
18. చలం. విషాదం. విజయవాడ : దేశీప్రచురణ, 1956.
19. చలం, శ్రీరమణస్థాన్. విజయవాడ : వాహినీ పబ్లిషింగ్ హౌస్, 1965.
20. చలం, స్త్రీ. విజయవాడ : ప్రేమ్‌చంద్ పబ్లికేషన్స్, 1966.
21. నారాయణ రెడ్డి సి. ఆధునికాంధ్ర కవిత్వము, సంప్రదాయములు - ప్రయోగములు. మచిలీపట్టణం: ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్స్, ద్వితీయముద్రణ, 1977.
22. బుచ్చిబాబు, నన్నుమార్చిన పుస్తకం. విజయవాడ : ఆదర్శగ్రంథమండలి, 1965.
23. రంగనాయకమ్మ, చలం సాహిత్యం. విజయవాడ . స్వీట్‌హోమ్ పబ్లికేషన్స్. 1982.
24. రంగనాయకమ్మ, కుటుంబరావు గాంధీ. నిశిత పరిశీలనా ? దగాకోరు పరిశీనా? హైదరాబాద్ : స్వీట్‌హోమ్ పబ్లికేషన్స్, 1977.
25. రమాపతిరావు, అక్కిరాజు. వీరేశలింగం పంతులు, సమగ్రపరిశీలన. సికింద్రాబాదు : అక్కిరాజు రమాపతిరావు, 1972.
26. రహ్మాన్, పజీర్. ఎవటికి పోతావీరాత్రి. విశాఖపట్నం : జవహర్ ప్రచురణలు, 1968.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

27. రహ్మాన్, వజీర్. కవిగా చలం. కాకినాడ : వజీర్‌రహ్మాన్, 1956.

28. రాఘవేంద్రరావు, జె.వి. "కాల్పనికవాదం", ఆధునిక తెలుగు సాహిత్యంలో విభిన్న ధోరణులు. సం. కె.కె. రంగనాథాచార్యులు. హైదరాబాద్ : ఆంధ్రసారస్వత పరిషత్తు, 1982.

29. రామచంద్రారెడ్డి, రాచమల్లు. సారస్వత వివేచన. విజయవాడ : విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, 1976.

30. విశ్వనాథరెడ్డి, కేతు (సం.) కుటుంబరావు సాహిత్యం. మూడవ సంపుటం. విజయవాడ : విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, 1982.

31. వెంకటసుబ్బయ్య, గొర్రెపాటి, చలం జీవితం - సాహిత్యం. విజయవాడ : దేశి కవితామండలి, 1958.

32. వెంకటేశ్వరరావు, నిమ్మగడ్డ. చలం శ్మశాన సాహిత్యం. హైదరాబాదు : స్టేట్ బుక్ క్లబ్, 1976.

33. శ్రీరామమూర్తి, కోడూరి. తెలుగు నవలా సాహిత్యంలో మనోవిశ్లేషణ. బొబ్బిలి : కిరణ్ కిశోర్ పబ్లికేషన్స్, 1979.

34. సంజీవ్‌దేవ్. కాంతిమయి. తెనాలి : కాంతికుంజ, 1982.

35. సఖా, కె. "చలం", తెలుగు కథా రచయితలు. హైదరాబాదు : ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి. 1982.

36. సుబ్రహ్మణ్య శర్మ, పురాణం. తెలుగు వెలుగు చలం. విజయవాడ : న్యూ స్టూడెంట్సు బుక్ సెంటర్, 1982.

37. సుదర్శనం. ఆర్.ఎస్. సాహిత్యంలో దృక్పథాలు. రాజమండ్రి : శ్రీమతి వసుంధరాదేవి, 1982.

38. సూర్యనారాయణ, ఆ. సౌరిస్. విజయవాడ ; ఇనగంటి కనకమ్మగారు, 1975.

39. ఇస్మాయిల్. "చలం", ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక. 3, 10, 17 ఆగస్టు 1979.

40. చందూర్, మాలతీ ''చలం'', మహిళ. జనవరి 1977.

41. ధారి, ఎస్.ఎన్ ''చలంగారి మ్యూజింగ్స్'', కిన్నెర. ఆగస్టు 1951.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

42. నవీన్. ''చలంతో ఇంటర్వ్యూ'', సృజన. మే 1968. పుట: 9-16.
43. రమణ, కె.యెస్. "చలం అరుణాచల ప్రస్థానం", ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక. 28 మే 1982. పుట: 9
44. వెంకటేశ్వరరావు, నిమ్మగడ్డ. "చలం శ్మశాన సాహిత్యం", ఈనాడు (ఆదివారం అనుబంధాలు), 13 జూన్ 1982 - 13 ఫిబ్రవరి 1983.
45. శ్రీ శ్రీ. "చలం మహాప్రస్థానం'', స్వాతి. జూన్ 1979.
46. సభా, కె ''అరుణాచలంలో చలం విభూతి'', ఆంధ్రపత్రిక దినపత్రిక. 15 జులై 1979. పుట: 9.
47. సభా, కె. "చలం కలంలో స్త్రీలు, పూలు, పిల్లలు", మహిళ. జూన్. 1979. పుట: 4 - 6.
48. సాంబశివరావు, గోపరాజు. ఆంగ్ల సాహిత్య చరిత్ర. విజయవాడ: నవజీవన్ బుక్ లింక్స్, 1968.
49. సురేంద్రరాజు, ''అవిశ్రాంత పథికుడు చలం'', ఆంధ్రప్రభ దినపత్రిక. 16 మే 1982. పుట: 5 - 6.
50. సౌరిస్. ''బ్లాకీ, జాకీ, లక్కీ'', జ్యోతి దీపావళి సంచిక, 1981.
51. సౌరిస్. "బుజ్జాయి'', ఆంధ్రజ్యోతి దీపావళి సంచిక, 1981.

---

1. *Collier's Encyclopedia,* Vol. 16. New York, Macmillan educational corporation, 1977.
2. *The concise Encyclopedia* of *Music and Musicians.* Ed. Martin cooper. London : Hutchinson of London, 1978.
3. Cuddon, J. A. *A Dictionary of Literary terms,* Delhi : *Clarian Books*, 1980.
4. Doctor, Adi H. *Anarchist thought in India.* New York : Asia publishing, 1964.
5. Eliot, T. S. *To criticise the critic and other writings.* London : Faber and Faber, 1965.
6. *The Encyclopedia of philosophy.* Ed. paul Edwards. New York : The Macmillan company and the free press, 1967.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

7. English, Horace B and Ava champrey english. *A comprehensive Dictionary of psychological and psycho analytical terms,*
New York : David mckay company. INC, 1962.

8. Friedman, Melvin. *stream of consciousness - A study of Literary Method.*
New Haven : Yale university press, 1955.

9. Fromm, Erich. *Fear of freedom,*
London : Rout ledge and kegan paul, 1955.

10. Ghosh, J. C. *Bengali Literature*
London : Geoffercy cumberledge, 1948.

11. Hildick, wallace. *Thirteen Types of Narrative,*
London : Mac Millan, 1968.

12. Hough, Graham. *The last Romantics.*
London : University paper backs, 1961.

13. Jorgensen, paul A and frederick B. Shroyer, Ed., *The Informal essay,*
New York : W. W. Nortons & Company, 1961.

14. Jung, C. A. *Contributions to analitical psychology.*
London : Rout ledges kegan paul Limited, 1948.

15. Khrapchenko, M. *The writers creative Individuality and the Development of Literature.*
Moscow : Progress publishers, 1977.

16. Lovejoy, Arthuro. *The great chain of Being.*
Cambridge : Harvard university press, 1957.

17. Lucas, F. L. *The Decline and Fall of the Romantic ideal.*
Cambridge : The university press, 1954.

18. Marx, Karl and frederick engels. *On Literature and Art.*
Moscow : Progress publishers, 1978.

19. Orvis, Mary Burchard. *The Art of writing Fiction.*
New York : Preutice - Hall, 1948.

20. Osborne, Arthur. *Ramana Maharshi and the path of self - knowledge.*
Bombay : B. 1. Publications, 1979.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

FORWARDED FREE OF COST
Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri
With the Compliments of

The Dept. of Education, Govt. of India
NEW DELHI.

21. Pater, walter. *Appreciations with an essay on style.* London : Mac Millan and co Limited, 1944.

22. Perry, Bliss. *A study of prose fiction.* Boston : Houghton Miffhin company, 1920.

23. plekhanov, Georgi. *Selected philosophical works.* Volume *V*. Moscow : Progress publishers, 1981.

24. Ramana Maharshi. *Maharshi's Gospel.* Tiruvannamalai : Sri Ramanasram, 1979.

25. Rodway, Allan. *The Romantic conflict.* London : chatto and windus, 1963.

26. Scott, A. F. *Current Literary terms.* London : Mac Millan, 1965.

27. Shaw, Harry. *Concise Dictionary of Literary terms.* New York : Mc Graue - Hill Book company, 1976.

28. Shipley, Joseph T. *Dictionary of world Literary terms.* London : George Allen and unwin Ltd, 1971.

29. Talyzina, Nina. *The psychology of Learning.* Moscow : Progress Publishers, 1981.

30. Tandon, P. D. "Feature and the Article writing", *Journalism in Modern India.* Ed. Roland. E. Wolseley. Bombay : Asia Publishing House, 1964.

31. Venkatachalam, Gudipati. *Man and Woman.* Bezwada : Veni press, 1926.

32. Woolf, Virginia. *The common Reader.* London : The Hogarth press, 1951.

33. zis, Avner. *foundations of Marxist Aesthetics.* Moscow : Progress Publishers, 1977.

34. Sharma, K. S. S. "Andhra's Grand Rebel - a tribute to chalam", *The Indian Express,* 5 Nov 1979, Page. 7.

35. Ramachandra, Reddy, Rachamallu, "*Sri Sri's poetry : An Appreciation*" Radio talk : Cuddapah, A. I. R.

007380
पुस्तकालय
गुरुकुल कांगड़ी विश्वविद्यालय
CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

GURUKUL KANGRI LIBRARY
Accession
Class on
Cat on
Tag etc.
Checked
Any Other
1.9.92

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

డా॥ క.యస్.రమణ

చలం మ్యూజింగ్స్

విమర్శనాత్మక పరిశీలన

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar